జనవరి-2008

వెల : రు 10/-

అరుణతార

తెలుగు సాహిత్య సాంస్కృతిక మాసపత్రిక

సంపుటి 27 • సంచిక 10 • విజయవాడ

అధ్యక్షోపన్యాసం చేస్తున్న కా॥ రుక్మిణి

కార్యదర్శి నివేదికను సమర్పిస్తున్న కా॥ చెంచయ్య

ప్రారంభోపన్యాసం చేస్తున్న కా॥ చలసాని ప్రసాద్

ప్రసంగిస్తున్న ప్రొ॥ మహబూబ్ బాషా

ప్రసంగిస్తున్న ప్రొ॥ ఘంటా చక్రపాణి

ప్రసంగిస్తున్న ప్రొ॥ హర గోపాల్

KLUA 101M 141

అరుణతార
సాహిత్య సాంస్కృతిక మాసపత్రిక

2008
జనవరి

269

సంపాదకుడు
సి.ప్రసాద్

మేనేజర్
ఎస్. రవికుమార్
5-1307,
దొరసానిపల్లె రోడ్,
ప్రొద్దుటూరు,
కడప జిల్లా - 516 360.

సంపాదకవర్గం
పాణి
కృష్ణాబాయి
వి.చెంచయ్య
షరీఫ్
మోహన్
నాగరాజు

రచనలు పంపవలసిన చిరునామా :
టి. కృష్ణాబాయి
9-19-3
CBM కాంపౌండ్
విశాఖపట్నం - 530 003.

సంపాదక లేఖ

నాడు
దొడ్డి కొమురయ్య తిరుగుబాటుతో మొదలై
నిజాం రాచరిక భూస్వామ్య వ్యతిరేక పోరాటమై
నెత్తురోడుతున్న గాయాలను అదిమిపట్టి
రాలుతున్న ప్రాణాలతో
భారత ప్రజాఉద్యమాలకు
ప్రజా యుద్ధ పంథాను అందించిన తల్లి సాయుధ తెలంగాణ
భారత యూనియన్‌లో కలువని
స్వతంత్ర నిజాం సంస్థానంలో భాగం తెలంగాణ
భారత పాలక వర్గాల దురాక్రమణకు సజీవ సాక్ష్యం తెలంగాణ
తనపై జరిగిన దురాక్రమణను విమోచనోద్యమంగా చిత్రీకరిస్తున్న
బ్రాహ్మణీయ భావజాలపు సిద్ధాంతకర్తల కుటిలత్వానికి
భారత పాలక వర్గాలకు దాసోహమని
పోరాట విరమణ చేసిన ఉమ్మడి కమ్యూనిస్టుల ద్రోహానికి
దగా పడిన తెలంగాణ
మిలటరీ, సివిల్ అధికారుల పాలనలో యధేచ్ఛగా జరిగిన ముల్కి నిబంధనల ఉల్లంఘన
కుటిలత్వాన్ని, ద్రోహాన్ని ఎద్దేవ చేస్తూ, నిరసిస్తూ
1952 సెప్టెంబర్ నాన్‌ముల్కి ఉద్యమంతో
తన ఆకాంక్షను ఎలుగెత్తి చాటింది పోరాట తెలంగాణ
ఆ తర్వాతనే
ఫజల్ ఆలి కమీషన్ (మొదటి ఎస్ఆర్‌సి) రిపోర్టు ఓ కంటితుడుపు
ప్రజలతో సంబంధంలేని పెద్ద మనుషుల ఒప్పందం వో పెద్ద మోసం
నేడు
కొందరికి తెలంగాణ వొక వ్యాపార సరుకు
అణచివేయడానికి కొందరికి 2వ ఎస్ఆర్‌సి మంత్రం
అసమ్మతి రాగానికి వొక ఆయుధం
ఎన్నికల నుండి ఎన్నికలకు పదవులు రాల్చే సరుకు
అందరూ దొంగలే చిలుక పలుకుల దేగలే
వారివారి స్వంత అజెండాలో భూసమస్య గల్లంతు
తెలంగాణ భాష సంస్కృతుల్లో వొక ప్రధాన స్రవంతైన ముస్లిం సమాజ వునికి,
ప్రజాస్వామిక తెలంగాణ వూసే వుండదు
నెత్తురొడ్డుతూ పోరాడుతున్న
ప్రజాస్వామిక తెలంగాణకు జేజేలు.

ఈ సంచికవెల	:	10 రూ.
సంవత్సర చందా	:	100 రూ.
జీవితచందా	:	1000 రూ.

చందాలు, బకాయిలు మనియార్డర్, డి.డి.ల రూపంలో మేనేజర్‌కు పంపించండి. డి.డి.లను ఎస్. రవికుమార్, ప్రొద్దుటూరు పేర తీయండి.

ఈ సంచికలో...

మహాసభల రిపోర్టు
పేజి 3-4

కార్యదర్శి నివేదిక
పేజి 5-7
విరసం తన కలాల కత్తుల్ని మరింత పదును పెట్టాలి : వి. చెంచయ్య

మహా సభలలో ప్రసంగ పాఠాలు
పేజి 7-9
భూమి-సంస్కృతి-నాగరికత : ప్రొ॥ ఆర్.యస్.రావు
సంస్కృతి అఖండమా! : ప్రొ॥ హరగోపాల్
భూమి-నాగరికత-సంస్కృతి : చలసాని ప్రసాద్

సౌహార్ద్ర ప్రతినిధుల సందేశాలు
పేజి 9-10

విశ్లేషణ వ్యాసాలు
పేజి 11-17
2007 - తెలంగాణ కథ : ముదిగంటి సుజాతారెడ్డి
జీవనసారం గ్రహించిన వారికి స్త్రీవాదం ఒక ఎరుక : డా॥ శిలాలోలిత
కా.రా. కథలు - జీవన గణిత బోధనలు! : అట్టాడ అప్పల్నాయుడు

సీరియల్ వ్యాసాలు
పేజి 17-26
జాతి వివక్షత మరియు లింగవివక్షత : ఎడ్వర్డో గెలీయనో
తెలుగు : అరుణ్
వ్యాసరచన - కొన్ని మార్గదర్శక సూత్రాలు : వి. చెంచయ్య

కథలు
పేజి 27-36
రాధీ : టి.వి.యస్. రామానుజరావు
భూదేవమ్మ : మంచికంటి
చావు ఖర్చు : ఆలూరి లలిత
కిందపడ్డ కిరీటాలు : జూపాక సుభద్ర

కవిత్వం
పేజి 37-44
అరసవెల్లి కృష్ణ, వడ్డెబోయిన శ్రీనివాస్, అక్షయ, బాబు, ఆర్.కె., విమల, కొండేపూడి నిర్మల, కె. బాబ్జీ, ఇక్బాల్, సమీర్, వామన నింబాళ్కర్ (తెలుగు : ఘట్టమరాజు), కృష్ణవర్మ (తెలుగు : ఘట్టమరాజు), ఆలూరి భుజంగరావు, కందుకూరి శ్రీరాములు, దాసరాజు రామారావు

పుస్తక సమీక్ష
పేజి 45-46
చరిత్ర పంటికింది రాళ్ళు - అల్లం రాజయ్య నవలలు : కె. నాగేశ్వరాచారి

తీర్మానాలు
పేజి 47-48
విరసం 21వ రాష్ట్ర మహాసభల సందర్భంగా విరసం సర్వసభ్య సమావేశం ఆమోదించిన తీర్మానాలు

విరసం విశేషాలు
పేజి 48

మొదటి కవర్ : *విరసం 21వ రాష్ట్ర మహాసభల సందర్భంగా విరసం జెండా, ఎ.ఐ.ఎల్.ఆర్.సి జెండా, అమర వీరుల స్థూపావిష్కరణలు*
రెండవ కవర్ : *మహాసభలలో ప్రసంగించిన వక్తలు*
మూడవ కవర్ : *మహాసభలలో అరుణోదయ సాంస్కృతిక కార్యక్రమాలు*
నాలుగవ కవర్ : *మహాసభల సందర్భంగా బహిరంగ సభలో వక్తలు*

‘ప్రజా సంస్కృతిని’ ఎత్తిపట్టిన విరసం మహాసభలు

- విరసం 21వ రాష్ట్ర మహాసభల రిపోర్టు

విప్లవ రచయితల సంఘం 21వ రాష్ట్ర మహాసభలు గుంటూరులో 2008 జనవరి 5, 6 తేదీలలో జాషువా ప్రాంగణం, పల్నాటి అమరుల వేదికపై రెండు రోజులపాటు ఘనంగా జరిగాయి. తొలుత 5వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు అమర వీరుల స్థూపాన్ని విరసం వ్యవస్థాపకులు వరవరావు, చలసాని ప్రసాద్, గుంటూరు విరసం నేతలు సి.ఎస్.ఆర్.ప్రసాద్, సంగ్రామ్, రుక్మిణీ, ఆలూరి భుజంగ రావు, ఇతర జిల్లాల నేతలు ఆవిష్కరించారు. అరుణారుణ తోరాల మధ్య ఎర్రపూలతో అమరులకు జోహార్లు అర్పించారు. అమరుల ఆశయాలను కొనసాగిస్తామని పెద్ద ఎత్తునా నినాదాలిచ్చారు. అరుణోదయ కళాకారులు అమరులకు జోహార్లు అర్పిస్తూ విప్లవ గీతాలాలపించారు. అనంతరం విరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మహాసభల ఆహ్వాన సంఘం కార్యదర్శి సి.ఎస్.ఆర్.ప్రసాద్ మహాసభ ప్రారంభ సమావేశానికి ప్రతినిధులను గుంటూరు జిల్లాలో అలనాటి నుండి నేటి వరకు వివిధ కాలమాన పరిస్థితులకు అనుగుణంగా సాహితీ కారులు సల్పిన కృషిని వివరించారు. విరసం రాష్ట్ర కార్యదర్శి చెంచెయ్య కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు గత 35 సంవత్సరాలు విరసం చరిత్రను, కృషిని వివరించారు. 20వ మహాసభలు (హైదరాబాద్) నుండి 21వ మహాసభ వరకువిరసం ప్రస్థానం, కార్యకలాపాలు వివరించారు. నిషేధం, నిర్బంధం, అరెస్టులు. ఈ పరిస్థితులలో తెలుగు సాహిత్యం విరసంకు అండగా ఏవిధంగా నిలబడింది తదితర అంశాలను వివరించారు. రచయిత ప్రజల మనిషి అని నిషేధం సమయంలో తెలుగు ప్రజల కృషి ఎనలేనిదని కొనియాడారు. ‘భూమి - సంస్కృతి - నాగరికత” అనే అంశంపై విరసం వ్యవస్థాపక సభ్యుడు చలసాని ప్రసాద్ ప్రసంగించారు. ప్రారంభ సమావేశానికి గుంటూరు విరసం సభ్యురాలు రుక్మిణీ అధ్యక్షత వహించారు. తిరిగి మొదటి సమావేశం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైనది. కులం - శ్రమ - సంస్కృతి - నాగరికత అనే అంశంపై డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్‌యూనివర్సిటీ సోషియాలజీ ప్రొఫెసర్ డా॥ ఘంటాచక్రపాణి ఉపన్యాసించారు. విరసం కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మీ సమావేశానికి అధ్యక్షత వహించారు. తిరిగి రెండవ సమావేశం 3-30 నిమిషాలకు ప్రారంభమైంది. డా॥ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ (లక్నో) చరిత్ర శాఖ ప్రొఫెసర్ డా॥ యస్.మహబూబ్ భాషా ‘మతం - సంస్కృతి” అనే అంశంపై మాట్లాడారు. సాయంత్రం 6 గంటలకు కవి సభ జరిగింది. సభను రాంకీ, ప్రశాంత్ నిర్వహించారు. పలువురు కవులు తమ కవిత్వాలను తమదైన శైలిల్లో చదివి వినిపించారు. ఈ సందర్భంగా రాంకీ మాట్లాడుతూ మన ఉద్వేగాల ప్రతిరూపమే కవిత్వమని, కవిత్వానికి పేలుడు శక్తి లాంటి గుణం వుందన్నారు. కవిత్వం చెప్పితే గాని వ్రాస్తేగాని, సభికులకు - పాఠకులకు కడుపు మండాలని, కసిరగలాలని ఉద్బోధించారు. ఏదీ .. ఏదీ... ఎక్కడా! అంటూ అమరుల గురించి, దొంగ దెబ్బ తీసిన శత్రువు గురించి తన ఆవేదనను కవితా రూపంలో ప్రముఖ సాహితీ వేత్త, విరసం సభ్యులు ఆలూరి భుజంగరావు విన్పించారు. నందిగ్రాంపై సి.పి.యం. దమన కాండను, ఎర్రజెండా ముసుగులో సిపియం పాలవర్గ విధానాలను, సెజ్‌లను ఎండగడుతూ కా॥ నాగేశ్వర్ తన కవితా గానాన్ని విన్పించారు. పిన్నిక శ్రీనివాస్, అరసవల్లి కృష్ణ తదితరుల్లో తమ కవితలను అలరిస్తూ సభికులను ఉర్రూతలూగించారు. 6వ తేదీ రెండవ రోజు ఉదయం 10 గంటలకు తిరిగి మూడవ సమావేశం జరిగింది. సంస్కృతి అఖండమా? అనే అంశంపై ప్రొఫెసర్ హరగోపాల్ (రాజనీతి శాస్త్రవేత్త) తన సుదీర్ఘ ఉపన్యాసాన్నిచ్చారు. సమావేవానికి విరసం కార్యవర్గ సభ్యుడు కోటయ్య అధ్యక్షత వహించారు. మధ్యాహ్నం రెండు గంటలకు నాల్గవ సమావేశం జరిగింది. “ప్రజాస్వామికి సంస్కృతి” అనే అంశంపై విరసం కార్యదర్శి వి. చెంచయ్య మాట్లాడారు. మనిషి యొక్క జీవన విధానం, ఆలోచన, చరిత్ర, రాజకీయాలు, అర్థ, తత్వ శాస్త్రాలు, సాహిత్యం, కళలు తదితర సమస్త మానవ జీవితాన్ని తెలియ చెప్పేది సంస్కృతి అని చెప్పారు. సభకు కా॥ యన్. వేణుగోపాల్ అధ్యక్షత వహించి ప్రజాస్వామిక సంస్కృతిపై మాట్లాడారు. సాయంత్రం 6 గంటలకు పల్నాడు వేదికపై బహిరంగ సభ జరిగింది. వక్తలు విరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖాసిం, సంగ్రామ్, వరవరరావు, జి.కళ్యాణరావులు ప్రసంగించారు. ఖాసీం మాట్లాడుతూ సంస్కృతి అంటే “ఆట పాట - మాట” అని అభివర్ణించారు. లిఖిత సాహిత్యం ప్రజాసాహిత్యం అనిపించుకోదని, మౌకిక సాహిత్యమే నిజమైన ప్రజాసాహిత్యం అని అన్నారు. శ్రమైక జీవన “సౌందర్యానికి సమానమైనది లేనే లేదోయ్” అని శ్రీశ్రీ అన్నట్లుగా శ్రామిక వర్గ సంస్కృతి నిజమైన ప్రజా సంస్కృతి అని చెప్పారు. భూస్వామ్య, సామ్రాజ్య వాద, అగ్రకుల సంస్కృతికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా విరసం కన్వీనర్ సంగ్రామ్ మాట్లాడుతూ నక్సల్బరీ నుండి శ్రీకాకుళం, తెలంగాణా, నల్లమల్లవరకు అమరులైన ఎందరికో విప్లవకారులు గుంటూరు జిల్లాకు చెందిన వారు ఉన్నారని, విప్లవ వారసత్వాన్ని అందించటంలో గుంటూరు జిల్లాది ఒక ప్రత్యేక స్థానం అని కొనియాడారు. జి. కళ్యాణరావు మాట్లాడుతూ - జ్ఞాపకం ఎప్పటికి విషాదం కాకూడదని అమరులైన కా॥ ఓబులేశు, కా॥ మాధవ్, కె॥ సూర్యంలను గుర్తుకుతెచ్చారు. 37 సంవత్సరాల విరసం సుదీర్ఘ ప్రస్థానంలో కుట్రకేసులు, నిషేధం లాంటి చర్యలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. దోపిడీ ఉన్నంత కాలం, విప్లవ కారులు ఉంటారని, వారి మధ్య ఘర్షణ అనివార్యం అన్నారు.

వరవరరావు మాట్లాడుతూ భూ సంబంధాలను బట్టే నాగరికతా, సంస్కృతి సంబంధాలు వుంటాయన్నారు. చారుడు నెత్తూరు కారకుండా, జానేడు భూమి దక్కదని విజ్ఞప్తి చేశారు. చెంచులను, ఆదివాసీలను, గిరిజనులను అడవి నుండి దూరం చేయాలనే ప్రభుత్వ విధానాలు ఏ సమన్యాయ పాలన క్రిందకి వస్తాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వర్గ అసమానతల వలన విప్లవోద్యమం సాగుతూనే ఉంటుందని స్మశానం చేసిన చిగిరిస్తూనే వుంటుందని హితవు పలికారు. విప్లవోద్యమం అపజయం అయితే శ్రమ పరాజయం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బహిరంగ సభకు అధ్యక్షత వహించిన పాణి విరసం జనరల్ బాడీలో చేసిన తీర్మానాలను చదివి వినిపించారు. 7 అంశాలపై సభ తీర్మానాలను ఆమోదించింది.

తీర్మానాలు :

1. Vocie of the Indian revolution peoples March Editor గోవిందన్ కుట్టి అరెస్టుని, పత్రికపై నిషేధాన్ని ఖండించారు. విప్లవ ప్రచార వేదికనేరం కాదని నిషేధం ఎత్తివేయాలని, కుట్టిని బేషరతుగా విడుదల చేయాలని సభ డిమాండ్ చేసింది.

2. ప్రత్యేక ఆర్థిక మండళ్ళ (Special ecnomic zones) ల పేరుతో పేదల, దళితుల భూములను గోవా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటాన్ని వ్యతిరేకిస్తున్నా గోవ ప్రజలకు సభ సంఘీభావం తెలిపింది.

3. దేశంలో పేట్రేగిపోతున్న హిందూత్వ శక్తులను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తునా ప్రచారోద్యమం చేపట్టాలని సభ తీర్మానించింది.

4. బంగ్లాదేశ్‌కు చెందిన ముస్లిం రచయిత తస్లీమా నస్రీన్‌పై దాడి భావ ప్రకటన స్వేచ్ఛపై దాడేనని ఖండించారు. నస్రీన్ విషయంలో కేంద్రం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నాయని, సభ దుయ్యబట్టింది. రక్షణ కల్పించాలని డిమాండ్ చేసింది.

5. కృష్ణా, గోదావరి బేసిన్ లోని సహజ వాయువులు, నిక్షేపాలు రాష్ట్ర అవసరాలకు వినియోగించకుండా రిలయన్స్ సంస్థ ఇతర రాష్ట్రాలకు తరలించుకు పోవటాన్ని సభ ఖండించింది.

6. కృష్ణాజలాల పంపిణీలో అసమనతలు లేకుండా, బచావత్ ట్రిబ్యునల్‌ను అమలు పరచాలని, కేంద్ర జల వనరుల సంఘం జోక్యం చేసుకుని తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలకు తగు వాటా వచ్చేలా కృషి చేయాలని సభ కోరింది.

7. బహుళ జాతి సంస్థల వలన, అభివృద్ధి అమలు, పర్యావరణ పరిరక్షణ సమతుల్యానికి వస్తున్నా నష్టాన్ని ప్రజలకు వివరించాలని, నివేదికను విడుదల చేయాలని సభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

విరసం నూతన కార్యవర్గం

21వ రాష్ట్ర మహాసభల సందర్భంగా జరిగిన విరసం సర్వసభ్య సమావేశం ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నది.

కార్యదర్శి : పాణి

కార్యవర్గ సభ్యులు :

1. చెంచయ్య, 2. సి.యస్.ఆర్. ప్రసాద్, 3. ఎన్. వేణుగోపాల్, 4. జి. కల్యాణరావు, 5. రవికుమార్, 6. రత్నమాల, 7. షరీఫ్, 8. పి. కోటయ్య, 9. వరలక్ష్మి, 10. ఖాసీం, 11. శ్యాంరావు, 12. చిన్నయ్య, 13. ఉజ్వల్

శాశ్వత ఆహ్వానితులు :

1. చలసాని ప్రసాద్
2. వరవరరావు

సౌహార్ద్ర ప్రతినిధుల సందేశాలు

1. అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ప్రతినిధి పెనుగొండ లక్ష్మీనారాయణ విరసం 21 మహాసభలకు హాజరై తన సందేశాన్ని ఇచ్చారు. విరసం పై రాష్ట్ర ప్రభుత్వం నిషేధించటాన్ని అరసం ఖండించిందని, ఇందుకోసం ఇతర అనేక సాహితీ సంఘాలను కలుపుకుని నిషేధం ఎత్తివేతకు కృషి చేసిందని తెలిపారు.

అభ్యుదయ భావాలను ప్రజలలోకి తీసుకెళ్ళటానికి విరసం, అరసం ప్రజాసాహితీ లాంటి సాహితీ సంస్థల ఐక్యకార్యచరణతో కృషి చేయాలని కోరారు.

జనసాహితీ : ప్రతినిధి దివికుమార్ తన సౌహార్ద సందేశాన్ని ఇచ్చారు. 37 సంవత్సరాలుగా విరసం కృషిని కొనియాడారు.రచనలతోను, చేతలతోను విరసంకు జనసాహితీ తన నైతిక మద్దతును తెలియజేస్తూందన్నారు. రచయితలకు పరిమితులుంటాయని, విప్లవోద్యమానికి దోహదకారులంగానే ఉండాలని, స్వచ్ఛంద ప్రతినిధులుగా సమాజానికి వుండాలని విరసంకు సూచించారు. భూస్వామ్య, సామ్రాజ్యవాద, వలస పెట్టుబడి, పురుషాధిక్య, హిందూత్వ విధానాలకు వ్యతిరేకంగా వుద్యమించాలని కోరారు.

అశ్లీల సాహిత్య ప్రతిఘటన వేదిక ప్రతినిధి ఈదర గోపీ చంద్ మాట్లాడుతూ గుంటూరు ఎసి కాలేజీ విద్యార్థిని ప్రసన్నలక్ష్మి, విజయవాడ శారదా కాలేజీ విద్యార్థిని శ్రీలక్ష్మి సంఘటనలపై వేదిక ఖండిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అశ్లీల సాహిత్యం, మీడియా, సినిమాలలో చిత్రీకరణలకు వ్యతిరేకంగా విరసం కృషి చేయాలని కోరారు.

పుస్తకావిష్కరణలు

1. మెట్ల మీద కథ సంపుటిని ప్రముఖ కథ రచయిత్రి ప్రతిమ పుస్తకావిష్కరించారు. మిడ్కో రచనలు తనను ఎంతగానో ఆకర్షించాయన్నారు. మిడ్కో అంటే మిణుగుడుపురుగు అని అర్థాన్ని వివరించారు. చైతన్య రహితులను చైతన్య వంతం చేసే గుణం మిడ్కో రచనలకుందని కొనియాడారు. చీకటిలో మెరుపులాంటి మిణుగుడు పురుగులాగా "మెట్ల మీద" మిడ్కో కథలు వుంటాయన్నారు.

2. గంగానమ్మ కథల పుస్తకాన్ని మధురాంతకం నరేంద్ర ఆవిష్కరించారు. స్వేచ్ఛా సాహితీ ప్రచురించిందని తెలిపారు. గంగానమ్మ కథల పుస్తకంలో తీరప్రాంత గ్రామీనా మత్స్యకారుల జీవితాలు ప్రతిబింబించాయన్నారు. ఒక కుటుంబంలో స్త్రీ తానే పనికి వెళ్ళి కుటుంబాన్నిపోషిస్తూందని, పురుషుడు స్త్రీ తెచ్చే ఉపాధిపై ఆధారపడతాడనే విషయాలను చిత్రీకరించిందని తద్వారా బలహీనులను బలవంతులు ఎలా దోచు కుంటారనేది బోధపడుతుందని వివరించారు. గంగానమ్మ కథలలో సామాజిక నీతి వుంటుందని కొనియాడారు.

విరసం 21వ రాష్ట్ర మహాసభల్లో ఆవిష్కరించిన పుస్తకాలు

1. అల్లం రాజయ్య సాహిత్య	- ఆవిష్కర్త	పాణి
2. ఆశల దారి (కవితా సంకలనం)	- ,,	ఖాసీం
3. అలలు (కవితా సంకలనం)	- ,,	అశోక్ కుమార్
4. కె.వి.ఆర్. కార్యదర్శి నివేదికలు	- ,,	యస్. లక్ష్మారెడ్డి
5. చితా భస్మం నుండి (కవితా సంకలనం)	- ,,	పాపినేని శివశంకర్
6. సాల్వాజుడుం తీరుతెన్నులు	- ,,	యన్. నర్సింహారావు
7. కళ్ళ ముందరి చరిత్ర (వ్యాస సంకలనం)	- ,,	కొల్లా రాజమోహన్
8. తెలంగాణా వ్యాసాలు	- ,,	రాఘవాచారి
9. అంటరాని వసంతం (నవల)	- ,,	తాటి శ్రీ కృష్ణ

3. సాహితీ వ్యాసాలు :- చలసాని ప్రసాద్ రచించిన సాహితీ వ్యాసాల ప్రచురణలు - 2008 పుస్తకాన్ని కాకారాల ఆవిష్కరించారు. "భూమి - సంస్కృతి - నాగరికత " అనే అంశాలపై సమగ్రమైన వివరణ ఈ వ్యాసాలలో లభించాయని తెలిపారు.

4. రామాయణం - రామసేతువు - పౌరాణికమా! పుస్తకాన్ని కాంత్రికార్ ఆవిష్కరించారు. రామాయణం ఒక 'రంకు", భారతం ఒక "బొంకు". అని రెండు ముక్కలలో క్రాంతికార్ తేల్చేశారు. రాముడు - రావణుడు - కృష్ణుడు లాంటి కధలకు వ్యతిరేకంగా ఒక ఉద్యమ రూపం తీసుకురావాలని కోరారు. అక్షరాలను ఆయుధాలుగా మలచాలని కోరారు.

పాటలు

ప్రజా పాటలకు ప్రత్యేక ఆకర్షణ వుంది. ప్రత్యేకంగా ప్రజల దైనందని జీవిత సమస్యల పైన, శ్రమపైన పాడే పాటలకు ప్రజలలో పెద్ద సవ్వడి. ప్రజలలో ఒకరుగా మెలిగి,వ్యక్తిగత ఆస్తి, వ్యక్తిగత స్వార్థం మరచి ప్రజలు, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే, వారికోసం ఉద్యమించి దొంగ ఎదురు కాల్పులలో అమరులైనా అమర వీరుల పాటలంటే విప్లవాభిమానులకు ఎంతో మక్కువ, రాజ్యం యొక్క హంతకముఠాకు బలైన ప్రజాసంఘాల నాయకుల పాటలను మహాసభ ప్రతినిధులు గొంతు కలిపి పాడారు. పాటకు ప్రతిస్పందనలు ఇచ్చారు. రూగోవా ధ్వనులు చేశారు. విరసం 21వ రాష్ట్ర మహాసభలలో అరుణోదయ కళాకారుల బృందంలో ఒక గాయకురాలుగా, విమల బృందం పాటలకు ఒక కోరస్‌రాలుగా, అతిచిన్న వయస్సురాలైనా కా॥ అమూల్య ప్రత్యేక ఆకర్షణగా నిలచింది. బహిరంగ సభలో ఖాశీం, కళ్యాణరావులు వక్తలుగా మాట్లాడుతూ కూడా అతి చిన్నవయస్సులో కూడా ముళ్ళకిరీటాలను తమ నెత్తిన వేసుకున్నారని అమూల్యను ఘనంగా కీర్తించారు. అమూల్య ప్రధాన గాయికురాలుగా కోయినల్ల కోయిలా..., నేనెట్లా వచ్చేను ఓ ఆదివాసి..., ఎన్ని సార్లు ఈ ఘోరాలు ఓ దళితన్నా.... అంటూ దళితుల, ఆదివాసిల సమస్యలపై తన పాటల ద్వారా సభికులను చైతన్య పరిచి, హృదయాలను కదిలించింది, కరిగించింది. విప్లవోద్యమానికి, శ్రమ సంస్కృతికి ఆట-పాట- మాటనై నేనున్నాని తన వారసత్వాన్ని అందరికి తెలియజెప్పింది. అమరుల బంధుమిత్రుల సంఘం గుంటూరు జిల్లా నాయకుడు ఉప్పుకృష్ణా బృందం దొంగల ఎదురుకాల్పుల్లో కనుమూసిన... అంటూ పోలీసులు పట్టుకుని కాల్చి చంపిన అమరుల గురించి పాడారు. మరో ఆరు పాటలను విమల బృందం పాడారు. విప్లవ సాహిత్యం...., నందిగ్రాం........, తల్లి శవం ప్రక్కన పిల్ల పాలకేడవగ..., తెలంగాణా..., గుండె నెదిరించావో... గుండ్లనెదిరించావో సహదేవ... సైనికులం... ప్రజా సైనికులం.., ఎర్ర సైనికులం అంటూ మహా సభ రెండు రోజులు ఆది నుండి చివరి వరకు ముగింపు వరకు వందల మంది ప్రతినిధులను తమ రోజువారి కార్యక్రమాలను మరచి మహాసభలు పూర్తి చేసుకుని నూతనోత్సహంతో పయనించేలా విమల బృందం పాటలు పాడారు. ఇతర జిల్లాల విరసం ప్రతినిధులు కూడా తమ కలాన్ని... గళాన్ని గొంతెత్తి చాటారు. ❖

కార్యదర్శి నివేదిక : ❖ వి. చెంచెయ్య

'విరసం తన కలాల కత్తుల్ని మరింత పదును పెట్టుకోవాలి!'

(2008 జనవరి 5)

విప్లవ రచయితల సంఘం 21వ రాష్ట్ర మహాసభలకు వచ్చిన ప్రజాస్వామిక వాదులకు, సాహిత్య ప్రియులకు విప్లవాభివందనాలు. 2006 జూన్ 10, 11 తేదీలలో హైదరాబాద్‌లో జరిగిన విరసం 20వ మహాసభలలో విరసం కార్యదర్శిగా ఎన్నికయినప్పటి నుంచి ఈ ఒకటిన్నర సంవత్సరాల విరసం కార్యకలాపాలకు సంబంధించిన నివేదిక యివ్వడం నా బాధ్యత. ఈ బాధ్యతను సాంకేతికమైనదిగానేగాక విరసం నడవడికకు సంబంధించినదిగా కూడా భావిస్తున్నాను. విరసం సుదీర్ఘ ప్రయాణంలో ఒకటిన్నర సంవత్సరాల కాలం చాలాచిన్నదే కావచ్చు కానీ, మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానం ప్రాపంచిక దృక్పథంగా పనిచేస్తున్న విరసానికి అది కూడా ప్రాధాన్యం కలిగిందే అవుతుంది.

గత మహాసభలకు ముందు విరసం మూడు నెలలపాటు ప్రభుత్వ నిషేధానికి గురయిన విషయం తెలిసిందే. అప్పటికి 35 సంవత్సరాల చరిత్రలో అరెస్టులకూ, కుట్రకేసులకూ, రకరకాల పోలీసు నిర్బంధానికీ అలవాటు పడివున్నా, ప్రభుత్వ నిషేధం విరసానికి ఒక కొత్త అనుభవమే. ఊహించని విధంగానే తెలుగు సాహిత్య ప్రపంచం ఆ కష్టకాలంలో విరసానికి అండగా నిలిచింది. పోరాట స్ఫూర్తితోనే నిషేధపు సంకెళ్ళను తెంచుకున్న విరసం గత మహాసభలలో 'రచయిత ప్రజల మనిషి' అని మరొకసారి చాటి చెప్పింది. నాలుగ్గంటలపాటు సుదీర్ఘంగా సాగిన ఆ సదస్సులో విరసం వేదికపై నుంచి షుమారు 20 మంది రచయితలూ, రచయిత్రులూ, 'రచయిత ప్రజల మనిషి' అని ముక్తకంఠంతో నినదించారు. విరసం ఆ విధంగా ప్రజలపట్ల తన బాధ్యతను గుర్తు చేసుకుంది.

ప్రపంచ వ్యాప్తంగానే గ్లోబలైజేషన్ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్న దశయిది. అమెరికా బ్రిటన్‌ల కుయుక్తులతో, అంతర్జాతీయ ద్రవ్యసంస్థల కుత్సితపు ఎత్తుగడలతో, బహుళజాతి సంస్థల దోపిడీ యావతో గ్లోబలైజేషన్ కార్యక్రమం సజావుగానే సాగుతోంది. నోట్లో నాలుక లేనట్టు కనిపించే భారత ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ఆబాటలోనే నడుస్తున్నాడు. బాబ్రీమసీదు ఘటనతో బలం పుంజుకున్న భారతీయ జనతాపార్టీ ఇటీవల ప్రధాన ప్రతిపక్షంగా ఉంటూ మరొక బాబ్రీ మసీదు కోసం ఎదురు చూస్తూ వుంది. కరుణానిధి అందించిన రామసేతు ఆయుధం కూడా పనిచెయ్యక దిక్కులు చూస్తుండగా, నాలుగు ఉత్తరాది రాష్ట్రాలలో చేజిక్కిన అధికారంతో మళ్ళీ మతం కోరలు సాచడానికి ప్రయత్నిస్తూ వుంది. నక్సలైట్లతో చర్చలు జరుపుతానంటూ అధికారానికొచ్చిన వైయస్ రాజశేఖరరెడ్డి మూడు నెలలు దాటీ దాటకుండానే బూటకపు ఎన్‌కౌంటర్లు ప్రారంభించి గత మూడేళ్ళ కాలంలో ఎందరో విప్లవకారుల్ని పొట్టన పెట్టుకున్నాడు. గన్ను పట్టిన విప్లవకారులతో బాటు పెన్ను పట్టిన చంద్రమౌళి, రాజమౌళి వంటి విప్లవ రచయితల్ని సైతం హత్య చెయ్యడానికి సంకోచించలేదు. ప్రస్తుతం ముఖ్యమంత్రి భూదాహం అనే వ్యాధితో సతమతమవుతున్నాడు. ఇక నామపక్షీయుల సంగతి సరేసరి. కుడి ఎడమయితే పొరపాటు లేదన్నట్టుగా అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ దాగుడుమూతలాడుతున్నారు. ప్రజల అవసరాలతో నిమిత్తం లేకుండా, పార్టీ అవసరాల కోసం, ఎప్పుడు అనుకుంటే అప్పుడు ప్రారంభించడానికి వీలుగా 'భూపోరాటం' అనే కొత్త సాధనాన్ని సంపాదించుకున్నారు. నక్సల్బరీ ప్రారంభించిన భూపోరాట సంప్రదాయాన్ని నవ్వులపాలు చేస్తున్నారు. తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు రైతు వేషం వేసుకుని నాగలి భుజానికెత్తుకున్నా, బలరాముడు కాలేక, కాలుకాలిన పిల్లిలా తిరుగుతున్నాడు. ఇప్పుడిప్పుడే వినిపిస్తున్న జై చిరంజీవ నినాదంతో షాకుకు గురయిన అధికార ప్రతిపక్ష పార్టీలు మతులుపోయి, గతులు చెడి తుచ్ఛ రాజకీయ మేఘ మథనంతో ప్రజలపై వరాల జల్లులు కురిపిస్తున్నాయి. ప్రజల కోరికతో నిమిత్తం లేకుండా కేవలం అధికారం కోసం తెలంగాణాను సైతం ఒక సాధనంగా వాడుకుంటూనే ఉన్నాయి. ఇదీ ప్రస్తుత రాజకీయ చిత్ర పటం. ఈ నేపథ్యమంతా విరసం తన కలాలకత్తుల్ని మరింత పదును పెట్టుకోవాలని స్పష్టంగా సూచిస్తోంది.

అది కాంగ్రెస్ రాజ్యమయినా, మతోన్మాద రాజ్యమయినా, రివిజనిష్టు రాజ్యమయినా ఆచరణలో రాజ్య స్వభావం ఒక్కటేనని నిరూపణ అవుతున్న దశలో మనం ఉన్నాం. ముదిగొండలో కాంగ్రెస్ అయినా, నందిగ్రామంలో సీపియం అయినా, వాకపల్లిలో పోలీసులయినా రాజ్యహింస ఒక్కటే అని రుజువయిన స్థితిని మనం చూడగలుగుతున్నాం.

విరసం కార్యవర్గ సభ్యుడు వరవరరావు నందిగ్రామ్ వెళ్ళారు. విరసం కార్యవర్గ సభ్యురాలు రత్నమాల నందిగ్రామ్‌తో బాటు సాల్వాజుడుం పరిశీలన కోసం ఛత్తీస్‌గఢ్‌కూ వెళ్ళారు. కార్యదర్శితోబాటు 11 మంది విరసం సభ్యుల బృందం ముదిగొండ వెళ్ళింది. విశాఖ విరసం వాకపల్లి వెళ్ళింది. అయితే ఇవన్నీ-రాజ్యహింసనూ, దాని స్వభావాన్నీ మరొకసారి బట్టబయలు చెయ్యగలిగాయే తప్ప, ఇంకా చెయ్యవలసింది ఎంతో ఉందనిపిస్తోంది. నక్సల్బరీ తర్వాత పశ్చిమబెంగాల్ ప్రభుత్వం 2007 మార్చి 14న మరోసారి మార్క్స్‌ను నందిగ్రామ్‌లో భూస్థాపితం చేసిందని వరవరరావు తన కవితలో అనవలసి వచ్చింది. ఈ అన్ని సమకాలీన సంఘటనలపైనా విరసం కవులు, విప్లవాభిమానులైన కవులు రాయగలిగినన్ని కవితలు రాశారు. 'అరుణతార'ను మరింత ఎరుపెక్కించారు. వరవరరావు, వేణుగోపాల్ వంటి వాళ్ళు సమకాలీన రాజకీయ, ఆర్థిక, సామాజిక సన్నివేశాలకు నిరంతర వ్యాఖ్యానాలు వివిధ పత్రికలలో అందిస్తూనే వున్నారు. విరసం సభ్యులు రుక్మిణి, చిన్నయ్య, కూర్మనాథ్, షఫీ, వరలక్ష్మి, రాము వంటి కథకులు కథన రంగంలో విజృంభిస్తూనే వున్నారు. 'శికారీ' సీరియల్ నవల ద్వారా పాణి అడవి నుంచి బయటకు వచ్చి బతకాలనుకుంటున్న ఆదివాసీల బాధల గాథల్ని చిత్రించాడు. పోలవరం లాంటి భారీ ప్రాజెక్టుల నిర్వాసితుల సమస్యల గురించీ, ప్రత్యేక ఆర్థిక మండళ్ళ దుష్ఫలితాల గురించీ విప్లవ రచయితలు తమ కలాలను కదిలిస్తూనే వున్నారు. గళాలు విప్పి మాట్లాడుతూనే వున్నారు. కడప జిల్లాలో యురేనియం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా కడప విరసం ఆందోళనలో పాల్గొన్నది. బంగ్లాదేశ్‌లోని హిందూ మైనారిటీల హక్కుల అణచివేత గురించి రాసినందుకు తన జీవించే హక్కును కూడా పోగొట్టుకోడానికి సిద్ధపడిన తస్లీమా నస్రీన్‌పై ఎం.ఐ.ఎం. ప్రజాప్రతినిధులు చేసిన అప్రజాస్వామిక దాడిని నిరసిస్తూ విశాఖ విరసం సభ జరిపింది. గుంటూరు విరసం ఇతర ప్రజాసంఘాలతో కలిసి ధర్నా చేసింది. ఇంకా విరసం సభ్యులు అవకాశం దొరికిన అన్ని వేదికలపై మాట్లాడారు.

గత మూడేళ్ళుగా నెల్లూరు విరసం జులై 4న విరసం ఆవిర్భావ దినం సందర్భంగా సాహిత్య సదస్సులు జరుపుతోంది. గత జులైలో జరిగిన సదస్సులో నలభైయేళ్ళ నక్సల్బరీని పునరావలోకనం చేసుకుంది. శతజయంతి నేపథ్యంలో భగత్‌సింగ్‌ను స్మరించుకుంది. నూరేళ్ళ గోర్కీ 'అమ్మ'ను పలుకరించింది. 'అమ్మ' నవల గురించీ, భగత్‌సింగ్ గురించీ సిటీ యూనిట్ మార్చిలోనే సభలు పెట్టింది. అక్టోబర్ మాసాన్ని నక్సల్బరీ శ్రీకాకుళ పోరాటాల చైతన్య స్ఫూర్తికి సంకేతంగా భావించి, అక్టోబర్ 1న సిటీ యూనిట్ హైద్రాబాద్‌లో జరిపిన సభ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. శ్రీకాకుళ పోరాట ప్రారంభానికి సంకేతమయిన లేవిడి గ్రామంలో విశాఖ విరసం అక్టోబర్ 31న మరొక సదస్సును నిర్వహించాలని ప్రయత్నించింది. పోలీసులు అనుమతి యివ్వకపోవడం వల్ల అది జరగవలసిన రీతిలో జరగలేదు. చివరి నిమిషంలో

అనుమతి యిచ్చి తమ బూటకపు ప్రజాస్వామ్య స్వభావాన్ని చాటుకున్నారు. తెలంగాణా ఒక రాజకీయ సాహిత్య ధోరణిగా స్థిరపడుతున్న ఈ సమయంలో విరసం దానిపట్ల అనుకూలంగా ప్రతిస్పందిస్తున్నది.

గత ఒకటిన్నర సంవత్సరాల కాలంలో సాహితీ మిత్రులు గడియారం రామకృష్ణశర్మ, జి.వి. సుబ్రహ్మణ్యం, మల్లవరపు జాన్, బొమ్మారెడ్డి, వల్లంపాటి వెంకట సుబ్బయ్య, వాసిరెడ్డి సీతాదేవి, యశోదారెడ్డి, పులికంటి కృష్ణారెడ్డి, చార్వాల్ రామకృష్ణ, డాక్టర్ గురుకుల మిత్రా, సహవాసి, ఉద్యమ మిత్రులు డాక్టర్ హరీష్, పున్నారావు గార్లు తమ జీవితాల్ని చాలించిన తరుణంలో వారినీ, వారి కృషినీ విరసం స్నేహపూర్వకంగా గుర్తు చేసుకుని సంతాపం తెలిపింది.

విరసం సాహిత్య సాంస్కృతిక సంస్థ. సాహిత్యం గురించే కాక, రాజకీయాలు, తత్వశాస్త్రం, అర్థశాస్త్రం, కులం, మతం, చరిత్ర, సంస్కృతి, సైన్సు తదితర అన్ని విషయాల గురించీ చర్చిస్తుంది. 2007 జనవరిలో కర్నూలులో జరిగిన సాహిత్య పాఠశాలలో 'అభివృద్ధి - విధ్వంసం - సాహిత్యంలో ప్రతిఫలనాలు' అనే అంశంపై చర్చించింది. ప్రస్తుత మహాసభల్లో 'భూమి - సంస్కృతి - నాగరికత' అనే అంశంపై చర్చించనుంది.

ఈ ఒకటిన్నర సంవత్సరాల కాలంలో విరసంపై నేరుగా ప్రభుత్వ నిర్బంధం పెద్దగా లేకపోయినా, ఎప్పుడయినా దానికవకాశం ఉంటుందన్న స్పృహ ఉండడం సహజం. ఆ నిర్బంధపు ఛాయలు మమ్మల్ని వెంటాడుతూనే వుంటాయి. వరవరరావు, కళ్యాణరావులపై నిషేధ సమయంలో పెట్టిన అక్రమ కేసులు ఇంకా అలాగే వున్నాయి. నాతో సహా వేణుగోపాల్, పాణి, రవిలపై పెట్టిన ఔరంగాబాద్ కుట్రకేసు ఇంకా విచారణకే రాలేదు. నిజామాబాద్ జిల్లాకోర్టు ఆహ్వానం కోసం ఎదురు చూస్తూనే వున్నాం. ఇంకా పాణి, పిన్నిక శ్రీనివాస్, కాశీం, మోహన్, ప్రశాంత్, రివేరాలపై కూడా కేసులు ఉండనే వున్నాయి. విరసం పుట్టినప్పటినుంచీ వీటికి అలవాటు పడింది కాబట్టి, అవి మరింత చైతన్య స్ఫూర్తిని కలిగిస్తాయే తప్ప, బాధ్యతలను మరీమరీ గుర్తుచేస్తాయే తప్ప, విప్లవ సాహిత్య సాంస్కృతిక ఆచరణ స్ఫూర్తికి ఆటంకం కాలేవు.

విరసం మొదట్నుంచీ సభ్యుల అధ్యయన స్థాయిని పెంచడానికి వివిధ ప్రక్రియలలో వర్క్‌షాపుల్ని నిర్వహిస్తూ వస్తున్నది. ఈ రెండు మహాసభల మధ్యకాలంలో కథలపైన మూడు, వ్యాసరచనపై ఒకటి మొత్తం నాలుగు వర్క్‌షాపులు నిర్వహించాం. 2007 మార్చ్‌లో అమరావతిలోను, జులైలో అనంతపురంలోను, అక్టోబర్‌లో షాద్‌నగర్‌లోను కథా వర్క్‌షాపులు జరిగాయి. జూన్‌లో మిర్యాలగూడలో వ్యాసరచనపై వర్క్‌షాపు జరిగింది. ఇరవయ్యేళ్ళకు పైగా విరసం కథలపైనా, సాహిత్య విమర్శపైనా, ప్రజాకళారూపాలపైనా వర్క్‌షాపులు నిర్వహిస్తూ ఎందరో కథకుల్ని, సాహిత్య విమర్శకుల్నీ, కళాకారుల్నీ తయారు చేస్తూనే వుంది. ముఖ్యంగా కథారచనపై విరసం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఆయా వర్క్‌షాపులలో వస్తువు గురించే గాక, శిల్పం గురించి కూడా ఆసక్తి కరంగా, ఉపయోగకరంగా చర్చలు జరిగాయి. వ్యాస ప్రక్రియపై ఇంతవరకు దృష్టి పెట్టకపోవడం ఆశ్చర్యకరమే అయినా, ఇప్పటికయినా దృష్టి పెట్టడం ఆవశ్యకమేనని మాకనిపించింది. బహుశ వ్యాసప్రక్రియపై తెలుగులో జరిగిన మొట్టమొదటి వర్క్‌షాపు కూడా ఇదే కావచ్చు. కొంతకాలంగా సిటీయూనిట్ నెలనెలా నిర్వహిస్తున్న అధ్యయన తరగతులు ఇటీవలి కాలంలో మందగించినా, మళ్ళీ పుంజుకుంటాయన్న నమ్మకాన్ని ఆ యూనిట్ కలిగిస్తోంది.

విరసం భావ ప్రచారానికి ప్రధానమైన వాహిక 'అరుణతార' మాస పత్రిక. ఆర్థిక కష్టాల్నేగాక, రచనల సమస్యల్నీ అధిగమిస్తూ ఎప్పటికప్పుడు అరుణతార తన పాఠకుల్ని నెలలో, రెణ్ణెల్లకో పలకరిస్తూనే వుంది. 2006 జూన్ మహాసభల తర్వాత డిసెంబర్ వరకు 5 సంచికలూ, 2007లో మొత్తం 6 సంచికలూ వచ్చాయి. 2007లో మాసపత్రికే అయినా, ద్వై మాస పత్రికగా వచ్చింది. అరుణతారను రెగ్యులర్‌గా నెలనెలా తేవడానికి ఇంకా పటిష్టంగా ప్రయత్నించవలసే వుంది. అయితే విరసం దృష్టి ప్రధానంగా రచనల స్థాయిపైనే వుంటుందన్న విషయాన్ని పాఠకులు గుర్తించే వుంటారు. ఈ రెండు మహాసభల మధ్యకాలంలో అరుణతారకు సంబంధించి రెండు ప్రత్యేక సంచికల్ని తెచ్చాం. 2006 డిసెంబర్ సంచికను సాహిత్య విమర్శ ప్రత్యేక సంచికగా, 2007 మార్చ్, ఏప్రిల్ సంచికను వల్లంపాటి వెంకట సుబ్బయ్య ప్రత్యేక సంచికగా తీసుకువచ్చాం. 2002, 2003 సంవత్సరాలలో సాహిత్య విమర్శతో ప్రత్యేక వ్యాస సంకలనాలను తీసుకు వచ్చినట్టుగా, ఇటీవల తీసుకు రాలేకపోయిన లోటును ఈ రెండు సాహిత్య విమర్శ ప్రత్యేక సంచికలూ పూరిస్తున్నాయి.

ఈ మధ్యకాలంలో అరుణతారలో రెండు కొత్త శీర్షికల్ని ప్రవేశపెట్టడం జరిగింది. 'అజ్ఞాత హృదయం' శీర్షికన ఉద్యమ కార్యకర్తల జీవితాల్ని అక్షరీకరించడం ఒకటయితే, పిల్లల కోసం ప్రవేశపెట్టిన శీర్షిక మరొకటి. పిల్లల శీర్షికలో కూర్మనాథ్, శశికళ మొదలైన విరసం సభ్యులే గాక ఇతరులూ రాస్తున్నారు. ఇందులో వచ్చిన వత్తులు లేని గేయాలు, సంయుక్తాక్షరాలు లేని కథలు పిల్లలలో పఠనాసక్తిని పెంచడానికి ఉద్దేశించినవి. పిల్లలలో సామాజిక దృష్టిని పెంచే విధంగా కూడా ముందు ముందు ఈ శీర్షికను మరింత ఉపయోగకరంగా నడపవలసిన అవసరాన్ని విరసం గుర్తించకపోలేదు. అరుణతారలో ఇటీవల మరొక విశేషం ఏమిటంటే - యువ విరసం సభ్యుడు పి. మోహన్ ప్రజల బాధలనూ, గాథలనూ, ఆవేదననూ, ధిక్కారాన్నీ చిత్రించిన వివిధ దేశాల చిత్రకారుల గురించి పరిచయం చెయ్యడం. ముందుతరం విరసం సభ్యులు వేణుగోపాల్, రుక్మిణి, ఉదయమిత్ర, నాగేశ్వరాచారి, శశికళ మొదలయిన వారితోబాటు ఒక దశాబ్దకాలంగా విరసంలోకి వచ్చిన సభ్యులు వడ్డెబోయిన శ్రీనివాస్, పిన్నిక శ్రీనివాస్, కూర్మనాథ్, కాశీం, పి. కోటయ్య, వరలక్ష్మి, రాము, షఫీ, ప్రశాంత్, బాసిత్, సైదులు, పచ్చల కిరణ్‌కుమార్, రాంకీ, పరిమళ, తుర్లపాటి రామమోహనరావ్ తదితరులు కవితలు, కథలు, వ్యాసాలు రాయడంలో చేస్తున్న కృషి విరసం సజీవ భవిష్యత్తుకు నిదర్శనంగా కనిపిస్తున్నది.

ఈ ఒకటిన్నర సంవత్సరాల కాలంలో విరసం రాష్ట్ర సంస్థగానీ, విరసం సభ్యులుగానీ 20 పుస్తకాల దాకా వెలువరించారు. నల్లూరి రుక్మిణి నవల 'నర్రెంకసెట్టుకింద', మోహన్ కవిత్వం 'కిటికీ పిట్ట', త్రిపురనేని మధుసూదనరావు సమగ్ర సాహిత్యంలో భాగంగా మొదటి సంపుటం 'కవిత్వం - చైతన్యం', కౌముది రచనల సంకలనం 'తరాలపల్లె', ఎన్. వేణుగోపాల్ 'నవలా సమయం', అమెరికా యుద్ధోన్మాదం మీద వ్యాస సంకలనం 'రాబందు నీడ', చెలిమి దీర్ఘ కవిత 'మానాల', వరవరరావు 'జైలు రాతలు', 'తెలంగాణా విమోచనోద్యమం - తెలుగు నవల', కవిత్వం 'అంతస్సూత్రం', ఉదయమిత్ర కథలు 'అమ్మను జూడాలి', అజ్ఞాత యోధుల, కవుల కవిత్వం 'కవిత్వంపై గెరిల్లా', జంఝూవతి కవిత్వం 'వెన్నెలదారి', మంజీర కవిత్వం 'మంజీర మూడ్స్', గీతాంజలి కథాసంపుటి 'పహెచాన్', విరసం ప్రచురణ 'ఎరుపెక్కిన వెన్నెలపాట', పిన్నిక శ్రీనివాస్ కవిత్వం 'చెలికాడు', రివేరా కవిత్వం 'ప్రవాసి' మొదలైనవి ఆ ప్రచురణలు. వీటితోబాటు పుస్తక రూపంలో రాని, పత్రికలలో వచ్చిన ఎన్నో రచనలు - అన్నీ వెరసి విరసం సాహిత్య కృషికి నిలువుటద్దాలు.

సాహిత్య కృషితోబాటు సంస్థ నిర్మాణంపైన కూడా దృష్టి పెట్టాలనే ఉద్దేశంతో 'మనలో మనం మాట్లాడుకుందాం' పేరుతో విరసం ఒక ప్రశ్నావళిని రూపొందించి సభ్యులకు పంపి సమాధానాలు రాబట్టింది. సభ్యుల స్థితిగతులు, సాహిత్యకృషి, సామాజిక రాజకీయ చైతన్యం, అధ్యయనం సంస్థ నిర్మాణం పట్ల బాధ్యతలు, నాయకత్వం సంస్థను నడుపుతున్న తీరు, సభ్యుల మధ్య, నాయకత్వం పైన ఉన్న అసంతృప్తులు మొదలయిన అనేక విషయాలపైన సభ్యుల అభిప్రాయాలు రాబట్టడానికి చేసిన ప్రయత్నం ఇది. సభ్యుల విమర్శ, ఆత్మ విమర్శకు ఇది ఉపకరిస్తుంది. గతంలో 1979లో ఒకసారి, 1997లో మరొకసారి విరసం ఆత్మవిమర్శ నివేదికల్ని ప్రకటించి ఉంది. ఆ సంప్రదాయంలో భాగంగానే ఈ ప్రశ్నావళి. ఎంతమంది సభ్యులు సభ్యత్వం చెల్లిస్తున్నారు. ఎంతమంది అరుణతార తెప్పించుకొంటున్నారు మొదలయిన విషయాలను అలా వుంచితే, సభ్యుల చైతన్యస్థాయి, అధ్యయన పద్ధతి, ఆచరణ తీరుతెన్నులు గమనించి లోపాల్ని దిద్దుకోడానికి ఇది ఉపకరిస్తుంది. విమర్శ, ఆత్మవిమర్శ అన్నవి విరసానికి రెండు కళ్ళు.

భూమి - సంస్కృతి - నాగరికత

- ప్రొ. ఆర్.యస్.రావు

(ఆర్.యస్.రావుగారు ఆరోగ్య కారణాల రీత్యా రాలేకపోయారు. వారు పంపిన ప్రసంగ పాఠం)

మనిషికి మనిషికి ఉండే వైరుధ్యాన్ని ఐక్యత ప్రధానంగా ఒక సమాధానాన్ని చారిత్రికంగా గ్రహించి పొందు పరిచే ఒక సాధనం 'సంస్కృతి' అని చెప్పుకోవచ్చును.

సంస్కృతికి పునాది మానవశ్రమ. ఈ మానవ శ్రమ మనిషికి ప్రకృతికి కల వైరుధ్యంలో సంఘర్షణ ప్రధానంగా పుట్టేది. ఈ శ్రమని సరళీకృతం చేసే క్రమంలో సంస్కృతి పుడుతుంది. ఒక రకంగా చూస్తే దీన్నే నాగరికత అని కూడా అనవచ్చును. మార్క్స్ పూర్వకాలంలో నాగరికతను మనిషి - ప్రకృతి వైరుధ్యంలోనే చూడటం ముఖ్యం. సింధునాగరికత అన్నా, పాత, కొత్త రాతియుగము లాంటివన్నీ మనిషి ప్రకృతి మీద చేసే పోరాటం, దాని ఫలితాలు, దాని వలన వచ్చే సమాజ పునర్‌నిర్మాణము నాగరికతకి సూచనలుగా చెప్పడం జరుగుతుంది. మార్క్స్ ప్రకృతిలో భాగంగాఉండే మనిషి తన మీద తను చేసే పోరాటాలు కూడా నాగరికతలో భాగంగా చూడటం ప్రవేశ పెట్టాడు. తత్ఫలితంగా అంతవరకూ ప్రకృతి మీద మనిషి చేసే పోరాటంలో వచ్చిన జ్ఞానం మనిషి శ్రమని తగ్గించటంతో పాటు శ్రమ చెయ్యకుండా సమాజంలో భాగంగా ఉండే వర్గాలను పెంపొందించింది. మార్క్స్ తదనంతరం ప్రతి మానవుడు ఒక ఉత్పాదక శక్తిగా గ్రహించి సమసమాజానికి ఒక రూపకల్పన జరిగింది. పారిస్ కమ్యూన్ నుండి రష్యా, చైనా దేశాలలో సోషలిస్టు విప్లవాల ద్వారా నాగరికతకి ఒక కొత్త రూపకల్పన జరిగింది..

ఒక సమాజాన్ని అర్థం చేసుకునే క్రమంలో దాని ఆర్థిక నిర్మాణము ప్రథమంగా ఉంటుంది. మార్క్స్ పరిభాషలో సమాజ నిర్మాణము, ఆ సమాజము మిగులు ఉత్పత్తిని చేసే క్రమం, ఆ మిగులు ఉత్పత్తిని కొన్ని వర్గాలకు మాత్రమే చెందే క్రమం మీద ఆధారపడుతుంది. ఉదాహరణకు భూమి కేంద్రంగా ఉండే భూస్వామ్య సమాజంలో మిగులు ఉత్పత్తి భూమి మీద ఉండే ఆధిపత్యం ద్వారా భూస్వామ్య వర్గానికి చిందటమనేది ఒక సహజము, ప్రకృతి ధర్మముగా సమాజంలో అంగీకరించ బడుతుంది. అటువంటి సమాజంలో ఉండే భావజాలంలో సంస్కృతి ఒక స్థిరరూపంలో కనిపిస్తుంది. 'అన్నీ వేదాల్లోనే ఉన్నాయష' అని అగ్నిహోత్రావధానులన్నా, వేదాల్లో గణిత శాస్త్రం గురించి వెతికినా, వేదాల్లో విమానాల గురించి వెతికినా, రామాయణంలో ఆధునిక రాజ్యాంగాన్ని వెతికే క్రమంఅయినా ఒక స్థిరత్వాన్ని ప్రమాణంగా చూసే కార్యక్రమంలో భాగం భూస్వామ్య సంస్కృతి. మార్పు, చలనం చూడలేని సమాజం భూస్వామ్య సమాజం. (రామారావుగారి సంకల్పం గురించి భారతిగారు వ్రాసినపుడు భూస్వామ్య సంస్కృతిలో పుట్టి పెరిగిన సుభద్రమ్మ స్థిరాస్తి కేంద్రంగా ఆలోచన ఉండే మనిషి. కుటుంబంలో చరాస్తి ప్రవేశించి నపుడు మారిన ఆచరణను అవగాహన చేసుకోలేని సంస్కృతి అంటే భూస్వామ్య సంస్కృతి సుభద్రమ్మది.) మన భూస్వామ్య సమాజంలో కులం చాలా ప్రధానంగా ఉంటూ వచ్చింది. భూస్వామ్య సంస్కృతి ఐక్యత ప్రధానంగా, కులాల మధ్య ఐక్యతను ప్రధానంగా చూపెట్టడానికి ప్రయత్నం చేస్తుంది. ఆది శంకరుడన్నట్లు పుట్టుకలోకులం కాదు, జ్ఞానంతో కులం వస్తుంది అన్నది ఒక భాష్యం. సంస్కృతికి, నాగరికతకి పునాది అయిన మానవ శ్రమ వైరుధ్యంలో ఐక్యత కాకుండా ఘర్షణ ప్రధానంగా ముందుకు వచ్చినపుడు ప్రత్యామ్నాయ సాంస్కృతిక రూపాలు సమాజం ముందుకు వస్తాయి. ఉదాహరణకు 'గ్రామాలకు తరలి వెళ్ళండి' కార్యక్రమంలో పుట్టిన కళారూపాలు సమాజంలో ప్రచారంలో ఉన్న రూపాలను తీసుకుని సారాన్ని మార్చిన క్రమంలో పుట్టినవి జన నాట్యమండలి పాటలు.

పెట్టుబడి ప్రధానంగా సమాజ నిర్మాణం జరిగిన వ్యవస్థలలో సమాజం ఉత్పత్తి చేసే మిగులు పెట్టుబడి దారుకు సంక్రమించటం దాని ప్రధానలక్షణం. పెట్టుబడి దారుడు పెట్టుబడికి మూలమైన ఫైనాన్స్ కేంద్రంగా చూసే విధానం సామ్రాజ్యవాదానికి మూలం. భూమి కేంద్రంగా ఉన్న సమాజంలో సామాజిక సంబంధాలు భూమిపై ఉండే అధికారం ద్వారానే నిర్దేశించబడితే, ఫైనాన్స్ కాపిటల్ కేంద్రంగా ఉన్న సమాజంలో ఇవి ఫైనాన్స్ క్యాపిటల్ మీద ఉండే అధికారం ద్వారానే నిర్దేశించబడతాయి. ఒక అప్పు ఇవ్వగలిగిన ప్రపంచ బ్యాంకుగాని, అప్పు ఇప్పించే అమెరికన్ సామ్రాజ్య వాదులు కాని, అలాగే మిగిలిన ఫైనాన్స్ క్యాపిటల్ అధికారం కాని సామాజకి సంబంధాలను నిర్దేశిస్తాయి. ఆ పెట్టుబడికి మానవ శ్రమ ఉత్పత్తికి కేంద్రమని కాని మిగులు ఉత్పత్తికి మూలమని కాని భావజాలంలో అంగీకరించదు. అందువలననే మనిషి శ్రమ కంటే మనిషి విలాస వస్తువుగా చూసే క్రమం ఈ సమాజంలో ముఖ్యంగా

గత సంవత్సర కాలంలో ఆరుగురు విరసం సభ్యుల కుటుంబాలలో చోటు చేసుకున్న విషాదం మా గుండెల్ని పిండి వేసింది. గత డిసెంబర్‌లో కళ్యాణరావు కుమార్తె జ్యోత్స్న అనారోగ్యంతో మరణించడం, నిన్న డిసెంబర్‌లో అల్లం రాజయ్య కుమారుడు కిరణ్‌కుమార్ అమెరికాలో దుండగుల కాల్పులకు బలి కావడం విరసం సభ్యులనే కాదు, ప్రతి ఒక్కరినీ శోక సముద్రంలో ముంచాయి. అలాగే షరీఫ్ తండ్రి, ఉదయ్ తల్లి, రాఘవాచారి సోదరి, పద్మకుమారి సోదరుడు చనిపోవడం మాకెంతో బాధను కలిగించాయి.

ఈ టర్మ్‌లో విరసం చెయ్యాలనుకొని చెయ్యలేకపోయిన పనులు రెండున్నాయి. వాటిలో సంస్థ అవగాహనను, చైతన్యాన్ని పెంచుకోవడానికి 'సాహిత్య సాంస్కృతిక రంగంలో మార్క్సిజం లెనినిజం మావో ఆలోచనా విధానం', 'సాహిత్య సృజన కూడా వర్గపోరాటంలో భాగమే' వంటి విషయాలపై వ్యాసాలు రాసి, చర్చించి సంస్థాగత పత్రాలుగా తయారు చెయ్యాలన్నది ఒకటి. నలభై యేళ్ళ నక్సల్బరీ ప్రభావం గురించి ఒక వ్యాస సంకలనం తీసుకు రావాలన్నది రెండోది. ఈ వ్యాస సంకలనానికి సుదీర్ఘ కాలం అధ్యాపక ఉద్యమ కార్యకర్తగా పనిచేసి పదవీ విరమణ పొందిన బాలల గేయ రచయిత సమతారావు గారు స్వచ్ఛందంగా ఆర్థిక సహాయాన్ని ప్రకటించడం మాకెంతో సంతోషదాయకం. ఈ మార్చిలోగా ఈ పుస్తకాన్ని తీసుకురాగలమని విరసం తరఫున హామీ యిస్తున్నాను.

అనుకొని చెయ్యలేకపోయినవి ఇవైతే, అసలు చెయ్యవలసి ఉండి అనుకోని పనులు కూడా ఎన్నో ఉండి ఉంటాయి. ఎందరో విరసం మిత్రులు, అభిమానులు ఎప్పటికప్పుడు మా గమనానికి శక్తివంచన లేకుండా తోడ్పడుతూనే వున్నారు.

ఈ సాహిత్య, సాంస్కృతిక ప్రస్థానంలో మాకు సహకరిస్తూ, మాతోబాటు నడుస్తూ, మాకు సలహాలిస్తూ, మా సలహాలను స్వీకరిస్తూ, కొన్నిటిని తిరస్కరిస్తూ వస్తున్న విరసం మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటూ - సెలవ్.

విప్లవం వర్ధిల్లాలి !

విప్లవ రచయితల సంఘం వర్ధిల్లాలి ! ❖

సంస్కృతి అఖండమా!

-హరగోపాల్

(విరసం మహాసభలో ప్రసంగ పాఠం)

శ్రామిక సంస్కృతి సార్వజనీనం. అందుకే "ప్రపంచ కార్మికులారా! ఏకం కండి" అనే నినాదం ముందుకు వచ్చింది. సంస్కృతి నిరంతరం మారుతూ వుంటుంది. వివిధ సంస్కృతుల మధ్య వైరుధ్యం వుంటుంది. ప్రజాస్వామిక సంస్కృతి అంటే అన్ని మతాలను గౌరవించాలి. అసల. మతం నుండి మనిషి స్వేచ్ఛాజీవి కావాలి. ప్రతి మతంలోను అణ చేత వుంది. క్రిస్టియన్ - ఇస్లాం- హిందూ మతాలు తూర్పునుండి పశ్చిమానకి, పశ్చిమం నుండి తూర్పుకి వలస వాదుల ప్రభావం వలన, ప్రచారం వలన మత మార్పుడులు జరుగుతున్నాయి. 3 దశలలో మార్పులు జరిగాయి. హిందూ మతంలోనే కుల సమస్య ప్రధానమైనది. మతం మార్పిడి జరిగిన కుల సమస్య రూపు మారని పరిస్థితి. మతం మంచిని కూడా చెప్పింది. దాన - ధర్మాలు, దయగుణం - మానవత్వం - సహాయం లాంటి మంచి గుణాలు కూడా మతంలో వున్నాయి. ఇదే సందర్భంలో ప్రతి మతం మరొకరి మతస్తులను అణచివేతకు కూడా గురిచేశారు? దీనికి గల కారణాలు పాలక వర్గాల (మత పెద్దల) స్వార్థం స్వప్రయోజనాలు దాగి వున్నాయి. నేడు సామ్రాజ్యవాద విష సంస్కృతి ప్రమాదకరమైనది. హిందూత్వ శక్తులు సంస్కృతి అఖండము అంటున్నాయి. ఒక వైపు హిందూత్వ శక్తులు, మరోవైపు సామ్రాజ్యవాద విష సంస్కృతి ఈ సమాజంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. స్వదేశీ పేరుతో అధికారంకి వచ్చి విదేశీ విధానాలు అమలు పరిచింది బిజెపి. స్వదేశీ నినాదం ఏమైంది? కాశ్మీర్ అంతర్భాగం అయితే వదులుకుంటారా? కలుష కుంటారా? బిజెపికి నేడు సవాలక్ష ప్రశ్నలుగా మిగిలాయి. బ్రహ్మణీజం, బహుజనిజం ... నేడు. యుపి ప్రయోగం ఏపి ప్రయోగం చేయ చూస్తున్నారు ... ప్రకృతిని జయించగలిగినవాడు, మార్చగలిగిన వాడు, తనను తాను మార్చుకుంటాడు. మనిషికుండే చైతన్య స్థాయే సంస్కృతి. మనిషి ... సహజత్వాన్నికోల్పోతున్నాడు. అసహజత్వాన్ని క్రోడీకరించుకుంటున్నాడు. అఖండ సంస్కృతి అంటే నిరంకుశ సంస్కృతి అవుతుంది. అఖండ సంస్కృతి సామ్యవాద సంస్కృతి కాదు. నేడు గుజరాత్ మోడీ పాలన ... క హిందూత్వ పాసిస్టు సంస్కృతికి ఒక చిహ్నం. గుజరాత్ నుండి అమెరికాకు వెళ్లిన ఎన్.ఆర్.ఐ.లు, గుజరాత్ పారిశ్రామిక వేత్తలు, విదేశీ గుజరాత్ పెట్టుబడి దారులు, ఈ రోజు మోడీని బలపరిచారు. ఈఎన్నిక సామ్రాజ్య వాదంలో భాగంగానే జరిగింది. గుజరాత్ కుల సంఘాలు, మత సంఘాలు బహిరంగంగా మోడీకి మద్దతును ఇచ్చాయి. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడుతుంది బి.జె.పి. ఆనాడు కరీంనగర్ జగిత్యాలలో భూమిలేని అన్నికులాల, పేదలందరు పెద్ద ఎత్తునా ఉద్యమం నిర్వహించారు. కాని నేడు క్రింది కులాన్ని పై కులాన్ని ప్రశ్నిస్తూంది. అదే క్రింది కులాలు ఒక దానిని ఒకటి గౌరవించుకోలేని, సమానంగా చూడలేని పరిస్థితి నేడు దాపురించింది. మానవ అస్తిత్వాన్ని కోల్పోతున్నాం. సామాజిక జీవనంలో సమిష్టితత్వాన్ని అలవరుచుకోవాలి. లేనిదాన్ని కోసం ఏ విధంగా నైతే పోరాటం చేస్తున్నామో! అలాగే ఉన్నది ఇవ్వాలి అనే చైతన్యం కావాలి. అఖండ సంస్కృతి అంటే ఆధిపత్య సంస్కృతి. నేటికి రాజ్యం యొక్క అండదండలతో కుల వ్యవస్థ బలంగానే వుంది. గతం కంటే కుల సంఘాలు నేడు బలంగా అభివృద్ధి చెందాయి. ఉదాహరణకు షెడ్యూల్డ్ కులాలోనే రిజర్వేషన్ ఫలాలు పొందిన మాలలకు, పొందలేని మాదిగలకు మధ్య వైరుధ్యం.

ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం. బిసిలుగా వున్నా ఎస్‌సిలను రజకులలో చేర్చాలని పోరాటం. పై కులాల వాళ్లను ప్రశ్నించటం? క్రింది కులాల మీదా ఆధిపత్యం వహించటం అనేవి నేడు సాగుతున్నాయి. క్రిస్టియన్, ఇస్లాంలపై (మైనార్టీలపై) దాడి రోజు రోజుకు పెరుగుతుంది. సామాజిక సమస్యలన్ని ఒకదానితో ఒకటిముడిపడి వున్నాయి. భూమి - భుక్తి- విముక్తి కోసం సామాజిక ఉద్యమాలు పెద్ద ఎత్తునా సాగుతున్నాయి. ప్రధానమైన మౌలిక సమస్యలపై పోరాటం సాగుతుంది. తను కూడా ఇతరుల మనుషుల లాంటి వాడినే అనే ఆలోచనలో మార్పు రావాలి. సాంస్కృతిక జీవనం కోసం ప్రత్యామ్నాయ సంస్కృతి తీసుకురావటం కోసం పోరాటం అవసరం. సంస్కృతి అనేది ఈ వర్గ సమాజం యొక్క ఉపరితల అంశం. వర్గ పునాది మారని సంస్కృతి మారదు. విశాలమైన ఆలోచన దృక్పధం మనిషికి నేడు అవసరం. ఏకులస్థులైనా, మతస్తుడైనా, అందరు మనుషులే అనే కనీసపు ఆలోచనైనా అలవరుచుకోవలసిన అవసరం వుంది. మన వనరులపై మన సార్వ భౌమాధికారాన్ని కాపాడుకోవాలి. సామ్రాజ్య వాద, భూస్వామ్య, హిందూత్వ శక్తుల విధానాలను వ్యతిరేకించటం ద్వారా, పోరాటం చేయుటం ద్వారా నిజమైన ప్రజాస్వామిక సంస్కృతిని తీసుకురాగలుగుతాం! ❖

ఉంటుంది. మార్క్స్ అన్నట్లు నిరుద్యోగం ఒక సంఖ్య మాత్రమే. నిరుద్యోగి ఒక మనిషి కాదు, ఒక ఉత్పత్తి శక్తి కూడా కాదు. అలాగే పేదరికం కూడా ఒక సంఖ్య మాత్రమే., పేదవాడు ఒక ఉత్పత్తి శక్తి కాదు. అలాగే అభివృద్ధి ఒక అస్తిత్వము - చైతన్యములో మార్పులు వచ్చే సామాజిక పరివర్తనగా కాకుండా పెరుగుదలే అభివృద్ధిగా చూసే భావజాలం ఒక కేంద్రంగా ఉంటుంది. భూస్వామ్య సమాజంలో పేదరికం, నిరుద్యోగం, అభివృద్ధిలేమి అనేవి ఒక ప్రకృతి సహజంగా కనిపిస్తే ఫైనాన్స్ క్యాపిటల్ వీటిని మనిషిలో ఉండే లోపాలుగానే గుర్తిస్తుంది. అభివృద్ధి చెందిన దేశాల సంస్కృతే ప్రపంచ సంస్కృతి గానూ, వాటి నాగరికతే ప్రపంచ నాగరికతగానూ ప్రచారం చెయ్యడం విస్తృతంగా జరుగుతుంది. ఫైనాన్స్ పెట్టుబడి కేంద్రంగా ఉండే సమాజం శ్రమ ప్రాధాన్యతని గుర్తించదు. శ్రమ ప్రాధాన్యంగా ఉండే సోషలిస్టు సమాజాలు రెండడుగుల వెనక్కి వేసిన సమయంలో, ఫైనాన్స్ పెట్టుబడి తన సంస్కృతినే ప్రపంచ సంస్కృతిగానూ, తన నాగరికతనే ప్రపంచ నాగరికతగానూ ప్రచారం చేసే తరుణంలో ఏది సంస్కృతి? ఏది నాగరికత? అనే ప్రశ్నలు ముందుకు వస్తాయి. మానవ శ్రమ మానవ సమూహాల నిర్మాణ, పునర్ నిర్మాణానికి కేంద్రం అనుకునే విరసం లాంటి సంస్థలు శ్రమకేంద్రంగా సంస్కృతని, నాగరికతని నిర్వచించే ప్రక్రియలు చేపట్టడం ద్వారానే సమాజ పురోగతి ఆధారపడి ఉంది. ఇటువంటి కార్యక్రమాలు ఆదిలో విరసం చేపట్టింది. దానిని ఉధృతం చేయవలసిన ఆవశ్యకత ప్రస్తుత తరుణంలో చాలా ఎక్కువగా ఉంది. ఆ కార్యక్రమాన్ని సఫలంగా విరసం చేస్తుందని నేను ఆశిస్తూ మీ ఆర్.ఎస్.రావు.

హైదరాబాదు,
5.1.2008 ❖

భూమి - నాగరికత - సంస్కృతి

-చలసాని ప్రసాద్

(విరసం మహాసభలలో ప్రారంభోపన్యాసం)

భూమి + నీరు = బంగారం

నాగరికత + సంస్కృతి = భూమి... ఇలా చెప్పుకుంటూ పోతే సంస్కృతికి 200 నిర్వచనాలకు పైగా వున్నాయి. శ్రమ నుంచి సంస్కృతి పుట్టింది. అపహరించటం, ఆరగించటం, ఆకర్షించటం ద్వారా కూడా సంస్కృతి పుట్టిందని అర్థం చేసుకోవచ్చు. వేమన, గురుజడ, జాషువా, శ్రీశ్రీలు శ్రమతో సంస్కృతికి సంబంధం వుందని చెప్పారు. "మతములన్ని మాసిపోవును అన్నాడు" సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు. ఉన్నవా లక్ష్మీ నారాయణ ఇదే కోణంలో మాలపల్లి నవల రచించాడు. ప్రజలకు, శ్రమకు మధ్య ఉన్న సంబంధం విడదీయరానిది. పాలక వర్గాలు మతాన్ని, మత సంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. నేడు మతతత్వం ప్రమాదరకరంగా తయారైంది. వర్ణం, కులం సామాజిక సమస్యలై పడగవిప్పాయి. 53 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ × కమ్యూనిస్టులు రెండు పార్టీలు, రెండు వర్గాలుగా వుండేవి. నిత్యం వర్గ సంఘర్షణ వుండేది. అదంతా నేడు ఎన్నికల పోరాటంగా మారిపోయింది. నార్ల వెంకటేశ్వరరావు (జర్నలిస్టు) కమ్యూనిస్టు సంస్కృతిని, విధానాలను తీవ్రంగా వ్యతిరేకించి, పాలకవర్గ సంస్కృతికి, విధానాలకు కొమ్ము కాశాడు. వాళ్ళ గెలుపుకి కృషి చేశాడు. కమ్యూనిస్టుల ఓటమికి కారణమయ్యాడు. విదేశీ సంస్కృతి, దేశీయ సంస్కృతి ఒకటి కాదు. సాహిత్య సాంస్కృతిక రంగాలలో "వర్గ పోరాటం" చేయటం వలన చదువుకున్న వారిని ఆకర్షించగలిగాం. తిరుపతిలో ప్రపంచ సంస్కృతం మహాసభలు జరిగాయి. సంస్కృతం, సంస్కృతి ఒకటి కాదు. ప్రపంచం మొత్తం మీద భారతీయ సంస్కృతి గొప్పది అంటానికి ఆస్కారం లేదు. ఏదీ సంస్కృతి అసలు? సంస్కృతికి మతానికి సంబంధం లేదు. శివాజీ, రుద్రమ దేవి, బ్రహ్మ నాయుడు (పల్నాడు) హిందూ సంస్కృతిని పరిరక్షించారనే వారందరు హింసను ప్రేరేపించిన వారే. హింస లేనిదేప్పుడు, ఘర్షణ అనివార్యం. లంబాడీ తండాలలో ఒక్కసారిగా కలిసిన తండాల ప్రజలు ఐక్యంగా కలిసి (చుట్టపు చూపుగా వచ్చిన వాళ్ళు, చాలా రోజులకు కలిసిన వారు, ఆనందం తట్టుకోలేక) బోరున ఏడుస్తారు. అది ఒకసంస్కృతి. బ్రిటీష్ వాళ్ల షేక్ హ్యాండ్ (చేతులు కలుపుకోవటం), అమెరికా వాళ్ళ ముద్దులు కూడా సంస్కృతిలో భాగమే. కోస్తా ఆంధ్ర వారికి సంక్రాంతిని పెద్ద పండగగా చేస్తారు. తెలంగాణా వాళ్ల విజయదశమిని (దసరా) పెద్ద పండుగగా చేస్తారు. ఎవరి సంస్కృతి వారిది. మానవ సంబంధాలు సంస్కృతి. ఆట-పాట, మాటలు, బాష్యా రూపాలు. ఆప్యాయత - ఆశక్తి - అనురాగాలు మానసిక మైనవి. ఇవన్ని సంస్కృతికి సంబంధించినవే! శ్రమ భౌతిక మైనది. కోతి నుండి మానవుడు పుట్టాడు. వ్యవసాయం నుండి సంస్కృతి పుట్టింది. నగరాల నుండి నాగరికత, శ్రమ నుండి సంస్కృతి విరజిల్లింది. కుల మతాలు విస్మరిస్తే దేశానికి మంచిది. మల, మూత్రాలు విసర్జిస్తే దేహానికి మంచిది. శ్రమ శ్రామిక సంస్కృతి.

మానవ ప్రమేయం లేనివి, సహజమైనవి, ప్రకృతి వనరులు లేదా సహజ వనరులు. ఉదాహరణకు భూమి - నీరు - గాలి - కొండలు - అడవులు, తదితరమైనవి. వివిధ రకాల వృత్తులు సంస్కృతిలో భాగం. సంస్కృతికి - నాగరికతకు తేడా ఏమిటి? వనరులను - ప్రకృతిని జయించి మానవుడు తయారుచేసుకున్న పనిముట్లు నాగరికత. వ్యవసాయం నుండి సంస్కృతి, నగరాల నుండి నాగరికత అభివృద్ధి చెందాయి. పుట్టాయి. జీవన విధానాన్ని బట్టి బట్టలు, వేషాధారణ, ఆలోచనలు, దృక్పధం వుంటాయి. ఆలోచన విధానం సంస్కృతి. నాగరికత భౌతికమైనది. మానవ ప్రమేయం ద్వారా నది నుండి కాల్వ - అడవి నుండి కలపను తయారు చేసుకున్నాడు. తద్వారా శ్రమ వలన సంస్కృతి. అభివృద్ధి క్రమం నుండి నాగరికత పెరిగిందని అర్థం చేసుకోవచ్చు.

❖

సౌహార్ద్ర ప్రతినిధుల సందేశాలు

సాహితీ మిత్రులు శ్రీ వి.చెంచయ్యగారికి....

నమస్కారం.

మీరు పంపిన విరసం 21వ రాష్ట్ర మహాసభల కరపత్రం అందింది. కృతజ్ఞతలు.

నిత్య నిర్బంధాలనూ, నిషేధాలనూ ఎదుర్కొంటూనే గత మూడున్నర దశాబ్దాలుగా తెలుగు సాహిత్యంలో ఒక ప్రధానమైన సాహిత్యోద్యమానికి నాయకత్వం వహిస్తున్న విప్లవ రచయితల సంఘానికి అభినందనలు.

'భూమి - సంస్కృతి - నాగరికత' అన్న ప్రధాన అంశాలపై ప్రయోజనకర మైన చర్చను చేపట్టిన 'విరసం' 21వ రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలని ఆం.ప్ర. అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఆకాంక్షిస్తున్నది. రాష్ట్రం నలుమూలల నుండి హాజరవుతున్నప్రతినిధులకు 'అరసం' శుభాకాంక్షలు తెలియజేస్తున్నది.

ఎస్వీ. సత్యనారాయణ
అధ్యక్షుడు,
ఆం.ప్ర. అభ్యుదయ రచయితల సంఘం.

గౌరవనీయ మిత్రులు చెంచయ్య (విప్లవ రచయితల సంఘం) గార్కి నమస్కరించి వ్రాయునది

2008 జనవరి 5, 6 తేదీలలో గుంటూరులో విరసం 21వ రాష్ట్ర మహాసభలు జరుగుచున్న సందర్భంగా విప్లవ జేజేలు తెలియచేస్తున్నాం. 4.7.1970న హైదరాబాద్‌లో విరసం ఏడు అంశాల ప్రణాళికతో ఏర్పడింది. మొదటి సంతకం శ్రీశ్రీ, చివరి 15వ సంతకం సి. ప్రసాద్. మొదటి మహాసభలు ఖమ్మంలో 1970 అక్టోబర్ ఎనిమిది, తొమ్మిది తేదీలలో సుబ్బారావు పాణిగ్రహినగర్‌లో జరిగాయి. నేడు 37 ఏండ్ల తరువాత 21వ మహాసభలు జాషువాప్రాంగణం (గడ్డిపాటి కళ్యాణ మండపం) గుంటూరులో జరుగుచున్నాయి. తిరుపతిలో 1979 సెప్టెంబర్ 29, 30 అక్టోబర్ 1న జరిగిన 7వ మహాసభలలో మార్క్సిజాన్ని శాస్త్రంగానే కాకుండా శస్త్రంగా ఆమోదించింది. 2000 సంవత్సరం వరకు సాహిత్య పాఠశాలలు అధ్యయన తరగతులు, వర్క్ షాపులు 30 వరకు నిర్వహించింది. లక్షలాదిమంది ప్రజలు ప్రభావిత మయ్యారు. వందలాదిమంది ఉద్యమకారులు అయ్యారు. కొంతమంది అమరులయ్యారు నిర్బంధం - అణచివేత పెరిగింది.సంస్థ నిషేధం చవి చూసింది. శ్రామిక వర్గం బావుటా విరసం జెండా - ఏజెండా ఆగమనాన్ని ఆపలేరెవ్వరు. సంకలనాలు - రచనలు నిషేధాలు, నిర్బంధాలు, అరెస్టులు, కేసులు, శిక్షలు కొనసాగుతూనే వున్నాయి. ఈ నేపధ్యంలో జరుగుచున్న సభలకు మరింత ప్రాధాన్యం వుంది. కొత్త తరం యువత రాలేకపోతున్నది ఆలోచించండి - చర్చించండి. సభలు జయప్రదం కావాలని కాంక్షిస్తున్నాం. "చరిత్ర విరసాన్ని సృష్టిస్తే... విరసం తెలుగు సాహిత్య రంగంలో చరిత్రను సృష్టించింది".

టి. శ్రీరామమూర్తి
అధ్యక్షుడు - ప్రజ చైతన్య సాహితీ వేదిక, విశాఖ మహానగరం, గాజువాక

విప్లవ రచయితల సంఘం 21వ రాష్ట్ర మహాసభకు జనసాహితి సందేశం

విరసం 21వ రాష్ట్ర మహాసభకు సందేశం యివ్వవలసిందిగా జనసాహితిని ఆహ్వానించినందుకు ముందుగా ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను. ఈ మహాసభ విజయవంతం కావాలని జనసాహితి మనసారా వాంఛిస్తోంది. తన సౌహార్ద్రతను ప్రకటించటానికి సంతోషిస్తున్నది.

ఒక రచయితల సంస్థ తన ఆశయ సాధనకొరకు 37 సంవత్సరాలు మొక్కవోని దీక్షతో కొనసాగటం, ఇరవై ఒక్క రాష్ట్ర మహాసభలు నిర్వహించుకో గలగటం, అందునా నిషేధాలూ, నిర్బంధాలను ఎదుర్కొంటూ నిలవటం, కొనసాగటం - సాహితీ సాంస్కృతికోద్యమ చరిత్రలో అరుదైన, చాలా ప్రాముఖ్యమైన విషయంగా చెప్పుకోవాల్సివుంది.

సభ్యులుగా సంస్థగా విరసం, రాజ్యం యొక్క హంతకదాడులు, నిర్బంధాలూ, నిషేధాలకు గురయినప్పుడు జనసాహితి తన రచనల ద్వారానేకాక చేతల్లో కూడా పాలకుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విరసంకు నైతిక మద్దతునందిస్తూ అండగా నిలబడిందని ఈ సందర్భంగా మహాసభకు గుర్తుచేస్తున్నాను.

కామ్రేడ్స్!

రచయితలుగా, సాహితీ సంస్థలుగా మన పరిమితుల్ని, పరిధుల్ని మనం నిరంతరం జ్ఞాపకం చేసుకుంటూ వుండాలి. సంస్కృతి ప్రజలది. ప్రజాసంస్కృతీ నిర్మాతలు వారే. రచయితలమైన మనం దానికి దోహదకారులం మాత్రమే. ఆ పరిధుల్లో కూడా మన ప్రాముఖ్యత చిన్నదో, నిర్లక్ష్యం చేయదగిందో కాదు. బహుముఖంగా సాగే ప్రజల జీవన సంఘర్షణ, సంఘటిత పోరాటాలుగా ప్రజ్వరిల్లితేనే కాలం చెల్లిన, అభివృద్ధి నిరోధక భూస్వామ్య - సామ్రాజ్యవాద వ్యవస్థలు అంతమౌతాయి. నూతన ప్రజాస్వామిక సంస్కృతీ నిర్మాణానికి వ్యవస్థీకృత అడ్డంకులు తొలిగి మార్గం సుగమవుతుంది. కష్టభరితమైన ఎన్నో ఎగుడు దిగుడులతో కూడిన ఈక్రమానికి పట్టే కాలమంతా భావజాల రంగంలో రచయితలు ప్రజా సాంస్కృతికోద్యమ కృషిగావించాలి. అందుకు మనం నిబద్ధ రచయితలం కావాలి. సాహిత్యోద్యమ రూపాలలో మనం నిరంతరం నిమగ్నం కావాలి.

భారతీయ భూస్వామ్య వ్యవస్థకు కాలం చెల్లి శతాబ్దాలయింది. వలస సామ్రాజ్యవాద పెట్టుబడి మనపై దురాక్రమించింది. రాచరిక భూస్వామ్య వ్యవస్థలను, తమ దోపిడీ కనువుగా మలుపుకుంది. భాష, మతము, విద్య తదితర సాధనాల ద్వారా మనల్ని సాంస్కృతికంగా పరాధీనుల్ని గావించింది. నాటినుండి సమ్మిళితంగా భూస్వామ్య సామ్రాజ్యవాద సంస్కృతులు. పాలకవర్గాల ఆధిపత్య సంస్కృతిగా పెత్తనంచేస్తూ ప్రజలను భావదాస్యంలో అణచివుంచుతూ సాంఘిక వివక్షలను పెంచి పోషిస్తూ సమస్త మౌఢ్యాలను ప్రజలపై రుద్దుతోంది. మతోన్మాద, కులోన్మాదాలతో ఫాసిస్టు తరహా క్రౌర్యాలను ప్రదర్శిస్తోంది. కుహనా స్వాతంత్ర్యాన్నీ, కుహనా ప్రజాస్వామ్యాన్నీ కుహనా లౌకిక వాదాల్నీ నిజమైనవిగా భ్రమింపజేయటంలో అలసట లేకుండా కృషిచేస్తోంది.

కాలం చెల్లిన అభివృద్ధి నిరోధక పరాధీన సంస్కృతులకు వ్యతిరేకంగా సాంస్కృతికోద్యమాన్ని నిర్మించి ప్రజలను విముక్తి గావించటానికి కృషిసల్పటమే నూతన ప్రజాస్వామిక సాంస్కృతికోద్యమ కర్తవ్యం. గత 17 సంవత్సరాలుగా అమలుజరుగుతున్న ప్రపంచీకరణలో సామ్రాజ్యవాదశక్తులు తమ ద్రవ్య చలామణితో దేశాన్నిముంచెత్తుతూ, రాజకీయ పరాధీనుల్ని గావిస్తూ, సాంస్కృతికంగా క్షీణ పతన విలువల హింసా, సెక్స్‌ల చిత్తకార్తె కుక్కల సంస్కృతిని వ్యాప్తి గావిస్తున్నారు. ఉపఖండంలో పాలక ముఠాలన్నీ హిందూ - ముస్లిం మతోన్మాదాలను సాకుతూ పనిగట్టుకు రెచ్చగొడుతున్నారు. రాజకీయాధికారాలకు కుల - మత విద్వేషాలను నిస్సిగ్గుగా వినియోగిస్తున్నారు. మతోన్మాద హిందూత్వ శక్తులను వర్ణ దురహంకారాన్నీ, పురుషాధిపత్య సంస్కృతినీ నేటి అర్ధవలస - అర్ధభూడల్ వ్యవస్థ పరిరక్షిస్తోంది. పెంచి పోషిస్తోంది. శ్రమజీవులనూ, మధ్యతరగతి వర్గాలను, దేశభక్త లౌకిక శక్తులనూ ఐక్యం కానివ్వకుండా పోస్టు మోడర్నిస్టు తునకల సిద్ధాంతం పేరుతో ప్రజల సంఘటిత శక్తిని బదాబదలు గావిస్తోంది. కార్పోరేట్ విద్యావ్యాపారులూ. రాష్ట్ర కేంద్ర పాలకులూ, ప్రపంచీకరణ దోపిడీ శక్తులూ ఏకమై ఇంగ్లీషు భాషా బానిసత్వంలో దేశాన్నీ, రాష్ట్రాలను ముంచెత్తుతున్నారు. పరాయి భాష (ఇంగ్లీషు)ల్లో తల్లకిందుల విద్యామాధ్యమాన్ని రుద్ది రెంటికి చెడ్డరేవళ్లను చదువుకున్న ఉ్రష్టపక్షులను తయారుచేస్తున్నారు.

మనవైన సాంస్కృతిక రూపాలు - సాహిత్యం, కళలు ద్వారా నేటి ఈ ఆధిపత్య సంస్కృతులకు, పక్కదారి పట్టించే ధోరణులకు వ్యతిరేకంగా మన పోరాటం ఎక్కుపెట్టాలి. కొనసాగించాలి. భావజాల రంగంలో సాగవలసిన ఈ పోరాటానికి విశాల ప్రాతిపదికలను రూపొందించుకోవాలి. అందుకై ఈ మహాసభ ద్వారా విరసం సాగించే చర్చలు, నిర్ణయాలు ఫలవంతం కావాలని జనసాహితి మనసారా వాంఛిస్తోంది.

కామ్రేడ్స్!

విరసం రాష్ట్ర మహాసభలు గుంటూరు పట్టణంలో జరగటం ఇది మూడవసారి. విరసం పుట్టుక కాలంనుండి ఒక కార్యకర్తగా మహాసభలకు హాజరవుతూండిన నేను, గుంటూరులో 1972 అక్టోబరులో జరిగిన 3వ మహాసభకు ఒక ప్రతినిధిగా హాజరయ్యాను. తర్వాత 1992 మే నెలలో ఇక్కడే జరిగిన మహాసభలో ఒక కళాకారునిగా "అప్పుల భారతం" యక్షగానం ప్రదర్శనలో ముఖ్య పాత్రధారునిగా పాల్గొన్నాను. 3వ దఫా ఇదే పట్టణంలో జరుగుతున్న ఈ 21వ మహాసభలో జనసాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సందేశమిచ్చే అవకాశం నాకు లభించింది. అందుకు మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

ఈ మహాసభ విజయవంతం కావాలని మరోసారి ఆకాంక్షిస్తూ..

విప్లవాభివందనలతో

దివికుమార్

ప్రధాన కార్యదర్శి, జనసాహితి

సందేశం

మాన్యమిత్రులు శ్రీ చెంచయ్యగార్కి నమస్కారం

మీరు ఆదరంతో పంపిన విరసం 21వ రాష్ట్ర మహాసభల ఆహ్వానం అందింది సంతోషం.

వయోభారం (83) నడక ఇంటికే పరిమితం కావడం వల్ల, ప్రయాణాలు మానుకోక తప్పనిసరైంది. 'సంస్కృతి'ని వికృతం చేస్తున్నారు. మానవీయ సంస్కృతిని చాటి చెప్పవలసిన అవసరం వుంది.

మహాసభలు సముచిత దిశా నిర్దేశం చేయగలవని ఆశిస్తూ సభలు జయప్రదం కావాలని ఆకాంక్షిస్తున్నాను.

మీ

జి. హనుమశాస్త్రి

విశ్లేషణ వ్యాసాలు

2007 : తెలంగాణ కథ

- ముదిగంటి సుజాతారెడ్డి

తెలంగాణ ప్రాంతీయ అస్తిత్వవాదం గత పదేళ్ల కాలం తెలంగాణ రచయితలను బాగా ప్రభావితం చేసింది. అట్లా అనేదాని కన్నా తెలంగాణ రచయితల్లో 1956 నుంచి తమ భాష తమ సాహిత్యం తమ సంస్కృతి పట్ల తెలంగాణాతేరులు చూపిన నిరాదరణ వివక్షలను ఎదుర్కొంటు చైతన్యపూరితులై తమ భాష సాహిత్య సంస్కృతులను అభిమానించటం తమ భాషయాసల్లోనే వ్రాస్తాం అనే పట్టుదల తమ సంస్కృతిని చిత్రించే కవిత, కథలు వ్రాయటం ఒక ఉద్యమరూపంగా అధిక సంఖ్యలో జరిగింది. ఆ అభినివేశమే తెలుగు సాహిత్యంలో తెలంగాణ ప్రాంతీయ అస్తిత్వ ఉనికి గుర్తింపుల కోసం కవులు రచయితలు ఆరాటపడ్తూ చేసిన రచనలు ప్రధాన సాహిత్య స్రవంతిలో గుర్తింపును పొందలేదు. కాని ప్రపంచీకరణం నేపథ్యంలో ఎప్పుడైతే ప్రతి దేశం జాతి ప్రాంతం తమ ఉనికి అస్తిత్వాన్ని కోల్పోతున్నామనే భయకోపాలను ప్రకటించాయో అప్పుడు తెలంగాణలో తెలంగాణ ప్రాంతీయ అస్తిత్వ వాదం పెల్లుబుకింది. తెలంగాణ అస్తిత్వ వేదన కోపం కసిగా వ్యక్తమైంది. తెలంగాణ ప్రాంతీయ అస్తిత్వవాదానికి తెలుగు సాహిత్యంలో ఒక వాదంగా గుర్తింపు వచ్చింది. తమ ప్రాంతంపై జరిగే వివక్ష ఉపేక్షలే కాక అభివృద్ధి నిరోధం సహజవనరుల దోపిడీ నీటి సమస్యలు అక్కడి ప్రజలను కృద్ధులను చేసాయి. ఇంతకు ముందు తెలంగాణ వేర్పాటు ఉద్యమాలు మూడు నాలుగుసార్లు వచ్చినా అప్పుడు ప్రజలు ఈ భాష సాహిత్య సంస్కృతుల మీది దాడిని గుర్తించలేదు. అదొక సమస్యగా ముందుకు రాలేదు. తమ చరిత్ర ఉపేక్షించబడటం తెలంగాణ రచయితలను పరిశోధకులను సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమం వైపు మళ్లించింది. తమ భాషను అభిమానించి జంకుగొంకులు, న్యూనతాభావం లేకుండా రచనలు చేసే దశకు ఎదిగారు. అనేకమంది కవులు రచయితల రచనల్లో వ్యక్తమైన ప్రాంతీయాభిమానంతో కూడిన భావజాలం తెలుగు సాహిత్యంలో ఒక నూతన శకాన్ని సృష్టించింది. అదే తెలంగాణ ప్రాంతీయ అస్తిత్వ వాదంగా పేరును సంపాదించుకుంది. మొదట ఈ ప్రాంతీయవాదాన్ని తెలంగాణేతరులు గుర్తించలేదు. రానురాను ప్రాంతీయవాదం ఈ పదేళ్ల కాలంలో బాగా వేళ్లూనింది. మొదట ప్రాంతీయవాదమేమిటి? - అని బొమ్మముడి వేసినవాళ్లు ఇప్పుడు ప్రాంతీయత, ప్రాంతీయ వాదం ప్రాసంగికతను గురించి మాట్లాడుతున్నారు, చర్చిస్తున్నారు. తెలంగాణలో ప్రాంతీయవాదం వచ్చినంతగా ఇతర ప్రాంతాల్లో రాలేదని ఒప్పుకుంటున్నారు. ప్రపంచీకరణ పరాయి సంస్కృతి దాడిని ఎదుర్కొని నిలువాలంటే ప్రాంతీయ స్పృహ, స్థానికీకరణయే మార్గాలని తెలుసుకున్నారు. ఆ విధంగా తెలంగాణ ప్రాంతీయ వాదం ప్రపంచీకరణను ఎదుర్కొనే మార్గాన్ని చూపించింది.

తెలంగాణ ప్రాంతీయవాదం కొన్ని చారిత్రక రాజకీయ కారణాలతో ఒక ప్రత్యేకవాదంగా నిలిచింది. గత సంవత్సరం వరకు తెలంగాణ ప్రాంతపు కవులకు రచయితలకు రచనాప్రేరణనిచ్చింది. ఈ సంవత్సరం (2007) కవిత్వంలో తెలంగాణ అస్తిత్వవాదం కన్పించింది. కథా సాహిత్యంలో తెలంగాణ ప్రాంతీయ తత్త్వం స్థిరపడింది. తెలంగాణ భాషకు, ఇతివృత్తాలకు ఒక స్థానాన్ని కల్పించింది. రచయితలు మునుపటి ఉత్సాహంతో ఈ యేడు కథలు వ్రాయకున్నా ప్రాంతీయవాదం ప్రభావ ఛాయలు మాత్రం పూర్తిగా కన్పించటం లేదని చెప్పలేం. ఒక విధంగా దిశ, గాలి మారింది. రచయితలు ఎక్కువగా ఇతర సమస్యలకు, ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తున్న, వేధిస్తున్న సమస్యలకు తమ కథలలో ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇచ్చారు. ఇప్పుడు దేశంలో, రాష్ట్రంలో అందరూ చర్చించుకునేది భూముల ధరలు విపరీతంగా పెరిగిపోవడం, సెజ్‌ల పేరుతో తరతరాలుగా వ్యవసాయం చేస్తూ భూమితో అభిన్నత్వం చెందిన రైతుల భూములను ప్రభుత్వం తక్కువ ధరలకు లేదా వాళ్ల ఇష్టానికి వ్యతిరేకంగా గుంజుకోవటం దేశాన్ని కుదిపి వేస్తున్నది. రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఖ్య పెరిగిపోతున్నది. వాళ్ల భూదాహం మితిమీరుతున్నది. అపార్టుమెంట్లు, టౌన్‌షిప్‌లు, గేటెడ్ కమ్యూనిటీలు అంటూ ఇండ్ల నిర్మాణాలు అమ్మకాలతో కోట్లు గడిస్తున్నారు. మరోవైపు సాఫ్ట్‌వేర్ బహుళజాతి సంస్థలు రావటం ఎక్కువ జీతాలతో ఉద్యోగాలు యువతకు దొరుకుతుండటంతో ఆ డబ్బుతో ఏం చేయాలో తెలియని పరిస్థితి యువతలో ఏర్పడింది. చిన్న వయస్సులోనే పెద్ద సంపాదనలు వాళ్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రాష్ట్రంలో హైదరాబాదు నగరం రాజధాని కాబట్టి అభివృద్ధి చెందుతున్నందువల్ల, కొత్త అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం జరుగుతున్నందువల్ల ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాదు అంటూ హైద్రాబాద్ ఎల్లలను పెంచటం వల్ల తెలంగాణ ప్రాంతంలో భూమి సంబంధ సమస్యలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు పెరిగాయి. ఎన్నాళ్ల నుంచో సాగుచేయని తొండలు గుడ్లు పెట్టే రాళ్ల భూములు కోటికి రెండు కోట్లకు ఎకరంగా అమ్ముడుపోతున్నాయి. దాంతో బస్తాల్లో నింపుకొన్న ఆ డబ్బు కట్టలతో కొత్తగా కొన్న కార్లతో ఏం చేయాలో తోచని పరిస్థితి. డబ్బు మీదా ఆశతో సొంత అన్న తమ్ముని తండ్రిని విషమిచ్చి చంపే పరిస్థితి ఏర్పడింది. 'భూమి దుఃఖం' అనే కథలో రామాచంద్రమౌళి ఇదే సమస్యను చిత్రించాడు. రాజకుమార్, శ్రీను అన్నదమ్ములు భూమిని అమ్మగా వచ్చిన కోట్ల కొద్ది డబ్బును బస్తాల్లో గుచ్చిగుచ్చి నింపి కార్లో వేసుకొని ఇంటికొచ్చి గుమ్ముల్లో పడేస్తారు. ఒకప్పుడు పండిన ధాన్యం వుండే గుమ్ముల్లో ఇప్పుడు నోట్ల కట్టలను పడేస్తారు. అది చూసి వాళ్ల తండ్రి సుందరయ్య భూమితో తొలగిపోయిన, తన తరతరాల అనుబంధాన్ని తలచుకొని దుఃఖిస్తాడు. ఆ దుఃఖంతోనే ఆఖరుసారిగా మోటార్ నడిపి ధారగా పడిన నీళ్లల్లో పడిపోయి చచ్చిపోతాడు. తండ్రి చనిపోయాడని పెద్ద కొడుకు రాజకొంరు దుఃఖమే కలుగలేదు. పైగా రాజకొంరు స్వీట్‌లో విషం పెట్టి తమ్ముడు శ్రీనుకు తినిపించి చంపుతాడు. తనే కోట్ల కొద్ది డబ్బును సొంతం చేసుకోవాలనే దురాశ రాజకొంరును అన్ని అనుబంధాలకు దూరం చేస్తుంది. ముదిగంటి సుజాతారెడ్డి వ్రాసిన 'వైరస్', 'భూమి లేచిపోయింది' కథల్లో హఠాత్తుగా ఒక గ్రామంలో అంతర్జాతీయ విమానాశ్రయుం కారణంగా భూముల ధరలు పెరిగిపోయి అక్కడి రైతులకు కోట్ల కొద్ది డబ్బు చేతిలోకి వస్తుంది. దాంతో కార్లు, మోటారు సైకిళ్లు కొనుక్కొని తిరుగుతుంటారు. ఊర్లో జిగజిగమనే లైట్లతో ఎన్నో వస్తువులతో నిండిన దుకాణాలు వెలుస్తాయి. ఊరు స్వరూపమే మారిపోతుంది. కాని అది అమ్మకాలు కొనుగోలు వరకే. పాత దుమ్ముకొట్టుకపోయే రోడ్లు అవే వుంటాయి. చెత్తాచెదారం మురికి మునుపటిలాగే వుంటుంది. ఆ ఊరి బడి కప్పు కూలిపోయి దుమ్ము కొట్టుకుపోతుంటుంది! రాజ్యం ప్రభుత్వ వ్యవస్థ తన వంతు అభివృద్ధి పనులు మాత్రం చేయటం లేదు. రోడ్లు వేయటం, కరెంటు ఉత్పత్తి, స్కూళ్ల నిర్మాణం, ప్రాథమిక విద్యా సౌకర్యం, ఆరోగ్య వసతులు వీటిని వేటిని ప్రభుత్వం ప్రజలకు కల్పించటం లేదు. అంటే దేశం అభివృద్ధి భూముల అమ్మకాలు కొనటాలు, వస్తుసమృద్ధి వ్యాపారం వరకే స్థిమితమై పోతుంది కాని ప్రజలకు కావలసిన సౌకర్యాలు విద్యవైద్యం పారిశుద్ధ్యం వంటి ప్రభుత్వం చేయవలసిన పనులు అట్లాగే వున్నాయి.

ఇంకా పూర్తిగా నిర్లక్ష్యం చేయబడుతున్నాయి. 'భూమి లేచిపోయింది' కథలో విమల అనే మామూలు ఉద్యోగస్తురాలు ఇన్‌స్టాల్‌మెంటు పేమెంటుతో ఒక ఇంటిస్థలం కొంటుంది. తీరా అన్ని వాయిదాలు కట్టినంక భూమి వ్యాపారి మాయమవుతాడు. విమల పోయి తన ప్లాటును చూసుకోవాలని బయలుదేరుతుంది. తీరా అక్కడికి పోయి చూస్తూ ఒక పెద్ద భవనం కన్పిస్తుంది. విమల ఏమీ చేయలేని నిస్సహాయతతో దుఃఖిస్తుంది. బహుళజాతి సంస్థలు, అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ సంస్థలు పెద్ద పెద్ద అధునాతనమైన భవనాలను వందల కొద్ది ఎకరాల్లో నిర్మించుకొంటున్నాయి. వాటిల్లో లక్షలమందికి ఉద్యోగాలు దొరుకుతున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేసేవాళ్ళ తమ ఆదాయాన్ని ఆదా చేయడానికి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పెట్టుబడిగా ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు కొంటున్నారు. వాటి వ్యాపారం జోరుగా సాగుతున్నది. రియల్ ఎస్టేటు వ్యాపారులు చేసే మోసాలు ఎన్నో వున్నాయి. సాఫ్ట్‌వేర్ సంస్థలు వెలసిన ప్రాంతంలో ప్రభుత్వం రోడ్ల నిర్మాణం చేయటం గాని, నీటి వసతిని, లైటింగును కల్పించటంలో విఫలమవుతున్నది. ప్రైవేటు వ్యక్తులు బడా వ్యాపారులు సాఫ్ట్‌వేర్ సంస్థలు చేసే అభివృద్ధి కన్పిస్తున్నది కాని ప్రభుత్వం సామాన్యునికి చేసే అభివృద్ధి గాని రైతులను ప్రోత్సహించే పథకాలు గాని కన్పించటం లేదు. బ్యాంకులు అనేకం వెలిసి రుణాలు ఇస్తున్నాయి. రుణాలనిచ్చి చాల నిర్దాక్షిణ్యంగా వసూలు చేస్తున్నాయి. ఆఖరికి ప్రభుత్వ బ్యాంకులు అదే పని చేస్తున్నాయి. ఎలికట్టె శంకరరావు వ్రాసిన 'రుణం తీరింది' కథలో నారాయణ చిన్నకారు రైతు. సహకార బ్యాంకులో అప్పు తీసుకుంటాడు. అసలే అప్పు వాయిదా కట్టకుంటే అప్పు మాఫీ అయితది లేదా రైతు మరణిస్తే అప్పు మాఫ్ అయితది. కాని నారాయణ ఒకసారి వాయిదా చెల్లించాడు. ఆ చెల్లించిన పాపానికి అతని అప్పు మాఫీ కావటానికి రూల్స్ ఒప్పుకోవు అంటాడు బ్యాంకు ఆఫీసరు. అప్పు చెల్లించమని ఒత్తిడి తెస్తాడు. దాంతో నారాయణ దిక్కుతోచని పరిస్థితిలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంటాడు. ఈనాడు ప్రభుత్వం బ్యాంకులు పెద్దపెద్దవాళ్ల కోట్ల రూపాయలను ఎగవేస్తే ఏమి చేయటం లేదు. బ్యాంకులు మూతబడ్తున్నాయి. పేదలు మధ్యతరగతి వాళ్ల ఎఫ్‌డిలు మునుగుతున్నాయి. ప్రభుత్వం అప్పులను ఎగవేసినా పెద్దలను ఏమీ చేయటం లేదు. పేదరైతులు అప్పు చెల్లించలేదని మాత్రం వాళ్లను ఆత్మహత్యల పాలు చేస్తున్నది.

ప్రభుత్వంలో అవినీతి అన్యాయాలు పెరిగిపోయాయి. ప్రజాప్రభుత్వంలో సామాన్యునికి ఏ అవకాశాలు, సౌకర్యాలు లేవు. అదే లంచం ఇచ్చినవాని పనులు చకచక జరిగిపోతాయి. ఫైళ్ల వేగంగా కదులుతాయి. ఇటువంటి అవినీతిని చిత్రించే కథ 'సారీ! తప్పలేదు'. తన పాస్‌పోర్టు పోగొట్టుకున్న నరేశ్ దాని డూప్లికేట్‌ను పొందటానికి వెనుకదారిని ఆశ్రయించవలసి వస్తుంది. ప్రభుత్వ వ్యవస్థ ఎట్లా పని చేస్తుందో చెప్పే కథ!

కాసుల ప్రతాపరెడ్డి కథ 'రెండు వైపులా పదును' బీసీల ఎస్సీల రిజర్వేషన్లను చిత్రిస్తున్నది. అగ్రవర్ణానికి చెందిన రవీందర్ రిజర్వేషన్లను సమర్థిస్తాడు. ఎన్నోవేల సంవత్సరాలుగా అణచబడినవాళ్లకు రిజర్వేషన్లుండటం ఉచితమని వ్యాసాలు వ్రాస్తాడు. కాని అతని కొడుకు చిన్నాను తనతోటి బిసి విద్యార్థి డబ్బు కట్టి ఇంజనీరింగులో సీటు సంపాదించుకోవటం, తనకు ఓసిగా వుండి సీటు రాకపోవటం బాధిస్తుంది. తండ్రితో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడుతాడు. ఇంట్లో రవీందర్ కొడుకు నుంచి వ్యతిరేకతను ఎదుర్కుంటాడు. బయటికి పోతే ఎస్సీ స్నేహితులు అతన్ని పైపైన సానుభూతి చూపేవాడిగా నిందిస్తారు. అట్లా రెండు వైపులా రవీందర్ తిరస్కారాన్ని ఎదుర్కుంటాడు. రిజర్వేషన్ సమస్యలను చర్చిస్తూ వచ్చిన కథ ఇది.

ప్రశాంత్ 'ముక్కల దొంగలు', 'బిజిలీ కా తార్' కథలు వ్రాసాడు. 'ముక్కల దొంగలు'లో విశాఖపట్నం స్టీలు ఫ్యాక్టరీలో బయటి నుంచి వచ్చిన దొంగలు స్టీలు ముక్కలను దొంగిలిస్తే ఆ దొంగతనం ఉద్యోగులపైన పడుతుంది. ఆ విధంగా పబ్లిక్ సెక్టరులో వున్న పరిశ్రమలకు దెబ్బ తగిలి మూసివేసే పరిస్థితి ఏర్పడుతున్న కారణాలను రచయిత చిత్రించాడు. ప్రశాంత్ కొత్తగా కథలు వ్రాస్తున్నాడు. వస్తువు, శైలి బాగున్నాయి. 'బిజిలి కా తార్' జైలు జీవితం చిత్రించినది.

సామూహికంగా ఒక సంఘంగా ఏర్పడితే తమ సమస్యలను కొంతవరకు తీర్చుకోవచ్చును. సంఘటితంగా లేకపోతే బాధలు తప్పవు అని చెప్పే కథ 'దగా దోపిడి'. సినిమా నటి కావాలని ఆశపడే అనిత వృత్తాంతం గల ఈ కథలో అనిత సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు వేస్తూ పెద్ద నటి కావాలని కలలు కంటుంది. వచ్చిన కొద్ది మొత్తం డబ్బులో చాలా భాగాన్ని ఏజెంటే తీసుకుంటాడు. ఆకలితో అనిత కాల్‌గర్ల్‌గా మారుతుంది. అక్కడ కూడా డబ్బు ఇయ్యకుండా పురుషులు ఆమెను అనుభవించి రోడ్డు మీద పడేస్తారు. ఎవరికీ చెప్పుకునే స్థితిలో లేదు అనిత. సమాజంలో అడుగడుగునా వ్యక్తుల కలలను మింగేస్తూ దోపిడీ దగాలు ఎలా ఎదురవుతాయో చిత్రించే కథ.

బి. మురళీధర్ 'దశ్మి', రుబీనా పర్వీన్ 'ఖుల్లా', మహమూద్ 'చార్ బేటియాం', ఎమ్.ఎ. బాసిత్ 'అబ్బా' అని నాలుగు ముస్లిం కథలు వచ్చాయి. దశ్మి తండ్రి హుసేన్ ఆమె చదువుకోవటానికి అభ్యంతరం చెప్తాడు. అప్పుడు వడ్ల ఆశన్న వచ్చి హుసేన్‌తో మాట్లాడి దశ్మిని చదివించడానికి హుసేన్‌ను ఒప్పిస్తాడు. హుసేన్ వడ్ల ఆశన్న సంభాషణలో కులవృత్తులు నశిస్తున్నాయన్న చర్చ వస్తుంది. కుమ్మరోల్ల కుండల జాగాలో ప్లాస్టిక్ బిందెలు వస్తున్నాయి. కాగులు, గూనలు పోతున్నాయని అట్లా కులవృత్తులు నశిస్తున్నాయని సర్కారేం చేయటం లేదని అటువంటప్పుడు ఈ ప్రభుత్వాలెందుకు? - అని హుసేన్ అంటాడు. కాలం మారిపోతున్నది. ఇది సంధికాలం. మనకోసం ఏ సర్కారు ఏ ప్రభుత్వాలు ఏం చెయ్యవు. మనమే ఒకరికొకరం చెయ్యి అందిచ్చుకోవాలని వడ్ల ఆశన్న అంటాడు. అన్ని రంగాల్లో ప్రభుత్వం ఎట్లా విఫలమవుతుందో చెప్తూ రచయిత బాధ వ్యక్తం చేస్తాడు. ప్రభుత్వం ఏం చేయలేదు మనమే ఏమైన చేసుకోవాలని రచయిత సందేశం. ఈ కథలో హిందూ ముస్లింల సామరస్య జీవితం పీర్ల పండుగలో హిందూ ముస్లింలు సమానంగా పాల్గొనటం వర్ణించారు. 'ఖుల్లా' కథలో హుసేన్ అనే వ్యక్తి భార్య ఉండగా మళ్లా ఫాత్మాను పెండ్లి చేసుకుంటాడు. మొదటి భార్య జుబేదా పంచాయితీ పెట్టిస్తుంది. కులపెద్దలు ఇతర కులాల వాళ్లు గుమికూడుతారు. ఆ పంచాయితీలో మౌల్వీ సాబ్ ఇప్పుడు ఎవర్ని విడదీసినా ఇంకోల్ల బతుకు ఆగమైతది అందుకు ఇద్దర్ని వుంచుకొమ్మని తీర్పు ఇస్తాడు. కాని జుబేదా తిరుగబడుతుంది. నేనే నా భర్తకు 'ఖుల్వా' - విడాకులు ఇస్తానని ప్రకటిస్తుంది. ముస్లిం స్త్రీలల్లో కలుగుతున్న చైతన్యాన్ని ఈ రెండు కథలు చిత్రిస్తున్నాయి. బాసిత్ 'అబ్బా' కథలో అబ్బా (తండ్రి) వ్యక్తిత్వం, హిందూ ముస్లింల ప్రేమలు, ఆప్యాయతలు, బంధుభావాలు చిత్రించారు.

భూపాల్ 'పొద్దు మూకినంక' కథ ఈ మధ్య హైద్రాబాదులో గోకుల్ చాట్ భండార్, లుంబినీ పార్కుల్లో జరిగి ఉగ్రవాదుల బాంబు పేలుళ్ల నేపథ్యంలో కథ సాగింది. కె.వి. నరేందర్ 'చీపుర్లు' కథలో యంత్రీకరణం వల్ల సామాన్యులు పేదలు ఎట్లా జీవనాధారాన్ని కోల్పోతున్నారో చిత్రించాడు. 'ఉన్నోళ్లు' కథలో చొప్పదండి సుధాకర్ వృద్ధాప్యం సమస్యలు పేదోళ్ల కన్నా ఉన్నోళ్లలో ఎక్కువగా వుంటున్నాయని, బంధుప్రేమలు, ఆప్యాయతలు పేదోళ్లలో నిలిచి వున్నాయని చెప్పాడు. 'నువ్వూ, నేను, వెన్నెలరాత్రి' లో పెద్దింటి అశోక్‌కుమార్ రైతుకు పంటకు మధ్య వున్న అనురాగాన్ని ఒక ప్రేమానుబంధంగా చిత్రించాడు. అంపశయ్య నవీన్ 'స్వానురాగమా అనురాగమా?' ప్రేమ, పెళ్లి గురించి రెండు పాత్రల మధ్య సుదీర్ఘమైన చర్చగా కథ సాగింది. జాజుల గౌరి, జె. సుభద్ర ఈ సంవత్సరం దళిత స్త్రీ వాదంతో

జీవనసారం గ్రహించిన వారికి స్త్రీవాదం ఒక 'ఎరుక'

- డా॥ శిలాలోలిత

స్త్రీవాద సాహిత్యం సాహిత్య ధోరణిలోనే మార్పును తీసుకొని వచ్చింది. స్త్రీవాద దృక్పథాన్ని ప్రతి రచయితా కవీ అర్థం చేసుకుని, రచించాల్సిన బాధ్యతను కల్పించింది. ఫెమినిస్టులు అంటే స్త్రీలే కాదు పురుషులు కూడా ఫెమినిస్టులే అనే భావాన్ని వ్యాప్తి చేసింది. సమాజంలో స్త్రీ పురుషులిరువురూ కలిసి సమస్థాయిలో జీవించడానికి, స్త్రీవాదాన్ని ప్రాథమికంగా అర్థం చేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తింపజేసింది.

గతంలో అనేక పోరాట ఉద్యమాల్లో భాగస్వాములైన స్త్రీలు, ఆయా సందర్భాల్లో సైతం, తాము స్త్రీలు కావడం వల్ల ఎలాంటి వివక్షకు గురయ్యారో, ఎంత హీనంగా చూడబడ్డారో, ఎంత గుర్తింపులేని వారుగా పరిగణింపబడ్డారో గ్రహించుకున్నాక తమ హక్కుల కోసం, ఆత్మ గౌరవం కోసం, పోరాడటం ప్రశ్నించడం కన్పిస్తోంది.

కాబట్టి, ఇవాళ విజ్ఞత కలిగిన అందరికీ తెలిసిన సామాన్య విషయం స్త్రీవాదం సమాజ ప్రగతికి దోహదపడే అంశమేనని. మానవతా విలువలను నిలబెట్టుకోవాలని. స్త్రీ కూడా సాటి మనిషేనన్న స్పృహతో ప్రవర్తించాలనే స్త్రీ వాదం చెపుతోంది.

ఇది అక్కడెక్కడో దేవాల కావలపుట్టి, మన మధ్య కొచ్చిన ఉద్యమం కాదు. మనలో వున్న అసమానతల వల్లే - స్త్రీలపై పెరుగుతున్న హింసలవల్లే వివక్షతలవల్లే మన మధ్యనే పుట్టి, పెరిగింది. ఆలోచనలను విస్తృతం చేసుకోవడానికి, ఉద్యమం బలోపేతం కావడానికి ఇతర దేశాల ఉద్యమాలు ఉపకరించాయి.

ఏదేశ స్థితిగతుల్నయినా, రాజ్య వ్యవహారాలనైనా, ప్రజల జీవన విధానాల్నయినా, బతుకు బాగోగుల్నయినా, ఆలోచనా దృక్పథాలలోనైనా, మార్పులను తీసుకొచ్చేది చైతన్యవంతుల్ని చేసేది, జాగృతి పరిచేది సాహిత్యమే.

సాహిత్యానికి అంత శక్తుంది కాబట్టే రచనా స్రష్టలందరూ బాధ్యతాయుత జీవులుగా పరిగణించబడతారు. సరైన దృక్పథాలను అవగాహన చేసుకోవాల్సిన బాధ్యత రచయితలదే.

మన తెలుగు సాహిత్యంలో స్త్రీవాదం తీసుకొచ్చిన మార్పు సామాన్యమైన దేమీ కాదు. ఎంతో ఉధృతంగా, ప్రశ్నల్ని భుజాన మోసుకుంటూ వచ్చిన ఈ వాదంపై జరిగిన పెనుదాడుల వల్ల మరింత బలపడింది. బలహీన పడలేదు. కొందరు మూర్ఖవాదుల ప్రశ్నలకు తమ తమ సమర్థమైన రచనల ద్వారానే జవాబులు చెప్పారు. స్త్రీవాద విజయంగా దీన్ని భావించవచ్చు.

ప్రారంభంలో 1980 ఆ ప్రాంతాల్లో విస్తృతమైన చర్చలు, సభలు, సమావేశాలు, అవగాహన సదస్సులు అవసరమైన స్త్రీవాదం భావ వ్యాప్తిని కలిగించింది. కవిత్వంలో, వచన రచనలో ఉద్వేగ భరితమైన, ఆవేశ పూరితమైన, ఆగ్రహం నిండిన స్వరాలు అనేకం కనబడ్డాయి. క్రమక్రమంగా ప్రజల మధ్య అవగాహన పెరిగిన తర్వాత, సంయమనం నిండిన స్వరాలు కనిపిస్తున్నాయి. ఒకప్పటి కాలస్థితిలో ఉద్యమ అవసరంగా తీవ్ర పద జాలాలతో రచన లొచ్చినా, ఆ తర్వాతి రచనలను మనం గమనిస్తే పరిణితి నిండిన రచనలే ఎక్కువ.

స్త్రీ, పురుష రచయిత లందరిలో స్త్రీవాద స్పృహ అంతర్గతంగానైనా సరే స్పష్టంగా కనిపిస్తోంది. దీన్ని కూడా స్త్రీ వాద విజయంగానే చెప్పొచ్చు. గ్లోబలైజేషన్ నేపథ్యంలో మరింత పీడనకు గురయింది కూడా స్త్రీనే. మనకు ప్రత్యక్షంగా కనబడకుండా సమాజంలో, కుటుంబాలలో, మానవుల మధ్య ఎంతటి రక్కసి రూపాన్ని ధరించిందో మనందరికీ అనుభవమే.

గర్భంలోనే మొలకరూపం నుంచే ఊపిరి నిలుపుకోనేందుకుగాను మొదలయ్యే మొదటి యుద్ధంతో, రకరకాల సందర్భాల్లో, రకరకాల వయస్సుల్లో, రకరకాల స్థితిగతుల్లో స్త్రీలు యుద్ధం చేయాల్సిన అవసరాన్ని, స్థితిని, మనం చూస్తూనే వున్నాం. చివరి అడుగు వేసే మరణపు అంచు వరకూ స్త్రీలు చేస్తున్న అవిశ్రాంత యుద్ధమే ఇది. ఆస్తి పంపకాల్లో సైతం అంతిమంగా తగలబెట్టే, పూడ్చేంత వరకూ స్త్రీలు వివక్షకూ, అన్యాయాలకు గురవుతున్నారనేది వాస్తవ దూరం కాదు.

స్త్రీలను సంఘటిత పరచడంలో, చైతన్యవంతులను చేయడంలో, విజయోన్ముఖులను చేయడంలో స్త్రీ వాదం 'మానవతా వాద' పతాకాన్ని చేత ధరించి విజయం సాధించింది.

ఇక, స్త్రీవాద సాహిత్య విషయాల్లోకి ప్రవేశిస్తే, అనేక ఆసక్తికర విషయాలు

కథలు వ్రాసారు.

కాసుల ప్రతాపరెడ్డి 'ఊరపిచ్చుకలు'లో కాల్ సెంటర్‌లో పనిచేసే సుష్మ కథ చెప్పాడు. రాత్రుళ్లు కాల్‌సెంటర్‌లో పనిచేస్తున్న తన చెల్లెలికి ఏ విధమైన ఇబ్బందులేర్పడుతాయోనని సుష్మ అక్క సంధ్య భయపడుతూ వుంటుంది. ఆ సమయంలో రోడ్లు ఊడ్చే స్త్రీపై జరుగుతున్న లైంగిక వేధింపులు, లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై రోడ్లు ఊడ్చే స్త్రీలందరూ కలిసి జరిపిన దాడి సంధ్య గమనిస్తుంది. లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వ్యక్తిని రోడ్లు ఊడ్చే స్త్రీలందరూ కలిసి కొడ్తారు. అది చూసి సంధ్య సుష్మకు ఏం కాదులే అని ఊరట పడ్తుంది.

'సలామ్ హైద్రాబాద్' నవల వ్రాసిన లోకేశ్వర్ 'ఎందుకు నవ్వవు నాన్న' కథను వ్రాసాడు. ఇంకా ఈ సంవత్సరం తాయమ్మ కరుణ 'పోరాటంలో తేడా', వినోదిని 'బ్లాక్', ఉత్తరాంధ్ర మాండలికంలో టుమ్రీ వ్రాసిన 'అజ్ఞాత హృదయం' కథలు ఆలోచింపజేసేయి వచ్చాయి.

తెలంగాణ ప్రాంతీయ అస్తిత్వవాదం ప్రతిబింబించిన పాతకథలతో కూతరు రాంరెడ్డి 'కొత్త చివుళ్లు', రామాచంద్రమౌళి కథలు, పెద్దింటి అశోక్‌కుమార్ 'మాయిముంత', కె.వి. నరేందర్ 'చీపుర్లు', కథా సంపుటాలు ప్రచురింపబడినాయి. ఈ సంవత్సరం దిలావర్ 'మచ్చుబొమ్మ', గీతాంజలి 'పెహెచాన్' కథా సంపుటాలు వచ్చాయి. దిలావర్ అమెరికాలో వున్న భారతీయుల వేదన మొదలుకొని గ్రామాల్లో వుండే సామాన్యుని వేదన వరకు తీసుకొని కథలు రచించాడు. 'తోపా' కథలో ముస్లిం స్త్రీల అస్తిత్వాన్ని చెరిపేసే బుర్ఖా సమస్య చిత్రింపబడింది. గ్రామంతో వుండే అనుబంధాన్ని 'నోస్టాలిజియా'ను కూడా చాలా కథల్లో దిలావర్ వ్యక్తం చేసాడు. చక్కని తెలంగాణ మాండలికంలో జాతీయాలు నుడికారాలు సామెతలతో కూడిన దిలావర్ శైలి బాగుంది. 'పెహెచాన్'లో ముస్లిం స్త్రీల జీవితాల్లోని అధిక సంతానం, బహుభార్యాత్వం, అరబ్ షేక్‌తో జరిగే పెళ్లిళ్ల సమస్యలను చిత్రించే కథలున్నాయి. 'పత్తర్' వంటి కథలు నిజంగా జరిగిన వృత్తాంతం మీద ఆధారపడ్డాయి. పాతబస్తీలోని తెలంగాణ యాసలో ఈ కథలున్నాయి. కథ్ర ఎల్లారెడ్డి కథావార్షిక ఉత్తమ కథల ఎంపికతో ఈ ఏడాది కూడా వెలువడింది.

ఈ సంవత్సరం ప్రముఖ తెలంగాణ కథా రచయిత్రి తెలంగాణ భాషయాసలకు ఒక స్థానాన్ని కల్పించిన పి. యశోదారెడ్డి మరణించారు. తెలంగాణ ప్రాంతపు జనజీవితాన్ని కన్నులకు కట్టినట్లుగా చిత్రించిన రచయిత్రి ఆమె. ఆమె చివరి వరకు కథలను వ్రాస్తూనే వున్నారు. ఇంకా పుస్తకరూపంలో రాని ఆమె కథలు వున్నాయి.

ఈ సంవత్సరం (2007) తెలంగాణ నుంచి వచ్చినవి కొన్ని కథలే అయినా కథలన్నింటిలో రచయితలు తెలంగాణ భాష యాసలకు ప్రాధాన్యం ఇచ్చారు. తమ ప్రాంతీయతను కోల్పోకుండా ఇతివృత్తం, పాత్రలు, నేపథ్యాన్ని చిత్రించారు. ఇతివృత్తంలో చుట్టూరా వున్న సమస్యలనే రచయితలు వస్తువులుగా తీసుకున్నారు. ఆ విధంగా ప్రాంతీయత, ప్రాంతీయ అస్తిత్వానికి లోపం రాకుండానే రచయితల కథారచనలు సాగాయి. ప్రాంతీయ వేదనే ప్రధానాంశం అయింది కూడా! ❖

కనిపిస్తాయి. ప్రస్తుతం స్త్రీవాద ధోరణితో రాసిన, స్త్రీవాదాన్ని సమర్థించిన స్త్రీవాద పురుష రచయితల రచనల్లోకి ప్రవేశించడం లేదు. అది ఇంకొక సారి వ్రాయొచ్చు ననుకున్నాను.

ఇప్పుడు రాస్తున్న కవయిత్రుల కవిత్వాల్లోని స్త్రీవాదాన్ని గురించే ప్రస్తావిస్తున్నాను.

సంఖ్యాపరంగా స్త్రీల రచనలు ఎక్కువయ్యాయి. చాలా విస్తృతంగా రాస్తున్నారు. కవిత్వ పుస్తకాల కంటే కథల పుస్తకాలు ఎక్కువగా వచ్చాయి. ఇంత ఎక్కువమంది రచించడం ఉత్సాహాన్ని కలిగించింది. స్త్రీవాద సాహిత్యం ఇచ్చిన బలమే, ప్రోత్సాహమే దీనికి కారణం. అంటే, రాసిన వాళ్ళందరూ స్త్రీవాద సాహిత్యం రాశారని కాదు. వాళ్ళందర్నీ ఇంచుమించుగా రచనోన్ముఖుల్ని చేసింది మాత్రం స్త్రీ వాదమే. రచనల్లోని అంతస్సూత్రమూ, వారి భావాల్లోని అంతర్గతలయ, చైతన్యమూ, పరోక్షంగా స్త్రీ వాదమే చేకూర్చింది.

ఒకప్పుడు మనస్సులోనే అనేక సెన్సారింగులు చేసుకొని, భయపడ్తూ, బిడియపడ్తూ, కొన్ని కొన్ని విషయాలను మాత్రమే (ఎవరికీ అభ్యంతరం కాని) ప్రస్తావిస్తూ, ఒద్దికగా రాసే రచనల స్థానంలో, తాము అన్ని సెన్సారింగులను దాటుకుని నిర్భయంగా రాసే దశకు స్త్రీలు చేరుకున్నారు. వస్తువు విషయంలో, శిల్పం విషయంలో, వ్యక్తీకరణల విషయంలో, ఇన్నాళ్ళు వున్న మూసల్ని ఛేదించారు. తాము చెప్పదలచుకున్న విషయాన్ని పఠితులు సైతం అంగీకరించేంత నేర్పుగా, ఓర్పుగా ధీటుగా రచిస్తున్నారు. ఇది ఎంతో హర్షించదగిన విషయం.

కౌటుంబిక హింస అనేది ఎక్కువైపోవడం, చుట్టూ జీవితాల్లోని హింస, వెలితి, జెండర్ వివక్ష, పురుషాధిపత్యం పెరిగిపోవడం, వేవ్‌లెన్త్ కలవని సాంసారిక జీవితాలు, ఆర్థిక సంపాదన వున్నా ఆర్థిక స్వేచ్ఛలేని జీవితాలు, బాధ్యతలే తప్ప హక్కులు కోల్పోతున్న వైనాలు, అవసరాలు, అధికారాలు, హోదాల వెంట పరుగులు తీశాక, అవి నిష్ఫలమే సుమా అనే వేదాంతాలు, మానసిక ఒత్తిళ్ళు, డిప్రెషన్ స్టేజ్‌లు, ఇంకా శరీరంగానే గుర్తింపబడడాలు, చంపడానికి, కాల్చడానికి, కూల్చడానికి, అమ్మడానికి హక్కులు ధారాధత్తం చేయబడటాలు, మగ పిల్లవాడు పుట్టకుంటే పెళ్ళి చేసుకోవచ్చని పురుషుని ఇవ్వబడ్డ సమాజపు రాయితీలు, ఎంతమారినట్లు కన్పించినా మారని సమాజంలో స్త్రీలు ఇంకా తక్కువగానే గుర్తింపబడటం, ఆర్థిక, సామాజిక, రాజకీయరంగాల్లో సైతం 33% శాతంలో 3% కూడా దొరక్కపోవడం, లింగవివక్ష, అణచివేత, అసహాయత, శారీరక దాడులు, శ్రమను గుర్తించకపోవడం, శ్రమకు తగిన ప్రతిఫలాన్ని ఇవ్వకపోవడం, ఇంకా స్త్రీ అలంకార ప్రాయంగా, అవసరార్థంగ గుర్తింపబడటం, పురుషుడి చేతిలో సరుకుగానే చూడబడటం, బహుభార్యాత్వం వల్ల వచ్చే క్లేశాలు, అక్రమ సంబంధాలు ఎక్కువవ్వడం, స్త్రీల సంపాదనంతా ఇంటికి కేటాయించి, తన సంపాదనతో విలాసాలకు వినియోగిస్తున్న వ్యక్తులు అధికమవ్వడం, అన్ని రంగాల్లోనూ స్త్రీ శరీరాన్నే నిచ్చెనగా చేసుకుని ఎదగాలనుకునే దౌర్జన్యాలు, స్త్రీలను బానిసలుగా అమ్ముకుంటున్న వైనాలు, ఆర్థిక దోపిడీలు, శ్రమను గుర్తించనితనాలు, పనిచేసినా - ప్రతి నయాపైస మీద కూడా అన్ని తరగతుల స్త్రీలకు హక్కులేక పోవడం, విలువను, గౌరవాన్ని పొందలేకపోవడం. వీటన్నింటి ఒత్తిడి నుండి బయల్వెడలిన సాహిత్యమిది. అందుకే ఈ సాహిత్యానికి అంత జవజీవాలున్నాయి. తార్కికత వుంది. విషయ నివేదన వుంది. అంతర్మథనం వుంది. నిజాయితీ వుంది. నిజాలున్నాయి. వ్యవస్థను ఆలోచించమన్న ధోరణి వుంది. ఇంకెన్నాళ్ళన్న తిరుగుబాటుంది. ఇవి నిజాలు సుమా! మానవీయ దృక్పథంలో మనుషులమైన మనందరం ఆలోచించాల్సిన అవసరం, బాధ్యత వుందన్న హెచ్చరికలున్నాయి.

చాన్నాళ్ళుగా నేనో ప్రశ్నవింటూ వస్తున్నాను. నేనే కాదు చాలామంది ఆ ప్రశ్నను వింటూనే వున్నారు. స్త్రీవాదం రావడం లేదు. బలహీనపడింది. దాని పస అయిపోయింది. స్త్రీవాదం ఏ ంసాధించింది ఒక్క లైంగిక స్వేచ్ఛే కదా! దానికంత మంచి పేరెందుకు? ఇలా ప్రశ్నిస్తూ, కొంచెం వ్యంగ్యంగా, వంకరగా నవ్వేవాళ్ళు కొందరున్నారు.

ఆ ప్రశ్న విన్నప్పుడల్లా నాకో చిన్నప్పటి కథ కూడా గుర్తొచ్చేది. ఒకడు మేకనుతీసుకెళ్తుంటే, దారిలో నలుగురు దొంగలు ఒక్కొక్కడు ఒక్కొక్కసారి వచ్చి, ఇది నక్క, కుక్క, పంది, దున్నపోతు అని అతడిని గందరగోళ పరుస్తారు. ఇంతమంది చెబ్తుంటే ఇది మేక కాదు కాబోలు, నాకే కళ్ళు సరిగ్గా కనబడ్తంలేదేమో, ఛీ! పందిని మోసుకెళ్తున్నా అనుకుని దాన్ని వదిలేసి వెళ్ళిపోతాడు.

సరిగ్గా ఈ ప్రశ్నల వెనక ఉద్దేశ్యమూ అదే. ఒక వాస్తవాన్ని, అర్థం చేసుకోకుండా, దాని విజయాన్ని హర్షించే స్థితిలేక, ఆ ఉద్యమ ఔన్నత్యాన్ని అంగీకరించే సంస్కారం లేక ఒక ప్రశ్నను తయారు చేసుకొని పది మందీ అవే ప్రశ్నలు పదే పదే వేస్తుంటే, కొన్నాళ్ళకు నిజమే కమోసు.స్త్రీవాదం చచ్చిపోయింది. పుచ్చిపోయింది అసలే లేదు అనే స్థితికి జనాలు వచ్చేస్తారని వారి భ్రమ. నిజానికి భ్రమలెప్పుడూ నిజాలుకావు. నిజం ఎప్పుడూ నిప్పుమూట లాంటిది.

స్త్రీవాద ఉద్యమంలో పాల్గొని, దాన్ని బలోపేతం చేయడానికి అన్ని విధాల సహకరించిన, కీర్తి ప్రతిష్టలు పొందిన ప్రసిద్ధ కవయిత్రుల గురించి కొత్తగా ముచ్చటించేందుకేమీలేదు. వాళ్ళంతా దాస్తూనే వున్నారు. కవిత్వానికే పరిమితమైపోక, కథలు, నవలలు, నాటికలు, విమర్శావ్యాసాలు, ప్రసంగాలు, పాటలు, టి.వీ. ఛానెల్స్, కాలమ్స్, అనువాదాలు - ఇలా పలు విధాలుగా తమ తమ రచనానైపుణ్యాన్ని విస్తృత పరుస్తూ పోతున్నారు.

స్త్రీవాదం వచ్చినంత బలంగా దళిత స్త్రీవాదం, దళిత బహుజన స్త్రీవాదమూ ఎంత ఉధృతిగా వచ్చిందో మనకు తెలుసు. అలాగే మైనార్టీ వాదం కూడా ఎంతో బలమైన స్వరంతో ముందుకొచ్చింది. స్త్రీవాదులు అణచివేతను ప్రశ్నిస్తే, దళిత వాదులు ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవడానికి పోరాడితే, మైనార్టీ వాదులు ఆత్మ రక్షణకు పోరాడారు. నిజానికి ఇవన్నీ ఒక దానితో ఒకటి మమేకమైనవే. మధ్యతరగతి, ఎగువ, దిగువ తరగతుల స్త్రీలందరూ హింసననుభవిస్తున్నవారే. కాకపోతే దళిత స్త్రీలు కులరీత్యా, కుటుంబరీత్యా, సమాజ రీత్యా ఎక్కువ గాయాలకు లోనవుతుంటే - మైనార్టీ స్త్రీలు వీళ్ళకున్న కొద్దిపాటి స్వేచ్ఛను, బయటకు వచ్చే వెసులు బాటును కూడా కోల్పోయి అత్యంత హీన స్థితిలోకి నెట్టివేయబడ్డారనేది వాస్తవం.

ఇట్లాంటి నేపధ్యాల్లోంచి స్త్రీలు తమనుతాము అస్తిత్వ నిరూపణ కోసం, ఆత్మగౌరవం కోసం, ఆత్మరక్షణ కోసం పోరాట పఠిమను సమీకరించుకుంటున్నారు. స్త్రీవాద, దళితవాద, బహుజన దళితవాద,మైనార్టీ వాద ఉద్యమస్ఫూర్తి ఇతర స్త్రీ రచయితల మీద ఎలా ప్రభావం చూపిందీ అని పరిశీలిస్తే - వాళ్ళ రచనా విధానానికి వెన్నెముకలా, భూమికలా నిలబడింది. ఇటీవలి కాలంలో 40, 45 సం॥లు దాటిన స్త్రీలు ఎక్కువగా పుస్తకాలు వేశారు. రాసిన వాళ్ళందరూ స్త్రీవాద సాహిత్యం రాశారని కాదు. వాళ్ళందర్నీ రచనోన్ముఖుల్ని చేసింది మాత్రం స్త్రీవాదం తెచ్చిన భావ వాతావరణం. స్వేచ్ఛా వాతావరణమే. నలభైలు దాటిన కొందరు, కౌటుంబిక బాధ్యతలు తీరడం కొంత, ఏకాంతాన్ని, ఒంటరితనాన్ని, స్తబ్దతనీ, విలువలేని తనాన్ని ఛేదించడానికి సాహిత్యాన్ని ఆశ్రయించారు. తమలోవున్న సాహితీ పిపాసను, సృజనాశక్తినీ, రకరకాల కారణాలవల్ల రచనా వ్యాసంగానికి దూరమైన వాళ్ళు, వాళ్ళ వాళ్ళ స్వంత డైరీల్లో, నోటు బుక్కుల్లో రహస్యంగా బితుకు బితుగ్గా రాసుకున్నవాళ్ళు, ఇన్నాళ్ళకు, ఇన్నేళ్ళకు కొంత మేరకు వెసులు బాటు దొరకడంతో, ఇన్నాళ్ళుగా వాళ్ళకు వాళ్ళు విధించుకున్న సెన్సారింగును దాటుకుని అత్యంత ఉత్సాహంతో రచించడం మొదలుపెట్టారు.

తొలి పుస్తకంగా కన్పించినప్పటికీ, వీళ్ళల్లో కొందరిని సీనియర్ రైటర్స్‌గానే పేర్కొనాల్సి వస్తుంది. ఎందుకంటే ఇందులో కొందరు విస్తృత అధ్యయనం చేసిన వాళ్ళున్నారు. వాళ్ళ జీవితానుభవం, అధ్యయనాను భవాల సాంద్రత ఎక్కువ కావడం వల్ల వాళ్ళ రచనల్లో ఆ పరిణితీ కనిపిస్తోంది. కలం ఐతే ఆగిందికానీ, వాళ్ళ మనస్సుల్లోని రచనాశక్తి ఆగిపోలేదు.

ఇలా రచిస్తున్న వారిలో మూడు ధోరణులు కన్పించాయి. ఒకటి - సీరియస్‌గా సాహిత్యాన్ని పట్టించుకుని రాసినవాళ్ళు. రెండు - ఇప్పుడిప్పుడే సాహిత్య లోకంలోకి అడుగుపెట్టిన వాళ్ళు. మూడు - సాహిత్యాన్ని పేరు రావడం కోసం వాడుకుంటున్నవాళ్ళు. ఈ విధంగా వారి వారి ప్రాపంచిక దృక్పధాన్నుంచి, రాజకీయ అవగాహన నుంచి, స్త్రీవాద నేపధ్యాన్నుంచి, దళితవాద స్పృహనుంచి, మైనార్టీ వాద సంచలనాన్నుంచి అక్షరంతో చెలిమి చేసి ఆయుధంగా మలచుకున్నారు.

ఈ మధ్య విస్తృతంగా రాస్తున్న వాళ్ళల్లో 'దోర్నాదుల సుబ్బమ్మ' ఒకరు.

సామాజిక, రాజకీయానుభవం, జీవితానుభవం ఎక్కువగా వుండడం వల్ల రచనాస్వరం బలమైందిగా కనిపిస్తుంది. కవిత్వ పుస్తకాలనేకం రాశారు. 'మున్ముందుకు' అనే దీర్ఘ కావ్యంలో కొంత...

'ఇప్పుడు ఈ చీకటి ముఖం మీద
నేను ఉమ్మేస్తున్నాను
ఈ వీర్య సమాజపు గొడుగుని బహిష్కరించి
సరికొత్తగా ప్రారంభమవుతాను
....
మొగుడొస్తే
దీని రెక్కలకి కళ్ళెమేస్తాడు.
తల్లయితే
దీని తిక్కకుదుర్తుంది.
ముసల్దయితే
దీని కొవ్వు కరుగుతుంది
అరె......... నేను ఆడదాన్నయ్యేదెప్పుడు?

అని ప్రశ్నిస్తుంది. ఈ కవిత చదువుతుంటే 'సావిత్రి' రాసిన 'బందిపోటు' గుర్తొచ్చింది.

'ఇప్పుడుచూపు నాదే
చూపుడు వేలూ నాదే
....
'మనం పోరాడక తప్పదు
గెలుపు ఓటముల వాదులాట వద్దు
గాయాల మొలకలు ఈ దేహం మీద మొలవకముందే నల్గిపోయిన శరీరం మీద కవచం ధరించటం తప్పనిసరి
....
చరిత కింద
ఆడదాని సంతకం లేదు.
....
ఇప్పుడు మేం మెలకువని కలగంటాం
గాంధారి కళ్ళకి గంతలు విప్పుతాం
ఒక్క గర్భంలోనే వేయి శిశుసైన్యాలకు జన్మనిస్తాం.
జీవితాన్ని జయించినదానికి
బ్రతుకు ఒక్క లెక్కకాదు
నాలోంచి నేను..... కవిత్వంలా
నేను మాత్రమే మేల్కొంటే ఏం లాభం
నువ్వు మెలకువతో ఉండాలి కదా!
నేనుచూసిన ఆకులనిండా
అనుభవాల ముళ్ళు
అవును
నేను స్త్రీ వాదిని
అంతకంటే ముందుగా
మానవతా వాదిని.
....
ఇంకా
ఈ జాతులేల
జాగృతి కావాలి గాని
పదండి ముందుకు ... పదండి.... తోసుకు... పదండి పోదాం.
వాసా ప్రభావతి తన కవితలో
'రెక్కలు విప్పిన పక్షికి
హద్దులే లేవు
ధైర్యం పరుచుకొన్న స్త్రీకి
సంకెళ్ళే లేవు.' - (అలల కొలువు)
డా॥ సుమతీ నరేంద్ర

'నన్ను నేను పారేసుకున్నాను
నన్ను నేను పోగొట్టుకున్నాను'
(మొలకెత్తిన కవితాక్షరం)

ఈ స్థితికి స్త్రీ ముందుగా చైతన్యవంతమైనప్పుడే, అస్తిత్వపోరాటమే సమానత్వ దిశకు తీసుకెళ్తుందనే భావాన్ని వెలిబుచ్చారు.

-కృతి కవిత్వంలో...

'దంపతి ధర్మాన్ని
నా వరకే పరిమితం చేసి
నీ స్వేచ్ఛను ప్రకృతి సహజమన్నావు
నిజమే!
నీ కనుసన్నల్లో నా అస్తిత్వం కోసం
పాకులాడి సంతకాలం
మాకు మేం శత్రువులమే
....
యింతకాలం / నేనెలా వుండాలో/ నువ్వ నిర్ణయించావు
యిక నేను నిర్ణయించుకుంటా!
(ద్వంద్వనీతి - ఆగస్ట్ - భూమిక - 07)
చిల్లర భవానీదేవి
ఇల్లంటే
నాలుగు గోడలు, కప్పు నేలా మాత్రమే కాదనీ
వెలుగు నీడల ఉచ్ఛ్వాస నిశ్వాసాల ప్రాణ దీపమనీ
....
పుట్టినా...... ఓ గడప మెట్టినా
నాకంటూ ఓ గదైనా లేని జీవిత మైదానంలో''......
(చినుకు - జూన్ - 2006)

- స్త్రీలకు టైమ్, ప్లేస్, స్వంతం అంటూ, వ్యక్తిగతం అంటూ ఏమీ వుండని ఒక శూన్య వాతావరణాన్ని వ్యక్తీకరించింది.

పాతూరి అన్నపూర్ణ, రాజేశ్వరి దివాకర్ల, వెలూరి సుధారాణి, శ్రావణి నాగ్దేవి, ఎన్. అరుణ, దీప్తి, చాగంటి తులసి, జి. విజయలక్ష్మి హిమజ, వాసా ప్రభావతి, షహనాజ్‌ఫాతిమా తదితర కవయిత్రుల కొన్ని కవితల్ని గమనించినప్పుడు వారి విషయ నివేదన, ఆవేదన, అంతర్గత ఘర్షణ, స్పష్టమైన అవగాహన, పోరాట పటిమ, ఉద్యమ స్ఫూర్తి స్పష్టంగా కనిపిస్తాయి.

జన జీవితం హాయిగా వుండడానికి, స్త్రీ పురుషులు స్వేచ్ఛగా సుఖసంతోషాలతో జీవించడానికి ప్రాతిపదికగా స్త్రీవాదం ఉపయోగపడుతుంది. స్త్రీవాదాన్ని అర్థం చేసుకోవడానికి పెద్ద పెద్ద సిద్ధాంతాలు అవసరం లేదు. స్త్రీలు కూడా సాటి మనుషులేనన్న చిన్నపాటి స్పృహచాలు.

ఒకసారి శ్రీశ్రీని విశాఖపట్టణం సభలో ఒకరు, మీ కవిత్వం అర్థం కావడం లేదు అని ప్రశ్నిస్తే, దానికి శ్రీశ్రీ, జీవితం అర్థం అయితే నా కవిత్వంకూడా అర్థమవుతుంది అని జవాబిచ్చాడు.

అలాగే, స్త్రీవాదం అర్థం కావడం లేదు అన్నవాళ్ళకు కూడా అదే వర్తిస్తుంది. మనిషిగా స్త్రీని గుర్తించే వ్యవస్థ ఏర్పడ్డ నాడు అన్ని అసమానతలు పోతాయి. ప్రతి మనిషి తనను తాను 'చెక్' చేసుకోవాలి. నేను పురుషుడిగా ఎలా వున్నాను. నాకుటుంబ సభ్యులలో ఎలా వున్నాను? సమాజంలో స్త్రీలతో ఎలా వుంటున్నాను? తల్లి, చెల్లి, భార్యా కూతురుల పట్ల నా ప్రవర్తన ఎలా వుంది? అని ఆత్మ పరిశీలన చేసుకొని, ప్రవర్తనలో మార్పు తెచ్చుకొంటే, తప్పొప్పులను బేరీజు వేసుకుంటే, రాజారామ్మోహనరాయ్ చెప్పినట్లుగా వ్యక్తి సంస్కారాన్ని పెంపొందించుకుంటే ఈ సమస్యమంచు తెరలా విడిపోతుంది.

అలాగే, స్త్రీలు కూడా తమ ప్రవర్తనలో, లోపాలను సైతం ఆత్మ పరిశీలనచేసుకోవాలి. మారాల్సిన వాళ్ళుంటే మారాల్సిన రీతిలో మారాలి.

ఐతే, స్త్రీలకే అన్యాయాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యం లోంచే స్త్రీవాదం పుట్టింది కాబట్టి, బాధితుల సంఖ్యలో కూడా స్త్రీల శాతమే ఎక్కువ కాబట్టి ప్రస్తుతం సమాజానికి కావాల్సినవాదం స్త్రీవాదమే. ❖

కా.రా. కథలు - జీవన గణిత బోధనలు!

-అట్టాడ అప్పల్నాయుడు

కాళీపట్నం రామారావు మాస్టారి సాహిత్యమ్మీద జరిగినంత చర్చ - తెలుగు కథకుల్లో మరెవరి సాహిత్యమ్మీదా జరిగి వుండదు. అందుచేత యేమ్మాట్లాడినా, యెవరో యింతకముందరే చెప్పినదాన్ని చెప్పినట్టు అవుతుందేమోనన్న సంశయమున్నా - యింకా, కొన్ని ముఖ్యాంశాలు, మాస్టారి కథల్లోంచి విశ్లేషించి, గ్రహించటానికి మిగిలే వున్నాయని భావిస్తాను.

కా.రా. మాస్టారు - మార్క్సిస్ట్ అనీ, కాదూ, గాంధేయవాది అనే కొందరన్నారు. 'యజ్ఞం' రాసిననాడు మాస్టారు 'సీతారావుడు', యివ్వాళ 'అప్పల్నాయుడు' అని కొందరు, కారం శిల్పం యెరుగడనంటే; కారంలోని 'గుప్తం' శిల్పమని కొందరు - ఇలా, యెన్నో విన్నాం, చదివేం. ఇందులో కొన్ని సత్యాలున్నాయి. కొన్ని అసత్యాలున్నాయి. కొన్ని అర్ధసత్యాలున్నాయి.

ఇంతకీ - కా.రం. యేమన్నారు?

"..." తీర్పు" రాసి, కథ రాయటం వచ్చిందనుకున్నాను. 'ఇల్లు' రాసి, పాత వాసనలు పోలేదని బాధ పడ్డాను (బహుశా, 'రాగమయి' దాకా ఆయన స్వర్ధతో, రాసిన పాత కథలు) 'ఆదివారం' సరిగానే వచ్చినా, నాలుగేళ్లు దాచిపెట్టేను. 'యజ్ఞం' రాసేక నమ్మకం కుదిరింది. మరో ఆరేళ్ళలో 'కుట్ర' వరకూ పన్నెండు కథలు రాసేనన్నారు. అలాగే, జీవితం నుంచి పుట్టి, జీవితా[illegible] ప్రభావితం జేసే కథలంటే యిష్టం - అన్నారు. ఈ మాటలు - 1964లో, యీ కథలు రాసినపుడన్నవి. అంతకముందర, ఎనిమిదేళ్ళ రచనా విరామం. [illegible] విరామానికి, మాస్టారు యే కారణం చెప్పారంటే - "నాకు యిష్టమైన కథలు వేరు, నాకు రాయడం చాతనయిన కథలు వేరు. ఇష్టమైనవి రాయటం చా[illegible]క, చాతనయిన కథలురాసి ప్రయోజనం లేదని తెలిసి రచనలు ఆపేసా[illegible] - అని! ఈ మాటల్లో రచయితలు రచనను సామాజిక బాధ్యత అ భావించేవారు - పరిశీలించి, గ్రహించుకోవాల్సిన అంశాలు యెన్నో వున్నాయి' [illegible]సీదా సరదా కథల్ని రాయడం వ్యక్తుల చుట్టూ, కుటుంబాల చుట్టూ [illegible]న్ని కల్పనలో కథల్లటం - సులువయినంత మాత్రాన చేతన[illegible] [illegible]ంత మాత్రాన - రాసే గూడదని, మాస్టారు పరోక్షంగా చెప్పారన్నమాట!

మాస్టారు మొదటి రచనా విరామం తర్వాత - అంటే, తన[illegible] కథలు యిష్టమైనవో గ్రహించేక, యిష్టమైన కథలు రాయటం గూడా సాధనతో సాధ్యమైనాక (1964 నుండి 1972) ఎనిమిదేళ్లపాటు, దాదాపు సాహిత్య లోకం యిపుడు, చర్చించే కథలు రాసేరు. అంతకముందని కథ[illegible]కు, ఆయనా, సాహిత్యలోకమూ యీ కథలకిచ్చిన ప్రాధాన్యత య్యిలేదు. బహుశా, వస్తు, శిల్పాల రీత్యా, 64 తర్వాత రాసిన కథలకు ఆ ప్రాముఖ్యత వుంది. జాతీయ, అంతర్జాతీయ పరిస్థితుల్లో పరిణామాలు, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా చీలి మార్క్సిస్టు పార్టీ యేర్పడటం (వొక విప్లవోత్తేజ శక్తులన్నీ మార్క్సిస్ట్ పార్టీలోకి నడిచి, ప్రజా ఉద్యమ నిర్మాణంలో నిమగ్నం కావటం - శ్రీకాకుళంలో ఆదివాసీ ఉద్యమ నిర్మాణం - మార్క్సిస్ట్ శక్తులే ఆర్థిక, సాంస్కృతిక రంగంలో మార్పులు - సాధారణ బడిపంతులైన కా.రా.గారి జీవన మ్మీద వేసిన ప్రభావమూ, మాస్టారు విశాఖలో బతుకుతున్నా - పుట్టిన పల్లెను మరచిపోకుండా సాగించే రాకాపోకా వలన- పల్లెలో జరుగుతోన్న మార్పులూ, (ప్రణాళికలూ, ప్రభుత్వాధికార వ్యవస్థా, మార్కెట్లో, రాజకీయాలూ, ప్రజల మధ్య సాంఘిక, రాజకీయ, ఆర్థిక అంతరాలూ వంటి అనేక అంశాల్ని గమనించటం) యిత్యాది, తన చుట్టూరా చలనాలను గమనించీ, అనుభవించిన మాస్టారికి - రావి శాస్త్రి వెంకటప్పయ్య (వాసిరెడ్డి) గార్లతో పరిచయం, కొంత మార్క్సిస్ట్ అవగాహన కలిగించి వుండొచ్చు. సమాజ వర్గ విశ్లేషణ, వర్గ సంఘర్షణ, వర్గ దోపిడీ, వర్గ ప్రయోజనాలు - వంటి అవగాహనతోకూడిన దృష్టికోణం యేర్పడటానికి, సాంబశివరావుగారి స్నేహమూ కారణం కావచ్చు. ఇన్నిన్ని కారణాల చేత, 64 తర్వాత మాస్టారు రాసిన కథలు సామాజిక చైతన్యాన్ని రగిలించే కథలయినవి. ఆయనే చెప్పినట్టు - జీవితం నుంచి పుట్టి, జీవితాన్ని ప్రభావితం చేసినవి. వొక రకంగా, కా.రా.గారు వ్యక్తిగా తానుచైతన్యమై సమాజ స్వరూపాన్ని అర్థం చేసుకొని; సమాజాన్ని చైతన్య పరిచేందుకు రచనలు సాగించేరు. అని చెప్పొచ్చు కూడా! ఆయన రాసిన 64 ముందరి కథలనూ, తర్వాతి కథలనూ బేరీజు వేసి చూస్తే మరింతగా మనకీ విషయం స్పష్టమవుతుంది. ఉదాహరణకు 1951లో 'అప్రజ్ఞాతం" అనే కథ రాసేరు మాస్టారు. 1964లో 'యజ్ఞం" రాసేరు. ఈ రెండు కథల్లో వస్తువు ఒకటే. అయితే, "అప్రజ్ఞాతం" నాటికి రచయితగా కా.రా. గారికి యెరుకగాని అంశాలు - "యజ్ఞం" నాటికి యెరుకయినాయి. అప్రజ్ఞాతులో - వడ్డీ వ్యాపార్ని దోపిడి దారుడిగా గుర్తిస్తారు, ప్రజల పేదరికానికి అతడే కారకుడనుకొని కథనడిచి - వ్యాపిరిని వాదనలో ఓడించలేని, వ్యాపారి సాఫీగా పలికిన దైవమ్మీద ఒట్టు నిజమైనట్టు భావించే - చూపు అందని, డోలాయమాన స్థితే - కథలో ముఖ్యపాత్ర కుంటుంది. (బహుశా, అది రచయితకూ, వుండి వున్నదనొచ్చు) గానీ, "యజ్ఞం" కథ యిదే వస్తువుని - వ్యాపారి దోపిడ్ని, ప్రజల కష్ట పలం పోవటాన్ని తీసుకుని - అందుకు కారణాలు - వ్యక్తులలోగాక - వ్యవస్థలో వున్నవని, ఆ వ్యవస్థ పాలనా విధానాల్లో వున్నవని వొక స్పష్టత కూడినయెరుకను కలుగచేస్తుంది.

"అప్రజ్ఞాతం" కథ వొకరకంగా మాస్టారికి గల సామాజిక చింతనా, ప్రజల పట్ల ప్రేమనూ తెల్పుతుంది గానీ, సామాజిక స్వరూప స్వభావాల అవగాహనలో పరిమితులున్నాయని మనకర్థమవుతుంది. అంతేకాక, కథారచనా శిల్ప నైపుణ్యంలో గూడా - 'యజ్ఞం' వస్తు శిల్పాలు కుదిరిన అద్భు[illegible] [illegible]థ గానూ, 'అప్రజ్ఞాతం' శిల్పరీత్యా కూడా విఫలమైన కథగానూ చెప్పొచ్చు.

వస్తు, శిల్పాల సమన్వయంతో, దాదాపు కా.రా. రాసిన,కథలు వామపక్ష మౌళిక సిద్ధాంత ప్రతిపాదనలైన - వర్గ పోరాటం, ఉత్పత్తి సంబంధాలు, సాంస్కృతిక భావజాలం, రాజ్యాంగ యంత్రం - వగైరా అంశాల ప[illegible] యెరుకను, జీవితానుభవం లోంచి పాఠకునికి అం[illegible]స్తాయి. అయితే, కా.రా. తనకథల్లో వున్నాయని చెప్పరు, తనకు గురువులైన కొడవటిగంటి మ[illegible]గతిని, రావిశాస్త్రి అధోజగత్ సమాజాన్నీ రాస్తే - తను గ్రామీణ సమాజాన్ని రాసేనంటారు. గానీ, ఆ కథలన్నీ, సమాజ విశ్లేషణకు మార్క్సిస్టు దృష్టి కోణాన్ని చెప్పక చూపే కథలు.

ఒకే సంవత్సరం రాసినా యజ్ఞకంటే రెండేళ్ళ ముందు ప్రచురితమయిన "తీర్పు" కథ - ఉత్పత్తి పంపిణీ అధికారం గురించిన మార్క్సిస్ట్ భావజాలాన్ని చెపుతుంది. అలా, అని మాన్యంగా యెక్కడా వుండదు. వొక సాదాసీదా కుటుంబంలో జరిగే వొక సాధారణ అంశాన్ని తీసుకొని - కుటుంబ కథలా, పిల్లల మధ్య తగవులు పాఠకునికి ఆదిలో చూపిస్తూ, కథ వెంట నడిపిస్తూ, అట్టల తయారీకి సంబంధించిన పెట్టుబడీ, శ్రమా, ఉత్పత్తీ యెలా యెలా చేరాయో చూపిస్తూ, చివరికి, అట్టల పంపిణీలో సమస్యని [illegible]ఠకుని ముందు పరిచేసి, అప్పటిదాకా పాఠకునికి ఉత్పత్తి పంపిణీపట్ల వుండే పాత భావనలను చెడగొట్టేసి, ఉత్పత్తి చేసేవాడికే ఆ ఉత్పత్తి పంపిణీపై అధికారముండాలని అన్పించేసేట్టు - అట్ట తయారుచేసి వాడి చేతనే, తీర్పు చెప్పించి. పాఠకుడి చేతా ఒప్పించిన కథ రాసేరు!

ఆ తర్వాత "యజ్ఞం" ముందే చెప్పినట్టు - వర్గ సమాజంలో దోపిడీ - ఆ సమాజ పాలనా విధానాలలో, పంచవర్ష ప్రణాళికలలో, సంక్షేమ పథకాలలో, మార్కెట్ యోగుడు దిగుళ్ళలో వుంటుందనే మార్క్సిస్ట్ అవగాహనను కలిగించే కథ. దీని గురించిన చర్చ యెంతో జరిగింది గనక మళ్ళీ వివరణ చేయనక్కర్లేదు నేను. అయితే, కొంతమంది - అమాయకంగానో, అతి తెలివిగానో వొక ప్రశ్న అడుగుతారు - యాంత్రీకరణ జరుగకుండా, మార్కెట్ విస్తరణ లేకుండా, కొత్త ఉత్పత్తులు జరుపకుండా - వున్నచోటనే వుండిపోమంటారా? ముందుకు

గత సంచిక తరువాయి

❖ ఎడ్వర్డో గెలియనో
తెలుగు : అరుణ్

జాతి వివక్షత మరియు లింగవివక్షత

స్త్రీలు పురుషులకు విధేయులుగా వుంటున్నట్లే, కిందిస్థాయి ఉద్యోగులు తమ బాస్‌ల పట్ల విధేయులుగా నిరంతర విధేయులుగా వుంటారు. కొంతమంది పాలించడానికి, ఇతరులు పరిపాలించబడడానికే జన్మిస్తారు.

లింగవివక్షతను సమర్ధిస్తున్నమాదిరే, జాతివివక్షత జన్మతో వచ్చిన వివక్షత పేరుతో సమర్ధించబడుతుంది. పేదలు చరిత్ర వల్లగాక, జీవశాస్త్రం ~ మతో శపించబడుతారు. వారి విధి రక్తంలోనే వుంది; అంతకన్నా ఘోరంగా, వారి హీనమైన క్రోమోజోములు నేరానికి సంబంధించిన దుర్మార్గపు విపత్తులను కల్గి వుంటాయి. ఒక పేద, నల్లతోలు మానవుడు దగ్గరికొచ్చేసరికి ఎర్ర లైటు వెలుగుతుంది; ప్రమాదఘంటికలు మోగుతాయి.

(ఫేబుక్స్, లేబుల్స్ అండ్ సింపుల్ అన్‌బుల్స్)
(కట్టుకథలు, గుర్తింపు చిహ్నాలు, సామాన్యులు)

అమెరికాలలో మరియు యూరోప్‌లో, అమాయకంగా కొంచెం మొరటుగా వుండేవారిని పోలీసులు వేటాడుతారు. మన సామూహిక అంతరాత్మ అట్టడుగున అగోచరమైన న్యాయ సూత్రం తెల్లవాడుకాని ప్రతి ఒక్కడు నేరస్థుడే అనే ఆలోచనను ధృఢపరుస్తుంది. నేరమనేది నలుపు లేక గోధుమరంగు లేక కనీసం పసుపు పచ్చని రంగు కలిగి వుంటుంది.

ఇలాంటి దుర్మార్గపు చిత్రీకరణ చరిత్రను పట్టించుకోదు. గత 5 శతాబ్దాలు తెల్లవారి నేరాల చిట్టా విప్పడం కష్టమైంది కాదు. సాంస్కృతిక పునరుజ్జీవన కాలంలో, ప్రపంచ జనాభాలో 5వంతు కన్నా యెక్కువగా లేని తెల్లవాళ్ళు, తాము దేముని మారురూపాలమని చెప్పుకున్నారు. దేమునిపేరిట, ఆ తెల్లవాళ్ళు వేల మిలియన్ల ఇండియన్లు హతమార్చారు; ఆఫ్రికానుండి వందల మిలియన్ల నల్లవాళ్ళని బంధించి తీసుకెళ్ళారు. రాజుల, దోపిడీదారుల, మానవ శరీర వ్యాపారులతో తెల్లవాడే, అమెరికాలలో మరియు ఆఫ్రికాలో వంశపారంపర్య బానిసత్వాన్ని కనిపెట్టారు. గనుల్లో, తేయాకు, కాఫీ తోటల్లో బానిసల పిల్లలు పుట్టుక బానిసలయ్యారని వారి వాదన; రక్తపాతంతో, మారణహోమంతో ప్రపంచ నలుమూలల తెల్ల సామ్రాజ్యాన్ని స్థాపించి, నాగరికత చేసిన భయంకరమైన నేరాలకు కారణం తెల్లవాళ్ళే. 20వ శతాబ్దంలో జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలలో 64 మిలియన్ల ప్రజల, అందులో ఎక్కువగా పేరులను జపనీయుల సహాయంతో హతమార్చిన రాజ్యాధిపతులు, సైన్యాధ్యక్షులూ తెల్లవాళ్ళే. యూదుల, రెడ్ ఇండియన్ల, జిప్సీల, మరియు స్వలింగ్ సంపర్కులను నాజీల నిర్బంధ గృహాలలో హతమార్చిన వారూ తెల్ల జాతీయులే.

కొంతమంది స్వేచ్ఛతో, ఇతరులు బానిసత్వంలో జన్మిస్తారనే ధృవీకరణ, ప్రపంచ ప్రారంభం నుండి అన్ని సామ్రాజ్యాలను నడిపించిది. కాని, సాంస్కృతిక పునరుజ్జీవనం మరియు తెల్లవాళ్ళ అమెరికా ఆక్రమణలలో జాతి వివక్షత అనేది, యూరోపియన్ల పేరాశ సేవలో, నైతిక విమోచన వ్యవస్థగా రూపు దిద్దుకుంది.

నడవటాన్ని అంగీకరించరా? 'యజ్ఞం'లో - మాస్టారు అప్పల్నాయుడు చేత చేయించిన వాదనలను గురించి నాడూ; యిప్పటి హైటెక్ గ్లోబలీకరణ వొద్దనే వాదనల గురించి - నేడూ - ఈ ప్రశ్న వేస్తారు. 'యజ్ఞం' లోనే సమాధానముంది - అదేమంటే - సమాజంలో అత్యధిక ప్రజలను బలిపశువుల్ని చేసి, అభివృద్ధి యజ్ఞాన్ని చేయగూడదని, అది మానవ హననానికి దారి తీస్తుందని!

సాంస్కృతిక భావజాలం గురించిన కధ 'చావు'. సమాజాన్ని ఆధిపత్యం చేసేవారి సంస్కృతే, సామాజిక సంస్కృతిగా చలామణీ అవుతుందని మార్క్సిజం చెప్తుంది - గానీ, అది జీవితంలోకి యింకీ, అర్ధం అయ్యేట్టు - 'చావు' కధ చెప్తుంది. ఈ కధ, యీ సాంస్కృతిక చైతన్యాన్ని కలిగించే, గొప్ప కథగా గుర్తిస్తూనే; ఆ కధలో పేద ముసలి చావు, శీతాకాలపు సందెవేల, ఆ పూరింటి వాతావరణం, చావు మనిషి దగ్గర మిగిలిన చిన్న పిల్లలు - బహుశా తెలుగు కధల్లో యీ వాతావరణాన్ని పాఠకుని గుండె తడిమేయటం యింతకముందర యెవరూ రాసి వుండరు, అంత గొప్పగా రాసేరు. ఆ తర్వాత కూలికెళ్ళిన వాళ్ళు రావటం, శవం ముందర అనేకానేక ఘటనల వొలపోత, కట్టెలకోసం వారి తాపత్రయం, వొక పచ్చిపచ్చిగా దుఃఖపు ముసురులో నానిన మనుషుల్లా అయిపోతారు పాఠకులు. యే రచయితయినా - దీన్ని సాధించాలి, పాఠకులినించి.. కా.రా. గారిలా.

ఇక, "కుట్ర" కథ - "యీ దొంగల రాజ్యాంగం రచనే ఒక కుట్ర అనీ... పాడుదాం పాడుతాం" అని చెరబండరాజు పాడటానికి ముందరే, మాస్టారు రాసేరు. రాజ్యాంగ రచనలో 'కుట్ర' యెలా వుందో - కధలో పారకు పారా విప్పి చూపేరు. మొత్తం కధ అంతా చదివేక- పాలించే వర్గం వారు, శాసనాల్నీ, రాజ్యాంగాన్నీ, మొత్తం సమాజాన్నీ తమ బోరకిందకు లాక్కునేందుకు యెన్నెన్ని కన్పించని కుట్రలు పన్నుతారో బోధ పడ్తుంది. అసలీ కధ - యెత్తుబడే - వొక గొప్ప చారిత్రక ఘటనను (పార్వతీపురం కుట్రకేసు - సిలిగురి నుండి శ్రీకాకుళం దాకా నక్సలైట్లు ముద్దాయిలు) గుర్తుకు తెస్తుంది. పబ్లిక్ సెక్టారూ, ప్రైవేట్ సెక్టారుల గురించిన అబద్దపు ప్రచారాల్ని గుట్టు విప్పి చూపుతుంది. మొత్తం జాతి సంపదను... ప్రనాళికా బద్ధంగా కొల్లగొట్టే శక్తుల, వర్గాల నిజరూపాన్ని కధ చూపుతుంది. నిజానికిలాంటి ఆర్థిక సంబంధ, రాజకీయార్థిక సంబంధ వస్తువుని కధ చేయటం కష్టం. ఒక, రాజకీయార్థిక నిపుణుడు వ్యాసం రాయొచ్చు. గానీ, అంతకంటే సమర్ధంగా, పాఠకునికి యీ కథ విపులీకరించ గలిగింది.

ఇక, 'ఆర్తి' కధ, ప్రజల మధ్య వైరుధ్యాల గురించిన కధ. వైరుధ్యాలను అర్ధం చేసుకోవటం, వైరుధ్య పరిష్కారాలను యెరిగి ఆచరణ రూపం తీసుకోవటంలో - యివ్వేళ్టికీ, యీ దేశ కమ్యూనిస్టు శక్తులు - అతి, మిత వాద ధోరణుల్లో కొట్టుకుపోవటం చూస్తున్నాం. ప్రజల మధ్య వైరుధ్యాలను అర్ధం చేసుకోవటంలో గూడా కమ్యూనిస్టులు విఫలత చెందుతున్నారు. 'ఆర్తి' కధ చదివి, ప్రజల మధ్యన వైరుధ్యాల గురించిన జ్ఞానాన్ని పొందే అవకాశం, యిప్పటికీ మాత్రమే కాదు, యెప్పటికీ వుంది.

వొక నిబద్ధతతో, నిశిత జీవన పరిశీలనతో, శిల్ప నైపుణ్యంతో కారాగారం రచించిన కధలు - సమాజాన్ని, దాని చలనాన్ని గురించిన యెరకను పాఠకునికి జీవితానుభవ దృశ్యాల్తో అందిస్తాయి. నోరూమ్, జీవధార, వీరుడూ - మహావీరుడూ వగైరాలు యేవిగానీ, జీవితం వెలుపల పుట్టినకధలుకావు. పాఠకుని జీవితాన్ని ప్రభావితం చేయకుండా వుండవు. ఒక జ్వర పీడితునికి చికిత్స అంది, జ్వరం తగ్గి, పథ్యం తీసుకున్న రోజుల్లా వుంటుంది పాఠకునికి, మాస్టారి కధలుచదివేక! గ్రామీణ జీవితాన్ని యెందరో కధనం చేసారుగానీ, కా.రా. కథలు ఒక గణితబోధినిలా వుంటాయి. చిక్కుముడులు విప్పుతాయి. చీకట్లో దీపాలు వెలిగిస్తాయి. మాస్టారు యింకా రాయగలరని చెప్పొచ్చు. అందుకు 'జంఝావతి కథలు' సంకలనంలో, అతని "అన్నెమ్మా నాయిరాలు" ఉదాహరణ. మారిన నూతన పరిస్థితుల్ని చూపుతుంది ఆ కథ!

కధా రచన సామాజిక బాధ్యతగా స్వీకరించిన మాస్టారు, యివ్వేళ 'కధానిలయం' నిర్మించి, కధలను కాపాడే కర్తవ్యాన్ని గూడా చేస్తున్నారు. నిజంగా కాళీపట్నం రామారావు - కధలకు మాస్టారే!

(కా.రా. మాస్టారికి, గౌరవ డాక్టరేట్ పురస్కార సందర్భంగా శ్రీకాకుళ సాహితి' అభినందన సభలో ప్రసంగం).

❖

నాటినుండి జాతివివక్ష, వలస దేశాల మెజారిటీని నిర్లక్ష్యం చేస్తూ, పాలిస్తూ వుంది వలస పాలన కాలంలో జాతి వివక్షత, అత్యవసర మైన తుపాకీమందు, రోమ్‌లో, ఒక మతాధిపతి తర్వాత మరొకడు ప్రజల్ని దోచడానికి, పీడించడానికి దేముని పేరు దుర్వినియోగం చేసారు.

సమాజంలో సంకరజాతి వారి, వారి స్థానాన్ని సూచించేందుకు అమెరికాలో కొత్త పదజాలం కనిపెట్టారు. "ములట్టో". నల్ల, తెల్లజాతుల వ్యక్తుల కలయిక వల్ల కల్సిన పిల్లలను 'ములట్టో'లని పిలుస్తారు. ఆ పేరులోనే మగ గాడిదకు, ఆడ గుర్రానికి పుట్టిన కంచరగాడిద శబ్దం ధ్వనిస్తుంది. ఇక యూరోపియన్, అమెరికన్, ఆఫ్రికన్, ఇతర జాతుల సంకరంతో పరంపరంగా జన్మించిన వారికి కొత్త కొత్త పేర్లను పెట్టారు. ఇంగ్లీషు భాషలో ఆ పేర్లలో కొన్ని "హాఫ్‌కాస్ట్", "క్వాడ్రన్", "ఆక్టోరూన్", "మస్టీ", 'సాంబో', 'గ్రిప్పీ', ఇక స్పానిష్ భాషలో "వెన్ను తిరుగు", "అక్కడేనిలబడు", "గాలిలో వేలాడు", నేను నిన్నర్థం చేసుకోలేను" అనే అర్థాన్నిచ్చే పేర్లు వారిపై సంకరజాతి అనిపిలవబడే వారికొరకే సృష్టించబడ్డాయి.

పై అన్ని పర్లకన్నా, "నేను నిన్ను అర్థం చేసుకోలేను" అనే లేబుల్ తెల్లజాతి మనస్తత్వాన్ని బహిర్గతం చేస్తుంది. అమెరికాను కనుగొన్నామని చెబుతున్న ఐదు శతాబ్దాలకాలంలో, మన పొందినది యేమీలేదు, నేను నిన్ను అర్థం చేసుకోలేను" అన్నది తప్ప. ఇండియన్లు, ఇండియాలో, క్యూబన్లు చైనాలో నివసిస్తున్నారని, హైతీప్రజలు జపాన్‌లో వున్నారని కొలంబస్ భావించాడు. అతని సోదరుడు బార్తోలోమ్యూ ఆరుగురు ఇండియన్లను సజీవ దహనం చేసాడు. వారు చేసిన నేరమేమిటంటే, తమ పంటలు సమృద్ధిగా పొందాలనే కోరికతో కొత్త దేముళ్ళను ప్రార్థిస్తూ కాథలిక్ మెడాలియన్ల (పతకాలను) తగుల బెట్టడమే. ఆదురాక్రమణదారులు మెక్సికో తూర్పు తరాగ్నిచేరగనే, అక్కడి ప్రజలను "ఏ ప్రదేశమిది?" అని ప్రశ్నించాడు. అక్కడి ప్రజలు మాకు ఒక ముక్క అర్థం కాలేదు అని మాయన్ భాషలో చెప్పారు. అది తెల్లవాళ్ళకు 'యుకాటన్'గా విన్పడింది. నాటినుండి ఆ ప్రదేశాన్ని 'యుకాటన్'గా పిలుస్తున్నారు. ఇక పై దురాక్రమణ దారులు దక్షిణ అమెరికా మధ్యప్రాంతం చేరి, ఆ ప్రాంత ప్రజల్ని "ఈ సరోవరం యేమిటి" అడగగా, వారు "వీరండి" అని జవాబు చెప్పారు అది గువరాని భాషలో వుండటంతో, తెల్లవాళ్ళకు 'యాపకదమ్" అని విన్పడింది. ఇప్పుడా సరస్సు (పరగ్వేలో వుంది) ఆ పేరుతోనే పిలవబడుతుంది. ఇండియన్లు ఎప్పుడూ గడ్డాలు పెంచలేదు. కాని, ఎ. ఫురేటైరీ తన 'డిక్షనరి యూనివర్సిల్'లో ఇండియన్లను శరీరమంతా వెంద్రుకలతో వుండేవాడని వర్ణిస్తాడు. అనాగరికులు యెల్లప్పుడూ కోతులకు వలె శరీరమంతా వెంట్రుకలు కలిగి వుంటారనేది యూరోపియన్ సాంప్రదాయభావన ప్రశ్నోత్తర క్రమంలో భోధిస్తున్నాడని నేరం మోపబడిన ఒక మతాధిపతి. ఇండియన్లు మేరీమాతను పూజించరని; కాని ఆమె పాదం కింద నలిగిపోతున్న సర్పాన్ని పూజిస్తారని 1774లో కనుగొన్నాడు. అంతేగాక, వారు శిలువను పూజించేందుకు కారణం, అది భూమి - వానల పవిత్రకలయిక ఆకారంలో వుండటమే నన్నాడు. అదే కాలంలో, జర్మనీలో, అమెరికాకు యెన్నడూ వెళ్ళని ఇమ్మాన్యుయేల్ కాంట్, ఇండియన్లు "నాగరికులు కాలేరని" మరియు వారి జాతి నశించక తప్పదని చెప్పాడు. వాస్తవంలో వారి జాతి వినాశనం జరుగుతూ వుండింది; అయితే, అది వారి సహజ స్వభావాల వల్ల కాదు. క్రైస్తవ మత మార్పిడి అనే ఫిరంగులవల్ల; తుపాకి గుళ్ళ వల్ల అమెరికాలు తెల్లవారి దురాక్రమణ తర్వాత వారెన్నడూ ఎరుగని విషరోగాల వల్ల, పొలాల్లో, బంగారు మరియు వెండి గనుల్లో 24 గంటల శ్రమదోపిడీవల్ల, ఆ జాతి నాశనమవుతూ వచ్చింది. చాలా మంది కొరడాలతో కొట్టబడ్డారు; బెల్లుకుకట్టి కాల్చవేయబడ్డారు; ఉరితీయబడ్డారు. వారి నేరం విగ్రహారాధన, వాళ్ళు "నాగరికత నేర్చుకోలేనివాళ్ళు" ప్రకృతిని ఆరాధిస్తూ, నేటి వారి మరణాల వలె, భూమి పవిత్రమైనదని, దానిపై జీవించే సమస్త జీవరాసులఉరి పవిత్రమైనవని, విశ్వసించారు.

శతాబ్దాల తరబడి తెల్లవాళ్ళు తప్పులు చేస్తూనే వున్నారు. పందొమ్మిదవ శతాబ్దపు చివరిలో, దక్షిణ అర్జెంటీనా ప్రాంతంలోని ఇండియన్లను అంతమొందించేందుకు తెల్లవారు కొనసాగించిన సైనిక దాడులకు, "ఎడారి ఆక్రమణ" అని పేరు పెట్టారు. కాని, ఆ ప్రాంతం నాడు నేటికన్నా తక్కువ జనాభా కల్గి వుండేది కాదు. కొద్ది రోజుల క్రితం, అర్జెంటీనాతో పేరుల పేర్లను నమోదు చేసుకొనే కార్యాలయం అక్కడి మూల వాసుల పేర్లను "వారు విదేశీయులనే" కారణంగా నమోదు చేసుకోలేదు. అధికారికంగా నమోదు చేయబడని వారికిను, అనధికారికంగా "విదేశీయంకాని" "చెవర్లటా," "ఫోర్డ్", "ట్వంటీ పవన్"; "ఎయిట్"; "తర్టీన్" అనేపేర్లతో జన్మ ధృవపత్రాలిచ్చారు. కొంతమందికి తిరిగి జ్ఞానస్నానం (బాప్టిజమ్) చేయించారు.

నేడు, వారి శ్రమతో అభివృద్ధి చెందుతున్న ఈనాటి ఆర్థిక వ్యవస్థలో, ఇండియన్లు పనికిరాని వారిగా, అనవసర బరువుగా పరిగణించబడుతున్నారు. ఈ దేశాలు ఆకాంక్షించే కృత్రిమ సంస్కృతికి వారు ఒక గుదిబండగా భావించబడుతున్నారు. జనాభా గణాంకాలలో ఇండియన్లు యింకామిగిలి వున్న దేశాలలో ఒకటైన గేటమ్‌లాలో, వారు మెజారిటీ ప్రజలైనా, వెలివేయబడ్డ మైనారిటీలుగా హీనంగా చూడబడుతున్నారు. మెస్తిజోస్ మరియు తమను తాము తెల్లవారిగా పిలుచుకొనేవారు, తాము ఇండియన్ల మాదిరి కన్పడరాదని మియామి (ఉత్తర అమెరికా) దుస్తులు ధరిస్తారు. కాని, అక్కడి నగర మార్కెట్లలో మూలవాసీ కళాకారులు సృష్టించిన కళాఖండాలను కొనడానికి విదేశీయులు (తెల్లవాళ్ళు) లక్షలాది మంది వస్తారు; 1954లో అధికారంలోకి వచ్చిన కలోనల్ కార్లోస్ కాస్టిల్లో ఆర్మాస్ తాను గేటమ్‌లాను డిస్నీలాండ్‌గా తీర్చిదిద్దాలని కలలుగన్నాడు. ఇండియన్లను, అజ్ఞానం నుండి మరియు వెనుకు బాటుతనం నుండి రక్షించడానికి, అతడు వారికి "అల్లిక, ఎంబ్రాయిడరీ, మరియు ఇతర చేతి పనుల నేర్పడం ద్వారా" వారి "సౌందర్య స్పృహను మేల్కొల్పాలనుకున్నాడని ఒక అధికారిక కరపత్రం తెలియచేస్తుంది. కాని విధి వక్రించింది. ఆ పని పూర్తి చేయకముందే, అతన్ని మరణం ఆశ్చర్యపరిచింది.

అత్యధిక సంఖ్యలో ఇండియన్లు లేక నల్లజాతివారు నివసిస్తున్న కొన్ని దేశాల్లో తమ పిల్లలు స్నానం చేయడానికి తిరస్కరిస్తే, కొంతమంది తల్లులు "మీరు ఇండియన్ల మాదిరి" వుంటారని లేక "నల్లవారి మాదిం కంపుకొడతారని" బెదిరిస్తారు. (మనదేశంలో దళితులపై అవే వాఖ్యానాలు యిప్పటికీ విన్పడుతూనే వున్నాయి). అయితే, ఆక్రమణ దారుల చరిత్రలో, ఇండియన్లు ఎక్కువ మార్లు స్నానం చేసేది చూసి, స్పెయిన్ దేశస్థులు ఆశ్చర్యపడినట్టు రాసి వుంది. వాస్తవలో కెనడా, చిలీకి చెందిన ఇతర అమెరికన్లకు, తమ ఆరోగ్యపు అలవాట్లను అందించింది తొలుత ఇండియన్లు, తర్వాత ఆఫ్రికా బానిసలు మాత్రమే.

స్నానం చేసినపుడు ఉల్లాసంగా వుంటుంది, అలా వుండటం పాపమని క్రైస్తవులు స్నానాన్ని అంగీకరించలేదు. స్పెయిన్‌లో, నేర విచారణ సమయంలో, తరచుగా నేరం చేసేవారిని భిన్న మతాల ననుసరించే వారనే పేరుతో చెట్టుకు కట్టి కాల్చేవారు. స్పెయిన్‌లో నేడు, విలాసవంతంగా జీవితం గడిపే వాడు నిజమైన అరబ్బీడు, అదే పేద అరబ్బీయుడు, సంకర జాతి అరబ్బీయుడు (నల్లతోలువాడు). "కంపు గొడుతున్న మూర్". క్రిష్టియన్లు, నీటిని, తాగేందుకు తప్ప మరెందుకు తాకని రోజుల నుండి ఇస్లాం 'నీటి సంస్కృతి' కల్గి వుంది. ఈ విషయం గ్రెనాడాలోని ఆల్ హంబ్రా పట్టణంలో జరిగే 'నీటి ఉత్సవం" (ఫెస్టివల్ ఆఫ్ వాటర్) చూసిన వారందరికి అర్థమవుతుంది. వాస్తవంగా, ఈ మధ్య కాలంలోనే, యించుమించు టెలివిజన్ జనాదరణ పొందుతున్న కాలంలోనే, యూరోప్‌లో, తుంపరనీటి (షోయర్) స్నానం ప్రాచుర్యం పొందింది.

ఇండియన్లు పిరికివాళ్ళని; నల్లవాళ్ళు బెదురు గొడ్లని వారు భావిస్తారు.కాని, లాటిన్ అమెరికాలో, దురాక్రమణ యుద్ధాల్లో, స్వాతంత్ర సమరాల్లో, అంత్యుద్ధాల్లో, సరిహద్దు యుద్ధాల్లో, ఆ ఇండియన్లు, నల్లవాళ్ళ తుపాకీ గుళ్ళకు ప్రధమంగా బలయ్యేది; స్పెయిన్ దేశీయులు, తమ దురాక్రమణ యుద్ధాల్లో ఇండియన్లను చంపేందుకు, ఇండియన్ సైనికులనే వినియోగించారు. అర్జెంటీనా నల్లజాతి వారికి 19వ శతాబ్దపు యుద్ధాలు, నరమేధాలు, వారే యుద్ధంలో మొదట శత్రుసైన్యాన్ని ఎదుర్కొనేందుకు పరస్పర వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో నల్ల బ్రెజియన్ల శవాలతో యుద్ధ భూమి నిండింది. చిలీకి వ్యతిరేకంగా, పెరూ, బొలీవియాలో యుద్ధ రంగానికి పంపిన సైనికులు ఇండియన్లే... ఒకవైపు ఆఫీసర్లు "పితృభూమి చిరకాలం వర్ధిల్లాలి" అని కేకలు వేస్తూ, పారిపోతుంటే, మరోవైపు,

పెరూ రచయిత రికార్డ్ పామా" హీనమైన, పతనం చెందిన జాతి" అని నిరశించే, ఇండియన్లు మధ్య శిలలకు సిద్ధమయ్యారు. కొంతకాలం క్రితమే, ఈక్వడార్‌కు పెరూకూ జరిగిన యుద్ధంలో మరణించినవారు ఇండియన్లే. ఇండియన్ సైనికులే గేటమ్-లోని ఇండియన్ గ్రామాలను తగులబెట్టింది. ఇండియన్ల మెస్టిజో అధికారులకు, ప్రతినేరమూ వారి సగం రక్తాన్ని ధారవోసే భయంకరమైన కర్మకాండ.

"నల్లవాళ్ళు సోమరులు" అని వాఖ్యానించేవాళ్ళే, బాగాకష్టపడి పనిచేసేవాళ్ళను "అతడు నల్లోనివలె కష్టపడుతాడు" అని మెచ్చుకుంటారు. పారిపోతున్న తెల్లవాడేమో దోపిడీ చేయబడ్డవాడు, కాని పారిపోతున్న నల్లవాడు ఒక దొంగ. పేద ప్రజల్ని, పీడితులకు ప్రతినిధిగా, అర్జెంటీనా సాహిత్యంలో చిత్రీకరింపబడిన మార్టిన్ పియారో కూడా నల్లవాళ్ళను సైతాను సృష్టించిందని చెబుతాడు. "ఇండియన్ ఎప్పటికీ ఇండియన్యే/తమ దిక్కుమాలిన పద్ధతుల మార్చేందుకెన్నడూ ప్రయత్నించడు / ఇండియన్ దొంగగా జన్మిస్తాడు / ఇండియన్ దొంగలాగే మరణిస్తాడు". నల్లదొంగ; ఇండియన్ దొంగ "నేను నిన్ను అర్థం చేసుకోను" లాంటి వాఖ్యానాలు నిత్యం దోపిడీ చేయబడే వారే దొంగలని పదే పదే చెబుతాయి.

ఆక్రమణ మరియు బానిసత్త్వపు కాలం నుండి, ఇండియన్ల మరియు నల్లవాళ్ళ శ్రమను, సంపదను, ఆలోచనలను, జ్ఞాపకాలను తెల్లవాళ్ళు దోచుకుంటూనే వున్నారు. రేడియోలో పాటలో నేడు వ్యభిచారం గృహంగా, అభద్రతగా, అస్తవ్యస్త స్థితి, తికమక పెట్టు అని అర్థాన్నిచ్చే బంట భాషపదం. "క్విలాంబో", దాని వాస్తవ అర్థం శిక్షణాకేంద్రం, బ్రెజిల్‌లో తప్పించుకొని పోయిన బానిసలు అడవుల మధ్య నిర్మించుకున్న కాందిశీక గృహాలే 'క్విలాంబోలు'. హిలెండ్, మియు పోర్చుగల దేవాలు 30 మార్లు దండయాత్ర చేసినా పామెర్ల స్వేచ్ఛారాజ్యం ఒక శతాబ్దం పాటు నిలువ కల్గింది. అమెరికా (యుఎస్ఏ) యొక్క ఆక్రమణ, వలసల ఏర్పాటు యొక్క వాస్తవ చరిత్ర పరికిస్తే, ఆదేశ బాధితుల నిరంతర పోరాటం అర్థమవుతుంది. తిరుగుబాటులేని రోజు లేదు కాని, చాలా చిన్నచూపుతూ, అలక్ష్యంగా, అధికార చరిత్ర, ఆ తిరుగు బాట్లను నాగరిక తెలియని సేవకులు యెదురు తిరగడంగా పరిగణిస్తూ, తోసివేసింది. నిజమే! నల్లవాళ్ళు, ఇండియన్లు, బానిసత్వాన్ని, బలవంతపు శ్రమను తిరస్కరించడమంటే, ఆనాటి ప్రపంచపు స్థిరమైన నియమాలను విధ్వంసం చేయడమే కదా! అమీబా మరియు దేమునికి మధ్య విశ్వవాస్తు వ్యవస్థ ఒకదాని వెంట ఒకటిగా వచ్చిన నిచ్చెనమెట్ల సామాజిక నియమాలు. గ్రహాలు సూర్యుని చుట్టు తిరుగుతున్నట్టు, సేవకులు వారి భూస్వాముల చుట్టూ తిరిగారు.సామాజిక అసమానత, జాతి వివక్షత ఇప్పటికే కేవలం అమెరికాలలోనే కాదు, జగత్తులోని పొందికలో అంతర్భాగం కదా! ఇటాలియన్ రాజకీయ నాయకుడు పయట్రో ఇన్‌గ్రావో 1995లో చెప్పినట్టుగా, "మా యింట్లో ఫిలిప్పైన్ సేవకురాలు వుంది. ఇది యెంతో వింతైనది. ఒక ఫిలిప్పైన్ కుటుంబం యింట్లో ఒక తెల్లజాతి సేవకులుండమనేది ఊహించికూడా కష్టమే".

నరకం

వలస పాలన కాలంలో, పలాంక్వే అనబడేది అడవి మధ్యన ఒక స్వేచ్ఛా రక్షణ ప్రదేశం. కార్టజెనా డి ఇండియాస్ నుండి, కొలంబియా తీరప్రాంత ప్లాంటేషన్ల నుండి, పారివచ్చే నల్లజాతి బానిసలకు ఆశ్రయం ఆ ప్రదేశం.

సంవత్సరాలు గడిచాయి, శతాబ్దాలు : కూడా పలాంక్వే యింకా అలానే వుంది. పల్వాంక్వేలో నివసిస్తున్న ప్రజలు, తమ భూమిని పొలాలు, అడవులు, గాలి, ప్రజల ఒక శారీరక నిక్కాణంగా విశ్వసిస్తూనే వున్నారు. అది చెట్ల ద్వారా గాలిని పీలుస్తుంది. సెలయేళ్ళ ద్వారా కన్నీళ్ళు కిరుస్తుంది. ఎవరైతే జీవితాన్ని ఆనందిస్తారో వారు స్వర్గానికెళ్ళుతారని, జీవితాన్ని అనుభవించలేనివారు నరకానికి వెళ్ళుతారని వాళ్ళింకా నమ్ముతూనే వున్నారు. మనల్ని, మన జీవితాల్ని సుఖ సంతోషాలతో గడపమని ఆజ్ఞాపించిన పవిత్ర స్వరాలను ధిక్కరించే నిరాశవాసులకై నరకంలోఅగ్ని గుండాలు సిద్ధంగా వున్నాయని వారి నమ్మకం.

పాలకవర్గపు దురభిప్రాయాలకు / పక్షపాత ధోరణులకు శాస్త్రీయత కల్పించే మేధావులకు ఇప్పుడేమీ కొదవలేదు. కాని, 19వ శతాబ్దపు యూరోపులో, ప్రత్యేకంగా, అలాంటివారు కోకొల్లరు. ఆధునిక సోషియాలజీ వ్యవస్థాపకుడు అయిన అగస్టస్ కాంటే అనే తత్త్వవేత్త, తెల్లజాతివారి శ్రేష్టతపట్ల, స్త్రీల నిరంతర బాల్యావస్థపట్ల నమ్మకం కలవాడు ఇంచుమించు, తన తోటివారందరివలె కొమ్మేకం ఒకమూల సూత్రం పట్ల 'సామాజిక నిచ్చెన మెట్లలో కింది భాగంలో వున్న వారిపై పరిపాలించడానికి తెల్లవారు అత్యంత అర్హులు' ఎలాంటి అనుమానం వుండేది కాదు.

సిసిరె లొంబ్రోసో జాతివివక్షతను నవశాస్త్రంగా మార్చాడు." ప్రాచీన ఆటవికుల"లోని నేరప్రవృత్తిని ఎత్తి చూపడానికి, యూదు జాతీయుడైన ఈ ఇటలీ దేశస్థుడు ఒక పద్ధతి కనిపెట్టాడు. లొంబ్రోసో ప్రకారం నేరస్థులంతా పుట్టుకతోనే నేరస్థులు. వారిని పట్టిచ్చేవి పశులక్షణాలు; మంగోలుల జాతి లక్షణాలను పొందిన నల్లజాతి ఆఫ్రికన్ల మరియు అమెరికా ఇండియన్ల లక్షణాలు అవే. ఇదే సిద్ధాంతాన్ని అరశతాబ్ది తర్వాత హిట్లర్ యూదుల విషయంలోఅమలు చేశాడు. హంతకులకు ఎత్తైన దవడలు, చుట్టలు చుట్టుకున్న నల్ల వెంట్రుకలు, పలుచనైన గడ్డాలు, పొడవైన ముందరి పల్లు వుంటాయి. ఇక బంది పోటు దొంగలకు చప్పిడి ముక్కులు; మానభంగాలు చేసేవారికి ఉప్పొంగిన పెదాలు మరియు కళ్ళు వుంటాయి. ఆటవికులవలె, నేరస్థులు సిగ్గుపడరు. అందువల్ల వారు నిస్సిగ్గుగా అబద్దాలు చెబుతారు. స్త్రీలు సిగ్గుపడుతారు, అయినా "సాధారణ స్త్రీలు అనుకున్న వారిలో కూడా నేర లక్షణాలుంటాయని" లొంబ్రోసో అభిప్రాయం. విప్లవకారులు కూడా అలాగే వుంటారు. తీర్చి దిద్దిన ఆ ముఖంగల ఒకఅరాచక వాదిని నేనెప్పుడూ చూడలేదు".

హీరోలు - విలన్లు

కొంతమంది క్రీడాకారుల అంతరంగాలలో సమూహం వుంటుంది. 1940 అమెరికాలో శ్మశనాన్ని కూడా తెల్లవాళ్ళతో పంచుకోలేని రోజులు. వాడు జాకీ రాబిన్‌సన్ (నల్లవాడు) ఒక పేరొందిన బేస్‌బాల్ క్రీడాకారుడు. కేవలం, తెల్లవారికే పరిమితంగా భావించే ఆ క్రీడలో, రాబిన్‌సన్ వెలిగిపోయాడు. అతని పేరు ప్రతిష్టలలో నల్లవాళ్ళు తమ గొప్పతనాన్ని చూసుకున్నారు. తెల్లజాతి క్రీడాభిమానులు అతన్ని అవమానపరచారు; రాళ్ళు రువ్వారు. ఇతర క్రీడాకారులు అతనిపై ఉమ్మివేసారు. చావు బెదిరింపులు అతన్ని ఆహ్వానించాయి.

1996 నెల్సన్ మండేలాను, అతను జాతివివక్షకు వ్యతిరేకంగా సాగించిన పోరాటాన్ని, ప్రపంచం వేనోళ్ళ కొనియాడుతున్నకాలం. అదే సంవత్సరం ఒలింపిక్‌పతాకాన్ని సాధించిన తొలి నల్లజాతి దక్షిణ ఆఫ్రికా వాసి జోషియా తుగ్వానె. గత కొద్దికాలంగా కెన్యన్లు, ఇథియోపియన్లు, సోమాలియన్లు, బురుండీలు, లేక దక్షిణా ఆఫ్రికా వాసులు ఒలింపిక్ పతకాలను గెల్చుకుంటున్నారు. గోల్ఫ్‌లాంటి సంపన్న తెల్లవాళ్ళ క్రీడలో టైగర్ ఉడ్స్ పోటీలేని విజేత ఇప్పటికి కొన్ని సంవత్సరాలుగా బాస్కెట్‌బాల్, బాక్సింగ్ లాంటి ఆటల్లో మా వల్ల వాళ్ళే ఆధిపత్యం వహిస్తున్నారు. ఇక, ఫుట్‌బాల్‌కు ఆట యొక్క ఆనందం, ఆకర్షణ వల్ల జాతివాళ్ళు, సంకరజాతివాళ్ళ జాతి వివక్షత రెండు నాలకల ధోరణి, విజేతలైన నల్లవాళ్ళను పొగడటం మిగతా నల్లవాళ్ళను తెడటం పరిపర్లగా అంగీకారమైనదే. 1998 ప్రపంచకప్ ఫ్రెంచివాళ్ళు గెలుచుకున్నప్పుడు, ప్రతి మ్యాచ్ ప్రారంభించిన నీలిరంగుల దుస్తులు ధరించిన వారు వలన వచ్చిన పరదేశీయులే. ఆ ప్రపంచకప్ క్రీడలు జరుగుతున్న సమయంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ఫ్రాన్స్‌లోని ప్రతి పదిమందిలో నల్గురు జాతి వివక్షత కల్గినవారని తేలింది కాని, ప్రతి ఫ్రెంచి పెరేడు, ఆ నల్లజాతివారు, అరబ్బులు, జోన్ ఆఫ్ ఆర్క్ కుమారులైనట్లుగా ప్రపంచ కప్ విజాయన్ని సంబరం చేసుకున్నాడు.

హెర్బర్ట్ స్పెన్సర్ నేటి అసమానతలు మార్కెట్ న్యాయం నుండి ఉద్భవిస్తాయంటాడు. ఒక శతాబ్దానంతరం కూడా, అతని వచనాలు కొన్ని ఆధునికంగా విన్పిస్తాయి; నయా ఉదారవాద కాలానికి తగినవిగా కూడా

వున్నాయి. స్పెన్సర్ అభిప్రాయంలో రాజ్యం అనేది మార్కెట్ వ్యవహారాలలో జోక్యం కల్గించుకోరాదు. బలవంతులకు, ఉన్నత లక్షణాలున్నవారికి అధికారలిచ్చే సహజ ఎంపిక'లో రాజ్యం జోక్యం తగదు. సామాజిక సంక్షేమ కార్యక్రమాలు సోమరి పోతుల మందకు మరింతమంది సోమరులను కలుపుతాయి. ప్రభుత్వ విద్య అసంతృప్తికి దారి తీస్తుంది. 'నిమ్నజాతులుకు' శారీరక వృత్తులలో శిక్షణ యివ్వడానికి, వారిని తాగుడు నుంచి దూరంగా వుంచడానికి మాత్రమే రాజ్యం తన చర్యను పరిమితం చేసుకోవాలి.

పోలీసు నేరస్థులకై వెదికినపుడు, జాతి వివక్షత కనుగొనే నేరస్థుడు తాను ముందుగా నిర్ధారించినవాడే. 20వ శతాబ్దపు తొలి సంవత్సరాలవరకు, తెలివిని కొలవడానికి, మెదడు బరువు తూచడం ఒక సాధారణ పద్ధతిగా కొనసాగింది. కపాలానికి సంబంధమైన అసహ్యమైన పదార్ధాన్ని ప్రదర్శించే, ఈ శాస్త్రీయ పద్ధతి, ఇండియన్లు, నల్లవాళ్ళు మరియు స్త్రీలు తక్కువ బరువు గల మెదళ్ళను కల్గి వుంటారని చూపించింది. 19వ శతాబ్దపు బలివియాకు చెందిన గొప్ప మేధావి గే బ్రియల్ రేవేమొరెనో, తులాదండాన్ని చేతిలో పట్టుకొని, ఇండియన్ల మరియు మెస్టిజోల మెదళ్ళు తెల్లవాళ్ళ మెదళ్ళకన్నా 5 నుండి 10 రెట్లు తక్కువుగా వుంటాయవి రుజువు చేశాడు. మెదడు బరువుకు, తెలివితేటలకు వున్న సంబంధమే పురుషాంగానికి సంభోగశక్తికి వుంటుందని అభిప్రాయం. అయితే, ఈతత్తరపరిచే ఫలితాలను పట్టించుకోకుంటే శాస్త్రవేత్తలు ప్రఖ్యాతిచెందిన వ్యక్తుల మెదళ్ళను పరిశీలించారు. ఇవాన్ టర్జనీవ్ మెదడుకన్నా, అనటోల్ ఫ్రాన్స్ మెదడు సగం బరువు తక్కువగా వుంది. కాని వారిద్దరు సాహిత్యకారులుగా యించుమించు ఒకే స్థాయిలో కీర్తి ప్రతిష్టల నార్జించారు.

ఒక శతాబ్దం కిందట పారిస్‌లో, ఉపాధ్యాయుల నుండి యెక్కువ సహాయం అవసరమున్న పిల్లలను గుర్తించాలనే సదుద్దేశ్యంతో ఆల్‌ఫ్రెడ్ బినెట్ ఐ.క్యు కొలిచే పద్ధతి కనిపెట్టాడు. అయితే, అతను తను కనిపెట్టిన పరికరం తెలివితేటల్ని కొలవడానికి పనికిరాదని స్పష్టపరిచాడు. తెలివి తేటల్ని కొలవలేమని; అందువల్ల ఎవర్నీ, దేని నుండి అనర్హుల చేయరాదని కూడా చెప్పాడు. కాని 1913 నాటికే, అమెరికాకు తరలి వస్తున్న యూదులు, హంగరీ దేశస్థులు, ఇటలీ దేశస్థులు, మరియు రష్యా కాందిశీకులకు, న్యూయార్క్ నగర పొలిమేరల్లోనే, 'స్వేచ్ఛావిగ్రహం' దగ్గర బినెట్ పరీక్షలు నిర్వహించారు. వచ్చిన కాందిశీకుల్లో ప్రతి పదిమందిలోనూ, ఎనిమిదిమందికి చిన్నపిల్లల మెదళ్ళు వున్నాయని తేల్చారు. 3 సంవత్సరాల అనంతరం, బొలివియన్ అధికారులు పాటోసిలోని పబ్లిక్ స్కూళ్ళోపై పరీక్షలు నిర్వహించారు; ప్రతి పదిమందిలో 8 మంది పిల్లలగా మెదళ్ళు అసాధారణంగా వున్నాయి. అప్పటినుండి, జాతి మరియు సామాజిక వివక్షతలు, మేధోగుణక అనే శాస్త్రీయ వెలుగు పై ఆధారపడి, ప్రజల్ని అంకెలుగా పరిగణిస్తున్నాయి. 1994లో "బెల్‌కర్వ్" అనేది అమెరికాలో చాలా ప్రాచుర్యం పొందింది. దాన్ని ఇరువురు విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు రూపొందించారు. ఆ 'బెల్‌కర్వ్' చెప్పేదీ, చాలామంది తెల్లవాళ్ళు నిస్సిగ్గుగా అంగీకరిస్తున్నాది కాని ధైర్యంగా బయటికి చెప్పలేనిదీ: నల్లవాళ్ళ మరియు పేద ప్రజల ఐ.క్యూ. తెల్లవాళ్ళ మరియు సంపన్నుల ఐ.క్యూ. కన్నా తక్కువ. దానికి కారణాలు వారి జన్యువు (జీన్స్)లోనే వున్నాయి. వారి విద్యపై మరియు సామాజిక సహాయంపై, డబ్బును వెచ్చించడం సముద్రంలో మంచినీరు పోసినట్టే. పేద వాళ్ళు, మరీ ముఖ్యంగా నల్లతోలు గలవాళ్ళు, గాడిదలు; అయితే వారు పేదవాళ్ళయినందుకు గాడిదలు కాలేదు; గాడిదలయినందుకు పేదవారయ్యారు.

పేర్లు

గేటమ్‌ల దేశచరిత్రలో, ఒక క్విట్ ఇండియన్, డొరోటియో, ప్రసిద్ధి చెందిన మరాథన్ పరుగు పందెపు వీరుడు; అతడు ఆ దేశపు చరిత్రకు గర్వ కారణం కాబట్టి, అతడు తన మాయాజాతి పేరును మని, మటాయో ఫ్లొరెస్ అని మార్చుకోవల్సి వచ్చింది.

అతని, క్రీడా చాతుర్యానికి మెప్పుగోలుగా, ఆ దేశపు అతి పెద్ద ఫుట్‌బాల్ స్టేడియంకు మటియో ఫ్లోరెస్ అని పేరు పెట్టారు. కాని, అతను మాత్రం మాయన్ గోల్ఫ్ క్లబ్ వద్ద టీ, కాఫీలు అమ్ముతూ బంతులను తీసుకెళ్ళి యిచ్చి, టిప్స్ అందుకుటుంబ జీవనం సాగించాడు.

జాతి వివక్షత, తన పక్షపాత వైఖరిని సమర్ధించే రుజువులనే గుర్తిస్తుంది.. 20వ శతాబ్దపు ప్రఖ్యాతి చెందిన చిత్రకారుల మరియు శిల్పుల ఉత్తేజానికి మరియు చేర్యానికి ఆఫ్రికన్ కళలే తొలి వనరులు. ఆ బ్రెజిల్‌ను, అమెరికా సంయుక్త రాష్ట్రాలను మంత్రముగ్ధుల్ని చేస్తున్న సంగీతం ఆఫ్రికానుండి రాకపోతే మనమెక్కడ వుండేవాళ్ళం. ఆఫ్రికా సంగీతం ప్రపంచాన్ని విసుగునుండి, బాధలనుండి విముక్తి చేసింది అయినా, జోర్జలూయిస్ బోర్గెస్, ఆర్నాల్డ్ టాయిన్‌బీ, మరియు ఇతర యెంతో మంది గొప్ప ఆధునిక మేధావులు దృష్టిలో సాంస్కృతిక రంగంలో నల్లజాతి గొర్రెలు, దానికి రుజువులు అవసరం లేదు.

అమెరికాలలో, మన సంస్కృతుల యెన్నో సంస్కృతుల సమాగమం. మన వైవిధ్యం. తన సృజనాత్మిక శక్తిని దాని సుసంపన్న వైవిధ్య అంశాల వల్ల పొందింది. మనల్ని మనం దర్శించుకోకుండా (తెలుసుకోకుండా) అత్యంత శోభాయమాయమైన మానవసమాజాన్ని దర్శించకుండా, మనకు శిక్షణ యిచ్చారు. ఉత్తరం నుండి దక్షిణం వరకు అంధత్వం ఆవహించిన అమెరికాలు జాతి వివక్షతతో రోగ గ్రస్థమయ్యాయి. వాతరంకు చెందినలాటిన్ అమెరికన్లు హాలీవుడ్ చేత విద్యావంతులయ్యారు. ఇండియన్లు పొడుగాటి ముఖాలతో, పక్షుల ఈకలు ధరించి, యుద్ధపు రంగులద్దుకున్న వ్యక్తులు, ఏనాడూ ఆఫ్రికాలో అడుగుపెట్టని నవలా రచయిత సృష్టించిన ప్రొ.టార్జాన్ ద్వారా మనం తెలుసుకున్నదే మనకు తెలిసినదే ఆఫ్రికా.

యూరోపియనేతర సంస్కృతులుగా పరిగణించరు. కాని, అవి. అజ్ఞానానికి వనరులు; మంచి చెప్పాలనుకుంటే, ఆ సంస్కృతులు అనాగరిక జాతుల అసమర్ధతకు రుజువు చేయడానికి లేక పర్యాటకుల ఆకర్షించడానికి, తెల్లవాళ్ళిచ్చే విందుకు అలంకార ప్రాయంగానూ వుపయోగపడ్డాయి. కాని, మెస్టిజో సాంస్కృతిక పూలవనంలో, స్వదేశీ మరియు ఆఫ్రికా మూలాలు, తమ ఐరోపా ప్రతిరూపాలకు యే మాత్రం తగ్గకుండా వికసిస్తాయి, గుబాళిస్తాయి. వాటి ఉదారఫలాలు, కేవలం ఉన్నత శ్రేణి కళారూపాల్లోనే గాకుంటా, చేతి వృత్తులని చిన్న చూపుచూసే కళల్లోనూ, మూఢ నమ్మకాలని త్రోసివేసే మతంలోనూ, కన్పడతాయి. ఆ మూలాలు, నిర్లక్ష్యం చేయబడ్డాయి తప్ప అజ్ఞానమైనవికావు కొంతమంది అర్థం చేసుకోకపోయినా, చూడకపోయినా, అవి యెంతో మందిని జీవనోపాధి కల్పిస్తాయి. మనం మాట్లాడే భాసలో; మన నిశ్శబ్దతలో సజీవంగా వున్నాయి. మనం తినే పద్దతిలో, మనం ఆహారం తయారు చేసుకొనే విధానాల్లో; మనల్ని నృత్యం చేయించే స్వరమాధుర్యాలలో, మనం ఆడే ఆటల్లో, పాడే పాటల్లో ఇక మనమందరం సమిష్టిగా పంచుకునే వేయిన్నొక్క రహస్యాలలో, మనం జీవించడానికి దోహదపడే పండుగ పబ్బాలలో, స్వదేశీ, ఆఫ్రికన్ మూలాలు సజీవంగా వున్నాయి.

శతాబ్దాలుగా అమెరికా గతం నుండి, ఆఫ్రికా తరాల నుండి అరుదెంచిన దేవతలు బహిష్కరింపబడ్డారు. అజ్ఞాతంలో వుంటున్నారు. నేడు కూడా, వారు చిన్నచూపు చూడబడినా, చాలా మంది విశ్వాసవంతులైన తెల్లవాళ్ళు మరియు మెస్టిజోలు, ఆదేవతల్ని గుర్తిస్తున్నారు, పూజిస్తున్నారు, వారిని కోరికలు కోరుతున్నారు. ఆండియన్ (దక్షిణ అమెరికా) దేశాల్లో, భూదేవతకు నైవేద్యం సమర్పించేది కేవలం ఇండియన్లు మాత్రమే కాదు. అరేబియన్ దీవులలో, దక్షిణ అమెరికా అట్లాంటిక్ సముద్ర తీర ప్రాంతాల్లో, కేవలం నల్లవాళ్ళే గాక, ఇతరులు కూడా సముద్ర దేవత 'ఇయి" మాద్యా"కు పూజలుచేస్తారు. గతంలో మాదిరిగా ఇండియన్ల మరియునల్లజాతి వారల దేముళ్ళు తమ ఉనికి కోసం క్రైస్తవ సాధువుల వేషాలు చేయవలసిన రోజులు పోయాయి. అయినా అధికార సంస్కృతి వారిని అవమాన పరుస్తూనే వుంది. మన పరాయి కరణ చెందిన సమాజాల్లో, శతాబ్దాల తరబడి అద్దంపై ఉమ్మివేసే అలవాటును నేర్చుకున్నవారికి, అమెరికాలనుండి, ఆఫ్రికానుండి బానిసలను తరలించిన నౌకల ద్వారా వచ్చిన మతాలను, క్రైస్తవ మతానికిచ్చిన ఆదరణ, గౌరవం యివ్వడం అంత సులభం కాదు. ఎక్కువకాదు, మరీ అంత తక్కువా కాదు. మతాలు ఆ మూఢనమ్మకాలు? ఆ ప్రకృతిని విపరీతంగా ఆరాధించడం? మానవ ఉద్రేకాలను సంబరం చేసుకొనడం? అందమైనవి బహుశా ఆనంద దాయకం కూడా కాని వారి అంతరంగాలలో ఎవరు వారు? కేవలం అజ్ఞానం మరియు వెనుక బాటు తనపు వ్యక్తీకరణలు.

న్యాయం

1997లో అధికార ముద్రగల ఒక ఖరీదైనకారు సావోపాలో అవెన్యూ ద్వారా సాధారణ వేగంతో వెళ్ళింది. లోపలి ప్రయాణికులు ముగురు. ఒక వీధి మూలన ఆ కారును ఒక పోలీసు ఆపు చేశాడు. లోపలి వారిని బయటికి రప్పించి చేతులు గాలిలోకి పైకెత్తి కారు వద్ద నిలబడమన్నాడు. ఈ క్రమంలో ఆసాంతం, వారిని ఆ పోలీసు వారు ఆ కారును యెక్కడ దొంగిలించారని అడుగుతూనే వున్నాడు.

ఆ ముగ్గురు మనుషులు నల్లజాతి వాళ్ళు. వారిలో ఒకరైన, ఎడివాల్డో బ్రిటోసావోపాలో న్యాయశాఖకు చెందినవాడు కూడా. అయితే బ్రిటో కు ఇటువంటి అనుభవం కొత్తది కాదు. ఒక సంవత్సరకాలం లోపలనే అతనికి అలాంటి అనుభవాలు ఐదుమార్లు ఎదురయ్యాయి.

(విచిత్రమైన విషయమేమిటంటే) వారిని, నిలబట్టి ప్రశ్నించిన పోలీసువాడు నల్లజాతివాడు కావడం.

నల్లజాతివారిని, వారికి గుర్తింపునిచ్చే సూచికలను పై విధంగా పరిగణించడం చాలాకాలం నుండి కొనసాగుతున్న సాంప్రదాయమే. 1937లో, డొమినికన్ రిపబ్లిక్‌ను ప్రగతి పథంలో నడవడానికి, జన కలిస్సియో రాఫెల్ అయోనిడాన్, ఇరవై ఐదువేల మంది నల్లజాతీ హైతీ దేశస్థులను ఊచకోతకోసాడు... అతడు, సంకరజాతికి చెందినవాడు. వాని అమ్మమ్మ హైవేకి చెందినది. డిఫెస్, తన ముఖాన్ని తెల్లగా చేసుకొనేందుకు, బియ్యపు పొడిని రుద్దుకొనేవాడు. వాడు తన దేశాన్ని తెల్లగా చేయాలనుకున్నాడు. నష్ట పరిహారంగా, మైతీకి, ప్రతికవాని 29 డాలర్లు చెల్లించారు. చాల రోజుల చర్చల తర్వాత, మొత్తం 18 వేలమంది చనిపోయారని, దానికై నష్టపరిహారం 522,000 డాలర్లు చెల్లించారు.

అదే సమయం, అక్కడికి సుదూరంలో, అడాల్ఫ్ హిట్లర్ జిప్సీలను, జర్మనీకి ఫ్రెంచి యూనిఫారంలో వచ్చిన సెనెగల్ సైనికుల సంకరజాతి పిల్లల సంతానప్రాప్తి కాకుండా ఆపరేషన్ చేయించాడు. ఆర్యుల పవిత్రతను సాధించడానికి, నాజీల ప్రణాళిక, తౌలుత నేరస్థులకు, వంశపారంపర్య రోగాలు కలవారికి, సంతానప్రాప్తి కాకుండా ఆపరేషన్ నిర్వహించి, ఆ తర్వాత యూదుల ఊచకోతతో ముగిసింది.

మొదటి, మెర్సికిల్లింగ్ () చట్టం 1901లో ఇండియాన రాష్ట్రం, చేసింది. 1930ల నాటికి 30 అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఎదుగుదల లేనివారికి, ప్రమాదకరమైన హంతకులకు, మానభంగాలు చేసేవారికి, "సామాజిక కుటిల మనస్తత్వం గలవారలకు", "ఆల్కహాలు మరియు ఇతర మత్తుమందుల వ్యసనపరులకు", "రోగులు మరియు దిగజారిన వ్యక్తుల"కు సంతానప్రాప్తి కాకుండా ఆపరేషన్ చేయడాన్ని చట్టబద్ధత చేసాయి. ఆ విధంగా ఆపరేషన్ చేయబడ్డవారిలో మెజారిటీ నల్లజాతివారే. యూరోప్‌లో, సామాజిక ఆరోగ్యము, జాతి పవిత్రతను సాధించేందుకు, జర్మనీ యొక్కటే అలాంటి చట్టాలు చేయలేదు. ఈ మధ్యనే, 1976 వరకు కూడా ఉపసంహరించబడని 1930 చట్టం కింద స్వీడన్, 60వేల మందికి పైగా సంతాన ప్రాప్తి కాకుండా ఆపరేషన్ చేసిందని, ఆదేశమే అంగీకరించింది.

1930, 40లలో అమెరికాలోని ప్రఖ్యాత విద్యావేత్తలు "జాతిని పునరుత్పత్తి" "జాతిని మెరుగుపరిచే" లేక పిల్లల జీవలక్షణాలను మార్చే కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరముందని అభిప్రాయపడ్డారు. 1930లో, విశాల అమెరికా బాలల కాంగ్రెస్‌ను ప్రారంభిస్తూ పెరూ నియంత, అప్పుడే జరిగిన పెరూ జాతీయ బాలల కాంగ్రెస్ అభిప్రాయాన్నే "జాతి అభివృద్ధి (మెరుగుదల)" మెక్కి చెప్పాడు, పెరూ బాలల జాతీయ కాంగ్రెస్ అప్పటికే "మెదడు ఎదగని బాలల గురించి, పతనం చెందిన వారి గురించి, నేరస్థుల గురించి యెన్నో హెచ్చరికలు చేసింది కూడా. అంతకు ముందు 6 సం॥ క్రితం, పై సదస్సు చిలీలో నిర్వహించ బడినపుడు," అనారోగ్యమైన, తెలివిహీనులైన పిల్లలు జన్మించకుండా నిరోధించడానికి, మంచి విత్తులను ఎంపిక చేసే అవసరం గురించి, అక్కడి వక్తలు మాట్లాడారు. అర్జెంటీనా పత్రిక "లానేషియన్" 'జాతి భవిష్యత్తు గురించి జాగ్రత్తగా ఆలోచించాల్సిన' అవసరం గురించి సంపాదకీయం రాయా, చిలీ పత్రిక "ఎల్ మెర్క్యూరియో ఇండియన్ల" అలవాట్లు మరియు అజ్ఞానం వారు కొన్ని ఆధునిక ఆచారాలను మరియు భావాలను అలవరచుకొనేందుకు అడ్డుగడతాయని" హెచ్చరించింది.

దృక్కోణం : 4

ప్రపంచపు తూర్పున, పశ్చిమ ప్రాంతాల పగలు రాత్రిగా కన్పడుతుంది. భారతదేశంలో విషాద భరితులు తెల్లదుస్తులు ధరిస్తారు. ప్రాచీన ఐరోపాలో, సారవంతమైన భూమిరంగు, నలుపు సజీవత్వానికి సూచిక, ఎముకల రంగు, తెలుపు, మరణపు రంగు కొలంబియాలోని చోకో ప్రాంతంలోని జ్ఞానుల అభిప్రాయం ప్రకారం, ఆడం మరియు ఈవ్, మరియు వారి పిల్లలు కెయిన్ మరియు ఏబెల్‌నల్లవారు కెయిన్ తన సోదరుణ్ని ఒక దెబ్బతో చంపినపుడు దేవుని ఆగ్రహం స్వర్గమంతా పిడుగులా ప్రతిధ్వనించింది దేవుని ఆశ్రమం ముందు వంగనిలుచున్న హంతకుడు తన తీర్పుతో, భయంతో ఎంత వివర్ణమయ్యాడంటే అతడు అతని మరణం వరకు తెల్లగానే వున్నాడు. మనం, తెల్లవారం, కెయిన్ బిడ్డలం.

చిలీదేశపు బాలల కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న జోస్ ఇన్ జీనిరోస్ అనే సోషలిస్టు మెడికల్ డాక్టర్ 905లో నల్లజాతివారు, "అతిహీనమైన వ్యర్థ పదార్థాలు". వారు "కేవలం పుట్టుక రీత్యా" బానిసతాత్వనికి అర్హులని రాశాడు. వారు "ఈ కోతులు నల్లజాతివారు" మనుష్యాకారమున్న కోతులకు దగ్గర వున్నారేగాని, నాగరిక తెల్లజాతి వారికి కాదు." అందువల్ల వారికి మానవ హక్కులు అవసరం లేదు. అర్జెంటీనా యువకులకు మార్గదర్శియైన ఆ డాక్టర్ వుద్దేశ్యంలో, "ఈ మానవ మాంసపు ముక్కలు" పేగులుగా వుండాలని ఆశించకూడదు కారణం," వారిని, "న్యాయశాస్త్రపరంగా ప్రజలుగా పరిగణించరాదు." ఇన్‌జనీరియోస్ తన అభిప్రాయం వెలిబుచ్చక పూర్వమే, రేమండో నివారోడ్రిగస్, అనే పేరుగతల మరో డాక్టర్, అంతకన్నా తక్కువ దుర్మార్గమైన వాఖ్యానాలేమీ చేయలేదు. జాతుల అధ్యయనం ఆంత్రొపాలజీ)లో మార్గదర్శి అయిన రోడ్రిగస్" నిమ్నజాతి అధ్యయనం వల్ల జన్మరీత్యా వారి మెదడు యొక్క అసమర్థతకు యెన్నో ఉదాహరణలు దొరికాయని ప్రకటించారు.

అమెరికాలలోని చాలా మంది మేధావులు "నిమ్నజాతులు" ప్రగతి మార్గానికి అడ్డంకుగా వున్నాయని విశ్వసించారు. ఇంచుమించు, అన్నిప్రభుత్వాలు అలాంటి అభిప్రాయాన్నే కలిగి వున్నాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాల దక్షిణ రాష్ట్రాలలో భిన్న జాతుల వివాహాలు చట్టవిరుద్ధం. తెల్లవాళ్ళ కొరకే ప్రత్యేకించి కేటాయించబడ్డ పాఠశాలలు, స్నానగదులు, శ్మశాన వాటికల్లో నల్లవారికి నిషేధం. అనుమతిస్తే మాత్రం లేకుండా కోస్టారికాకు చెందిన నల్లవాళ్ళు శాన్ జాన్ నగరంలోకి ప్రవేశంలేదు. ఎల్‌సాల్వడార్ సరిహద్దులోకి యే నల్లవాడు ప్రవేశించకూడదు. మెక్సికన్ నగరమయిన శాన్ క్రిస్టో బల్ డి లాస్ కసాస్‌లో ఇండియన్లను పేవ్‌మెంట్లపై అనుమతించరు.

కాని లాటిన్ అమెరికాలో మెర్సీకిల్లింగ్ చట్టాలు ఎప్పుడూ లేవు. బహుశా ఆవల మరియు పోలీసులు ఆకర్తవ్యాన్ని నిర్వహిస్తున్నందుకు కాబోలు. నేడు, గేటమల, బొలివియా మరియు పెరూలలో మూలవాసుల పిల్లలు ఆకలి చేత, నయంకాబడే రోగుల చేత, ఉసుళ్ళ మాదిరి రాలిపోతున్నారు. బ్రెజిల్‌లో "డెత్‌స్క్వాడ్స్"చే హత్య చేయబడే ప్రతి పదిమంది వీధి బాలల్లో, ఎనిమిది మంది నల్లవారు, అమెరికాలో 'మెర్సికిల్లింగ్' చట్టము చివరిగా వర్జీనియా రాష్ట్రంలో 1972లో ఉపసంహరించబడింది.ఆ యనా, నల్లజాతి పసిపిల్లల మరణాల రేటు,

తెల్లజాతి పసిపిల్లల మరణాల రేటు కన్నా రెండు రెట్లు ఎక్కువ. విద్యుత్ కుర్చీ, విషపు ఇంజక్షన్లు మందులతో, కాల్చి చంపే స్క్వాడ్స్ చేత ఉరితీత వీటివల్ల చంపబడే ప్రతి పది మందిలో నలుగురు నల్లవారు.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో, ఐరోపా యుద్ధరంగంలో వేలాది నల్లజాతి అమెరికన్లు మరణిస్తూంటే, నల్లజాతి వారి రక్తం, రక్త మార్పిడి ద్వారా, పొరపాటున తెల్లజాతి సైనికులకు ఎక్కిస్తారేమోననే భయం, ఓ అమెరికా రెడ్‌క్రాస్ నల్లజాతి వారినుండి రక్తసేకరణను తిరస్కరించింది. విలియమ్ పాక్నర్ సాహిత్యంలో చూచినట్టుగా, అదేవిధంగా కుక్లుక్స్‌క్లాన్‌ల భీతావహ చర్యలలో వ్యక్తమయినట్టుగా, నల్లజాతి వారితో ఎక్కడ సంకరమవుతామోననే భయం ఉత్తర అమెరికన్ల పడకలలో కన్పడే భూతంగా వుంది గతకొన్ని శతాబ్దాలలో పౌరహక్కుల ఉద్యమాలు సాధించిన అద్భుత విజయాలను ఎవరైనా అంగీకరించక తప్పదు.

ఆవిధంగా ఇండియన్లు తక్కువ జాతివారని రుజువైంది

(16వ, 17వ శతాబ్దికి చెందిన దురాక్రమణ దారుల అభిప్రాయంలో)

- కరేబియన్ దీవులకు చెందిన ఇండియన్లు ఆత్మ హత్య చేసుకుంటారు? ఎందువల్లనంటే వారు సోమరులు, పనిచేయడానికి తిరస్కరిస్తారు.
- తమ మొత్తం దేహం, ముఖమేనన్నట్టుగా, వారు నగ్నంగా సంచరిస్తారు కారణం అడవి మనుషులకు సిగ్గులేదు.
- వాళ్ళకు ఆస్తి హక్కు గురించి యేమీ తెలియదు; ప్రతిదాన్ని సమిష్టిగా పంచుకుంటారరు. వారికి సంపద అంటే కోరికలేదు? కారణం, వారు మనుషుల కన్నా తోకలేని కోతికి దగ్గరగా వుండటమే
- వారు, అనుమానానికి తావిచ్చేంత తరుచుగా స్నానం చేస్తారు? కారణం, వారు మహమ్మద్ ప్రవక్తను ఆరాధిస్తారు. నరకంలో అనుభవించేవారు.
- వారు కలలను విశ్వసిస్తారు. వాటి ఆజ్ఞలను శిరసావహిస్తారు. కారణం, వారు సైతాను ప్రభావానికి లోను కావడమో లేక మూర్ఖత్వమో.
- వారు స్వలింగ సంపర్కులు? స్త్రీల శీలానికి ప్రాముఖ్యత నివ్వరు? కారణం, స్వేచ్ఛా సంభోగ ప్రియులు; నరకానికి దగ్గరగా వుంటారు.
- వారెప్పుడూ వారి పిల్లలను కొట్టరు; పిల్లలకు పూర్తి స్వేచ్ఛనిస్తారు? కారణం, వారికి శిక్ష వేయడానికి, క్రమశిక్షణ అలవరచేందుకు చేతకాదు.
- ఆకలయినపుడు తింటారు తప్ప, వారు నిర్దిష్ట భోజన సమయాలలో ఆహారం తీసుకోరు? కారణం, వారు తమకోర్కెలను అదుపులో వుంచుకోలేరు.
- వారు ప్రకృతిని ఆరాధిస్తారు. ఆమెను తల్లిగా భావిస్తారు; ఆమె పవిత్రమైందని విశ్వసిస్తారు. కారణం, వారు మతాన్ని అవలంభించలేరు; కేవలం విగ్రహారాధకులు.

అయినా, తెల్లవారికన్నా, నల్లజాతివారి నిరుద్యోగ రేటు రెండింతలుగా వుంది. నల్లజాతివారికి కాలేజీలలో ప్రవేశించడం కన్నా కారాగారాలలో ప్రవేశం ఎక్కువ. ప్రతి నలుగురిలో ఒకరు గతంలో కారాగారాల్లో వుండటం కాని, ప్రస్తుతం కారాగారానికి వెళ్ళడం కాని జరుగుతుంది. వాసింగ్టన్ డి.సి.లో నివసిస్తున్నా ప్రతి నలుగురి నల్లవారిలో ముగ్గురు ఒక సారైనా అరెస్టు చేయబడినవారే. లాస్ ఏంజెల్స్‌లో విలాసవంతమైన కార్లను నడిపే నల్లజాతివారిని క్రమం తప్పకుండా పోలీసులు ఆపుతారు. ఆ తర్వాత 1991లో రోడ్నికింగ్‌కు జరిగినట్టుగా, ఆ కారును నడుపుతున్న నల్లవారిని అవమానానికి గురవుతాడు. అప్పుడిప్పుడు దెబ్బలూ తింటాడు. రోడ్నికింగ్‌సంఘటన, ఆ తర్వాత పెద్ద అల్లకల్లోలాని దారి తీయడం అందరికీ తెల్సిందే. 1995లో అర్జెంటీనా, పేటెంట్ చట్టాన్ని చేస్తు తన స్వతంత్రతను భయం, భయంగా ప్రకటించుకుంది. దాన్ని అమెరికా రాయబారి జేమ్స్ చీక్ అవహేళన చేస్తూ, ఆ పేటెంట్ చట్టం; బురుండీకి తగినట్టది" అని వాఖ్యానించాడు. కాని, ఆ అవహేళన అర్జెంటీనాలో గాని, అమెరికాలోగాని, బురుండీలో గాని, ఎవ్వరినీ నొప్పించలేదు. ఆ సమయంలో బురుండీ యుగోస్లేవియా మాదిరి అంతర్యుద్ధంలో వుంది. అయితే బురుండీ అంతర్యుద్ధం" మునుల తెగల మధ్య ఘర్షణ"గా అభివర్ణిస్తే, యుగోస్లేవియా అంతర్యుద్ధం మాత్రం ఊహించు జాతుల, జాతీయ లేక మత ఘర్షణలుగా చెప్పబడ్డాయి.

200 సంవత్సరాల క్రితం, స్పానిస్ అమెరికాను, బాగా అర్థం చేసుకున్న, జర్మనీ శాస్త్రవేత్త అలెగ్జాండర్ ఓన్ హుమ్‌బోల్డ్ "తెల్ల లేక నల్లని చర్మము, సమాజంలో ఒక వ్యక్తి యొక్క వర్గాన్ని నిర్ధారిస్తుంది" అని రాశాడు. అయితే, బొలివియా ఈ మధ్య కాంలో ఇండియన్‌ను ఉపాధ్యాక్షుడుగా ఎన్నుకుంది; అమెరికా తన సమానత్వానికి నిదర్శనంగా నల్లజాతి సైనికాధిపతిని; కొంతమంది ప్రఖ్యాత నల్లజాతి రాజకీయ నాయకుల మరియు విజయవంతులైన నల్లజాతి వ్యాపారస్థులను ప్రదర్శిస్తుంది. అయినా జర్మనా శాస్త్రవేత్త అలెగ్జాండర్ ఓన్ హుమ్ బోర్డు వాఖ్యానం అన్ని అమెరికాల (దక్షిణ, ఉత్తర)కు వర్తిస్తుంది.

ఆ విధంగా నల్లవారు నిమ్న జాతివారని రుజువయ్యింది

(18 మరియు 19వ శతాబ్దపు ఆలోచనా పరుల అభిప్రాయంలో)'

- మతాధికారుల వ్యతిరేక రచయిత, సహనము మరియు హేతువాదాన్ని సమర్థించే వాల్టేర్ - నల్లజాతివారు తెల్లవారి జాతికన్నా తక్కువ కాని తోకలేని కోతులకన్నా యెక్కువ.
- మొక్కల మరియు జంతువుల విభజనను చేసిన కార్లోస్ లిన్నాయస్ నల్లవారు తిరుగుబోతులు, సోమరులు, నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తారు; పనిదొంగలు, నైతిక విలువలు లేనివారు.
- డేవిడ్ హ్యూమ్ - మానవ ప్రకృతిని అర్థం చేసుకొనడంలో ప్రాజ్ఞాశీలి చిలుకలు పలకడం నేర్చుకున్నట్టుగా, నల్లవారు మానవ గుణాలనన్నింటిని అలవరచుకోవచ్చు.
- శరీర శాస్త్ర ఋషి - ఇటియన్నే సెర్రెస్
  వారి కడుపు, పిరుదదులు మరియు పురుషాంగం మధ్యగల దూరం తక్కువ గనుక నల్లవారు యెల్లప్పటికీ అనాగరికులగా వుండిపోతారు.
- అనర్హుల విస్తృతిని నిరోధించే శాస్త్రపత - ఫ్రాన్సిస్ గాల్టన్
  ఒక ముసలి జింకపిల్ల కాలేదు. అదే విధంగా నల్లవాడెన్నటికీ మధ్యతరగతి చెందిన వాడు కాలేడు.

ప్రఖ్యాత జంతు శాస్త్రవేత్త, లూయిస్ అగస్సీజ్

- నల్లజాతి పురుషుని మెదడు 7 నెలల తెల్లపిల్లవాని పిండంతో సమానం; నల్లజాతి మెదడు అభివృద్ధి ఆగిపోతుంది, ఎందుకంటే, నల్లజాతి కపాలం, తెల్లజాతి కపాలం కన్నా ముందే మూసుకపోతుంది.

18వ శతాబ్దపు చివరకు, కొద్దిమంది లాటిన్ అమెరికన్ సంకర జాతీయులు (ములట్టోలు) సంపన్నులయ్యారు. వారు స్పానిష్ నుండి, పోర్చుగీస్ రాజుల నుండి తాము తెల్లతోలు కలిగిన వారమనే యోగ్యులూ పత్రాలు కొనగలిగారు. దాంతో వారు తెల్లవారుపొందే హక్కులు పొందగలిగారు. శతాబ్దాల కాలంగా డబ్బును ఆ విధమైన రసవాదవిద్యమ్ సాధ్యమే. అపవాదంగా అప్పుడప్పుడూ తెలివితేటలకు అలాంటి శక్తిని కల్గివున్నాయని నిరూపించాయి. 19వ శతాబ్దపు గొప్ప లాటిన్ అమెరికన్ రచయిత, బ్రెజిలియన్, మచాడో డి అసిస్. సంకర జాతికి చెందినవాడు. కాని, అతని తోటి దేశస్థుడు జోక్వమ్ నబూకో, 'మచాడో డి అసిస్ యొక్క తెలివి తేటలు అతన్ని తెల్లవానిగా మార్చాయని' అనేవాడు. 'జాతి వివక్ష ప్రజాస్వామ్యం' ఒక సామాజిక పిరమిడ్. శిఖరాగ్రం తెల్లగానో లేక తెల్లగా కన్పించేదిగానో వుంటుంది.

కెనడాలోని ఇండియన్ల పరిస్థితి, అమెరికాలో నల్లవాళ్ళ పరిస్థితి ఒకే మాదిరి వుంటాయి. కెనడాలో ఇండియన్ల జనాభా 5% కన్నా తక్కువే. కాని, ప్రతి పదిమంది ఖైదీలలో ముగ్గురు నల్లవాళ్ళే . వారి బాల మరణాల రేటు

తెల్లవాళ్ళ బాల మరనాల రేటుకన్నా రెండింతలు ఎక్కువ. మెక్సికోలో. ఇండియన్ల సగటు వేతనం, జాతీయ సగటు వేతనంలో గంట మాత్రమే. వారి పోషకాహారలోపం మాత్రం జాతీయ సగటుకన్నా రెండింతలు. నల్లతోలు బ్రెజిలియన్లు చాలా అరుదుగా విశ్వవిద్యాలయాల్లో, టి.వి. షోలలో, ప్రకటనలలో కన్పడుతారు. కాని, బ్రెజిలియన్ అధికారులు మాత్రం వారున్న దానికన్నా చాలా తక్కువ సంఖ్యలో నల్లవారున్నారని చెబుతారు. ఆఫ్రికన్ మతస్థులను కేథలిక్కులుగా జమకడ్తారు. డొలవికన్ రిపబ్లిక్‌లో మంచికో, చెడుకో ప్రతి మనిషికి ఎవరో ఒక నల్లతోలు పూర్వీకుడున్నాడు. గుర్తింపు నమోదు పత్రంలో "చర్మపురంగు" అనే కాలం వుంటుంది కాని, "నలుపు" అనే పదం వినియోగించరు. "వారు జీవితాంతం అవమానం పాలు కాకుండా వుండాలని, నేను గుర్తింపు పత్రంలో 'నలుపు' అనే పదం వాడను "అని ఒక అధికారి వివరణ యిస్తాడు.

హైతీకి డొమినికన్ సరిహద్దు : నల్లజాతి దేశంను "ఒక చెడు ప్రదేశం" గా పిలుస్తారు. లాటిన్ అమెరికా అంతటా, "బాగా శిక్షణ యివ్వబడిన ఉద్యోగులు" కావాలని ప్రకటనల అర్ధం. వారికి తెల్లతోలుగల పనివారలు కావాలని అర్ధం. ఒక నల్లజాతి అడ్వకేట్ తిమాలో తను న్యాయమూర్తులు ఎప్పుడూ ముద్దాయి తరపున వాదించే వాడని అనుకుంటారని చెపఆల్పిడు. సాల్ పాలో నగరంలో ప్రైవేట్ భవనాలలలో లిఫ్టులలో పేదలకు, అదే నల్లజాతివారకి, నల్లతోలుగల ములట్టోలకు ప్రవేశం లేదు. దాంతో, 1996లో ఆ నగర మేయరు లిఫ్టులలో అందరికీ ప్రవేశం కల్పించాలని ఆజ్ఞలు జారీ చేయాల్సి వచ్చింది. సంవత్సరాంతంలో, క్రిస్‌మస్‌కు ముందు ఉత్తర అర్జెంటీనాలోని సాల్టా పట్టణపు చర్చిలో జరిగిన ఒక సంఘటన పెద్ద దుమారం లేపింది. ఆక్సిడ్ ప్రదర్శించిన క్రీస్తు జన్మ వృత్తాంతం'లో గొర్రెల కాపర్లు, ముగ్గురు రాజులు, వర్జిన్ మేరీ, సెయింట్ జోసెపు, చివరకు బాల ఏసుగా నటించిన వారంత ఇండియన్లు, ఇండియన్ దుస్తులు ములట్టోలకు ప్రవేవం లేదు. దాంతో, 1996లో ఆ నగర్ మేయరు లిఫ్టులలో అందరికీ ప్రవేవం కల్పించాలని ఆజ్ఞలు జారీ చేయాల్సి వచ్చింది. సంవత్సరాంతంలో, క్రిస్‌మస్‌కు ముందు ఉత్తర అర్జెంటీనాలోని సాల్టా పట్టణపు చర్చిలో జరిగిన ఒక సంఘటన పెద్ద దుమారం లేపింది. అక్సిడ్ ప్రదర్శించిన క్రీస్తు జన్మ వృత్తాంతంలో, గొర్రెల కాపర్లు, ముగ్గురు రాజులు, వర్జిన్ మేరీ, సెయింట్ జోసెపు, చివరకు బాల ఏసుగా నటించిన వారంత ఇండియన్లు, ఇండియన్ దుస్తులు ధరించినవారు, ఇండియన్ల ఆకృతి కలవారు కావడమే ఆ దైవ దూషణ. ఆ దైవదూషణ యెక్కువ కాలం కొనసాగలేదు. ఆ ప్రాంతపు ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేయడం, దొమ్మీ జరుగుతుందనే బెదిరింపుల వల్ల ఆ "క్రీస్తు జన్మ వృత్తాంత" అంకాన్ని తొలగించారు.

దురాక్రమణ కాలంలోనే, ఇండియన్లు భూమిపై బానిసలుగా జీవించాలని; మరణానంతరం వారికి నరకం తప్పదని స్పష్టమయింది. అమెరికాలలో సైతాను పాలన వుందని కావల్సినంత రుజువుంది. తిరుగులేని రుజువలలో ఒకటె కారేబియన్ దీవులలో, యితర చోట స్వలింగ సంపర్కం స్వేచ్ఛగా పాటించడమే. 1446లో ఆక్‌ఫాన్‌పోల అనే పోర్చుగీసురాబు స్వలింగ సంపర్కులను సజీవదహనం చేయాలని ఉత్తర్వులిచ్చాడు. "ఏ వ్యక్తి అయినా, యే పద్ధతిలోనైనా స్వలింగ సంపర్కానికి పాల్పడితే, అతన్ని గురించిగాని, అతని మరణం గురించి గాని యే జ్ఞాపకాలు మిగలకుండా, వాన్ని బూడిదయ్యేలాగా కాల్చివేయాలని సాధారణ చట్టం కింద ఉత్తర్వులీయబడ్డాయి". 1947 కాథలిక్ మతానికి చెందిన రాజు, రాశీలయిన ఫెర్డినండ్ మరియు ఇసబెల్లాలో స్పెయిన్ దేశంలో స్వలింగ మైధునానికి పాల్పడటమనే మహా పాతకానికి పాల్పడ్డ వారిని సజవ దహనం చేయాలని ఆజ్ఞాపించారు. గతంలో అలాంటివారిని రాళ్ళతో కొట్టిగాని, ఉరితీసిగాని చంపేవారు. దురాక్రమణ దారులు స్వలింగ సంపర్కులను శిక్షించడానికి తమదైన వినూత్న పద్ధతుల్ని కనిపెట్టారు. ఫసిఫిక్ సముద్రాని కనుగొన్నామని చెబుతున్న రోజుకు ఎండు రోజు లముందే 151లో, కెప్టెన్ వాస్కోమానెజ్ డి బల్‌బోవా, 'ప్రకృతికి విరుద్ధంగా మహా పాతకానికి' ఒడిగట్టారనే కారణంతో 50 మంది ఇండియన్లను కుక్కలతో దాడి చేయించి చంపాడు. ఈ సంఘటన పనామాలో దీపోత్సవం వెలుతురులో జరిగింది. ఆకెప్టన్ కుక్క లియాన్‌సియో, సెకండ్ లెఫ్టినెంట్ పొందే వేతనం పొందింది.

దాదాపు ఐదు శతాబ్దాల అనంతరం, మే 1997లో బ్రెజిల్‌లో చిన్న నగరమైన సావో గాంకోలోడి అదురాం బే లో ఒక వ్యక్తి 15 మందిని కాల్చి చంపాడు.. ఆ తర్వాత, తనను అందరూ స్వలింగసంపర్కుడంటున్నారని, కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. లాటిన్ అమెరికాపై దండ యాత్రల తర్వాత స్థిరపడిన వ్యవస్థ భౌతిక వస్తువులను సామాజిక పరం చేయడం ద్వారాగాక, తన అతి దారుణమైన హేతురహిత భయాందోళనలను ఆయా సమాజాలపై రుద్దడం ద్వారా క్రైస్తవ సాంప్రదాయాన్ని వ్యాప్తి చేయడానికి ప్రయత్నించింది.

నేడు 'గే' మరియు 'లెస్బియన్' ఉద్యమాలు స్వేచ్ఛాను, గౌరవాని ముఖ్యంగా ఉత్తర అమెరికాలో పొందగలిగాయి. కాని, ఇప్పటికీ మన చూపుకు మసక కమ్మకొనే వుంది. స్వలింగ సంపర్కం, ప్రాయశ్చిత్తములేని తుడువలేని అంటు రోగం లాంటి పాపమని లేక అమాయకులను ఆకర్షించే వినాశనమని చాల మంది నమ్ముతున్నారు. ఆ పాపి, రోగిగానో లేక అపరాధి గానో పరిగనింపబడి, ప్రజలకు ప్రమాదమని భావించబడుతున్నాడు. చాలా మంది స్వలింగ సంపర్కులు కొలంబియాలో "సమాజ శుద్ది" పేరిట, బ్రెజిల్‌లో 'డెత్ స్క్వాడ్స్' చేత హత్య చేయబడుతున్నారు. గత 15 సంవత్సరాలలో బ్రెజిల్‌లో 18 వందల మంది స్వలింగ సంపర్కులు హత్య చేయబడ్డారు. "వాళ్ళు ఒకర్నొకరు చంపుకుంటారు". "సేవకులు అలానే ప్రవర్తిస్తారు." అని పోలీసులు చెబుతారు. ఆఫ్రికాలో జరిగే యుద్ధాల గురించి అలాంటి వివరణలే మనకు విన్పడుతాయి. ("నల్వఆళ్ళు అలానే ప్రవర్తస్తారు"). అమెరికాలో ఇండియన్ల మూకుమ్మడి హత్యల గురించి అదే వివరణ ("ఇండియన్లు అలానే వుంటారు").

"ఆడవాళ్ళూ అలానే వుంటారు" అని గూడ చెప్పబడుతుంది. జాతివివక్షత, లింగ వివక్షత ఒకే బావి నీళ్ళను తాగుతాయి. ఒకేవిధమైన మాటలను కక్కుతాయి. అన్ని శిక్షా న్మతులకు మూలం. 'ది విచెస్ హమర్' అని అర్జెంటీనాకు చెందిన నేర శాస్త్ర నిపుణుడు యూజీనియో రావుల్ జఫరాని అభిప్రాయం,. ఆ పుస్తకం మానవ జాతిలో సగభాగానికి వ్యతిరేకంగా ఎక్కుపెట్టబడింది. 1546లో ప్రచురింపబడ్డ ఆ పుస్తకం, స్త్రీలు జన్మరీత్యా తక్కువ గునాలు కలవారని, అందుకని వారు శిక్షార్హులని మొదటి పేజీ నుండి చివరి ఏజీ దాక తెలియ చేస్తుంది. బైబిల్ ప్రకారం, మూర్ఖుడు ఈవ్, మనల్ని పారడైజ్ నుండి దేవుడు తోసివేసిన నాటినుండి లేక గ్రీకు పురాణాల ప్రకారం తెలిఇ హీనుడు పాండోరా తన పెట్టెను తెరచిన నాటినుండి, బైబిల్‌లో, శ్రీకం పురాణాల్లో స్త్రీలు చిన్న చూఉ చూడబడుతూనే వున్నారు. ""స్త్రీల శిరస్సు పురుషుడు". అని సెఇయంట్‌పాల్ కొరింతియన్స్‌కు వివరించాడు 19 శతాబ్దాల అనంతరం, సామాజిక మానసిక శాస్త్రజ్ఞులలో తొలి వారైన ఒకరు. గుస్తావె లెబాన్, ఒక తెలివైన స్త్రీ, రెండు తలల గొరిల్లా ఎంత అరుదు అని రుజువు చేసాడు. చార్లెస్ డార్విన్, స్త్రీలు అంతర్ జ్ఞానము కల్గినవారని అంగీకరించినా, ఆ సుగునాలు, "తక్కువ జాతికి చెందినవని" చెప్పాడు.

అమెరికా ఆక్రమణ జరిగిన నాట నుండి పురుషుల స్వలింగ సంపర్కం మగటిమికి ద్రోహమని నిందిస్తూ వచ్చారు. బాల్బోరా చెప్పినట్టుగా క్రీస్తుకు వ్యతిరేకంగా జరిగే క్షమించరాని నేరమేమిటంటే స్త్రీలగా పరిగణించడానికి వక్షోజాలు మరియు జన్మనివ్వడం మాత్రమే లేని ఇండియన్ల స్త్రీ లక్షణాలు నేడు, స్వలింగ సంపర్కులపై మోపే నేరమే, పిల్లలు కనలేని స్త్రీలపై మోపుతున్నారు. పిల్లల్ని కనడానికి, తాగుబోతుల ముందు నగ్నంగా వుండటానికి, సాధువులకు దుస్తులు వేయడానికి మాత్రమే జన్మించిన స్త్రీలు. ఇండియన్ల మాదిరి, నల్లజాతివారి మాదిరి జన్మతోనే తెలివిహీనులు ఇండియన్ల వలె, లోక్ నల్ల వారివలె వాళ్ళు చరిత్ర హీన స్థాయికి నెట్టబడ్డారు. పురుష చరిత్రకారులు

స్త్రీ సైనికుల ధైర్య సాహసాల్ని మెచ్చుకున్నారు. అమెరికా అధికార చరిత్రలో స్త్రీల స్థానం చాలా ఉపేక్షింపబడినది. స్త్రీలు మన హీరోల విధేయ ప్రతిబింబాలు, అన్నిటికీ తలవంచిన తల్లులు, బాధ పడ్తున్న విధవలు : జెండా, ఎంబ్రాయిడరీ, విషాదం.. అమెరికా ఆక్రమణ యుద్ధంలో పోరాడిన స్త్రీల గురించిగాని, స్వాతంత్ర్యోద్యమంలో కత్తుల దూసిన వనితల గురించిగాని అరుదుగా సమాచారం వుంటుంది. ఇది వలస పాలన కాలంలో యెన్నో తిరుగు బాట్లను లేవదీసిన ఇండియన్ మరియు నల్లజాతి స్త్రీల గురించి మనం వినేది అతి తక్కువ. మనం చరిత్ర లోతులు కెల్విత్తే, వారు అదృశ్యరూపంలో కన్పడతారు. కొద్దికాలం క్రితమే, సూరినామ్ చరిత్ర గురించి చదువుతున్నప్పుడు, స్వేచ్ఛా ప్రజల నాయకురాలైన కాలా, తన పవిత్రదండంతో పారిపోతున్న బానిసలను రెచ్చగొట్టేందని, ప్రేమ విషయం భర్త బలహీనుడని వదలివేసిందని తెలిసింది.

దృక్కోణం / 5

క్రీస్తు బోధనలు రాసిన క్రీస్తు శిష్యులు స్త్రీలయి వుంటే, క్రైస్తవ శకపు ప్రారంభరాత్రిని యెలా చిత్రీకరించేవారు బాల ఏసు గుర్రపు తొట్టిలో ఉజ్వలంగా ప్రకాశిస్తున్న సమయంలో, సెయింట్ జోసెఫ్ చాలా చిరాకుగా వున్నాడని రాసేవారు. ఇతరులంతా, మేరీమాత; పిల్ల దేవతలు, గొర్రెల కాపర్లు, గొర్రెలు, ఎద్దులు, గాడిద, తూర్పు నుండి వచ్చిన రాజులు, వారికి దారి చూపించిన నక్షత్రం, అందరూ, సెయింట్ జోసెఫ్ తప్ప, చిరునవ్వులు చిందిస్తున్నట్టు రాయబడేది, తప్ప అతడు మాత్రం "నాకు ఆడపిల్ల కావలి వుండింది" అని సణిగేనాడు.

దృక్కోణం / 6

ఈవ్, సృష్టి క్రమాన్ని గురించి రాసి వుంటే, మానవ ప్రేమ యొక్క తొలిరాత్రి గురించి ఆమె ఏమి చెప్పి వుండేది?

తానెవరి పక్కటెముక నుండి జన్మించలేదని స్పష్టించేస్తూ ముందుగా చెప్పేది తనకు ఏర్పాటు తెలియవని; ఎవ్వరికీ తాను ఆపిల్సు యివ్వలేదని; జన్మనివ్వడం వల్ల ప్రమాదమని గాని, తన భర్త తనేం చేయాలో చెబుతాడనిగాని, దేముడు తనకేమీ చెప్పలేదని స్పష్టం చేసేది. అవన్నీ (ఇప్పుడు ప్రచారంలో వున్నవి) ఆడమ్ పత్రికలకు చెప్పిన అబద్ధాలే అని తెలిపేది.

స్త్రీలు, ఇండియన్లు మరియు నల్లవారివలె, వారికన్నా క్షుద్రులైనా, మానవజాతికిక ప్రమాదకారులు. "స్త్రీల కరుణ కన్నా, పురుషుని ద్వేషం మంచిది" అని క్రైస్తవ గురువుల హెచ్చరిక : సముద్ర దేవతలు, ప్రయానికుల దారి తప్పించేందుకు పాడే పాటలను, తప్పించుకోవాలని ఒడెస్సియస్ కు తెలుసు. ఆయుధాలపై, పదాలపై పురుషాధిపత్యాన్ని సమర్ధించని సాంస్కృతిక సాంప్రదయాం లనే లుద. అదే విధంగా, స్త్రీలను అన్వేషించుకోని, నిరశించడం, తరతరాలుగా వారిని ప్రమాదకారులుగా చిత్రీకరించని, సాంప్రదాయమూ లేదు. ఒక తరం నుండి మరో తరానికి అందివస్తున్న సామెతలు స్త్రీలు, అబద్ధాలు ఒకేరోజు జన్మించాయని; స్త్రీల మాటలు పైసా విలువ చేయవని, మనకు భోధిస్తూనే వున్నాయి. లాటిన్ అమెరికాకు చెందిన రైతాంగపురానాలు, స్త్రీలను ప్రతీకారము వాంఛించే భయంకరమైన దెయ్యాలుగా, రాత్రిపూట సంచరించే ప్రయాణికులను చంపివేసే "దుర్మార్గపు దీపాలు"గా వర్ణించాయి. మెలుకవులోనూ, నిద్రలఓగినూ, పురుషులు తమ ఆనందాన్ని, అధికారాన్ని స్త్రీలు యెక్కడదెబ్బ తీస్తారో అని భయపడుతుంటారు. ఆ విధంగా, స్త్రీల గురించి అభిప్రాయాలు చరిత్ర పారంభం నుండి ప్రాచుర్యంలో వున్నాయి.

కేవలం మత విచారణల సమయంలో నేగాక మంత్రగత్తెల పేరుతో స్త్రీలను వేధించడం ఊరికేకాదు ఈడుపులు మరియు ముల్లులు - బహుశా భావప్రాప్తి, అంతకన్నా చెడుగా, అనేక మార్లు భావప్రాప్తి కలుగడం ఇవీ స్త్రీని దెయ్యం పూనిందనడానికి రుజువులు, అలాంటి కామాగ్నికి కారణం కేవలం దెయ్యం పట్టడమే. ఆ కామాగ్నిని మంటలలోనే చల్లార్చాలి. సజీవ దహనం చేయాలి. శారీరక వాంఛలు గల స్త్రీలను సజీవ దహనం చేయమని దేముని ఆజ్ఞ... స్త్రీ సుఖపు ఈర్ష్య, అసూయలు, మరోవైపు భయం, కొత్తవేమీ కాదు. స్త్రీ మర్మాంగము, మగ చేపలను కబళించే దంతాలు గల ఆడచేప లాంటిదని అన్ని ఖండాలలో, అన్ని సంస్కృతులలో ఒక పుట్టి పురాణం ప్రాచుర్యంలో వుంది.

అనుమానాస్పదం కాని స్త్రీలేదు; చిన్న జాకెట్ల లో వారు నమ్మదగనివారు 'టాంగో' నృత్యం చేసే ప్రతి స్త్రీ (వృద్ధులు తప్ప) వ్యభిచారిణి. దక్షిణ అమెరికాలలో ప్రతి ముగ్గురి వివాహితుల్లో ఒక స్త్రీ ఆమె చేసిన దానికి, చేయగలదానికి భర్తలతో హింసింపబడుతుంది. 'మేం నిదురలో వున్నాం' ఒక శ్రామికురాలు అంటుంది. ఒక రాజకుమారుడు నిన్ను చుంబిస్తాడు మరియు నిద్ర పుచ్చుతాడు. నీవు మేల్కొగానే, ఆ రాజకుమారుడే నిన్ను హింసిస్తాడు." మరొక స్త్రీ నాకు ఆ అమ్మ అంటే భయం; మా అమ్మకు అమ్మమ్మంటే భయం". తమ పిడికిళ్ళతో స్త్రీల పై పురుషులు తమ యాజమాన్య హక్కును నిర్ధారించుకుంటారు.) స్త్రీలు, పురుషులు పిల్లలపై తమ యాజమాన్య హక్కును తమ పిడికిళ్ళ ద్వారా నిర్ధారించుకున్నట్టుగా మరి, మానభంగాలు? అవి (పురుషులు) పరమ హక్కులను ఆచరణలో పెట్టే కర్మ కాండకాదా? [illegible] చేసేవారు ఆనందాన్ని కోరరు; వారికి ఆనందం లభించదు కూడా. మానభం[illegible] అనేది, బలిపశువుల పిరుదులపై ముద్రించిన యాజమాన్య చిహ్నం. అది, బాణం, పార, తుపాకీ, మర ఫిరంగి, క్షిపణి లేక యే ఇతర పదునైన పురుష ఉత్పత్తి (శిశ్నము)ని సూచించే అనాగరిక, క్రూరమైన వ్యక్తీకరణ. అమెరికాలో, ప్రతి 6 నిముషాలకు ఒక స్త్రీ మానభంగం చేయబడితే, మెక్సికోలో ప్రతి 9 నిముషాలకు ఒక స్త్రీ మాన భంగానికి గురవుతుంది. మానభంగాన్ని గురికావడానికి, ఒక ట్రక్కు చేత గుద్దివేయబడటానికి మధ్య తేడా లేదు. తేడా అంతా యేమిటంటే, మానభంగం అయిన తర్వాత, చేసినవాడు ఆ స్త్రీని "నీకు నచ్చిందా' అని అడగటమే"అని ఒక మెక్సికన్ స్త్రీ చెబుతూంది.

ఫిర్యాదు చేయబడిన మానభంగాలనే గణాంకాలు చెబుతాయి. కాని, అవి లాటిన్ అమెరికాలో, జరిగిన వాటికన్నా, చాలా తక్కువ. మానభంగానికి గురయిన చాలామంది భయంవల్ల ఎవరికీ చెప్పరు తను గృహాలలోనే 'రేప్' చేయబడిన స్త్రీలు చివరకు వీధుల్లో వ్యభిచారులుగా తేలుతారు. [illegible]ధి బాలలకు వలె, వారిని సంస్థలలో పేవ్మెంట్లే. రియోడిజనీరో వీదుల్లో [illegible] కృపవల్ల పెరిగిన 14 సం॥ బాలిక వైలియా "ప్రతి ఒక్కరూ దొంగిలిస్తారు నేనూ దొంగిలిస్తాను. నా నుండి దొంగిలిస్తారు". ఆమె తన శరీరాన్ని అమ్ముకున్నపుడు, ఆమెకు చెల్లించేది యేమీ వుండదు, దెబ్బలు తప్ప. 16 ఏళ్ళ వయసులో వీధిలోకి విసిరి వేయబడ్డ ఏంజెలికా నా సోదరుడు నన్ను చెరిచాడని మా అమ్మకు చెప్పాను. ఆమె నన్ను ఇంటి నుండి తరిమేసింది. నేనిప్పుడు ఒక యువకునితో వుంటున్నాను. గర్భిణిని. నేను మగపిల్లవాన్ని కంటే నాతో వుంటాను అని ఆ యువకుడంటాడు. నాకు ఆడపిల్ల పుడితే, అతనేమీ చెప్పడు." అని తన స్వీయానుభవాన్ని చెబుతుంది.

యునిసెఫ్ సంచాలకుని అభిప్రాయంలో " నేటి ప్రపంచంలో ఆడదిగా జన్మించడం ప్రమాదంతో కూడినది." ఒక పనికి మగవాళ్ళు సంపాదించే దానికన్నా, ఆడవాళ్ళు 1/3 వ వంతు మాత్రమే సంపాదిస్తారని. 1995లో బీజింగ్లో జరిగిన అంతర్జాతీయ మహిళా సదస్సు పేర్కొంది. ప్రతి పదిమంది పేదల్లో ఏడు మంది స్త్రీలే వందమంది స్త్రీలలో ఆస్తి గలవారు ఒక్కరు కూడా ఉండరు. మనుష్య ధర్మం చాలా క్రూరంగా వేటాడుతుంది. ప్రతి పది మంది ఎం.ఎల్.ఎ.లలో, సగటున ఒక స్త్రీ వుంది. కొన్ని పార్లమెంట్లలో స్త్రీలెవరూ వుండరు. గృహాల్లోనూ, కర్మాగారాల్లోను లేక కార్యాలయాల్లో ఉపయోగకరమని, పాన్పుపై, వంటయింటిలో అనవసరమని స్త్రీలను గుర్తించారు. కాని రాజకీయాల్లో అధికారం కొరకు, యుద్ధం చేయడానికి జన్మతః కోర్కె కల్గిన పురుషులు బయటి ప్రపంచంలో గుత్తాధిపత్యం వహిస్తారు. యునిసెఫ్ అధిపతి ఒక స్త్రీ, కరోల్ బెల్లమీ కావడం ఆశ్చర్యకరమైంది. ఐక్యరాజ్య సమానత్వాన్ని బోధిస్తుంది కాని ఆచరించదు. ఆ సంస్థ ఉన్నత స్థాయి అధికారులలో ప్రతి 10 మందిలో 8 మంది పురుషులే.

(ఇంకా వుంది)

వ్యాసరచన - కొన్ని మార్గదర్శక సూత్రాలు

- వి. చెంచయ్య

"కష్టంగా రాయడమంత సులభమైన పని లేనట్టే సులభంగా రాయడమంత కష్టమైన పని కూడా లేదు" - శ్రీశ్రీ

వ్యాస రచన సులభంగా రాయడమంత కష్టమైన పనిగా ఉండాలి గాని, కష్టంగా రాయడమంత సులభమైన పనిగా ఉండకూడదు. అంటే వ్యాసకర్త కష్టపడితే పాఠకులు సుఖపడతారు. వ్యాసకర్త శ్రమ పడకపోతే ఆ మేరకు పాఠకులు శ్రమపడాల్సి వస్తుంది.

ఆనందం కోసం కథనూ, నవలనూ, కవిత్వాన్నీ, నాటకాన్నీ చదువుకొంటారు. ఆనందం కోసం ఎవరూ వ్యాసాన్ని చదవరు. వ్యాసాన్ని చదివేది విషయాన్ని తెలుసుకోవడం కోసం, తెలిసిన విషయాన్ని మెరుగు పర్చుకోవడం కోసం, అవగాహనను పెంచుకోవడం కోసం, అయితే వ్యాసాన్ని చదవడం వల్లకూడా ఎవరైనా ఆనందాన్ని పొందితే పొందవచ్చు. అందుకోసం మాత్రమే వ్యాసాన్ని చదవరు. కథ, కవిత్వం మొదలయిన వాటిని చదివితే కొత్త విషయాలు తెలుసుకోవడం జరగదా, అవగాహన పెరగదా అనే చర్చ ప్రస్తుతం అప్రస్తుత విషయం.

మంచి వ్యాసం ఎలా వుంటుంది? అసలు మంచి వ్యాసం అంటే ఏమిటి? దానికేమయినా లక్షణాలున్నాయా? అసలు వ్యాసానికున్న స్వరూప స్వభావాలేమిటి? వ్యాస ప్రయోజనం ఎలా ఉంటుంది? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పుకుంటే వ్యాసం అంటే ఏమిటో చాలావరకు అర్థమవుతుంది. అలాగే వ్యాసలక్షణాల్ని చెప్పుకోడానికి అవకాశం ఉంటుంది.

ప్రతిదానికీ లక్షణాలూ, నియమాలూ చెప్పుకోవడం మనకొక అలవాటుగా వస్తోంది. చాలా సందర్భాల్లో అవి అవ కూడా. అయితే అవి మన అవసరాల్ని తీరుస్తూ, నిశ్శృంఖలత్వాన్ని నివారిస్తూ, ఒక క్రమ శిక్షణను నేర్పేవిగా ఉండాలేగాని, మన సృజనాత్మక శక్తికీ, ఆలోచనకూ సంకెళ్లు వేసేవిగా ఉండకూడదు. ఈ జాగ్రత్త తీసుకోకపోతే వాటివల్ల ఉపయోగం కన్నా, నష్టం సంభవించే ప్రమాదం ఉంది. ప్రాచీన కాలంలో ఏర్పడిన కావ్య నియమాలు చాలావరకు ఈ ప్రమాదాన్ని తెచ్చిపెట్టిన విషయం తెలిసిందే.

వ్యాస లక్షణాల గురించీ, దాని నిర్మాణం గురించీ ఆంగ్లభాషలో జరిగినంత విశ్లేషణ తెలుగులో జరగలేదు. వ్యాసప్రక్రియ తెలుగులో శాఖోపశాఖలుగా విస్తరించి అభివృద్ధి చెందించేగాని, దాని నియమాల గురించి అంత చర్చ జరగలేదు. ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియలలో దేనికీ అంత కచ్చితమైన నియమాలు చెప్పి ఒప్పించలేం. సృజనాత్మకతా, ఆలోచనా ఉండే ఏ విషయంలోనూ కచ్చితమైన నియమాలు ఉండడం కష్టం. కాకుంటే కొన్ని మార్గదర్శక సూత్రాల లాంటివి ఉండవచ్చు. అలాంటి వాటి గురించి ఆలోచించడమే ప్రస్తుత వ్యాసం ఉద్దేశం.

సృజనాత్మక ప్రక్రియలలో కంటే స్పష్టత, సూటిదనం వ్యాసంలో చాలా అవసరం. కొందరు రచయితలు వ్యాసాన్ని కూడా ఒకానొక సృజనాత్మక ప్రక్రియగానే భావించి, ఇందులో కూడా ఆ లక్షణాలు కొంతవరకైనా ఉండాలని అంటారు. ముఖ్యంగా సాహిత్య విమర్శ వ్యాసాల విషయంలో ఈ అభిప్రాయం వినిపిస్తుంటుంది. విమర్శ కళా, శాస్త్రమా అనే చర్చ చేసి విమర్శ కూడా కళే అని నిర్ధారణకు వస్తుంటారు. విమర్శను శాస్త్రం కాదనీ, కళే అనీ తమ వాదం ద్వారా నిరూపించామని తృప్తి పడుతుంటారు. సాహిత్యానికి సంబంధించిన విమర్శ అయినంత మాత్రాన కథ, కవిత్వం, నాటకం మొదలైన సాహిత్య ప్రక్రియలకు ఉండే లక్షణాలుండనక్కర లేదు. కథలోని కథనం, కవిత్వంలోని ఉద్వేగ స్వభావం, నాటకంలోని సస్పెన్సు వగైరా లక్షణాలు వ్యాసానికి అనవసరం. కథకులు, కవులు, నాటక రచయితలు వ్యాసకర్తలైతే వ్యాసాలు కూడా కథలు, కవితలు, నాటకాల లాగా తయారయ్యే అవకాశం ఉండవచ్చు. అయితే కథకులు, కవులు, నాటకకర్తలు అందరూ వ్యాసకర్తలు కాలేరనుకోవడం పొరబాటు. కథా, నవలా రచయిత కొడవటిగంటి కుటుంబరావు గొప్ప వ్యాసకర్త. మహాకవి శ్రీశ్రీ మంచి వ్యాస రచయిత. వారిలో సృజనాత్మక రచయితతోబాటు వ్యాసకర్త కూడా ఉన్నాడు. తెలుగులో ఎందరో సృజనాత్మక రచయితలు వ్యాసాలు రాసినవారున్నారు. వారి వ్యాసాలలో వారి సృజనాత్మక రచనల ప్రభావం తప్పక ఉంటుంది. శ్రీశ్రీ వ్యాసాలు ఆయన "గుండెచప్పుళ్ళు" అని కొలకలూరి ఇనాక్ అనడంలో వ్యాసాలలో కవితాత్మక వ్యక్తీకరణ ఉన్నదని చెప్పడమే. శ్రీశ్రీ వ్యాసాలలో కవితాత్మక వ్యక్తీకరణ ఉందని చెప్పడానికి ఇనాక్ అనుసరించిన పద్ధతి కూడా అలాగే ఉంది. "హృదయంలో కల్లోలం రేగి, ఆలోచనతో తరంగాలు పేట్రేగినపుడు ఈ వ్యాసాలు జన్మించాయి" అని కవిత్వ పద్ధతిలోనే వివరించాడు. "గుండెచప్పుళ్ళు" అనేమాట ప్రధానంగా కవిత్వానికి సరిపడేమాట. గుండెకు రక్త ప్రసరణ శక్తే తప్ప, అనుభూతి చెందే శక్తి లేదనే చర్చ జోలికి పోవడం లేదుగాని, ఆమాట అనుభూతికి సంకేతమయినంతగా ఆలోచనకు కాదు. వ్యాసంలో విషయ సందర్భాన్ని బట్టి అనుభూతి కొంత చోటు చేసుకున్నా, ఆలోచన, విశ్లేషణ, విషయ వివరణ ముఖ్యమైనవి. వీటిని దెబ్బతియ్యనంత వరకు వ్యాసంలో "గుండె చప్పుళ్ళు" లాంటివి చోటు చేసుకోవచ్చు.

వ్యాసంలో భాషగాని, విషయంగాని బరువుగా, సంక్లిష్టంగా ఉండాలన్న అభిప్రాయం కొంతమందిలో ఉన్నట్టు కనిపిస్తుంది. తేలిక పదాలతో ఉండి, చదవగానే తెలిసిపోయే విషయం ఉంటే ఆ వ్యాసం కూడా తేలిపోతుందనే ఆలోచన నుండి పుట్టిన అభిప్రాయం అది. కష్టపడి చదివి అర్థం చేసుకుంటే అది గొప్ప వ్యాసంగా భావిస్తారు. ఇది ఒక భ్రమ నుండి పుట్టిన అభిప్రాయం. కష్టమైన పనులే గొప్ప పనులు అనుకునే మనస్తత్వం నుండి ఏర్పడిన ఆలోచన. కష్టానికీ, గొప్పదనానికీ ఉండే విభజన రేఖను గుర్తించాలి. కష్టమైన పనులు కొన్ని గొప్పవి ఉండొచ్చు. కాని కష్టమైన పనులు మాత్రమే గొప్పవి కావు. పైగా ఇక్కడ మనం ఆలోచిస్తున్నది రచయిత కష్టం గురించి కాదు, పాఠకుడి కష్టం గురించి. రచయిత ఎంత కష్టమైనా పడొచ్చు. కానీ పాఠకుడు కూడా అంత కష్టం పడనక్కరలేదు - ముఖ్యంగా వ్యాసం విషయంలో.

సాహిత్య కళారూపాల విషయంలో కూడా ఆనందాన్ని అనుభవించడంలో, విషయాన్ని అవగాహన చేసుకోవడంలో, చైతన్య స్ఫూర్తిని పొందడంలో ఈ 'కష్టం' పాత్ర ప్రతికూల అంశంగానే ఉంటుంది. ఒక కథ రాయడానికి కథారచయిత పడే పాట్లన్నీ పాఠకుడు పడక్కరలేదు. రచనలకు సంబంధించి ఈ కష్టం అనేది రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి భాషాపరమైన కాఠిన్యం అయితే, మరొకటి భావపరమైన కాఠిన్యం. ఈ రెండిటిలో ఏ ఒక్కటి ఉన్నా, పాఠకుడు గాని జోలికి మళ్ళీ రాడు. ప్రాచీన తెలుగు కావ్యాలలో భాషాపరమైన కాఠిన్యం ఉంది. ఆధునిక యుగంలో కొందరి వచన కవితలలో భావపరమైన కాఠిన్యాన్ని చూడగలం. అందువల్ల పరిశోధనలు తప్ప, పాఠకులు వాటి దరిదాపులకు వెళ్ళరు. అర్థం కానిదని చెప్పడానికి 'మోడర్న్ ఆర్ట్' అనే ప్రయోగం ఒక జాతీయంగా మారిపోయిన విషయం తెలిసిందే. ఆధునిక చిత్రకారులు వేసిన కొన్ని బొమ్మలు తలబద్దలు కొట్టుకున్నా అర్థంగాకపోవడమే దీనికి కారణం.

వ్యాస నిర్మాణం గురించీ, లక్షణాల గురించీ సాధారణంగా చెప్పుకునే

విషయాల జోలికి నేను పోవడం లేదు. వ్యాసంలో ఇన్ని భాగాలుంటాయనీ, పేరాల వారీగా ఆయా విషయాలు వివరించాలనీ, ప్రారంభం, విషయ వివరణ, ముగింపు మొదలయిన వ్యాస నిర్మాణ లక్షణాల గురించీ నేను చర్చించడం లేదు. ఎందుకంటే దాదాపు వ్యాసకర్తలందరూ అలాంటి నియమాల ప్రకారం వ్యాసాలు రాయడం లేదు. విషయాన్ని బట్టి, సందర్భాన్ని బట్టి, పాఠకులను బట్టి, రచయిత వ్యక్తిత్వాన్ని బట్టి, అభిరుచులనుబట్టి వ్యాస నిర్మాణ పద్ధతులు మారిపోతుంటాయి. అలా మారిపోతుండడం వ్యాస నిర్మాణాన్నీ, లక్షణాల్నీ వివరించడానికి ఇబ్బందికరం అయితే కావచ్చుగానీ, వ్యాసం మూస పద్ధతిలో గాక, వైవిధ్యంతో కూడి పాఠకులలో పఠనాసక్తిని కలిగించడానికి ఉపయోగ పడుతుంది. వ్యాసరచనలో ఈ వైవిధ్యాన్ని అంగీకరిస్తూనే, విషయ స్పష్టత, గతితార్కిక వివరణ, భావానికి తగిన భాషా శైలి అనే అంశాలను దృష్టిలో పెట్టుకోవడం మంచిదని నేననుకుంటున్నాను.

వ్యాసంలో స్పష్టత లోపించడానికి ఎన్నో కారణాలుండొచ్చు. కొన్ని విషయాలను సున్నితంగా సూచించాలనుకోవడం, సంక్షిప్తంగా చెప్పాలనుకోవడం, పాఠకులకు కొన్ని విషయాలు తెలిసుంటాయని వాటిని వదిలేయడం, వ్యాసకర్తకు కూడా కొన్ని విషయాలు తెలిసి ఉండకపోవడం, పాఠకుల స్థాయిని దృష్టిలో పెట్టుకోకపోవడం, పద ప్రయోగ విషయంలో అజాగ్రత్తగా ఉండడం, సాంకేతిక పదాల్ని వివరించకపోవడం, తన పాండిత్యాన్నంతా ప్రదర్శించాలనుకోవడం వ్యాసంలో అస్పష్టతకు కొన్ని ముఖ్య కారణాలు. వీటన్నిటికంటే ముఖ్యమైన విషయం భావంలో స్పష్టత ఉంటే భావప్రకటనలో కూడా స్పష్టత ఉంటుందని గుర్తించడం. ముఖ్యంగా గుర్తించవలసిందీ, చాలామంది గుర్తించనిదీ ఇదే. కాస్తో కూస్తో వ్యాసరచనలో అనుభవం ఉన్నవాళ్ళకు ఇది తెలియని విషయాలేం కాదు. కాకుంటే వ్యాసరచన సమయంలో వీటిని దృష్టిలో పెట్టుకునే ఓపిక, తీరిక లేకపోవడమో, నిర్లక్ష్యంగా ఉండడమో జరుగుతుంటుంది. గొప్ప గొప్ప వ్యాసకర్తలలో కూడా ఒక్కోసారి అస్పష్టత కనిపించడానికి ఇవే కారణాలవుతుంటాయి.

వ్యాసరచనలో మరో ముఖ్య విషయం గతితార్కిక విషయ వివరణ. మార్క్సిస్టు సిద్ధాంతంలో గతితర్కం అనేది ఒక ప్రధానమైన అంశం. తార్కికం, హేతుబద్ధం, అర్థవంతం, సమంజసం మొదలైన మాటలకు అర్థాలు వేరైనా, చాలామంది సందర్భానుసారంగా గతితర్కం అనే అర్థంలో కూడా వాడుతుంటారు. గతి తర్కం గురించి తెలియని వాళ్ళందరూ అన్ని సందర్భాల్లో గతితర్క విరుద్ధంగా రాస్తారని కాదు గాని, ఆ అవకాశం ఎక్కువగా ఉంటుంది. సాహిత్యానికీ, రాజకీయాలకు సంబంధం ఏమిటి అని ప్రశ్నించే వాళ్ళకు గతితర్కం తెలియదనే అనుకోవచ్చు. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని చదివిన వాళ్ళందరూ అన్ని సందర్భాల్లోనూ గతితార్కికంగానే ఆలోచించకపోవచ్చు. ఆలోచన, అధ్యయనం, విశ్లేషణ, సిద్ధాంత అన్వయం యాంత్రికంగా జరిగేవి కావు. సిద్ధాంతం తెలియడం ఒక అంశమయితే, దాన్ని అన్వయించడం మరో అంశం. ఈ రెండూ తెలిసినవాళ్ళే గతి తార్కికంగా ఆలోచించగలరు. భిన్న వస్తువులుగా కనిపించేవాటి మధ్య పరస్పర సంబంధం ఉంటుందని గుర్తించడం, వైరుధ్యాలను గుర్తించి వాటికి కారణాలను పరిష్కారాలను అర్థం చేసుకోవడం, ఒక సంఘటనకు పూర్వాపరాల్ని గ్రహించడం, మార్పులో ఉండే దశలను గుర్తించడం మొదలైనవి గతితార్కిక సూత్రాలు. ఇవేవీ పట్టించుకోకుండా పైకి కనిపించే వాటిని మాత్రమే చూసి, విశ్లేషించడానికి పూనుకోవడం కేవలం తార్కికం అవుతుంది. చిన్న తప్పునీ, పెద్ద తప్పునీ ఒకే విధంగా చూడడం గతితర్కం కాదు. ఆ తప్పులు జరగడానికి గల పరిస్థితులను ఆధారంగా విశ్లేషణ చెయ్యడం గతితర్కం అవుతుంది.

అశాస్త్రీయంగా ఆలోచించే వాళ్ళలో కూడా తర్కం ఉండొచ్చు. తర్కం అన్ని సందర్భాల్లో గతితర్కం కాదు. ఎదుటివాళ్ళను నోరు మూయించడానికి తర్కం పనికిరావచ్చు. విషయాన్ని వివరించి ఒప్పించే ప్రయత్నం చెయ్యకుండా, నోరు మూయించే ప్రయత్నమే గతితర్క విరుద్ధం. "తర్క శాస్త్రము నోరు మూసినను, హృదయమును మూయజాలదు" అని మార్క్సిజంతో సంబంధం లేని రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ అన్నమాట తర్కం స్వభావాన్ని సరిగ్గా చెబుతుంది. ఆయన పరిభాషలోనే మాట్లాడితే హృదయాన్ని కూడా ముయ్యగలిగింది తర్కాన్ని మించిన వాస్తవమవుతుంది. మార్క్సిస్టు పరిభాషలో అదే గతి తర్కం. వ్యాసంలో పాఠకుల ఆమోదం పొందే విధంగా విషయాన్ని విశ్లేషించడానికి ఈ గతితార్కిక పద్ధతి బాగా ఉపకరిస్తుంది. సామాజిక పరిశీలన, బహు శాస్త్ర పరిచయం, అనుభవం మొదలైన వాటితో బాటు మార్క్సిస్టు పరిజ్ఞానం కూడా ఉంటే విషయ విశ్లేషణ శాస్త్రీయంగా ఉంటుంది.

ఇక మూడోది భాషాశైలి. ఇందులో రెండున్నాయి - ఒకటి భాష, రెండు శైలి. భావ ప్రకటనకు ప్రధాన సాధనం భాష. సైగలు, చేష్టలు, చూపుల వంటి భాషేతరమైన భావప్రకటన సందర్భాలు కూడా కొన్ని ఉంటాయిగాని, అవి రచనలో ఉపకరించేవి కావు. భావ ప్రకటనకుపయోగపడేది భాష అయితే, ఆ భావాన్ని అందంగా, పటిష్టంగా, శక్తిమంతంగా ప్రకటించడానికుపయోగపడేది శైలి. భాషలో పెద్ద తేడాలు లేకపోయినా, శైలిలో వ్యక్తికీ వ్యక్తికీ తేడాలుంటాయి. వ్యాసానికి సంబంధించి భాష సరళంగా ఉండాలి. శైలి చదివించేదిగా ఉండాలి. భాష ఇలా ఉండాలనీ, ఇలా ఉంటుందనీ చెప్పొచ్చుగాని, శైలి ఇలా ఉంటుందని చెప్పలేం. ఎవరిశైలి వారిదే. భాష ద్వారా రచయిత భావాలు మాత్రమే వ్యక్తం అవుతాయి. శైలి ద్వారా రచయిత వ్యక్తిత్వం కూడా వ్యక్తం అవుతుంది. భాష మేఘం అయితే శైలి మెరుపు. భాష శరీరం అయతే శైలి ప్రాణం. వ్యాసానికి భాష, శైలి రెండు కళ్ళు. వాటి ద్వారానే వ్యాసంలోని విషయాన్ని సరిగ్గా చూడగలం. భాష దెబ్బతిన్నా, శైలి బలహీనంగా ఉన్నా చూపు దెబ్బతిని పాఠకుల మనసుకు విషయం ఎక్కదు.

శైలి ద్వారా రచయిత వ్యక్తిత్వం వ్యక్తమయినట్లే, రచయిత వ్యక్తిత్వం అతని సామాజిక దృక్పథం, సామాజిక ఆచరణల మీద ఆధారపడి ఉంటుంది. ఈ సందర్భంలో చలాన్ని గుర్తు చేసుకోవడం అవసరం. తన అభిప్రాయాల నుంచి తన శైలిని విడదీసి చూసే వాళ్ళపైన చలం కోపాన్ని ప్రదర్శిస్తాడు. తన రచనల వల్ల పొందిన ఆనందాన్ని శైలికీ, రచనల వల్ల కలిగిన బాధని తన అభిప్రాయాలకూ ఆరోపిస్తారని అంటాడు. అంటే భావాలు రచయిత శైలిని ప్రభావితం చేస్తాయన్నమాట. ఈ భావాలే రచయిత వ్యక్తిత్వాన్ని కూడా నిర్ణయిస్తాయి.

శైలిలో హాస్యం, వ్యంగ్యం, క్రోధం, ప్రేమ అన్నీ కనిపిస్తాయి. విషయం, సందర్భం, ప్రయోజనం మొదలయిన వాటిని బట్టి శైలిలో వైవిధ్యం ఉన్నా, స్థూలంగా ఒక రచయిత శైలి ఒకే రకంగా ఉండే అవకాశమే ఎక్కువ. అందుకే చలం, కుటుంబరావు, శ్రీశ్రీ, కె.వి.ఆర్., త్రిపురనేని మధుసూధనరావు మొదలయిన వారి శైలుల్ని స్పష్టంగా గుర్తించవచ్చు.

భాష గ్రాంథికంలో ఉన్నా, వ్యావహారికంలో ఉన్నా ఆ భేదాలు శైలిని ప్రభావితం చేసినట్టు కనబడవు. [illegible]న గ్రాంథిక భాషలో రాసిన చిన్నయసూరీ, సరళగ్రాంథిక భాషలో రాసిన రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మా తమతమ శైలీ విన్యాసాలతో పాఠకుల్ని ఆకర్షిస్తారు. వ్యావహారిక భాషలో రాసిన చలం, కుటుంబరావు, శ్రీశ్రీ, సంజీవదేవ్, మధుసూధనరావు మొదలయిన వాళ్ళు తమ శైలీ భేదాలలో పాఠకుల్ని తమవైపు తిప్పుకుంటారు. తాము చెప్పే విషయాన్ని వినేటట్టు చేస్తారు. అందమైన భాషకు పాఠకులు ఆనందిస్తారుగానీ, శక్తిమంతమైన శైలి రచయిత భావాల్ని పాఠకుల చేత ఆమోదింపజేసే ప్రయత్నం చేస్తుంది. అందువల్ల వ్యాసరచనలో భాషాశైలులకు అంత ప్రాధాన్యం ఉంటుంది.

తనకు తెలిసిన విషయాన్ని తెలియజెప్పేవాడు వ్యాసకర్త. తనకు తెలియని విషయాన్ని తెలుసుకునే ప్రయత్నం చేసేవాడు పాఠకుడు. ఈ రెండు విషయాల్ని మనసులో పెట్టుకోవలసిన వాడు వ్యాసకర్తే.

(ఇంకావుంది)

కథ

❖ టి.వి.యస్. రామానుజరావు

రాధీ

"అమ్మా, మీరు రోజూ రాసుకునే క్రీం పేరేంటమ్మా?" అడిగింది మా పనిమనిషి రాధీ.

తలతిప్పి గుమ్మం వైపు చూశాను. రాధీ గుమ్మంలో నిలబడి యిందాకట్నుంచి నన్నే చూస్తున్నట్లున్నది. డ్రస్సింగ్ టేబుల్ దగ్గర కూర్చుండి, హడావుడిగా ఆఫీసుకు తయారవుతున్న నేను దాన్ని గమనించలేదు.

"దానిపేరు చెప్పినా నీకు తెలీదులేవే! ఇంతకీ ఏమిటీ సంగతి?" అడిగాను దానివంక చూస్తూ.

రాధీకి సుమారు యిరవై ఏళ్ళుంటాయి. మా యింట్లో గత అయిదేళ్ళ నుండి పనిచేస్తున్నా రాధీ ఎన్నడూ ఫేస్ పౌడర్ కావాలని గాని, క్రీమ్ కావాలని గాని అడగలేదు. ఇవాళ నేను రోజూ రాసుకునే క్రీమ్ పేరు అడిగేసరికి ఆశ్చర్యమేసింది.

రాధీ తండ్రి ఏదో ఫ్యాక్టరీలో వర్కరు. రాధీ వాళ్ళమ్మా, యిదీ నాలుగైదు యిళ్ళలో పనిచేస్తుంటారు. రాధీకి మొన్ననీమధ్యే పెళ్ళైంది. వాళ్ళాయన కూడా ఫ్యాక్టరీలో పనిచేస్తాడు. పెళ్ళైనాక, రాధీ వాళ్ళాయన యిళ్ళల్లో పనిచెయ్యడం మానెయ్యమన్నాడని ఒక్క మా యింట్లో తప్ప అన్ని యిళ్ళలోనూ పనిమానేసింది. మా యింట్లో మానకపోవడానికి కారణం దాని మంచి మనసు. మేం కూడా రాధీని మా యింట్లో మనిషిలా చూసుకున్నాం తప్ప, పనిమనిషిలా ఎన్నడూ చూడలేదు. ఈ అయిదేళ్ళలోనూ దానికి కావాల్సిన బట్టలు అవీ కొనివ్వడం, అడక్కుండానే జీతం పెంచడం, వాళ్ళింట్లో అవసరమైనప్పుడు డబ్బు సర్దడం లాంటివి దాని మనసులో మా పట్ల కృతజ్ఞత నింపాయి.

రాధీ సిగ్గుపడుతూ అడిగింది. "అమ్మా, అది కొనుక్కురమ్మని మా వాడితో చెబుతానమ్మా, దాని పేరేంటో రాసివ్వరూ?"

దాని సిగ్గుచూసి ముచ్చటేసింది. చేతిలో క్రీం ట్యూబ్ చూశాను. ఇంకా సగం దాకా వుంది. అది దాని చేతిలో వుంచి "ఇది తీసుకోవే! నీకు కనీసం రెండ్నెల్లయినా వస్తుంది. అయిపోయాక కొత్తది కొనుక్కుందువు గానిలే" అన్నాను.

రాధీ కంగారు పడింది. "మీ ట్యూబ్ నాకిచ్చేస్తే మరి మీకమ్మా?"

"నేను సాయంత్రం ఆఫీసు నుండి వచ్చేటప్పుడు తెచ్చుకుంటాలే!"

రాధీ ఆ ట్యూబ్‌ని తీసుకుని సంతోషంగా వెళ్ళిపోయింది.

కొత్తగా పెళ్ళయిన పిల్ల! దాని అవసరాలు గుర్తించనందుకు బాధపడుతూ ఆఫీసుకు బయల్దేరాను.

సాయంత్రం రాగానే రాధీని పిల్చాను. అది మాయింటి పక్కనే వున్న పెంకుటింట్లో వుంటోంది. వాళ్ళాయన వచ్చే వేళయిందని కంగారు పడుతూ వచ్చిందది.

బజారు నుండి వస్తూ తెచ్చిన పూలచెండ్లలో ఒకటి దాని జడలో తురిమాను. నా చీరల్లో ఓ కొత్తచీర తీసి దానికిచ్చాను 'తీసుకోవే' అంటూ. చీర తీసుకోడానికి ముందది ఒప్పుకోలేదు. అంత ఖరీదైన చీర నాకొద్దంది. మొగుడు కోప్పడతాడంది. కానీ నేనే బలవంతంగా దానికి 'కొత్త పెళ్ళికూతురు'వంటూ బలవంతాన యిచ్చాను. సంతోష పడుతూనే తొందరగా యింటికి వెళ్ళిపోయింది.

అప్పుడే స్కూల్ నుంచి వచ్చిన మా అమ్మాయి సుగుణ కోపంగా అడిగింది. "ఎందుకమ్మా, దానికంత బలవంతం చేసి మరీ యిస్తావు? అందుకే అది మరీ గొప్పదైపోయినట్లు పోజేస్తోంది!"

సుగుణకు మొన్ననే పది నిండాయి. ఇంకా లోకాన్ని అర్థం చేసుకునేంత ఎదగలేదు. దాని కళ్ళలోకి చూశాను. అసూయకన్నా, అడక్కుండా యివ్వాల్సిన అవసరం ఏంటన్న ప్రశ్న కనబడింది దాని కళ్ళలో.

టిఫిన్ రెండు ప్లేట్లలో పెట్టి, దానికొటిచ్చి నేనొకటి తీసుకున్నాను. హాల్లో యిద్దరం టి.వి. చూస్తూ కూర్చున్నాం.

నిదానంగా సుగుణకేసి చూస్తూ "ఇందాక రాధీకి అంత బలవంతం చేసి చీర యివ్వాల్సిన అవసరం ఏంటని అడిగావు కదమ్మా!" అన్నాను.

"అవునమ్మా" అందది టి.వి. నుండి దృష్టి మరల్చకుండానే.

"సుగుణా, సాధారణంగా మనం మన పైస్థాయి వాళ్ళకి గిఫ్టులు ఇవ్వడం, వాళ్ళ అడుగులకు మడుగులొత్తడం చేస్తాము. ఇందులో మన స్వార్థం వుంది, కృత్రిమంగా ప్రవర్తించడమూ వుంది. దానికన్నా మనకన్నా కింది స్థాయి వాళ్ళని కనిపెట్టి వుండడం అన్నది సామాజిక పరమైన న్యాయం. అది మనింట్లో పెరిగిన పిల్ల, మనకున్నంతలో దాని అవసరాలు తీర్చడం మన బాధ్యత. అదిగాక కొత్తగా పెళ్ళైన పిల్ల! దానికీ కొన్ని ముచ్చట్లు వుంటాయి గదామ్మా!"

"సర్లే సర్లే" అంటూ సుగుణ తలవూపింది.

ఆ మర్నాడే రాధీ చీర మడతకూడా విప్పకుండానే తీసుకొచ్చేసింది. దాంతోపాటు క్రీమ్ ట్యూబ్‌కూడా.

"అదేమిటే, కొత్తచీర కట్టుకోలేదూ?" ఆశ్చర్యంగా అడిగాను.

"లేదమ్మా, మావోడు మీకు యిచ్చెయ్యమన్నాడు"

అది చెప్పేదేంటో నాకర్థం కాలేదు.

"ఏం ఎందుకనీ, అది కొత్తచీరే! నేను కట్టని చీరే నీకిచ్చాను. దాని ఖరీదు కూడా తక్కువేం కాదు, ఆరువందల రూపాయలు తెల్సా?" అన్నాను కొంచెం కోపంగా.

రాధీ కంగారు పడింది. "అది కాదమ్మా! చీర తక్కువదని కాదు, మావోడు ఎవరిచ్చిన కాన్కలు తీసుకోవద్దాన్నాడు."

"అదేమిటే! మా యింట్లో అయిదేళ్ళుగా పనిచేస్తున్నావు. కొత్తగా పెళ్ళయినదానివని ఏదో చీర కొనిపెడితే, అందులో తప్పేంటట" చిరాగ్గా అన్నాను.

"మీరు పెట్టడం తప్పుకాదమ్మా! మావోడే... వాడే నా బట్టలు కొంటాడట".

కొంత అర్థమయ్యీ కానట్లుంది.

"సరే పోనిలే, ఏదీ ఆ చీర యిటివ్వు" అంటూ అంతటితో ఆ టాపిక్ కట్ చేశాను.

ఆ రోజు రాత్రి శ్రీవారితో మాటల సందర్భంలో "రాధీకి చీరపెడితే వాళ్ళాయన తిప్పి పంపేశాడు" అన్నాను.

"ఎందుకట?" అడిగారాయన ఆశ్చర్యంగా ఫైల్లోంచి తలెత్తి చూసి.

"దానికతడే కొంటాడట! మరెవరిచ్చినా తీస్కోవద్దన్నాడట!"

"అసలు అడక్కుండా ఎవరిమ్మాన్నారు నిన్నూ? దేశంలో చాలామంది బట్టల్లేక అలమటిస్తున్నారు! వాళ్ళకి చెయ్యి దానధర్మాలు! అవసరం లేనివాళ్ళకి యిస్తే యిలాగే వుంటుంది!" అనేసి మళ్ళీ ఫైల్లోకి తల దూర్చాడు.

"ఏడ్చినట్లే వుంది, మీరు చెప్పింది! నేనేం దానధర్మాలు చెయ్యలేదు. ఇంతకాలంగా మనింట్లో చేసిన పిల్ల, కొత్తగా పెళ్ళైందని చీర యిచ్చాను. అతగాడెందుకు వాపసిమ్మన్నాడో అర్థం కాక నేను మిమ్మల్నడిగితే, మీరు నామీద విసుక్కోండి! అసలు మిమ్మల్నడగడమే నా బుద్ధి తక్కువ" అన్నాను కోపంగా.

"అతగాడ్నే పిల్చి అడిగెయ్యొచ్చుగా" అన్నారాయన.

ఆయన విసుక్కున్నా కరెక్టుగా అన్నారు. అతగాడ్నే అడిగితే? నా యిష్టం అంటాడేమో! మీరు డబ్బున్నోళ్ళని గర్వం అంటాడేమో! ఏదన్నా ఎక్కువ తక్కువ మాట్లాడితే ఎంత అవమానం! పోనీ రాధీనే అడుగుదామంటే, అది యిక అసలు విషయం చెప్పదు గాక చెప్పదు.

ఆ మర్నాడు రాధీ రాగానే, యింటి పనంతా పూర్తిచేసి "అమ్మా మావోడు, నేనూ వూరెడుతున్నాం! మూడ్రోజుల్దాకా రాం" అని చెప్పి పోయింది.

అది లేన్నన్నాళ్ళూ యింటి పనంతా పూర్తి చేసుకుని, ఆఫీసు కెళ్ళటం పెద్ద కష్టమైపోయింది. రాధీ మీద యింటిల్లిపాది ఎంత ఆధారపడ్డామో అప్పుడర్థమైంది. శ్రీవారు కూడా కోర్టుకు లేటవుతుందని విసుక్కున్నారు గాని పనిలో సాయం మాత్రం చెయ్యరు. నాకు మటుకు యింట్లో పిల్లే వెళ్ళిపోయినట్లు కాలు చెయ్యి ఆడలేదు. అయితే నాల్రోజులు కొత్త దంపతులు హాయిగా గడిపి వుంటార్లెమ్మని సరిపెట్టుకున్నాను.

మూడ్రోజులన్నాగాని అది అయిదోరోజుగ్గాని రాలేదు. ఆ రోజు

ఆదివారం కావడంతో అందరం యింట్లో వున్నాం. ఎన్నడూ లేంది మావారు దాన్ని విసుక్కున్నారు "ఎక్కడికెళ్ళావే" అంటూ.

మొహం ముడుచుకుని గబగబా పనంతా పూర్తిచేసుకుని వెళ్ళిపోయింది. మధ్యలో దాని మూడ్ మారుద్దామని "ఎక్కడెక్కడికి వెళ్ళారే" అని అడిగాను. అయినా అది జవాబివ్వలేదు.

ఆ రాత్రి రాధీ వాళ్ళింట్లోంచి పెద్దగా మాటలు వినబడ్డంతో. ఏం గొడవ జరుగుతోందోనని మా యింటిగోడ దగ్గరకొచ్చి, దాన్నిపిలవబోయాను.

ఇంతలో చిన్నగా వెక్కిళ్ళు, ఆ తర్వాత రాధీ మాటలు వినిపించాయి.

"నేనేం తప్పు చేశానయ్యా! ఆ అమ్మ యింట్లో పనిమానలేనని చెప్పా, అంతేగా! ఆ అమ్మ నన్ను కన్నబిడ్డలా చూస్తున్నాది! నేనేం అడక్కబోయినా అన్నీ యిస్తది! ఎన్నడూ ఒక్క మాటనదు! నిన్నటికి నిన్న బోల్డెంత డబ్బుపోసి కొనుక్కున్న చీర నాకిచ్చింది! డబ్బకోసమైతే చాలామంది యిళ్ళలో చెయ్యొచ్చు! ఇలాంటమ్మ యింట్లో చేస్తే మనకూ మర్యాదే!"

రాధీకి నామీద గౌరవానికి ఆనందం కల్గినా, అది చీర వాపసు ఎందుకు యిచ్చిందో అర్థమైంది. రాధీ మొగుడి ధోరణి అర్థమైనాక అది యింకెన్నాళ్ళో మా యింట్లో పనిచెయ్యగలదోనని అనుమానం కలిగింది.

రాధీ మొగుడు చాలా తీవ్రంగా అంటున్నాడు. "ఆళ్ళు డబ్బున్నోళ్ళే! ఆళ్ళు నిన్ను బాగా చూసుకునేది నువ్వు మానెస్తావేమోనని! నీమీద ప్రేమ కాదు! ఆళ్ళ అవసరం! ఆళ్ళిచ్చే చీరలకు, క్రీములకు ఆశపడి, ఆళ్ళకాళ్ళ కాడ కుక్కలా పడి వుండక్కర్లా! నా జీతంతో హాయిగా బతికెయ్యొచ్చు"

"ఆళ్ళు నువ్వనుకున్నంత దుర్మార్గులు కారు మంచి మనుసులు. డబ్బు పడేస్తే పనోళ్ళు చాలామందే దొరుకుతారు! నేనడక్కుండానే ఆళ్ళన్నీ యిస్తా వచ్చింద్రు. అంత మంచోళ్ళని దూరం చేసుకోడం యిష్టం లేక మానలేనన్నాను. దానికింత రాద్ధాంతం చెయ్యక్కర్లేదు" అంది రాధ ఏడుస్తూనే!

రాధీ గొంతు వెక్కిళ్ళు పెడ్తూనే వుంది

రాధీ మొగుడు అనునయిస్తున్నట్లుగా అన్నాడు "చూడు రాధీ! ఈ సమాజంలో రెండే వర్గాలున్నాయి- వున్నోళ్ళు, లేనోళ్ళు! వున్నోళ్ళు పెట్టుబడిదార్లయితే, లేనోళ్ళు కార్మికులయినారు పెట్టుబడిదార్లు పని చేయించుకోడాన్కి ఎన్నో ఎత్తుగడలు వేస్తారు అధికారం చెలాయించేచోట అధికారం, కుదరని చోట ప్రేమా స్నేహం నటిస్తారు! ఏరుదాటాక తెప్ప తగలేస్తారు. ఇది అర్థం చేస్కోనే చెప్పలేనుగదా! అసలు నా భార్య పనిమనిషి అన్పించుకోడం నా కిష్టం లేదు

ఇంక వాళ్ళ మాటలు వినదల్చుకోలేదు. వెనక్కి తిరిగి యింట్లోకి వచ్చేశాను. ఆ రాత్రంతా సరిగ్గా నిద్ర పట్టలేదు. రాధీ మొగుడి మాటలే గుండెలో గునపాల్లా గుచ్చుకుంటున్నాయి. ఇంతకాలం నా అవసరం కోసం. స్వార్థంతో మాత్రమే దాన్ని ప్రేమగా చూశానా! దాన్ని కన్నకూతురిలా చూసినట్లయితే మంచి సంబంధం ఎందుకు తేలేదన్న అతని ప్రశ్న నేనూహించనిది! ఏదో దాని పెళ్ళంటే ఓ అయిదువేలు యిచ్చాను. అంతటితో చేతులు దులుపుకున్నానా! ఆలోచించినకొద్దీ మనసంతా చికాకుగా వుంది. కాసేపు మరో కోణంలో ఆలోచించాను. రాధీ పెళ్ళి కానంతకాలం దాని కుటుంబ అవసరాల కోసం పనిచేసింది. ఉన్నంతలో దానికి సాయం చేశాను. ఇందులో నా స్వార్థమెంతుందో, దాని అవసరమూ అంతేవుంది. ఇలా సమర్థించుకున్నాక, నా మనసు శాంతించింది. అయితే ఒక విషయంలో రాధీ మొగుడ్ని మనసులోనే మెచ్చుకోకుండా వుండలేకపోయాను. రాధీ ఎంత యిష్టంగా, స్వేచ్ఛగా మా యింట్లో పనిచేసిందో, అంత స్పష్టంగా దాని మొగుడు తన స్వతంత్ర ప్రవృత్తిని చెప్పాడు.

ఆ మర్నాడు రాధీ వస్తూనే "అమ్మా, నేను ... ..." నసుగుతూ ఏదో చెప్పబోయింది. ఆమెతో వచ్చిన ఆమె మొగుడు ఏదో చెప్పబోయాడు. నేను అతన్ని ఆగమని రాధీతో యిలా అన్నాను. "రాధీ, నువ్వేం నాకు చెప్పక్కర్లేదు. ఇప్పుడు నీకు పెళ్ళైంది. నీ భర్త చెప్పినట్లు విను. ఇదిగో నీ జీతం! చివరగా నువ్వు యిన్నేళ్ళుగా మా యింట్లో పనిచేశావని నా సంతోషం కొద్దీ ఈ చీర పెడుతున్నాను. కాదనకుండా తీసుకో" అంటూ రాధీకి యిదివరకు పెట్టిన కొత్తచీర, దాని జీతం పసుపు కుంకుమలతో దాని చేతిలో పెట్టాను

రాధీ తలదించుకునే మొగుడివైపు చూసింది. అతడేదో అనబోయి, తమాయించుకుని "థాంక్స్, అమ్మా" అంటూ రాధీని తీసుకుని వెళ్ళిపోయాడు.

అతగాడు వాపసిచ్చిన చీరను మళ్ళీ దానికే పెట్టగల్గినందుకు సంతృప్తిగా అనిపించినా, రేపట్నుంచి రాధీ మా యింట్లో కనపడదన్న బాధ ముంచెత్తింది నన్ను.

రాత్రి జరిగిందంతా చెప్పాను శ్రీవారితో.

"ఏమన్నాడూ?" అడిగారాయన ఆశ్చర్యంగా.

"ఈ సమాజంలో వున్నోళ్ళు, లేనోళ్ళని రెండే వర్గాలట! వున్నోళ్ళు తమ పనులు చేయించుకునేందుకు వేసే వేషాల్లో మంచితనం ఓ పద్ధతి అన్నాడు"

"ఇతనెవరో వామపక్ష భావాలున్న వ్యక్తిలా వున్నాడే! అయినా అతడికి యిష్టం లేనప్పుడు రాధీతో పనిచేయించుకోడం సరిగాదు" అన్నారాయన.

"అయ్యా, తమరు కార్మికుల తరపున వాదించే లాయరు గారని తెల్సు! కానీ, నా వైపు వాదన కూడా వినండీ!" అన్నాను కోపంగా.

"సరే, చెప్పు" అన్నారాయన.

"ఇన్నాళ్లూ దాని బాగా చూసుకోవడం కూడా స్వార్థంతోనే అంటాడు అతగాడు" నాది స్వార్థం కాదంటారేమోనన్న ఆశ నన్నీ ప్రశ్న అడిగించింది.

లా బుక్సు తిరగేస్తున్న వారల్లా లేచి, సోఫాలో నా పక్కనే కూర్చున్నారు. నా చేతిని తన చేతిలోకి తీసుకుని లాలనగా నిమిరారు.

"చూడు, నువ్వు ఎక్కువగా ఆలోచిస్తున్నావు! ఓ పనిమనిషి మానేస్తే, మరొకర్ని పెట్టుకోడం ప్రతియింట్లో చేసే పనే! కాకపోతే రాధీ చాలాకాలం మనింట్లో చేస్తుండడం వల్ల కొంత అనుబంధం పెరిగి వుండొచ్చు. మనిషి సంఘజీవి. ఎవరితోనూ సంబంధం లేకుండా బతకలేడు. అసలు మనిషి పుట్టినప్పటి నుండీ నేను, నాదీ అన్న భావనతోనే పెరుగుతాడు. నా తల్లిదండ్రులు, నా స్కూలు, నా యిల్లు, వుద్యోగం, భార్యా పిల్లలు- యిలా పరిధి పెంచుకుంటూ పోతాడు. అసలు యిలాంటి భావనే లేకపోతే మనిషి బతకలేడు ఈ సంబంధ బాంధవ్యాలలో ఎంతోకొంత స్వార్థం వుంటుంది. ఒకళ్ళమీద ఆధారపడ్డప్పుడు వాళ్ళు బాగా వుండాలనుకోడం, వాళ్ళు బాగుంటేనే మనం కూడా సంతోషంగా వుండగలం అన్నది ఓ మంచి ఆలోచన. అది ఆచరణలో పెట్టావు నువ్వు. రాధీని యింటి మనిషిగా చూశావు. మంచిదే! అయితే యిప్పుడామెకు పెళ్ళైంది. నీకన్నా ఎక్కువగా ప్రేమగా చూస్తూ, ఆమె అవసరాలను కనిపెట్టి తీర్చే భర్త లభించాడు. ఇప్పుడు నీ అవసరం ఆమెకు లేదు. ఆమె మానేస్తే నువ్వెందుకు బాధపడాలి? నువ్వేదో ఆమెను ప్రేమగా చూసుకున్నానని ఫీలయి, దానికి అతగాడు నీ పట్ల కృతజ్ఞత చూపాలనుకోడం సరిగాదు. తన భార్య తనకు నచ్చని పని చెయ్యకూడదనుకోడం తప్పేంకాదు గదా! వాళ్ళ జీవితాలు వాళ్ళవి! అతని యిష్టాయిష్టాలపై తీర్పునివ్వడానికి నువ్వెవరు? నువ్వేదో మానవత్వం, సమానత్వం చూపించినట్లు ఫీలై.... బాధపడకు!" అన్నారాయన.

"మీకో నమస్కారం కార్మిక వర్గ ప్లీడరుగారూ" అంటూ కోపంగా లేచి బెడ్‌రూమ్‌లోకి వెళ్ళి పడుకున్నాను.

రాత్రంతా నిద్రలేదేమో గాఢంగా నిద్ర పట్టేసింది. మెలకువ వచ్చి లేచి హాల్లోకి వచ్చాను. శ్రీవారు టీ తయారుచేసి నాకో కప్పు యిచ్చి తనొకటి తీసుకున్నారు. ఆశ్చర్యంగా ఆయనవంక చూశాను. "నేనే చేశాను" అన్నట్లు తలాడించి సోఫాలో కూర్చుని యిలా అన్నారు. "సమాజంలో పనిచేసేవాడికీ, చేయించుకునేవాడికి మధ్య అంతరాలు ఎప్పుడూ వుంటూనే వుంటాయి. వాళ్ళిద్దరూ కొంతలో కొంత సామరస్యంగా వుంటేనే ఏ ఫ్యాక్టరీలోనైనా, ఆఫీసులోనైనా పని జరిగేది! సాంఘిక అసమానతల వల్ల, డబ్బు తెచ్చే తేడాల వల్ల, కొందరిలో అసహనం వుండడం మామూలే! దాన్ని మనం సరిగ్గా అర్థం చేసుకోవాలి! రాధీని కన్నకూతురిలా చూసినట్లయితే మంచి సంబంధం తేలేకపోయినారా అని అతడన్న మాటలు కోపంలో అన్నవి. అవి పట్టించుకుని నువ్వు బాధపడనవసరం లేదు. ఎవరైనా తన్ను మాలిన ధర్మానికి పోరు. నీకు చేతనైంది చేశావు. నువ్వు చూపిన మానవత్వానికి, అతడు ప్రశ్నించిన సమానత్వానికి మధ్య అంతరమే నిన్ను బాధపెడుతోంది. ఒకటి గుర్తుంచుకో! ఒక మంచిపని చేశామంటే, దానికి ప్రతిఫలం ఆశించకూడదు. చేసిన దానికి గుర్తింపు కోరడం తప్పుకాదుగాని, ఎవరో కృతజ్ఞత చూపించలేదని బాధపడటం తప్పు. బంధాలు, అనుబంధాలు గుర్తింపుకోసం కాకుండా, స్వార్థరహితమైనప్పుడే మనం సరైన మనిషిగా రూపొందుతాము" అన్నారాయన.

కథ

* మంచికంటి

భూదేవమ్మ

కళ్ళముందు కనిపించేదంతా నమ్మబుద్ధికావడమే లేదు. అసలేం జరుగుతుందీ, ఎందుకు జరుగుతుందీ..... అంతా అగమ్య గోచరంగా ఉంది. జీవితంలో ఎన్నోసార్లు ఏమేమో పోగొట్టుకున్నా ఎప్పుడూ ఇంతగా గాయపడింది లేదు. ఇంత అయోమయస్థితిలోకి నెట్టివేస్తున్న ఆ సంఘటన గుండెను ఎంతగా పిండివేస్తుంది.

నాకే ఇలాగ ఎందుకు ఉంది. వాళ్ళంతా ఏమీ జరగనట్టుగా హాయిగా నవ్వుతూ తుళ్ళుతూ కేరింతలు కొడుతూ, ఇంట్లో ఏదో శుభకార్యం జరుగుతున్నట్టుగా ఎంత వినోదంగా తిరుగుతున్నారు.

కొత్త షామియానా కింద, పూలచెట్ల పక్కగా వేసిన కుర్చీల్లో కూర్చొని ఎంత హుషారుగా కబుర్లు చెప్పుకుంటున్నారు అన్నయ్యలిద్దరూ.

నేను పోగొట్టుకున్నది వాళ్ళకి పోగొట్టుకున్నట్టుగా లేదా! అసలు ఆ స్పృహే లేకుండా... వాళ్ళు... ఎలా... ఎలా? ఆ మరుపు నాగ్గూడా ఉండకూడదా! నా గుండె కూడా అంతగా బండబారకూడదా!

"మరిదిగారూ మీ అమ్మకి ఇష్టమైనవి ఇవి కాకుండా ఇంకేమైనా ఉంటే చెప్పండి. మీ అమ్మ గురించి అందరి కంటే మీకేగదా ఎక్కువ తెలుసు" పెద్ద వదిన కంచి ఆర్గండి చీరలో ధగధగ మెరిసిపోతూ ముందు నిల్చుని అడుగుతుంది.

ఆ... ఇష్టమేనవి! ఆ . ఆ.. ఉన్నాయ్ ఉన్నాయ్ కాస్తంత మమత కొద్దిగా అభిమానం. చిటికెడు ప్రేమ. ఎంతోకొంత ఆప్యాయత చేస్తారా! అన్నీ కలగలిపి వంటకంగా తయారు చేస్తారా! వొదినా చేస్తారా! చెప్పానా...! చెప్పాలనుకున్నానా!

"నిన్నడగడం నాదే బుద్ది తక్కువ" తలకొట్టుకుంటూ పోయింది.

చిన్నన్నయ్య కుర్చీలో నుండి లేశాడు ఎవరో పిలిస్తే. బైటికి పోయి పంతులుగార్నీ జంగం దేవరనీ ఆహ్వానించుకొస్తున్నాడు.

ఆ...హా...హా.. ఏదో సంబరానికి పిల్చుకొస్తున్నట్టుగా... పెదాలపై చిరునవ్వు చిలకరించి... ఎంత ముందా...? ఎంత మర్యాదా...! ఎంత గౌరవం...!

పెద్దన్నయ్యెందుకు పడీపడీ నవ్వుతున్నాడు నావైపు చూయిస్తున్నాడు ఏదో చెబుతున్నాడే! ఏం చెబుతాడు ఏ బాధ్యతాలేని వెధవని చెబుతాడు అంతేగా!

అవును కదా! మీ అందగూ ఎంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారో గదా! అన్నీ సక్రమంగా జరిపించండి ఎవ్వరికీ ఏ లోటూ రాకూడదు అమ్మో పరువుపోతుంది. చెయ్యండి చెయ్యండి బతికి ఉన్నప్పుడు ఎట్లా పోతేనేం! ఇహం నుండి పరానికి పోయాకే కదా చెయ్యాల్సింది

మీలాగా ఉండలేకపోవటం తప్పే! తప్పే తప్పున్నరా! మనుషుల్తో ఆడుకోవడం అందరికీ ఎలా చాతనవుతుంది ఆ ఆట ఆడడం కూడా గొప్పేనేమో! అది రాకపోవడమే ఇప్పుడు చాతకానితనమైంది

ఆ రోజు అమ్మ ముఖం నిండా పసుపురాసి, రూపాయి కాసంత ఎర్రటి సింధూరం సూర్య బింబాన్ని తుంచి మొఖానికి అతికించినట్టు. పాడెపై పడుకోబెట్టడానికి తీసుకొని వొస్తుంటే, నీల్లేను పో అమ్మని తీసికెళ్ళడానికి వీల్లేదు... వీల్లేదంటూ జోగున వర్షం కురిసినట్టు భోరుమని ఏడుస్తుంటే ఏమంటారు వాళ్ళు వెర్రి ఆడగా ఏడ్వకపోతే! ఆడవాళ్ళు మనుషులు కాదా! వాళ్ళకి మనసులు లేవా! ఆ మాటకొస్తే వాళ్ళకే రెండు మనసులుండేది హూ..

మనుషులకి తెలుస్తుంది అభిమానం, ఆప్యాయతా ప్రేమా అనేవి. మీకేం తెలుస్తుంది. వొట్టి చెట్లు పుట్టలూ కదా మీరు.

ఎప్పుడైనా అమ్మని ఒక మనిషిలాగా చూశారంట్రా మీరు? ఊహ తెలిసినప్పటి నుండి కొంగు పట్టుకొని తిరిగిన నాకు తెలుసు ఆ అమ్మ విలువేంటో! అందరికీ అన్నీ అడక్కుండా సమకూర్చిపెట్టే దేవత కదరా ఆ అమ్మంటే..!

దింపుడు కళ్ళం దగ్గర పాడెని దింపినప్పుడు... పుల్లకొండ కిందపెట్టి అమ్మ చెవిలో అమ్మా అని మూడు సార్లు అననుంటే. అమ్మ ముఖంలోకి చూసినప్పుడు వెయ్యిపుట్ల దుఃఖం తన్నుకొచ్చింది. అన్ని పనులూ ముగించుకుని, ఏ అర్ధరాత్రో హాయిగా మేను వాల్చినట్టుగా, ఆ రోజుకిక బాదరబందీలన్నీ తీరిపోయినట్టుగా ఎంతో హాయిగా, ప్రశాంతంగా కళ్ళు మూసుకుపడుకున్న అమ్మను చూస్తే, ఇంక రేపటి నుండి ఆ ముఖం కనిపించదని, ఒరే చిన్నోడా అనే మాట ఇంక ఆ కంఠం నుండి ఎన్నటికీ వినలేనని నగ్న సత్యం కళ్ళముందు కనిపిస్తుంటే, కఫం గొంతు కడ్డంపడి నోటమాటరాక అమ్మా అనడానికి నేను నానా అవస్థ పడుతుంటే ఏమన్నారు వాళ్ళంతా?

ఎత్తండ్రా పోయినవాళ్ళని పిలిస్తే మాత్రం తిరిగొస్తారనా...! అప్పటికే ఆలస్యమైపోయిందిరా మీకు. హడావిడిగా అమ్మా... అమ్మా అని మూడుసార్లు చెవిలో ఏదో రహస్య సంభాషణ చేస్తున్నట్టు మెల్లగా అంటుంటే... ఆమెతో పాటు వీడూ పోయేటట్టున్నాడురా వాళ్ళంతా వెకిలిగా గేలి చేస్తుంటే అమ్మతోపాటు నేను కూడా పోతే ఎంత బాగుండేదో అనిపించింది.

పెళ్ళయినప్పుడు చిన్న చిన్న సంఘటనలకే అమ్మని అపశకున పక్షిగా, దరిద్రాన్ని మోసుకొచ్చినట్టుగా అపనిందలు వేసి పుట్టింటికి పంపించిన నాన్న, ఇంకో పెళ్ళి చేసుకుంటానని బెదిరించిన నాన్న, మనిషి రూపంలో ఉన్న మృగంలాంటి ఆయన మీద కోపం వొచ్చినప్పుడల్లా ఒక్కో జ్ఞాపకాన్ని నాతో పంచుకుంటూ తన బాధను తుంచుకుంటూ ఉండే అమ్మ.

ఎప్పుడూ తాగుడూ పేట్ల పేకతో దారినపోయే తగాదాలన్నీ ఇంట్లోకే తెచ్చేవాడే నాన్న. ఎగురుగా కనపడ్డ ఆడదానితో తిరగడానికి అమ్మ బంగారాన్ని కూడా కుదువబెట్టడం. అదేమని అడిగితే వాడు మొగోడు ఎక్కడైనా తిరుగుతాడు నువ్వెవరు అడగడానికి అనేదంట నాయనమ్మ నాన్నను వెనకేసుకొస్తూ. పాపం ఆ మాటలు చెబుతున్నప్పుడు ఎన్ని ముక్కలుగా విరిగి పోయుంటుందో కదా అమ్మ మనసు.

ఇంత వెధవ బతుకు ఎందుకు బతుకుతున్నానా అని అనుకునేదాన్ని. నీకోసం, అక్క కోసమైనా బతకాల. పెద్దవాళ్ళిద్దరూ ఎప్పుడూ మీనాన్న పార్టీనేగా. మీరు నా కడుపున పడకుండా ఉండకూడదంట్రా. కళ్ళముందే ఇన్ని ఘోరాలు చూడకుండా కళ్ళు మూసుకునే దాన్నని పమిట కొంగు నోటికడ్డంగా పెట్టుకుని వెక్కి వెక్కి ఏడ్చేది

చిటికెన వేలు పట్టుకుని నన్ను పడుకోబెడుతున్నప్పుడు చిన్నంగా పడుకోబెట్టండ్రా కట్టెలు గుచ్చుకుంటాయని అన్న మాటలు నాలుక చివరిదాకా వొచ్చి ఆగిపోయాయి. నిజంగా బతికి ఉన్నప్పుడు ఆమె గుండెల్లో ఎన్ని గునపాలు దిగి ఉంటయ్యో కదా!

పెళ్ళయి ఎన్నేళ్ళయినా ఇక్కడే అన్న ఇంట్లో ఉండి తినే అత్తమ్మకి కూడా అమ్మంటే ఎంత అలుసు? ఎప్పుడూ ఏదో జంతువుని చూసినట్టు చూసేది ఆడపడుచుననే దర్పం అణువణువునా చూయించేది. ఎప్పుడూ తన పిల్లల్ని పట్టించుకున్న పాపాన పోయిందీ లేదు. వాళ్ళను కూడా అమ్మ తన పిల్లల్ని చూసినట్టే చూసేది ఎవర్నయినా ప్రేమగా ఆప్యాయంగా దగ్గరకు తియ్యడమే అమ్మకు తెలిసిన విద్య

అయినా కానీ అమ్మను పట్టుకొని ఏసేదాన ఎంత వెకిలిగా పిలిచేదో! పైగా నాన్నకి అమ్మమీద ఏవో నేరాలు చెప్పి వారి అమ్మని తిట్టించేది.

ఎంతమంది. ఎంతమంది. అందరూ ఎంతగా అమ్మని బాధలు పెట్టకుండా ఉంటేనా ? అమ్మ మంచితనం ఊరి ఎవరికైనా అలుసుగానే ఉండేది అట్లాంటి అమ్మకు తలకొరివి పెట్టాల్సి వొచ్చిందే అనుకుని ఆమె

చితివైపు చూస్తే దుఃఖం ఉప్పెనలా పొంగింది. ఈ భూమ్మీద ఉన్న ప్రాణుల్లో అత్యంత ఆప్యాయమైన ఆమెను కడసారి చూడడం ఇదేనా! ఇంత బూడిదగా మిగిలి గాల్లో కలిసిపోయే అమ్మ ఇంక కంటికి కనిపించదా! ఇంత విషాదంలోనూ పెదాలపై సన్నని పిచ్చి నవ్వు తెరొకటి వల్లకాట్లోకి జారిపోయింది.

అయినా నా పిచ్చిగానీ అమ్మ ఇప్పుడు చనిపోవడమేమిటి? నాన్న ఎన్ని కొట్టినా, తిట్టినా, అనరాని మాటలన్నా, చెయ్యరాని పనులు చేసినా ఉలుకూ పలుకూ లేకుండా శిలలాగా మారిపోయిన అమ్మ, ఎవ్వరికి ఎప్పుడు ఏమేమి కావాలో మనసులోకి దూరి మరీ తెలుసుకునే అమ్మ ఎప్పుడో ఎప్పుడో చనిపోయింది. పాపం ఎప్పటి నుండో మెదడూ, హృదయమూ మొద్దుబారిపోయి జీవచ్ఛవంలా తిరిగింది.

"ఏందిరా భూదేవమ్మ తలకొరివికి కూడా నోచుకోలేదా ఏంది?" ఎవరో అరిశారు.

అయ్యో అయ్యో అమ్మ తలకొరివికి నోచుకోకపోవడమేంది! ఎన్ని కొరువులైనా పెట్టెయ్యనా. తలకొరివి పెట్టి వెనక్కి తిరక్కుండా అలాగే చాలా దూరం పోయి కూర్చుంటే వెనగ్గా వచ్చి తట్టినట్టనిపించింది. అయ్యో... ఇంకా ఎక్కడి అమ్మలే అనుకుని నేరుగా బావి దగ్గరకు ఎట్లా నడిచి వొచ్చేనో!

***

జంగరదేవర శంఖం ఊదుతుంటే పంతులుగారు మంత్రాలు చదువుతున్నాడు.

"అదుగో ఆ కూరలన్నీ మూకుడులో సర్దండి" అరిశారెవరో పెద్దగా.

అమ్మో అన్ని రకాల కూరలా! అమ్మకు ఇన్ని రకాల కూరలు ఇష్టమని ఎవరు చెప్పారో వీళ్ళకు. అమ్మకు ఒక ఇష్టమనేది ఉండేదా! ఏమో... ఉండేదేమో! ఎవరడిగారామెని?

అందరికీ వొండి వొడ్డించి, తను తిందామని కూర్చునే వేళకు నాన్న ఎవరో ఒకరిని వెంటబెట్టుకొని వొచ్చేవాడు. తాను తినాలనుకున్నది కూడా వాళ్ళకి వొడ్డించి, అడుగూ బొడుగూ ఉంటే పచ్చడీ పాడూ వేసుకుని తినేది. అదీ లేదనుకుంటే చెంబుడు మంచినీళ్ళు తాగి కాళ్ళు ముడుచుకుని పడుకునేది. తనకి ఇష్టమైన బట్టలు మాత్రం ఉండేవా! ఎప్పుడన్నా పొరపాటున అమ్మకు చీరెదెచ్చినా అది అత్తమ్మ దగ్గరకే చేరేది. ఆమె కట్టుకున్న పాతచీరలూ, రంగు వెలసిపోయిన చీరెలూ, అద్దకమేసిన చీరలే అమ్మ కట్టుకునేది.

ఎందుకమ్మా నువ్వు ఎప్పుడూ కొత్త చీరెలు కొనుక్కోవు అని అడిగితే ఎందుకురా నాకు. ఊళ్ళకెల్లేదాన్నా! ఊరేగేదాన్నా! పుట్టి బుద్దెరిగిన నాటి నుండీ సింగరాయకొండ నరసింహస్వామి తిరణాలకి పోని సంవత్సరమే ఉండేది కాదు. అట్టాంటిది మీ నాన్న నా మెళ్ళో తాళి కట్టినప్పటి నుండీ ఈ గడపదాటింది మానాన్న చనిపోయినప్పుడూ, చెల్లెలు పెళ్ళి జరిగినప్పుడూ.

పురుడప్పుడు మీ తాతయొచ్చి తీసకెల్తానంటే తీసకెల్లండి గానీ ఇంక మళ్లీ మా గడప తొక్కొద్దు అని ఖరాఖండిగా చెప్పేశాడు మీ నాన్న. అంతే కాళ్ళమీద నీళ్ళు కూడా పోసుకోకుండా అదేపోవడం. ఏనాడైనా వాళ్ళతో ఒక్కమాట మాట్లాడాడా! ఎప్పుడూ వాళ్ళని పరాయి వాళ్ళుగానే చూశాడు. అంటూ ఎన్నోమార్లు కంటతడిపెట్టిన అమ్మ, ఒక్కసారి కూడా అమ్మ గారింటికి పురుడుకి పోని అమ్మ, వొంటి చేత్తో అందర్నీ కని, పెంచి, పోషించి, అందరి కోరికలూ తీర్చి, తనకంటూ ఒక్క కోరిక కూడా మిగుల్చుకోని అమ్మకు ఇయ్యాల ఇన్ని రకాల కూరలు... పెట్టండి పెట్టండి కూరల్తో పాటుగా పిండివంటలు, నేతిగారెలు, బొబ్బట్లు అన్నీ ఇష్టమే అమ్మకు. పెట్టండి వాటితోపాటు కాస్త విషం కూడా కలిపి పెట్టండి. అదంటే మరీ ఇష్టం అమ్మకి.

జంగం దేవర చేతిలో గంట ఆ అంచుకూ ఈ అంచుకూ కొట్టుకుంటూ ఉంది. గంటమీద నంది తమాషాగా అటూ ఇటూ ఊగుతుంది.

పిండం పెట్టడానికి వొండిన అన్నం కుండలో నుండి విస్తట్లోకి వొంచి పాతపంచెలో మూటకట్టారు. పసుపూ, కుంకుమ, ఆకుపచ్చ వాయలచీర, వక్కాకులూ, ఇత్తడి చెంబూ, గరిటలో నిప్పులూ, పొట్లంలో సాంబ్రాణీ తలా ఒకటి తీసుకున్నారు. అందరూ శ్మశానం వైపుగా కదిలారు.

నా చేతికి బుంగిచ్చిన రాఘవులు బాబాయి నావెంటే బాయి దగ్గరకు వొచ్చాడు.

బాబాయి బుంగతో నీళ్ళు తోడి తలమీద పోస్తుంటే కళ్ళు మూసుకున్నాను. కళ్ళనిండా అమ్మ రూపమే. కళ్ళు మూసినా అమ్మే తెరిసినా అమ్మే. చాలాసేపు ధ్యానంలో ఉన్నట్టున్నానేమో!

ఊ... అనవేరా... ఎన్ని బుంగలు పోసినా, పోయించుకునేటట్టు ఉండావే! మీ అమ్మెప్పుడూ చాలినన్ని నీళ్ళు పొయ్యలేదా ఏందిరా! అంటున్నాడు బాబాయి.

అమ్మ మోచేతి నీళ్ళు తాగిన ఎందరో ఈ భూమ్మీద బతికి బట్టకడుతున్నారు. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని బతుకంతా భయంతో బితుకు బితుకుమంటూ బతికిందామె.

ముప్పయ్యేళ్ళకే ఎండిన కట్టెలా మారిపోయిన అమ్మకు, ఎవ్వరు ఏది కావాలని ఇంటికొచ్చి అడిగితే కాదూ లేదూ అని చెప్పలేని అమ్మకు, ఒక్కొక్క జబ్బే వెంటబడి వెంటబడి తరిమింది కదా!

పులిమీద పుట్రలా ఎప్పుడొచ్చి మీద పడతాడో తెలియని నాన్నతో ఎట్ల వేగిందో కాని... ఎప్పుడూ ఆ కళ్ళనిండా బెదురు చూపులు నిండి ఉండేవి. ముందు మధుమేహం వొచ్చింది. ఆ తరువాత కొంతకాలానికి నేనూ అంటిపెట్టుకుని ఉన్నానంటూ బీపీ కూడా వొచ్చింది.

అసలే అంతంత మాత్రం తిండి తినే అమ్మను ఏనాడూ ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు.

ఎన్నిసార్లు చెప్పాను అమ్మకి. నా దగ్గరొచ్చి ఉండమ్మా అని. నా మాట వినిందా! నన్ను గారాబంగా పెంచి పెద్ద జేసిన అమ్మ, మనుషుల విలువ తెలిసేటట్లు మలిచిన అమ్మ నా దగ్గరకు రమ్మంటే ఏమంది!

ఎందుకులేరా నాయనా తాళి తగిలినాక ఎప్పుడూ గడపదాటని నేను ఇయ్యాల కాట్లోకి పోయేటప్పుడు మాత్రం వొచ్చి ఉద్ధరించేదేముంది. ఏదోక తాటాకు కడతాడు మీనాన్న. అయినా నువ్వు నా కొడుకువైనా కోడలు పరాయిదేగా! అని నిష్ఠూరమాడింది.

అయినా నీ మొండి పట్టుదలతో నువ్వేందుకొస్తావమ్మా! నువ్వు రాకుండానే, నీ మనసులో ఏముందో చెప్పకుండానే ఈ సమస్త లోకమందర్నీ శపించినట్టుగా నీకు నువ్వు శిక్ష వేసుకున్నట్టుగా వేసుకుని మా అందరికీ శిక్షలు విధించావు కదమ్మా. నువ్వమ్మా ఉండాల్సిన దానివి.

గుండెజబ్బు వొచ్చినప్పుడు "ఇదొక్కటే రాలేదని ఎదురు చూస్తున్నాను... ఇది కూడా సంభగించిందిలే" అంటూ ఆనాడు సంబరంగా పలికింది ఎందుకో ఇప్పుడు తెలుస్తుందమ్మా! ఎవ్వరికీ ఏమీ చెప్పకుండానే, నీ నోటితో ఒక్కమాట కూడా మాట్లాడకుండానే, పరుషంగా ఎవ్వరినీ దూషించకుండానే మాకు అందరికీ ఇంత భరించలేని శిక్షలు విధించటానికని ఇప్పుడు తెలిసిందమ్మా.

బుంగని భుజమ్మీద ఉంచి "పట్టుకోరా మళ్ళీ వొచ్చినప్పుడు నీకు కావాల్సినన్ని బుంగలు పోసుకుందువుగాని" అని రాఘవులు బాబాయి అంటుంటే కళ్ళు తెరిసి బుంగని చేత్తో పట్టుకుని చెరువు కట్ట దాటి వొలుకుల్లోకి వెళ్ళాము.

అప్పటికే బూడిదను కుప్పజేసి, కుప్ప ముందు బంకమట్టితో అరుగుచేసి, అరుగు మీద మూడు శిలలను ప్రతిష్ఠించి, వాటికి పసుపూ కుంకమలు పూసి ఉంది. శిలలకు ముందు అన్నం ఉన్న విస్తరి, పసుపూ కుంకుమలు, చీరె, కూరలు అన్నీ పక్కపక్కనే సర్ది వున్నాయి.

శిలలకు ఎదురుగా కూర్చోమన్నాడు పంతులుగారు. నా పక్కనే ఉన్న పంతులుగారు దర్భతో చేసిన ఉంగరాలను చేతివేళ్ళకు తొడిగాడు. రెండు దర్భలు చేతికిచ్చి మంత్రాలు చదువుతూ, నా నోటితో అనిపిస్తూ చెంబులోని నీళ్ళల్లో దర్భలు ముంచి శిలలమీద చల్లిస్తూ చనిపోయిన అమ్మను దేవత రూపంలో శిలలలోకి ఆవాహన జేయిస్తున్నాడు.

బతికి ఉన్నంతకాలం ఏదోక బాధతోనే చితికిపోయిన అమ్మ నా

పెళ్ళయిపోయినప్పుడు "చిలకా గోరింకల్లా ఉన్నారయ్యా" అంటూ కంట తడి పెడుతూ, "ఇంక నా బాధల్లా దానిదేనయ్యా! అది కూడా మన కళ్ళముందు కాకున్నా ఎక్కడైనా ప్రాణంతో ఉందని తెలిస్తే కనీసం ఆ తృప్తన్నా మిగిలి ఉండేది. ఎవురికీ కొరగాకుండా పోయిందే! ఇప్పటికైనా పలానా చోట ఉందని ఎవురైనా చెబితే బతుకులో ఆ కొరత లేకుండా పోయేది" అంటూ ఎంత బాధ పడిందో!

ఎంత కర్కశమైన వాడైనా కన్నకూతురు సుఖం కోరుకోని తండ్రెవడైనా ఉంటాడా! పాపం బావ యాక్సిడెంటయి చచ్చిపోతే కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న అక్కని ఓదార్చి, ఇంటికి తీసుకొచ్చి ఒక దారి చెయ్యాల్సిన నాన్న ఏం చేశాడు.

అంత బాధలో ఉన్న అక్కని వాళ్ళమీద తగాదాకు తీసుకు వెళ్తాడా! పోయాడు సరే. వాళ్ళతో రాజీగా మాట్లాడి వొగ తెంచుకోని రావొద్దూ. వాళ్ళమీద దౌర్జన్యం చెయ్యబోయి, బెదిరించి, "మా పిల్ల బతుకు మీ యెదాన వేశాను. దాని బతుకు బుగ్గిపాలైంది. దాని పసుపు కుంకుమలు ఎవురు తెచ్చిస్తారు. మర్యాదగా ఆస్తంతా దానిపేర్న రాసెయ్యండి" అంటూ తగాదా పెట్టుకుంటాడా!

పాపం వాళ్ళు మాత్రం అక్కని ఎంత బాగా చూసుకునేవాళ్ళు. ఎవురైనా పెళ్ళి చేసేది బిడ్డలు సుఖంగా ఉంటారనే కదా! అప్పటికీ వాళ్ళు చెట్టంత కొడుకుని పోగొట్టుకున్న దుఃఖం నుండి తేరుకోలేదు. ఎదిగొచ్చిన బిడ్డపోతే ఎవురికి మాత్రం బాధగా ఉండదు.

ఒక్క నలుసు కూడా పుట్టకముందే దాని బతుకు అట్టయిపోయా. అప్పటికీ వాళ్ళు మంచివాళ్ళు కాబట్టి తాగుబోతు ప్రేలాయనని పట్టించు కోకుండా పూసిక పుల్లతో సహా ఇయ్యటమే కాకుండా ఆస్తిలో కూడా వాటా రాసిస్తిరే. వాళ్ళింటో ఉన్నా సొంత కూతురులా చూసుకునే వాళ్ళు. అట్టన్నా కళ్ళ ముందుండేది. మిత్తవలాగా తీసుకొని వొచ్చాడు.

ఆ తరవాత్తరవాత గదా ఆయన కుట్రలు అందరికీ అర్థమైంది. ఎవరికన్నా ఇచ్చి మళ్ళీ పెళ్ళి చేస్తే ఆ పిల్ల వాటాకొచ్చిన ఆస్తి కట్టబెట్టాల. పిల్ల ఇంట్లోనే ఉంటే భర్తపోయి ఇంట్లో ఉండ లెక్కేకదా! ఎవురన్నా అక్క పెళ్ళి విషయం అడిగితే పిల్లే వొద్దంటుందయ్యా అని చెప్పేవాడు. ఏ కన్న తండ్రయినా అంత దుర్మార్గంగా ఆలోచిస్తాడా! హూ... నా తండ్రి ఆలోచించాడు.

విరక్తి పుట్టిన అక్క మాత్రం ఏం చేస్తుంది. ఎంతకాలమని చూస్తుంది. ఇంట్లో ఉండలేననుకుందో! తండ్రిని చూసి ఏవగింపు కలిగిందో! ఎటు ఎగిరిపోయిందో పోయింది. అప్పటి నుండీ ఇప్పటిదాకా అక్క కోసం అమ్మ ఎదురు చూస్తూనే వుంది.

* * *

పంతులుగారు మంత్రాలు చదువుతూ "పైకి లేవండి స్వామీ" అనడంతో చేతిలో దర్భలు చెంబులో వొదిలేసి అప్రయత్నంగా పైకి లేసి నిలబడ్డాను.

కుడివైపు నుండి మూడు ప్రదక్షిణాలు చెయ్యమనడంతో లేచి తిరగసాగేను. చుట్టూ తిరుగుతూ ఉంటే భూమి గుండ్రంగా తిరుగుతున్నట్టు, భూమి చుట్టూ అమ్మ తిరుగుతున్నట్టు అనిపించింది.

విస్తట్లో అన్నికూరలూ కలిపి ముద్దలుగా జేసి పిండాన్ని దోసిట్లో పెట్టి దూరంగా తీసుకెళ్ళి కాకులకు పెట్టమన్నాడు.

చాదస్తం కాకపోతే మనిషి బతికి ఉన్నప్పుడు రాచి రంపాన పెట్టేవాళ్ళు, మంచీ చెడూ తెలియకుండా ప్రవర్తించే వాళ్ళు, పక్కవాళ్ళు చస్తున్నా పట్టించుకోకుండా పోయేవాళ్ళు, ఎదుటి వాళ్ళు బాధలు పడుతుంటే చూసి ఆనందించేవాళ్ళు, చనిపోయిన తరువాత ఆత్మల్ని పిల్చి పిండప్రధానం చేయించడం ఎంత విడ్డూరమో కదా!

దూరంగా పోయి విస్తరిని కింద పెట్టి, నాలుగు వైపులా విప్పార్చి నాలుగు రాళ్ళు పెట్టి పైకి లేశాను.

వెనకే వొచ్చిన పంతులుగారు "ఒక్కసారి ఆకాశం వంక చేతులు జోడించి నమస్కారం చెయ్యి" అన్నాడు.

నమస్కారం చేసి కట్టదిగాను. దిగీ దిగడంతోనే ఒక గద్ద వొచ్చి పిండానికి దూరంగా వాలింది. అటూ ఇటూ చూసింది. మళ్ళీ ఎగిరింది. కాసేపటి తరువాత పిండం దగ్గరగా వాలింది. గెంతుతూ గెంతుతూ విస్తరి దగ్గర కొచ్చి ముక్కుతో ముద్దను పొడిచింది. నాలుగైదుసార్లు అట్లా ముద్దను పొడిచి తినింది.

అప్పటికే దూరంగా వొచ్చి వాలిన కాకులు గద్దను చూసి అటూ ఇటూ ఎగరసాగేయి. మళ్ళీ భూమ్మీదకు వాలసాగేయి. గద్దపైకి ఎగిరీ ఎగరడంతో కాకులు ఒకదానితో ఒకటి పోటీలు పడి విస్తట్లో ఉన్న అన్నాన్ని పిచ్చిపట్టినట్టుగా తినసాగేయి.

"జాతకం కలిగిందయ్యా మీ అమ్మ. లేకపోతే అందరికీ కాకులు వాలడానికే ఎంత కొట్టుకు చావాలి. గద్ద వొచ్చి వాలిందంటే సాక్షాత్తూ గరుత్మంతుడు వొచ్చి వాలినట్టే. ఎన్ని జన్మల పుణ్యం చేసుకునుంటే గానీ ఎక్కడో నూటికో కోటికో ఒక్కరికి జరగదు" పంతులు గారు తెగ పొగిడేస్తున్నారు.

అవును కదా! నూటికో కోటికో ఒక్కరికే జరిగేది. లేకుంటే అన్ని రకాల అవమానాలు, ఛీత్కారాలు ఒకే ఒక్క మనిషికి జరగడమేంది? ఆ అవమానాలకు దూరంగా ఈ భూమ్మీద నుండి వెళ్ళిపోయింది. అందరిలాగే తనూ వొచ్చింది. ఇంకొంత మందిని భూమ్మీదకు తీసుకు వొచ్చింది. పెంచి పెద్ద జేసింది. రెక్కలొచ్చిన వాళ్ళు ఎటు వాళ్ళు అటు ఎగిరిపోయారు. ఆమె రెక్కలు మాత్రం తెగిపోయి కుప్పకూలిపోయింది.

అందరూ పొగుడుతుంటే నాన్న ఛాతీ అంగుళం అంగుళం పొంగసాగింది. మనిషిని కొద్దికొద్దిగా నంజుకు తినడం తెలిసిన మనిషి కొద్దికొదిగా కాల్చుకుతినడం తెలిసిన మనిషి. ఎవరు ఎట్లాపోతే నాకేమి నా సుఖమూ సౌఖ్యమూ నాకుముఖ్యమనుకునే మనిషి ఇప్పుడు బోర విచుకుని తెగ సంతోషపడిపోతున్నాడు. తప్పులు చేసేవాడు అది తప్పు అని తెలిసినా ఆనందంగా చేస్తుంటాడా! అలవాటు పడ్డ తరువాత అసలు అది తప్పని కూడా అనిపించదా! తనవల్ల పక్క మనుషులు నలుగుతున్నారేమో! బాధల వలయంలో తిరుగుతున్నారేమో అని ఏ కోశానా ఉండదేమో!

వొలుకుల్లో నుండి అందరూ మంచినీళ్ళ బావి వైపు కదిలారు. బావి దగ్గర కోటయ్య, కొండయ్యలు కత్తులు నూరుకుని సిద్ధంగా వున్నారు. దాయాదులందరికీ గడ్డాలూ, మీసాలూ తీసేసి నున్నగా చేసిన తరువాత ఇద్దరు ముగ్గురు బుంగలతో నీళ్ళు తోడుతుంటే తల దిగపారా స్నానాలు చేశారు. అత్తా మామలు తెచ్చిన జంపఖానాలు భుజాలపై తళతళా మెరుస్తుండగా ఇంటి ముఖం పట్టారు.

అప్పటికే మిట్ట మధ్యాహ్నమైంది. ఇంటికి పోయేసరికి షామియానా కింద టేబుళ్ళు, కుర్చీలు అన్నీ సిద్ధంగా వున్నాయి.

బయట బక్కెట్లో పెట్టిన నీళ్ళతో అందరం కాళ్ళు కడుక్కొని లోపలికి వెళ్ళి తిల్లిక (దీపం) చూసి బయట పంచలోకి వొచ్చి కూర్చున్నారు.

పంతులుగారు ఒక గ్లాసు మజ్జిగ తాగి వొచ్చి కూర్చుని పంచాంగం తీసి తిథి వార నక్షత్రాలు అమ్మ చనిపోయిన కాలాన్ని బట్టి లెక్కించ సాగేడు. అందరూ ఆయన వంక ఉత్కంఠతో ఎదురు చూడసాగేరు.

చేతివేళ్ళు అటూ ఇటూ కదిలిస్తూ, వేళ్ళు ముడుస్తూ తీస్తూ పైకి చూస్తూ మళ్ళీ పంచాంగంలోకి చూసి ఆలోచిస్తూ ఒక్క అరగంట తర్వాత "ఇక్కడ మాత్రం చుక్కెదురయ్యిందయ్యా మీకు" నాన్న వైపు చూసి పంతులు గారు విచారంగా అన్నారు.

ఏమిటన్నట్లు ప్రశ్నార్థకంగా చూశాడు నాన్న.

"ఒకరోజు అటూ ఇటూ కాకుండా ఖచ్చితంగా ఆర్నెల్లు మూత పడాల్సిందే" పంతులుగారు ఘంటాపథంగా చెప్పారు.

ఆహా మూతొచ్చిందా! మూసెయ్యండి. అమ్మను పండబెట్టిన దగ్గరే కాదు. ఇల్లు మొత్తాన్ని మూసెయ్యండి. అక్కను నిట్ట నిలువునా కూల్చేసిన ఆ ఇంటిని బయటకు కనిపించకుండా మూసెయ్యండి. అమ్మని అణువణువునా కొరికేసిన

ఆ ఇంటిని మూతెయ్యాల్సిందే! నాన్న ఆనవాళ్ళెక్కడా కనపడకుండా మూసి పారెయ్యండి. నా కళ్ళ వెంబడి ధారాపాతంగా కారుతున్న కన్నీళ్ళను చూయిస్తున్నాడు నాన్న ఎవరికో!

అవును మీ ముందు బాధ పడడం కూడా తప్పే! అసలు బాధంటే ఏమిటో తెలియని వాళ్ళు మీరు. అది చేతగానందుకు తలలు పట్టుకు ఏడవండి. జీవితాంతం అందరికీ ఊడిగం చేసీచేసీ అలిసిపోయి వొళ్ళంతా శిథిలమైపోయిన అమ్మ, ఇంట్లో కాలు పెట్టినప్పటి నుండీ నవ్వంటే ఏమిటో మర్చిపోయి, సుఖానికీ సంతోషానికీ అర్థం మరిచిపోయిన అమ్మ, ఇంట్లో అడుగుపెట్టిన పనులన్నీ పూర్తయిపోయినట్టుగా వెళ్ళొస్తానమ్మా అంటూ సెలవు తీసుకునే పనిమనిషిలాగా కనుమరుగైపోయిన అమ్మను చూసి మామూలుగా ఏడవడం కాదు గుండె చెరువయ్యేలా, నింగినేలా ఏకమయ్యేలా ఏడవాలి.

నాలుగు గంటలకంతా భోజనాల హడావిడి సద్దు మణిగింది. పనివాళ్ళు గిన్నెలూ, డేగిశాలూ ముందేసుకుని తోముతా వున్నారు.

అన్నలూ, వొదినలూ, వాళ్ళ వాళ్ళ చుట్టాలూ అందరూ తీరికగా మంచాలపై, కుర్చీలపై కూర్చుని సందడి సందడిగా మాట్లాడు కుంటున్నారు.

అటుగా పోతున్న నాన్నను పిలిచాడు అన్నయ్య నావైపు చూస్తూ. నాన్నపోయి వాళ్ళ దగ్గర కూర్చున్నాడు.వాడిని కూడా పిలువు పెద్దన్నయ్యకు చెప్పాడు చిన్నన్నయ్య. నన్ను కూడా పిల్చాడు. నేను కూడా విషయమేందో నని దగ్గరగా వెళ్ళి నిల్చున్నాను.

పొడిదగ్గు దగ్గాడు పెద్దన్నయ్య ఉపోద్ఘాతంగా.

"ఆ ఏం లేదు నాన్నా. అమ్మ ఉంటే వొకరికొకరు తోడుగా ఉంటన్నారు కదాని ఇంతకాలం ఊరుకున్నాం. మేం పిల్చినా మీరు రాలేదుగా" చెబుతున్నాడు.

వారేయ్ వారేయ్ కళ్ళు పోతయ్యిరా! ఏందీ నువ్వు వాళ్ళని రమ్మని పిల్చావా. కళ్ళు పేలిపోతయ్యిరా. ఎంత మాదర్చేదులురా మీరు. నాలుకను ఎటు అవసరమొస్తే అటువైపు తిప్పే మేకవన్నె పులులురా మీరు.

ఇంక వొక్కడవీ ఇక్కడి ఉండి చేతులేం కాల్చుకుంటావు. మేం ముగ్గురం కొడుకులము ఉన్నాం. మిమ్మల్ని చూసుకోలేదనే అపప్రద మాకు మాత్రం ఎందుకు?

ఆ... హా... హా... ఓ... హా... హా... వెంపలి చెట్లకు దోటీలేసే వారంటే మీరేరా! ఖాళీ చెమ్చాలతో నోటినిండా పెట్టి తినిపించే వాళ్ళురా మీరు.

ఎంత ప్రేమా! ఎంత ఆప్యాయతా! నిజంగా కొడుకులంటే మీలాగా ఎంత బుద్ధిమంతులై ఉండాల్రా. ఇంతకాలం ఏ గాలికి కొట్టుకుపోయిందమ్మా ఈ ప్రేమ. ఇప్పుడు వొలకబోసే ప్రేమలో రవ్వంతైనా చూయించలేదే ఇంతకు ముందు.

అందుకనే నువ్వుకూడా మాతోపాటు వొచ్చెయ్యి. ఏదో మాకున్నదే మీకూ పెడతాం. ఇన్నాళ్లూ మా కోసం రెక్కలు ముక్కలు చేసుకున్నావు. ఇకనైనా కాస్త సుఖంగా ఒకచోట కూచ్చొని...

ఎవరు? ఆయన సుఖం కోసమా! మీ సుఖం కోసమా! ఇంతగా వొలకబోసే ఆ ప్రేమ నాన్నమీదా! ఈ ఇల్లూ స్థలమ్మీదా! మాంచి సెంటర్. రేట్లు కూడా బాగా ఉన్నయ్యి. ఇప్పుడు అమ్మేస్తే ఎంత పలుకుద్దంటావు? ఒకసారి వాళ్ళు లెక్కలు వేసుకోవడం గుర్తొచ్చింది.

మీకేం ఇబ్బందిలేదు. ఆయన ఈ ఊరినెందుకు విడిచిపెడతాడు. ఉన్న ఆస్తీపాస్తీ అంతా హారతి కర్పూరంలా హాంఫట్ చేసిన తరువాత అప్పుడొస్తాడు. ఈ కొంప ఇప్పుడు ఆయనకొక బంగారు బొమ్మలా కనిపిస్తుంది.

మీరేం తెలివి తక్కువ వాళ్ళు కాదులే! వొదిలేసిపోతే దీన్నీ కరిగించుకుని తాగేస్తాడని మీ భయం.

"సరే కానియ్యండి అట్నే చేద్దాం. రాక నేను మాత్రం ఇక్కడ ఏం చేస్తాను?" ఓహో... ఈయన కూడా ఏదో ఆలోచన మీదే ఉన్నాడే. వొకర్ని మించిన వాళ్ళు ఇంకొకరు. ఎత్తుకు పైఎత్తు వేసేవాళ్ళు. ఎవరి మనసులో ఏముందో! "సరే నువ్వూ మాతో వొస్తే ఇంక ఇక్కడ ఈ ఇల్లెందుకు నాన్నా! ఎండకీ వానకీ పాడుపడిపోయిద్ది కదా!"

అదుగో... అదుగో నాన్నా నీ కొడుకుల నిజస్వరూపం బయట పడుతుంది. నాగుపాము బుట్టలో నుండి పైకి తీసి పడగవిప్పింది. జాగ్రత్త నాన్నా. కుండలో కూటికి కూడా లెక్కలు కట్టె సమర్థులు నీ కొడుకులు.

అంతలా ఆలోచిస్తున్నాడు. కొంపదీసి ఒప్పుకుంటాడా ఏమిటి? "సరే మీ ఇష్టమొచ్చినట్టుగానే కానియ్యండి."

ఆహా ముందుగానే బేరం కుదుర్చుకొచ్చి ఎంతలావు నాటకాలాడు తున్నార్రా. గడ్డిపోచలతో ఏనుగుని బంధించడం అయిపోయింది. ఇంకా... ఇంకా...

"అయితే అమ్మగా వొచ్చిందాన్ని నాలుగు వాటాలేద్దాం. నీకు కూడా వాటా ఉండాలిగా నాన్నా" అన్నయ్య చెప్పుకు పోతున్నాడు.

"ఎక్కడంట వాటాలేసేది? ఇప్పటికిప్పుడే అమ్మి గొంతులో పోసుకోవాల్సిన అవసరమేమీ లేదు. అమ్మ జ్ఞాపకాలు అలా ఉండనియ్యండి. నాన్న తదనంతరం చూద్దాం. అందాకా నాన్నను తీసుకెళ్ళండి. ఇల్లు సంగతి తరువాత చూసుకోవొచ్చు" నా అభిప్రాయం చెప్పాను.

"ఆ... ఇల్లిక్కడ, నాన్నక్కడ ఎందుకంట?" కోపంగా అరిశాడు అన్నయ్య.

"నాన్నను తీసుకునే వెళ్దాం. ఇల్లు అలాగే వుంటుంది" మళ్ళీ చెప్పాను.

"అదికాదురా నాన్న కూడా వొప్పుకుంటే మధ్యలో నువ్వొచ్చి అడ్డుపుల్ల వేస్తావేందిరా! రేటు ఉన్నప్పుడు అమ్ముకుంటే ఎవరి వాటా వాళ్ళే తీసుకోవొచ్చు కదా!

"అమ్మతో బంధం తెగిపోయింది. ఈ ఇంటికి కూడా అమ్మేస్తే ఇంక ఈ ఊరితో కూడా అనుబంధం తెంచుకుని కన్నతల్లినీ, ఉన్న ఊరినీ అన్నీ మర్చిపోయి పోయి... పోయి ఎక్కడకు పోవాల. వెనక్కు తిరిగి చూసుకుంటే.. ఎక్కణ్ణుంచి వొచ్చామో కూడా తెలియకుండా... ఎక్కడికి పోతున్నామో తెలుసుకోకుండా... ఇప్పటికే మన ఎరుకలో లేకుండా పోయింది. అందుకే ఇప్పుడు ఊళ్ళో ఇల్లు ఉండాల్సిందే" చాలా గట్టిగా చెప్పాను.

"ఏందిరా నీ వితండవాదము. అమ్ముకుంటే ఎవుడిష్టం వొచ్చినట్టు వాడు చేసుకుంటాడు. ఇంతమంది చెబుతుంటే నీదేందంట?" అన్నయ్య అరుపులకు లేశాడు.

వొదినమ్మలు కూడా నావైపు గుర్రుగా చూస్తున్నారు.

"ఎన్నయినా చెప్పండి. ఎట్టి పరిస్థితుల్లో ఇల్లు అమ్మడానికి నేను ఒప్పుకోనుగాక వొప్పుకోను" అప్పటివరకూ అదిమి పెట్టుకున్న కోపం తారాస్థాయికి చేరింది.

"ఏందోయ్ అరుస్తున్నావు? మేము అరవలేమా. నువ్వొప్పుకోకపోతే ఆగిపోయిద్దా. బతిమలాడుతుంటే చిటారు కొమ్మన కూర్చుంటున్నావు. మేము అమ్మేది అమ్మేదే! ఏం జేసుకుంటావో చేసుకోపో" చిన్నన్నయ్య మీద మీదకు వొచ్చాడు.

"నాకు సంబంధం లేదన్న తరువాత, ఇంక నన్ను అడగడం మాత్రం ఎందుకు మీ ఇష్టం వొచ్చినట్టు చేసుకోండి.

ఏమే ఎక్కడున్నావ్?" హడావిడిగా ఇంట్లోకి రావడం చూసి, ... అక్కడే కూర్చొని సంభాషణంతా వింటున్న మాలతి ఒక్కసారిగా లేసి నిల్చుంది.

"వాళ్ళంతా ఒకటే. ఇక్కడ మనమే పరాయి వాళ్ళం పద పోదాం మనకేం పని ఇక్కడ." సూట్‌కేస్ తీసి ఆమె ముందేశాను.

అర్థంకాక అయోమయంగా చూడసాగింది మాలతి.

"ఏంది నీకే చెప్పేది బట్టలు సర్దు ఇంక ఒక్క క్షణం కూడా ఇక్కడ ఉండడానికి వీల్లేదు".

ఆ మాటతో మాలతి హడావుడిగా బట్టలు సర్దడం మొదలు పెట్టింది. ❖

కథ

❖ ఆలూరి లలిత

చావు ఖర్చు

సుగుణమ్మ చనిపోయింది, తెల్లవారకుండానే ఆమె జీవితం తెల్లారిపోయింది. అని ఆ బజారు వాళ్ళు అనుకుంటున్నారు!

అదో పూరిల్లు చుట్టూ ఖాళీ స్థలం పూరి కప్పుతో మూడు గదుల వాటా ఒకటి, రెండు గదుల వాటా ఒకటి. ఇంటివాళ్ళు అమెరికాలో వుంటారు. మూడుగదుల వాటాలో ఇంటి వాళ్ళ చుట్టాలే వుంటున్నారు. ఆయన పేరు రామయ్య. భార్య పేరు లక్ష్మి వాళ్ళకు ఆరుగురు సంతానం! ఇక రెండవ వాటాలో సుగుణమ్మ అద్దెకు వుంటున్నది! ఇల్లు పూరిదే ఐనా, చుట్టూ ప్రహరీగోడ కట్టుకున్నారు ఇటుకలూ సిమెంట్‌తో!

సుగుణమ్మ ఇద్దరు కొడుకులూ రఘు - మోహన్ - కోడళ్ళు గాయిత్రి, రమ, మనుమరాళ్ళు, మనవళ్ళు - కూతురు మహాలక్ష్మి అల్లుడు గోపి, వాళ్ళ పిల్లలిద్దరూ - వాళ్ళందరూ రాత్రే వచ్చారు!

సుగుణమ్మ శవాన్ని లోపల ఆవరణలోనే పడుకోపెట్టారు. తలవైపు ప్రమిదలో ఒత్తి వెలుగుతోంది! తెల్లారి ఏడుగంటలు కావస్తూన్న శవదహానానికి కావల్సిన ఏర్పాట్లు ఏమీ కనుపించడం లేదక్కడ.

"ఏమయ్యా రఘు, అమ్మని సానంపే పనులు కానీయండి! ఇప్పటినించీ మొదలు పెట్టకపోతే, పిల్లాజల్లాతో ఇబ్బంది పడాల్సి వస్తుంది! బ్రాహ్మణుణ్ణి పిలిపించనా? అవధానికి కబురు పెడతాను!" అన్నారు రామయ్యగారు!

"ఏందయ్య రేత్రినించీ శవజాగరణ చేస్తావుండ్రి! ఇంక బాపనయ్యను పిలవండ్రి!" వెంకయ్య.

'పెద్ద బిళ్ళింగులు వున్నాయట ~ కులకు - కన్నతల్లి మాత్రం అద్దె కొంపలోనే జీవితం ఎళ్ళ మార్చింది!'

"పాపం ఈ పూరిల్లే ఆమెకు ఇంద్రభవనం!"

"బతికినన్నాళ్ళూ అందరితో మంచిగా వుండి 'మంచిమనిషి' అని, అనిపించుకున్నది!"

"ఎప్పుడూ చిరునవ్వుతో వుండేది!"

"తన భాదలు ఎప్పుడూ ఎవరికీ చెప్పేరగదు!"

"ఇలాంటి కొడుకులు వున్నా ఒకటే, లేక పోయినా ఒకటే!"

"పదిమంది బిడ్డలనైనా కన్నతల్లి భరిస్తుందిగా నీ, ఆ తల్లికి పిడికిడన్నం పెట్టి, నీడనిచ్చే కొడుకులే కరువయ్యారు పిదపకాలం, పిదపబుద్ధులు!"

"మా తల్లి, మంచనిపించుకు ఏళ్ళ మార్చుకంది జీవితాన్ని! శవాన్ని వీధిలో వేయకుండా లోపలే పడుకో బెట్టాడు రామయ్యగారు మనసున్నమంచి మనిషి"

సుగుణమ్మ ఇంటి పరిసరాలలోని వాళ్ళు శవం దగ్గరకు వస్తూ - పోతూ తమకు తెలిసిన ఆమెను గురించి పై విధంగా చెప్పుకోసాగారు!

'అమ్మ శవాన్ని తీసుకెళ్ళే విషయాన్ని ముందు నేనే కదిపితే, ఇంక తమ్ముడు ఖర్చంతా నా మీదే వేస్తాడేమో? కొంచెంసేపు మౌనంగా వుంటే నయం!' మనుసులోనే అనుకున్న పెద్దకొడుకు ఏదో పని వున్నట్టు అటు, ఇటు తిరుగుతూ వున్నాడు!

'అన్నయ్య మౌనంగా వున్నాడేం? నేనే ఈ విషయాన్ని ముందు కదిపితే, మొత్తం ఖర్చు నా మీద పడుతుందేమో?" ఇలా ఆలోచన చేసుకుంటూ చిన్నకొడుకు గమ్మున వున్నాడు!

'ఒక్కొక్కడి నెల సంపాదన 30 వేలక పై చిలుకే! తల్లి శవ దహానానికయ్యే ఖర్చు, ముందుగా కలిపించుకుంటే తమ మీద ఎక్కడ పడుతుందో అని, మౌనంగా వున్న బావమరుదుళ్ళను చూస్తూంటే - తల్లిబిడ్డల సంబంధమే కాదు కనీస మానవ సంబంధాలు కూడా అంతరించి పోవడం మనసును కలిచేసింది అల్లుడు గోపీకి!

సుగుణమ్మ మనవళ్ళు - మనుమరాళ్ళు పెద్ద పిల్లలేమో కబుర్లు చెప్పుకుంటూన్నారు. చిన్న పిల్లలు తల్లుల పమిట చెంగు పట్టుకుని గీ పెడుతూన్నారు!

'రాత్రి ఒంటి గంటకు వచ్చాము నిద్రలేదు - తిళ్ళు లేవు. పిల్లలకే కాదు పెద్ద వాళ్ళకు మాత్రం చికాకు గాలేదా? ఏమిటో వ్యహారం!' అనుకుంటూ పెద్ద కోడలు గాయిత్రి భర్త దగ్గరకు వచ్చి.

"ఏడు గంటలు దాటింది మీ అమ్మ గారి శవదహన సంస్కారాలు మొదలు పెట్టండి! చిన్న పిల్లలు ఆకలికి ఆగలేరు!" అన్నది.

"నాకు తెలుసు - నీ రాయబారం అవసరంలేదు!" అని కోపంగా అంటున్న భర్తను చూసి, ఏమనాలో అర్థంకాక మౌనం ఐయింది గాయిత్రి!

చిన్న కోడలు రమ తన భర్త దగ్గరకు వెళ్ళి -

"మీ అమ్మగారి శవదహన సంస్కారాలు తొందరగా మొదలు పెట్టించండి!" అని, ఇంకా ఏదో చెప్పబోయింది.

"ఆపు నీ మాటలు పెద్దవాడు మా అన్నయ్యే చూసుకుంటాడు! అవతలికి వెళ్ళు!" కసురుతూన్నట్టు అన్నాడు చిన్నకొడుకు.

తముళ్ళ వ్యవహారాన్ని గమనిస్తూన్న మహాలక్ష్మి తన భర్త దగ్గరకు వెళ్ళి -

"అమ్మ శవ దహనాన్ని మొదలుపెట్టడం మంచిది కదా?" అన్నది

"మీ అమ్మగారి శవదహనాన్ని నేను మొదలు పెట్టడం ఏమిటీ? మీ తమ్మెళ్ళు తమ వల్లకాదని చెప్పమను. కన్నతల్లికి చేసినట్టు చేసుకుంటాను!" అన్నాడు అల్లుడు గోపి!

'నిజమే తమ్ముళ్ళదే కదా బాధ్యత!' తనలో తానే గొణుక్కుంటూ మరదళ్ళ దగ్గరకు వచ్చింది మహాలక్ష్మి!

"బతికుండగా అమ్మను తమ దగ్గర అట్టే పెట్టుకోలేదు సరె, చచ్చాక శవదహానానికయ్యే ఖర్చు తమ మీద పడుతుందేమోనని, అనుకునే వాళ్ళు కొడుకులా?" పొర్లు కొచ్చే దుఃఖాన్ని పమిట చరుగును నోటిలో అదుముకుంటూ ముందరి గదిలోకి వచ్చింది మహాలక్ష్మి! గాయిత్రి, రమలు కూడా ఆమెతోపాటు ముందు గదిలోకి వచ్చారు!

ఆగది అలమరలో కొన్ని పుస్తకాలు, చిన్న రేడియో, నీటుగా మడతలు పెట్టిన గుడ్డలు, మంచం దానిపైన దుప్పటి దిళ్ళు వున్నాయి! మంచం దగ్గర చిన్న స్టూలు, తల్లి తలకింది పెట్టుకునే దిళ్ళను చేతితో నిమురుతూన్న మహాలక్ష్మి కళ్ళు జలపాతాలైయ్యాయి! గాయిత్రి ఆమె తల తన చేతితో రాస్తూ సమదాయిస్తూన్నది!

రమ దృష్టి అలమర పుస్తకాల పైన వున్న డైరీ మీద పడ్డది! దానిలో అత్తగారుఫోను నెంబర్లు రాసుకునేది! ఆ డైరీని చేతిలోకి తీసుకుని -

"ఒదినగారు మీ అమ్మగారిడైరీ! " అన్నది రమ.

"అమ్మ తన డైరీలో మన ఫోను నెంబర్లేకదా రాసుకునేది?" మహాలక్ష్మి.

"ఔననుకోండి ఐనా, ఒక్కసారి చూడండి!" రమ డైరీని చేతిలోకి తీసుకుని తన తల్లి చేతిని పట్టుకున్నంత అనుభూతిని పొందుతూ - "అమ్మ దస్తూరి ముత్యాల్లా వుంటుంది!" అంటూ డైరీలోని పేజీల్ని తిరగవేస్తూన్న మహాలక్ష్మి ఒక పేజీని తీసి చదివి, కుప్పలాకింద కూలబడ్డది!

"ఏంటి ఒదినగారు!" కంగారుగా ఆడపడుచు చేతిలోని డైరీని తీసుకుని, ఆమె చదివిన పేజీలోని విషయాన్ని తానూ చదివి ఎక్కెళ్ళు పెట్టి ఏడ్వసాగింది గాయిత్రి!

వాళ్ళిద్దరినీ చూస్తూన్న రమకు ఆ పేజీలో ఏమి వ్నుదో అర్థం కాక గాయిత్రి చేతిలోనించి తాను తీసుకుని డైరీలో అత్తగారు రాసుకున్న విషయాన్ని చదివి వారు బైటికి నడిచింది!

సుగుణమ్మ శవం దగ్గర రామయ్యగారు అతని భార్య లక్ష్మి, కొడుకులు ఇద్దరు ఇరుగు - పొరుగు వాళ్ళు ఓ పదిమంది కూర్చుని ఇంకామొదలు పెట్టని

కథ

❖ జూపాక సుభద్ర

కిందపడ్డ కిరీటాలు

ఓ నీలక్కా... ఓ సర్పంచి నీలక్కో....

'ఓ సెల్లే యింట్లెవల్లేర్ర' పంచాయితీ ఆఫీసు అటెండరు దురుగన్న సర్పంచి నీలమ్మ యింటి ముందటికొచ్చి పిలుస్తుండు పిలుపిని యింట్లనుంచి సర్పంచి నీలమ్మ బిడ్డ బైటికొచ్చి 'ఏందెమామా అమ్మలేదుగాదె'

'ఎటుబొయింది బిడ్డా'

'ఏమో పొద్దుగాల లేవంగనే గా గొల్లపాపన్నచ్చి తీస్కపోయిండే'

'ఎందకాటరా' ఏమన్న పంచాదా,

'ఏమో నాకేంజెప్పలేదే'

'నాయిన గిట్ల లేడా'

'లేడే పత్తిల సెత్తుగొట్ట బొయిండు.

'సరెతియ్నేంబోతన్న' అనుకుంట దురుగన్న గొల్లోల్ల వాడకు బైల్దేరిండు. యింతల సర్పంచి నీలమ్మ ఎదురైంది తొవ్వల్నే...

'నీలక్కా యాడికిబోతివి నీకోసం యింటిక బోతి' అనుకుంట ఎదురుగ వచ్చే మట్టి బండికి తొవ్వనిస్తూ పక్కకు జరిగిండు.

'గా గొల్ల పాపన్నింటికే పొయత్తన్న' అనుకుంట ఆగింది బండి బొయేదాక. 'అవును గనీ ఏం సంగతే'

'గదే గా బడి సంగతి మాట్లాన్నీకట రమయ్యపటేలు రమ్మని మతులావు జేసిండు.

'దురుగన్నా ఏమనుకుననమే ఎవలిండ్లకు బొయేదిలేదు ఏదన్న పనుంటె పంచాదాపీసుకచ్చి మాట్లాడలె అని సాటింపేసినమా మల్ల గాల్లింటికి గీల్లింటికేందే పోయేది "గాల్లు సర్పంచి గున్నప్పుడు కుక్కలోలె ఆల్లింటి సుట్ట తిప్పిచ్చుకోలేదా మనమేమన్నా మనయింటికి రమ్మంటన్నమా లెక్క ప్రకారం పంచాదాపీసుకు రమ్మంటన్నం' అన్నది నీలక్క. ఎప్పటెప్పటి కోపాలో యాజ్జేసుకుంట.

నీలమ్మ "వూల్లె ఎవ్వరికి ఏం పనున్నా పంచాదాఫీసుకు రావాలె సర్పంచిని యిండ్లల్లకు పిలువద్దహో" అని దప్పు సాటింపేయిచ్చింది. పెద్ద కులపోల్లకు కారంబెట్టినట్లైంది. 'పేనుకు పెద్దిర్కమిస్తే పాషాటకు (పాతచాట) గొడుగు వట్టిందట.' దానికులమేంది తలేంది ఏమనుకుంటంది గియ్యాల నేను సర్పంచినని ఆగుతలేదది. దానకి దెల్వకుంటె సపాయిబొందడన్న సెప్పుకోడా... వూల్లె పెద్దంత్రం సిన్నంత్రం జూసుకోరా... ఎన్ని రోజులో గీ బాగోతం మనం గూడ సూద్దామి, గా ఆదున మాది గది బిలిస్తె మనం బోవుడెక్కడిది గదేంది ఆని బిషాదేంది ఎవ్వలం బోవద్దు అది, దాని మొగడేం బీకుతడో సూద్దామని కూటుగ కత్తిగట్టుకొని కూసున్నరు.

గా పటేలుకు సెప్తగనీ మరి నువ్వు జేసిన పనేందక్కా 'గొల్లపాపన్న తీస్కపోతె యెందుకు బొయినవు' అడిగిండు దురుగన్న నడ్సుకుంటనే.

'గొల్లపాపన్న పరిస్థితి బాగలేదే' యింటికొచ్చి గోసరిల్లిండే గందికే పోయిన అన్నది సానుబూతిగ.

'ఏమైందాట' ఏమన్న గొర్లు సచ్చినయా, బందెల బడ్డయా!

'గొర్ల సంగతి గాదు ఎడ్డెక్కుల బిడ్డె ముచ్చట'

'ఏందాట'

'గా పోరికి కడుపైందాటనే' మెల్లగన్నది

'ఎవడాట'

'గా రాజిరెడ్డి లేడు ఆని కొడుకు సీనువాస్‌రెడ్డికాట'

ఓ... లబలబా తల్లి ముండమొయ్యా.. గాడు గాడు గీ పోరి దగ్గెరికెట్టచ్చే... ఎట్లాయె.. అని దురుగయ్య నెత్తికొట్టుకుని తమాయించుకొని 'సరె ఏమాయె మరి' మల్లా అడిగిండు నీలమ్మను.

'పంచాదిల బెడ్దాము, పండాదిల్నే తేల్సుకుందామని సముదు సెప్పి వత్తన్న, నువ్వెదురైతివి' "గా సర్కారు తుమ్మలసొంటోల్లు పంచాదికెన్నద్రావాలె!

"అరె దురుగున్నా ఎవనికోసమొస్తడే కాలమొక్కతీరుగుంటాదె "ఓడలు బండ్లు గావచ్చు బండ్లోడలు గావచ్చు" నువ్వైతె రాజిరెడ్డిని పంచాదాపీసుకు రమ్మనుపోయే యింతల నేనింటికురికి నీల్లు నిప్పులు సూసుకోని బువ్వకూరండి అత్త యింట్ల ఏమాయెనో ఎంబాయెనో.. పిట్టను పట్కచ్చినట్టు పట్కచ్చిండు గొల్ల పాపన్న సల్లగుండ... యింతకు ఆ పోరి సంగతేంజేయాల్నో ఏమో... అనుకుంట దబదబ యింటికురికింది నీలమ్మ. 'ఏనుగసొంటి మన్సుల్నే యేట్లెగలిపినోల్లాలు' నీనుంచేమైతదిసెల్లే... అనుకున్నడు దురుగయ్య.

నీలమ్మ మైలారం గ్రామానికి ఎస్సీ మహిళ రిజర్వేషనొస్తే సర్పంచిగ

శవదహనాన్ని గురించే మాట్లాడుకుంటూన్నారు! అల్లుడు గోపి అక్కడే ఓ బండమీద కూర్చున్నాడు. పిల్లలు అరుగుల మీద కూర్చొని తమకు తోచినట్లు ఆటలాడుకుంటూన్నారు!

"బాబాయిగారు ఒక్క నిమిషం ఇప్పుడేవస్తాము!" అని, భర్త చేతిని పట్టుకుని, బావగారిని కూడా తమతో రమ్మంటూన్న రమను - అయోమయంతో ఒకరి నొకరు చూసుకుంటూ అన్న తమ్ముళ్ళు గదిలోకి వెళ్ళారు! వాళ్ళను చూస్తూన్న గోపీకి ముందర గదిలో ఏమి జరుగుతూన్నదో అర్థం కాకతానూ వాళ్ళతో ముందరి గదిలోకి వెళ్ళాడు!

ఆ గదిలో మహాలక్ష్మి - గాయిత్రి మంచం దగ్గర కూర్చుని ఒకళ్[illegible]తులు ఒకళ్ళు పట్టుకుని భోరున విలపిస్తూన్నారు; రఘు, మోహన్, గోపి, రమ గదిలోకి వచ్చారు!

డైరీలోని వాక్యాలను పైకి ఇలా చదివింది రమ -

"వురేయి పెద్దోడా - చిన్నోడా నా కట్టెల ఖర్చు కోసం కీచులాడుకోకండి న్నాన్నా! నేను చనిపోయాక నా శవాన్ని తగులపెట్టడానికి, ఆ రోజు అయ్యే ఖర్చు తగు మాత్రమే పెట్టండి! ఆ పూట వంట చేయడానికి పక్కనున్న [illegible]రదను పిలవండి. లక్ష్మి పిన్నిని, రామయ్యగార్ని వాళ్ళ పిల్లల్ని మీతోబాటు భోజనాలుచేయమనండి! వాళ్ళంతా నన్ను కన్నతల్లిలా చూసుకున్నారు. ఆ రోజు వంట చేసినందుకు శారదకు డబ్బులివ్వండి! కంగారు పడకండిరా కన్నా? ఈ ఖర్చులు ఏవీ మీరు పెట్టక్కరలేదు. నేను నారోజు ఖర్చులు తగ్గించుకుని కూడబెట్టాను. ఈ డబ్బులు - దాదాపు ఐదువేలు వుండవచ్చు. నాకయ్యే ఖర్చులు పొందికగా పెట్టుకుని తిరుగు చార్జీల ఖర్చుకు మిగుల్చుకోండి! ట్రంకు పెట్టెలో చీరెల అడుగున పెట్టాను డబ్బులు చూసుకోండి! మీ క్షేమంకోరే

మీ

అమ్మ

అమ్మా మహాలక్ష్మీ నా బంగారు కొండ - నా పెన్షన్ డబ్బులోనించి దాచిపెడుతూ వచ్చాను. ఒక ఐదు వేలు దాచగలిగానేమో! ఈ డబ్బులు మీ నాన్నగారి కష్టార్జితంలోవే! వర్గరహిత సమాజ నూతన ప్రజాస్వామ్య నవ సమాజం కోసం ప్రజల కొరకు ఆ ప్రజల్లోనే వున్న మీ చిన్నారి చెల్లెలకు అందచేయండి! ఇదే నా చివరి కోరిక నెరవేరుస్తారని ఆసిస్తూ....

మీ అమ్మ

ఆలూరి లలిత

గుంటూరు

పోటిజేసి గెలిసింది. రెండవ తరగతి సదివింది. వూల్లె ఐదవ తరగతిదాకున్నా రెండో తరగతిలనే 'బిడ్డా తమ్ముణ్నెత్తుకునేటోల్లు ఎవ్వల్లేరు బడి బందువెట్టూ' అని తల్లిదండ్రులు బడి మాన్పించిండ్రు. యిప్పుడు ఆఆఇఈలు కూడ మర్సిపోయింది. నామినేషన్ ఏ సేరోజు బిడ్డె రాసిస్తె సూసి సంతకం చేసింది. నీలమ్మ మొదటి భర్త పెండ్లయిన మూడు రోజులకే బాయిదవ్వబోయి మట్టి కూలి సచ్చిపోతే నీలమ్మ తల్లిదండ్రులు ఇద్దరు ఆడి పిల్లతండ్రైన సఫాయి బొందయ్యక మారు మనుమిచ్చిండ్రు. సఫాయి పంజేస్తడు గనుక బొందయ్యను సపాయి బొందయ్యంటరు వూరోల్లు. వూల్లె అందరికి నోట్లో నాలికోలె వుంటడు. మొదటి భార్య సర్కారు దావుకాండ్ల నీల్లాడనీకి బోతే లేబర్రూముల బెడ్డు కాలిలేదని యెల్లగొడితే దావుకాన గేటుకాన్నే పిండమడ్డం దిరిగి, కానుపుజేసేటోల్లు లేక సచ్చిపోయింది.

వూల్లె జెర మూడు పూటలా ఐదేల్లు నోట్లెకు బోయే గ్యారంటి వున్న యిల్లు సఫాయి బొందయ్య యిల్లే. ఎలక్షన్లప్పుడు వూల్లె చానమంది సపాయి బొందయ్య తోని 'నీలక్కను నిలబెడితే గన్‌షాటుగొస్తదే బొందన్నా అని పురెక్కించిండ్రు. బొందయ్య యింటికొచ్చి నీలమ్మను బత్తెక్కిచ్చిండు. పెనిమిటికి సర్కార్‌నౌకరున్నదని రోజుకు రూపాయి కట్టే ఎల్లుబాటున్నదని యిదివరకు పొదుపు సంగంల వుషారుగ పంజేసింది. నీలమ్మదప్ప ఆ గ్రూపుల వొక్క ఎస్సీ ఆడామె లేకుండె వాల్లను గూడ ఆ గ్రూపులకు తీస్కరావాలెనని శాన కష్టపడ్డది. కాని ఎవ్వలకు పొదుపుజేసే అయిశతి లేక సేరలే. అట్ల వూరంత ఆడోల్లకు మొగోల్లకు అన్ని కులాలకు బాగా తెల్సిన మనిషైంది. అయినా గూడ ఎస్సీలల్ల యింకో మహిళ నీలమ్మ మీద పోటికి నిలుసుంటే... ఆమె మీద నెగ్గేదానికి బొందయ్య కొన్ని పైసలు గూడ కర్సువెట్టుకున్నడు నీలక్క నెగ్గి సర్పంచి నీలమ్మైంది.

నీలమ్మ యింటికిబొయి బువ్వకూరొండి స్నానంజేసి వుత్కిన సీరెగట్టుకొని దువ్వుకొని బైల్దేరి ఏదో మర్సిపోయినట్లనిపిచ్చి వాకిట్ల కొచ్చి నొసలు జూస్కున్నది 'బొట్టు బెట్టుకోలేద'ని మల్లా యింట్లకు బొయింది గీ బొట్టు సల్లగుండ బొట్టులేంది వూల్లె నడుస్తలేదు' కిరస్తాని మతం నమ్ముకున్నోల్లకు ఎస్సీ రిజర్వేషండ్లుండయనంటే.. ఎక్కడ బొట్టు లేకుంటె కిరస్తానిదంటారేమోనని నీలమ్మ మొకానికి టిక్లిబొట్టు బలవంతంగా అంటించుకుంటది. సిన్నప్పుడు వాల్లన్నతోని చెర్చికి బొయి పాటలు పాడేది బొట్టు పెట్టుకోక పాయేది. పంచాదాపీసుకు, వూల్లెకు బోతే, మీటింగులకు బోయేటప్పుడు టిక్లి అంటించుకోంది బోదు. లేకుంటె గీమె ఎస్సీ కాదు కిరస్తానీదని ఏ కండ్లమంటోల్లో శత్రుకన్నోల్లో కేసేస్తె సర్పంచి పదవి బోవుడేమోగాని నలుగుట్లె నవ్వుల పాలైతనని, సిన్నతనమైతదని, బొట్టును నోసటి మీద మొద్దును మోసినట్లు మోసుడైతందని దగ్గెరోల్లతోని సెప్పుకుంటది నీలమ్మ.

బొట్టు అంటించ్చుకొని బైటికచ్చి గోడపొంటి సూసింది సెప్పులకోసం అవి కనబల్లే.. 'గీ పోరి పాడువడ ఎన్నడు సెప్పులు గొనుక్కున్నా నాకుంచద'ని బిడ్డెందిట్టుకొని వట్టికాల్లతోనే ఆఫీసుకొచ్చింది. ఆఫీసుల వార్డుమెంబర్లు, ముగ్గురు బిల్‌కలెక్టరు సెక్రెట్రి, అటెండరు, గొల్లపాపన్న పెండ్లం బిడ్డె కులపెద్ద కూసున్నరు నారాజుగ.

'ఏమన్నడు దురుగన్నా రాజిరెడ్డీ...' ఆఫీసుల కూర్చున్న వాల్లం జూసుకుంటన్నది నీలమ్మ.

'ఏమ్మాట్లాడ్తన్నదో ఇంటికచ్చి మాట్లాడుమను' దురుగయ్య రాజిరెడ్డి దురుసు మాటలన్ని చెప్పక పూతబూసినట్లు చెప్పిండు. కానీ రాజిరెడ్డింటికాడ "అయ్యో ఏంది మపటేలా మల్లట్లనే మాట్లాడ్తండ్రు ఏ ముచ్చటున్నా పంచాదాఫీసుకొచ్చి మాట్లాడాలె సర్పంచి ఎవరింటికి రాదు అని వూరంత సాటింపైంది యిన్లేదా అని తను సెప్పిన సంగతి గానీ, 'ఏందిరో లావుమాట్లాడ్తన్నవ్ సాటింపులన్ని సట్టాలైతాయిర యియ్యాలరేపు సట్టాలే సత్కిల బడ్తాంటె గీ సాటింపుల్నెవ్వరడిగిండ్రా' అని రాజిరెడ్డి వురిమిన సంగతి గానీ సెప్పలేదు దురుగయ్య నీలమ్మకు.

రాజిరెడ్డి అసొంటోల్లు పంచాదికచ్చుడు అంత సిన్న సంగతి గాదని తెల్సినా నీమల్మ పెద్ద సావుసమే చేస్తుందని వూల్లె అందరనుకుంటండ్రు.

'గీ సంగతినేంజెయ్యాలె, ఎట్లనెగ్గాలెని సోంచాయించుకుంట కుర్సిల కూసున్నది.

ఆపీసుల రికార్డులు రాస్కుంటున్న కార్యదర్శి కల్పిచ్చుకొని ఎందుకు నీలమ్మా.... లొల్లి పోనియ్ వాల్ల అలవాట్లు అంత తొందరగా పోతయా పెద్దకులపోల్లు గదా జెర నువ్వే సర్దుకపో.. వూల్లె అనవసరంగా లొల్లేంది అన్నడు విసుగుమొకం బెట్టి' "ఎందుక సదురుకోవాలె నేను నా యింట్లదా ఆఫీసు లెక్కన నడువాలె, కాలం మార్తాంది మనుషులు కూడ మారాలె ఎనుకటి లెక్కల్నే వుండాలంటెట్ల మీ కర్తంగాదు గా సంగతిఎట్లుంటదో దాని బాదెట్లుంటదో..." అని వీడుతక్కువోడా ఏదన్న అర్జెంటు పనిబడ్డా' మీ యింటికి వచ్చుడు కుదురది నీలమ్మా ఏమున్నా ఆఫీసులనే సూసుకుందాం' యింటికి రానని కరాఖండిగ చెప్పిండు. 'వీనికోలెక్క నాకో లెక్కనా' వీల్లు వీల్లంతొక్కటే అని అనుకున్నది.

దప్పు సాటింపేసినంక బీసీ ఎస్సీలు, ఎస్టీలు తుర్కోల్లు ఏమన్న పనులుంటే, పంచాదులంటే పంచాదాపీసుకొచ్చి మాట్లాడ్తండ్రు. సమస్యలు జెప్పుకొని పాబంది జేస్కుంటండ్రుగానీ గీ పెద్దకులపోల్ల కిరీటాలేంకింద పడ్తయని వస్తలేరు? నేనున్న యింటికొచ్చుడునామోషైతె ముట్టుడనుకుంటే నేనున్న ఆఫీసుగూడ నామోషేనా... అట్లని ఎవల్తోనన్నా అనిపిస్తరా... ఆల్లకు నన్ను ఏమడిగెదానికి అవుసరే రాదా. అదేందో నాతో పనిలేకుంటనే నన్ను మందలియ్యకుంటనే ఆల్లపనులన్ని మంచిగనే నడుస్తున్నయి. వాల్ల దున్నది రాజ్జెం... మండలాపీసుల కలెక్టరాపీసులకు బోతె వాల్లనెవ్వరు కాదనెటోల్లున్నరు. కిందున్నావాల్లే... మీదున్నావాల్లే.. నాతోని పనేంది నా లెక్కేందనుకుంటుండ్రు. ఏమైనా సరే ఆ కొడుకులను ఆఫీసుకు రప్పించాలె గొల్ల పాపన్న బిడ్డెపంచాగితోని సిక్కుల బడ్డరు కొడుకులు గిప్పుడు సమయమొచ్చింది వాల్లు గెలుస్తరో నేంగెలుస్తనో సూడాలె అని పట్టుదలగా మనసుల అనుకొన్నది. సాయంత్రం దాక ఆపీసుల కూసోని వూరి నల్లాల రిపేర్ పనుల మీద పంజూసుకొనియింటికి బొయింది.

'సర్పంచి రమ్మంటందన్న'ప్పుడల్లా రాజిరెడ్డి పైకి దురుసుగా మాట్లాడ్తున్నా... లోపట సెంబట్కచ్చినట్లైతంది. యిది సామాన్యురాలు గాదు గొల్లపాపని తోని పోలీస్టేషన్‌కు గూడ బోతది రచ్చజేస్తది శెంకినున్నట్టున్నది. దాన్ని దాని మొనితోని సక్కంగ జేస్త సూడు గియ్యాల, దాని మొగనికి యింత తాపిచ్చి తినిపిస్తే గాడే దీన్ని దారిల బెడ్తడు గప్పుడు మల్లా మా జోలికి రాకుంటైతదని అనుకొని మనుసుల ప్లాను తాల్సుకున్నడు.

సాయంత్రం సపాయి బొందయ్యను బిల్సి వూల్లె సంగతులు మాట్లాడిండు రాజిరెడ్డి. ముల్లుతోని ముల్లును వంగదీద్దామనుకున్నడు. గుడంబ దెప్పిత్తే నాటుది మోటుదంటడేమో బాగ గడ్డబల్సిపాయిండ్రు యిన్నొద్దుల ఎస్సీలు గాదు అని విస్కీ, బీర్ తెప్పిచ్చి తాగిచ్చిండు. బొందయ్యకు నీలమ్మ మీద వూరబిస్కెకు నూరిపోసినట్లు నూరిపోసిండు. సరె పటేలా నా పెండ్లం నా మాట కాదంటదా నీకెందుకు నువ్వ భయపడకు రేపొద్దుగాల సర్పంచి, గొల్ల పాపన్న నీ యింటి ముందటుండకుంటె సూడు అని మాటిచ్చి మంచిగ తిని తాగి యింటికి బొయి సోయిలేకుంట పండుకున్నడు సపాయి బొందన్న. రాజిరెడ్డి గొల్లపాపన్నను బిలిపిచ్చుకొని మాట్లాడ జూసిండు కాని నీలమ్మ ముందే చెప్పింది గొల్లపాపన్నకు 'నిన్ను యింటికి బిలిసి మాయజేత్తడు ఏదున్నా పంచాదిల్నే తెగాలె న్యాయం జరుగాలె వొంటిగ బిల్సి బోండ్ల వెడ్తరు బొందలేస్తరు తర్వాత "నామంచిగాదు" అని చెప్పింది. అందికే యింట్ల లేడని తప్పించుకున్నడు గొల్లపాపన్న. బొందన్న కోడికూత పొద్దుకులేసిండు. రాత్రి దాగిన రిమ్మంత దిగింది. రాజిరెడ్డి పటేలు తినిపిచ్చింది తాగిపిచ్చింది మాట్లాడినయన్ని యాదొచ్చినయి అడుగాల్నా వద్దా అని బాగా పత్తాయించుకున్నడు 'అరిసేతుల కూరబెడితె అరువైయేండ్లు యాదివెట్టుకోవాలని అయ్యవ్వ మాటలు యాదచ్చినయి... గవ్వి పాత ముచ్చట్ల అయినా గాడు సిన్నకొడుకా పాపాల భైరవుడు గాంతోని నియ్యతేంది ఆనింట్ల తిని తాగినంత మాత్రాన నా పెండ్లానికి కంటుగావాల్నా గానికెంత సాకిరి జెయ్యలే అయినా పంచాద్దెంపనన్నదా యింటికి రానన్నది గండ్ల గీని ముల్లెలేంబొయినయి, దీంట్లె

గీడు గింత రాజకీయం జేసుండేంది సియస్వ రాత్రి ఎటు తొలలేయుగాని గీని యెవారమేంబాగలేదు నా యేలును నా కంట్లెనే పొడిపిచ్చే ఎత్తేసిండు గ రాజిరెడ్డిగాడు. పంచాదాఫీసు ఎస్సీ ఆఫీసయినందుకే గాడికి బోతలేడు వుల్లె గీని పాపాలు పిల్లాది మారకాంచెరికే. గీనికే గింత గీరుంటే సర్పంచికెంతుండాలె గీని కులం యెవనికి పెద్ద అని తిట్టుకున్నడు. ఆకరికి 'పుల్లెగా పటేండ్ల సట్టంతోని కత్తేందే' అందామనుకున్నడు కాని అనలేక పోయిండు గాడు పిలిస్తే పోవుడే బుద్ధి తక్కువంటె తిని తాగచ్చుడు అంతకన్న బేకారితనం అని తను తను తిట్టుకొని సప్పుల్లేకుండ మల్లా పండుకున్నడు

నీలమ్మకు పెనిమిటి రాజిరెడ్డింటికి బొయినట్లు తెల్సింది. ఎందుకు బొయిండో గూడ అర్థమైంది పెనిమిటితోని లొల్లికే తయారైంది. కాని పెనిమిటి కిక్కురుమనకుంట లేసి పనికి బొయిండు. రాత్రి తిని తాగిన సంగతి తెల్లగియ్యలే... నీలమ్మ గూడ ఏమ్మాట్లాడలే... పొక్కిలి జేయలే.

పొద్దుగాల ఇంట్ల పనుల్జూసుకొని పొల్లగాండ్లను బడికిదోలింది. అటెండర్ను బిలిపిచ్చి మల్లా తోలింది రాజిరెడ్డింటికి రాడని తెల్సినా 'సేరంటే సవ్వసునని' దురుగయ్య యింటికచ్చి నిలబడ్డడు. రాజిరెడ్డికి సర్రున గాలింది రాత్ర నిద్రనే బోలే.. గీ ఎస్సీవోడు నా దగ్గర తని తాగి మాటిచ్చి రోక జేస్తడా.. అనుకొని అరేయ్ దురుగా 'గా సెత్తూన్దే మాదిగోనికి గింత గుద్ద బలుపా, వానవ్వా ఎవనికి బుట్టిండని తాగిండు బేమానిలెఆడు ఈ రోజుల్ల మిమ్మల్ని నమ్మేటట్లు లేదురా వారీ' ఏమో పటేలా సర్పంచి దోల్తే అన్ని అన్నడు పనైపోయిందని బైటికొస్తూ.. 'ఎవ్వతిరా సర్పంచీ సర్పంచాట సర్పంచి' అని వుర్కులాడుతూ కూసోని టివి జూసే కొడుకుతోని గా సిన్నకులంలని సెయ్యి బట్టి నాకు సిన్నతనం జేత్తావుర, రెక్కబడితే కొంగుపక్కేసుకొనే జాతి అడోళ్లు గాదుర గిప్పుడు జూడు గా ఎస్సీది పంచాజ్జెస్తె యింత కొడికి దెబ్బనన్నడు యింత బతుకుబతికి దానికింద ఈ [illegible] తలెంటికలన్ని జేసినం దాదులేదు పిరాయు [illegible] బత్కినమ్ నువ్వేందిరా పిల్లింబట్టిచ్చి [illegible] ఆఫీసు దానయ్యదనుకుంటుందో దానవ్వద [illegible] అని కసిగ తిట్టిండు. కులపోళ్ల [illegible] 'గా గొల్లపాపడేంజేస్తడో... ఆ ఎస్సీ [illegible] తెగరాక బిగద్దాం [illegible] యింకా పురెక్కిచ్చింద్రు.

అటెండరు దురుగన్న రాజిరెడ్డి [illegible] అనుకొని నీలమ్మకు చేరేసిండు

నీలమ్మకు ఒరి గాడ్ది కొడుకు [illegible] పోకడలెందుకురా తప్పులనగి గూడ గింతగోసబుచ్చుకుంటంద్రు గదుల [illegible] ఏమెయిగ ఎద్దె బంగుల పోరికి కడుపుజేసి గూడ గడ్డ మీదుంటంద్రు వారీ... ఏం ఏత్తద గీ మాదిగాడిదనుకుంటన్నవ్ పుల్లె 'బిసి వోల్లు గూడ కొందరు పటేలు పంచాదాఫీసుకు పోవుడేంది' అని ముందట మురిపిచ్చి ఎటెక్కిరిచ్చింద్రు. ఎస్సీలల్ల గూడ పడనోల్లు గొల్లండ్లల్ల పూడ్సి పెండదీసి [illegible] గియ్యాల జెరగి పెద్దిర్కమచ్చిందని పటేలుతోని వాల్లవ్వతవా! [illegible] మాటలు నీలమ్మనుకుంగదీసినా పెదుకుడే దొరుకును తట్టుడే తీయుబడును చిన్నప్పుడిన్న బైబిలు సామెత యాదొచ్చి ఏదుక్కొయ్యోలె నిలబడ్డదే గాని సద్దుమాలలే. ఇదివరకు పొదుపు సంగంల వున్నప్పుడు అంబేడ్కరు సంగంల గూడ వుపారుగ పన్జేసింది. అంబేడ్కర్ సంగపోళ్లకే గీ బాదర్తమైతదనని వాల్లను పిల్పిచ్చింది. 'అంబేడ్కర్ సంగం ప్రసిడెంటు ప్రసాద్‌తో '[illegible] గిట్ల [illegible] జరగతని' విషయమంతా జెప్పింది. 'ఆ సంగతి మాగ్గూడ దెల్సింది సర్పంచ్ నేనిన్ని రోజుల్లేను ఇయ్యాల్నే వచ్చి కాళ్ళు కడుక్కోకతోపెల్ల సువ్వాపీసుకు రమ్మంటుననవని తెలువంగనే వచ్చిన'

'ఎంత కుల అంకారం నేను సర్పంచిగుండుడే గీ కొడుకులకు కార్జంగాలుతంది యిగ పంచాదికి గుంజితే కింద మీదైతంద్రు. యిగ్గితే యిగ గాల్లోల్లందరు సాలువడ్డరు అందుకేంజేద్దామి.. '' నీలమ్మడిగింది.

'రాజిరెడ్డిని పంచాదాపీసుకు కాల్‌రెక్కలు గట్టి గుంజుకర్దాం' ప్రసాద్ కోపంగన్నడు.

పొద్దు వాడు కిర్సూపు కేసుబెడ్తడు' నీలమ్మ సముదుజేస్తూ.. యింకా చాన చాన మాట్లాడినంక.

అట్లయితేంజేద్దామంటే 'గొల్లపాపన్నను ఆయన బిడ్డెను ముందట బెట్టి బీసీవోల్లను గలుపుకొని ఓ ఇరువై మందిమి సినాదాలతోని యింటిక బొయి ఆ రాజిరెడ్డిని ఆని కొడుకును పంచాదికిగ్గుదాం' అన్నడు ప్రసాద్ టేబులు సరుస్తూ.. ఆలోచనగా. 'గుంపుగ లొల్లితోని బోతె రెచ్చిపోయి ఎవ్వడేంజేస్తడో తెల్వదాయె.. సందిల పని ఎవ్వన్నడిగేదున్నది ఈ లొల్లి బొయి ఆ లొల్లి ముందటపడ్డది. ఆ కొడుకులను పంచాదికి ఈడ్వాలె ఆ పొల్లకు న్యాయం జరుగాలె గియి రొండు పనులు నా మెడమీదున్నయి తమ్మీ.. మీరేం సాయంజేత్తరో సెయ్యుండ్రి'ని సెప్పింది. యింకా రాజిరెడ్డి తన పెనిమిటితోని గొల్లపాపన్నతోని చేసిన డ్రామాలన్ని చెప్పింది.

(రాత్రి కులసంగపోల్లతోని కూసోని అదరు నీలమ్మింట్ల రేపేంజేయాలో మాట్లాడుకున్నరు పగడ్బందిగ...)

పొద్దెక్కంగనే అందరు పంచాదాఫీసుకానునంచి బొబ్బల్తోని లొల్లితోని గొల్ల పాపన్న బిడ్డెను ముందట నడిపిస్తూ రాజిరెడ్డింటికిక బొయింద్రు పాటాకులు గాటి వాకిట్ల కూసుండ్రు 'తిరుపతమ్మ మీద జరిగిన అత్యాచారాన్ని ఖండించాలె' తిరుపతమ్మకు న్యాయం జరగాలె'

'రాజిరెడ్డి పంచాదికి రావాలె'

'రాజిరెడ్డి కులఅహంకారం నశించాలి'

'కుల పెద్దల [illegible] నశించాలి' కొందరు లేసి స్టూలు కుర్సి ఎత్తెయ్య బొయింద్రు...

ఎయ్ పిలగ ' అని గద్దరిచ్చి కూసోబెట్టిండు ప్రసాదు. ఆవేశంలో ఎవరేంచేస్తపోతుందో సూసుకుంటుండు.

రెచ్చిపోతె ' [illegible] బొయి బాదరయితయ'ని శాన జాగ్రత్తగ డీల్ చేస్తుండు.. పెద్ద కులపోల్లను పంచాదికి గుంజుడు ఒక్క సర్పంచి విజయం కాదు. మొత్తం కులాలకి. వూరికే విజయం' అని ఆ ప్లానుతో లొల్లి నడిపిస్తుండు. వూరికె గీ సిట్ల [illegible] గంటి దండిమెండ సర్పంచులుంటే గిసొంట విజయాలెన్నయినా [illegible] ఎంతటోల్లనయినా పూర్తిగ్గాకున్నా [illegible] ఎందమన్నా వంచు [illegible] గుంటాండు ప్రసాదు.

రాజిరెడ్డి బాల్ [illegible] చూసి పాయింది తిరుపతమ్మను ముందట బెట్టుకోని కూసోని [illegible]. యింతల వూరి పిరేకర్లొచ్చింద్రు. రాజిరెడ్డి గింత కత్తెత్తెగనుకోలే. [illegible] దొరికింది కుతి దీర్సుకున్నడనుకున్నడు గాని గిది గింత [illegible] అనుకోలే... గిదంత గా ఎస్సీ సర్పంచి సుంట జేస్తంది. కుల సంగాల బిర్రు జూసుకోని అని తిట్టుకున్నడు రాజిరెడ్డి. వేరే తొవ్వలు జూసుకోకుంట గింత జెల్దిన గిట్ల జరుగుతుదనుకోలే ఎటు మెసలకుంట జేసింద్రు. పత్రికోల్లు గూడ చ్చింద్రంటె గజ్జలనికినయి కుడిదిల బడ్డ ఎలుకైండు. 'కొడుకు సొక్కంపూసని మురిస్తిని గాదె సూడుపో ఎంతిజ్జతి పోతందో కొడుక్కు జెప్పుకోవానె' అని పెండ్లమ్మీద కోపమంత దీసిండు.

'నువు సక్కని పూసవా... ఆవు సేన్ల మేస్తె దూడ గట్టున మేత్తదా' నీకంటె సాగింది గీనీ యిప్పటోల్లాకుంటరా అని రెచ్చిపోయి సమాలించుకున్నది.

తండ్రి ఎంత తిట్టినా మన్నుదిన్న పాముోలె సప్పుల్లేకుండున్నడు కొడుకు శ్రీనివాస్ రెడ్డి. రాజిరెడ్డి యిటు గొట్టుకొని అటుగొట్టుకొని ఆకరికి ఇకొడుకుందీసుకొని మొసమర్రక బైటికి రాంగనె పత్రికోల్లు ఎదురొచ్చింద్రు.

'గిడేమ్మాట్లాడ [illegible] పంచాదాపీసుల్నే మాట్లాడ్త' మీరైతే పొండ్రి అన్నడు గుంపుంజూసుకుంట.

'మాతోనే రావాలె యిప్పుడే రావాలె' గుంపులో వో గొంతు అర్సినట్లన్నది.

రాజిరెడ్డికి నక్కిల్లు దగ్గరబడ్డయి నరాలు సల్లగైనయి ఎటుజూసినా 'ఏ తొవ్వదొర్కలే మెడకుబడ్డ పాము కర్వక మానదని' కొడుకును దీసుకోని బైల్దేరిండు. రాజిరెడ్డి, ఆయన కొడుకు కొమ్ములు కోరలు పూడదీసిన ముసలెడ్లోలె పంచాదాపీసుకు నడిసింద్రు గుంపుతోని. కరీటాలు కింటబడేసిన సంతోషంతో కుర్సినిండా కూసున్నది పంచాదిజెప్పనీకి సర్పంచి నీలమ్మ.

❖

కవిత్వం

రోజా చూసిన గోడలే

అరవిల్లి కృష్ణ

ఆమె చాలా కాలంగా తెలుసు
తెలియడానికి తెలియకపోవడానికి మధ్య
ఓ జైలు జ్ఞాపకం

ఆమెను
చాలాసార్లు చూచిఉంటాను
నవ్వుతూ ఉన్న ఆమెను చూడటం బాగా గుర్తు

ఎన్నిసార్లు చూచినా,
ఆమె అలాగే ఉంది
ఆమె మాట్లాడే ఆకుపచ్చని చెట్టు

మౌనం ఆమె దేహంలో ఉంటుంది
మౌనం ఆమె కన్నుల్లో ఉంటుంది
మౌనం ఆమె గొంతులో ఉండదు

దయలేని ప్రపంచం ఆమె గురించి మాట్లాడదు
ప్రపంచం మూగసైగల్లోకి వెళ్ళిపోయింది

ఇల్లంటే ఓ విశాల హృదయం
మనిషి ప్రయాణమంతా
        ఇంటినుండే మొదలవుతుంది
ఆమె ప్రయాణానికి సిద్ధంగా ఉంది
ఇంకా ప్రయాణం ప్రారంభం కాలేదు

ఇంటికి తాళాలున్నాయి
ఆమె రక్తంపై సంకెళ్ళున్నాయి

చాలా రాత్రులు
చీకటితో పాటు మేల్కొని ఉంటుంది
రోజా చూచిన గోడలే కదా!
గోడలపై నినాదాలుంటాయి
ఆకాశం కన్పించదు
బందీ అయిన, ఆమె
        ప్రపంచానికి కన్పించదు

ప్రపంచానికి ఆమె అక్కర్లేదు
నిర్బంధ సన్నివేశాలను
ప్రపంచం హృదయనేత్రంపై ముద్రించుకోదు
ఇంటి పెరట్లో ఏపుగా ఎదిగిన బంతిపూల చెట్లు
ఆమెతో మాట్లాడుతుంది

ఆమెకు
జైలు పావురంపై పద్యం రాయాలనుంది
ఆమె
సగ్యాలు కాగితంపై [illegible] సుర్యులుగా జార్తాయి
పద్యాలు కారవు

[illegible] ఉంటాయి
వర్షం కురియడం
ఎండ రావడం
ఆకాశంలోని వర్ష మేఘాల గురించి తెలియదు
ఆమె నిండా ఎండపొడ
ఆమెనిండా నల్లఆకాశం

నచ్చుగన్న ప్రపంచమా!
ఆమెను గన్న ప్రపంచమా!
ఆమెకోసం
కొన్ని మాటల్లయినా,
తడిభూమిలో నాటవు

ఆమె చాలాకాలంగా తెలుసు
ఆమె ఉన్న జైలులాంటి ఇల్లు తెలుసు
తెలియడానికి
        తెలియకపోవడానికి మధ్య
            ఆమె మాత్రమే తెలుసు

(ప్రపంచం మరిచిన ఆంగ్ సాన్ సూకీ కోసం)

ఓడలేదేతల్లీ ! నా వాకపల్లి!

– వద్దెబోయిన శ్రీనివాస్

అక్కడ
నాగరిక అభివృద్ధికాయని
చెట్లుంటాయ్
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible] వర్ధిల్లాలి!

[illegible] చిగురించి
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

గుండె గొంతు పూడుకపోయే
వేడుకల వెన్నెలుంటుంది
వేగిపోయే వేదనుంటుంది
సంక్షేమరాజ్యం వర్ధిల్లాలి!

రాల్తున్న వసంతాల మధ్య
కొండజీవితం
జ్వరంతోనే
బతుకుతుంటుంది
జైబోలో భారత్‌మాతాకీ!
కాలం గొంతు కలపని
ఆదివాసీకోయిల
దుఃఖపు గూళ్ళనే వెతుక్కుంటుంది

***

ఏ రాత్రో
ఏ పగలో
ఒక నక్షత్రాన్ని
తలనెత్తుకొన్న
కొండగోగుల రేలపాట
చెమటతో తడిసిన
బతుకును
చేను మీదిగాలిగా ఆవరిస్తుంది
అణగారిన ఆలోచనను
ఒకగాలి పటంలా ఎగరేస్తుంది
చీకటిని
పటాపంచలు చేస్తూ తిరిగే
విద్యుత్తును చేస్తుంది

***

అడవిలో
మారుమ్రోగుతున్న థింసా
రాజ్యం మెడచుట్టూ
ప్రకంపించిన కలతో
చెకుముకిరాళ్ళ
వేటగా
ఆధీకృత,హింసనవ్వుల తుపాకుల్తో
అడివిచెట్లను
గుట్టలను
గుడిసెలను
దువ్వుతూ దువ్వుతూ
దూపగా
ఎండమావుల విజయధ్వానంతో
అంధ బధిర శౌర్యంతో
బూడిదరంగు తోడేళ్ళ ముసుగు
మగదురహంకార రాజ్యం
మన్యాన్ని పగబడుతుంది
మహిళా రిజర్వేషన్ వర్థిల్లాలి!

ఖనిజ తూటాలు కాదు
రబ్బరు తూటాలు కాదు
స్త్రీలంటే దేవతలని కొలిచే దేశం
విలువల వలువలు విప్పుకొని
వీర్యపు తూటాల్తో
మాయామర్మం మొలువని ఆడతనాన్ని
మన్యంలో ఎన్‌కౌంటర్ చేస్తుంది
కాళ్ళకింద
ఖనిజాల కడుపుతో ఉన్న
కొండమల్లెల వనానిన&
కల్లోల కల్లం చేస్తుంది
స్వయం పతిభక్తి న్యాయవ్యవస్థా జిందాబాద్!

బహుళ జాతి అభివృద్ధి యజ్ఞంలో నలిగిన
పోడుల్లోంచి ప్రవహించిన
వాకపల్లి తల్లి శోకం తగిలి
గాంధీ నెప్రూలూదిన
స్వేచ్ఛా స్వాతంత్ర్యాల బూర
ఆదివాసీ గాజుల్లా పగిలి
రాజ్యం
తన బయొనెట్‌కొసన
తనే
శవంలా వేలాడుతోంది
పాపం! చట్టం
తనపని తను చేసుకుపోవడం వర్థిల్లాలి!

గాయం గాయపడిన క్షణం...

- అక్షయ

నీకు నాకు మధ్య...
రహస్యపు చీలికలు వెర్పడ్డ ప్రతిసారీ
సూదితో గుచ్చి దారంతో వంతెన కడతాను.
గాయాలతో చీలికలైన రెండు పొరలను
కప్పిపెట్టి మనస్సుకు శస్త్రచికిత్స చేస్తుంటాను.
నాన్న నోటిలో 'చిన్ని' అనే ముద్దుపేరు
నీ నోటిలో 'ఒసేవ్'గా రూపాంతరం చెందినప్పుడల్లా;
నీ గౌరవ మర్యాదలకు ఏ చిన్ని లోటు జరిగినా
నీవు పలికే పదజాలాలు పిల్లలు వినినప్పుడల్లా,
వాళ్ళు అమ్మకు నాన్నకు
కొత్త నిర్వచనాలు
ఊహించుకొంటారేమో నని భయం వేస్తుంది.
పెండ్లిరోజు వేదమంత్రాలతో పాటు
చలం 'బిడ్డలశిక్షణ' చదివించి
పెండ్లి చేసే చట్టం వస్తే
ఎవరూ ఎవరికీ శిక్షై పోరూ!
పరస్పర అవగాహన
సుహృద్భావం, మనిషిని మనిషిగా
గౌరవించడం అనే

కనీస ధర్మాలను
బడిలోనే... 'జనగణమణ' తోపాటూ
ప్రతిరోజూ ఉచ్చరిస్తే
మనుష్యుల మధ్య అగాధాలే ఏర్పడవేమో!
'నే-ను' నుండి 'మనం' లోకి
వెళ్లే దారి అందరూ తెల్సుకొంటే
గాయాలు మళ్లీ మళ్లీ గాయపడవేమో?

ప్రజాయుద్ధ వీరుల స్మరిస్తూ

– బాబు

మనం పాడుదం - వీరుల పాటను
మనం ఆడుదాం - అమరులాటను ॥ మనం ॥
పల్లే ఇల్లు ఎల్లలు దాటినారు
త్యాగమల్లెల పోరును అల్లినారు
కడుపేదల కడగండ్లను చూసినారు
పోయే పోరు మార్గం చూపినారు ॥ మనం ॥
పువ్వుల్లో పుప్పొడి రేణువులాగ
అణువణువు ప్రజలల్లో కల్సినారు
నడిసేటి పోరాట దారులల్లో
ఏరిన తరగని ఎర్ర మల్లెలు మీరు ॥ మనం ॥
గళగళ పారే నదుల సవ్వడిలాగ
జనం గుండె తిరుగుబాటు దరువులు మీరు
కడలిలోన వాయుగుండ ఉప్పెనలాగ
ఉరుకున ఉద్యమాల అలజడి మీరు ॥ మనం ॥
సీతాకోక చిలకలాగ స్వేచ్ఛగ బతికే
ఆ రోజులు పేద ప్రజలు చూడాలనీ
పీడకుల గుండెల్లో పిడుగులు మీరు
పీడితుల గుండెల్లో వెన్నెల మీరు ॥ మనం ॥
సిరులతోని తులతూగే భారతదేశం
విఫణిలోన తాకట్టుకు విలవిలలంటే
పంటచేలపైన వాలిన దొంగపక్షులా
వర్గపోరు వడిసెలతో తరిమిన మీరు ॥ మనం ॥
ఆకురాలి అడవితల్లి తల్లడిల్లితే
వసంత ఋతువు నేనున్నని ఓదార్చేను
మీ ఆశయాలు చిగురు తొడిగి పూతపూయగ
ఆ పూతలోన విరగాసిన త్యాగఫలాలు॥ మనం ॥
కొండలకు ఎర్రగోగులెంత అందమో
మీ రూపాలు స్థూపంలో పల్లెకందము
వసంతంలో మదురగొంతు గానకోయిలా
జగతంతా తిరిగి త్యాగ పాట పాడవే ॥ మనం ॥

గమనిక : మరో ఈదినో - మరో ఈదినో
మరో పాచినో - మరో పాచినో
దొరో సోరో బర్రిమని రోహిపుకారు
కల్ కల్తి జీవోమని లేషిపూరు......
అనే 'కువ్వి' భాష ప్రజల బాణీలో పాడుకోవాలి.

షరామామూలే

– ఆర్.కె.

నిజం
బాధిస్తుంది
వెంటబడి హింసిస్తుంది
కత్తుల బోనై నిలేస్తుంది
ఊపిరాడనివ్వదు
ఉన్నచోట నిలవనివ్వదు
చెప్పక చెప్పే నిజం
చెవి పట్టుక నిలేస్తుంది
అంత ఒక పీడకల
నిద్దురలో దుస్వప్నాలు ముగిసాక
నాలుగు రోజులుగా పట్టిన ముసురు
నాలుగు క్షణాల్లో దులుపుకుని
మళ్ళీ మామూలే
బూజుపత్రికలకి వ్యాసాలు
కలర్ ఛానల్స్‌కి ఇంటర్వ్యూలు
రెండో కంటికి తెలియని సర్కారీ సేవలు
అవును! షరా మామూలే....
మాట రూరల్
నడక గ్లోబల్
చిలక పలుకుల కువకువలు
కరెన్సీ కట్టల రెపరెపలు
చితి చింతాకు
బతుకే తామరాకు

సముద్రంలా చందమామ

– విమల

ఒకే రాత్రి
ఆ రాత్రి నునుసిగ్గుల నవవధువు
బుగ్గలపై పూసిన గోరింటలా ఎర్రటి చందమామ

ఆ రాత్రి, పురానాపూల్ కమాను వద్ద
ఆకలితో బిచ్చగత్తె ఆత్రంగా తింటున్న
మాడిన రొట్టెముక్కలా నల్లటి చందమామ

ఆ రాత్రి లిబర్టీ చౌరస్తా, వీధిలైట్ల క్రింద
నిస్సహాయంగా, నిరాసక్తంగా నిలబడ్డ 'వేశ్య'
తొలిగిన పైటనుండి జారిన వడలిన రొమ్ములా చందమామ

ఆ రాత్రి సులాన్‌షాహీ ఇరుకువీధుల్లో
తలపై మలం నిండిన కుండతో నడిచివెళ్ళే
నా 'పాకీ' తల్లి చేతిలో మెరిసే సత్తురేకులా చందమామ

ఆ రాత్రి, తుదికంటా పోరాడి వొరిగిన
అమరుడి తెరచిన కన్నులలో
ఆరని వెన్నెల కనుపాపలా చందమామ

ఆ రాత్రి దగ్ధమైన పగళ్ళ చితాభస్మం నుండి
ఆకాశానికెగసిన సముద్రంలా చందమామ.

బహురూపుల చందమామ!
నువ్వెంత వదలని మోహమే నాకు!

వెయ్యి పథకాలు - వెంట్రుక ముక్కలు

- కొండేపూడి నిర్మల

ఈ దేశంలో తిండిగింజ మీద
నిరుపేద పేరెప్పుడైనా కనిపించిందా?
గుర్తింపుకైనా నోచుకోని ఆవాసాల సాక్షిగా
సగం జనం మట్టికొట్టుకు పోతుండే
నోటికందని ముద్ద చూపించి ఈ ప్రభుత్వాలు
పేద జీవితాల మీద చేసినన్ని ప్రయోగాలు
ఎలకలమీదా, చుంచుల మీదా, కుందేళ్ళ మీదా
ఎవరైనా చేశారా?
పరేషాను కార్డుల పథకం
పురుగుల బియ్యం పథకం
పనికి పస్తుల పథకం
పిడికెడు బిచ్చం పథకం
కల్తీ ఎరువుల పథకం
ఫాక్టరీ లాకౌట్ల పథకం
చీకటి లారీల పథకం
పావుల వడ్డీ పథకం
పాపుల వడ్డికి పథకం
పథకాలు భూమ్మీద
డెర్మినేటరు విత్తనాలై మోసం చేస్తున్నాయి
పథకాలు భూమ్మీద
ఖర్చుకాని నిధులై దౌడు తీస్తున్నాయి
అన్ని పథకాల్లోనూ నిశానీ మద్దిన
ఆడవాళ్ళ లబ్దిదారులట!
బోసినోటి తాతమ్మలంతా
తమ వెంట్రుకలతో వాటిని పోల్చి చూశారు
పథకాలు తలవెంట్రుకల కంటే నాసివి
అవి రాలిన చోట
చిగురు పుట్టడం వాళ్ళెప్పుడూ చూళ్లేదు
ఆరు దశాబ్దాల నల్లవాడి ఏలిక
కాంగిరేసు కుమ్ములాటగా
జనతా వాగ్దానాల మోతగా
దేశం కనికట్టు వేషంగా
రంగుల రాట్నం తిరుగుతుండే
తిండి గింజల మీద పేదల పేర్లు
ఎప్పుడూ చెరిగిపోతూనే వుంటాయి
పార్టీలు మాత్రం పథకాలతో కన్నుకొట్టి
ప్రలోభంలో పడేద్దామని చూస్తాయి
అన్ని పార్టీ గొంతుల్లోనూ ఓటు చేసిన
ఆడవాళ్ళే లబ్దిదారులట!
నడివయసు ఇల్లాళ్ళంతా
తమ తలవెంట్రుకలతో వాటి సంఖ్య లెక్కతీశారు
పార్టీలు తల వెంట్రుకల కంటే ఎక్కువ
అవి బాగా ఊదిన చోట
బల్లి సైతం గుడ్డు పెట్టడం వాళ్ళు చూళ్లేదు
పురుగుల మందుకి పేనుబంక చావక
ఎన్నికల మందుకి అవినీతి చావక
పొట్టకాలుతున్న పాదుపులన్నీ
మిత్తి కట్టలేక బ్యాంకులకు దూరంగా పారిపోతుంటే
ఇప్పుడీ ఆకలి నిల్వల పథకంతో
తప్పని సరి తాఖా అప్పుని ఇంటింటి కొప్పునా నిప్పు ముట్టించి
కరెన్సీ చుట్టలు తాగుతున్నదెవరో
లబ్దిదారులకు తెలుసుకాబట్టి
యువతులంతా జడలు విదిలించి
తమ తల వెంట్రుకలతో వాటిని తూకం వేశారు
ప్రభుత్వాలు తల వెంట్రుకల రంగులీనుతున్నాయి
అవి ఎగిరిన చోట
నీటి చుక్క మింగుడు పడ్డం వాళ్ళెప్పుడూ చూళ్ళేదు
గ్రామీణ పేదలు ఛీ కొట్టినప్పుడల్లా పట్టణాలకి
పట్టణ పేదలు విసిరకొట్టినప్పుడల్లా గ్రామాలకి
మొహం చూపించుకుంటున్న ప్యారడీ పథకాలు
గారడీ పథకాలు
అడ్డు తొలగించడం కోసం
అమాయకమైన బిడ్డ గొంతులో వడ్లగింజ వదిలినట్టు
ఆకలి మాడెత్తినప్పుడల్లా
అప్పుల అంబారీ మోపుతూ అష్టావక్ర పథకం నెత్తికి దిగుతుంది.

నీ జ్ఞాపకాలను ఏరుకొంటూ

- కె. బాబ్జీ

గుండెల్లో విషాదాన్ని
కళ్ళల్లో కొంచెం కొంచెం
ఒంపుకొని
కాలాన్ని కరిగించి
భళ్ళున పగిలిన జీవితపు స్వప్నం పెంకుల్లో
నీ రూపాన్ని, జ్ఞాపకాలను, చిరునవ్వులను, అనుభవాలను
ఏరుకుంటూ
కప్పేసిన నిర్భందాల పరదాలను చీల్చుతూ
అమరత్వాన్ని గొంతెత్తి పాడుతున్నాను
(మిత్రులు ఆర్.ఎస్ కు)

ఉగ్తీ జమీఁకే మాంగ్‌మేఁ

- ఇక్బాల్

కౌన్ భీ కహో
క్యాభీ కహో
"ఖాత్"తో
ఖు(దత్ కా ఖేల్ నహీఁ

కహెనా హై హం...
కహెతే హీ రహెనా హై
ఏతో హుకూమత్‌కే జాల్ హై-

ఏ భూకే ప్యాసే సారే మౌత్
కొయి మాలామత్‌కి వారిద్ నహీఁ
ఏతో అవాంపర్
హుకూమత్ సే జారీ హువా జుల్మ్‌హై!

నిజామత్ నహీఁ
హుకూమత్ నహీఁ
ఖుసూమఁత్ హై ఏ ఖుసూమత్
సది యోఁసే చాతాహై ఏ ఖుసూమత్-

యహాఁ
హరీ భరీ జిందగీమేఁ
హాహా కార్ ఉతార్తే
మాంగ్నే వాలే
మజ్దూర్ కిసానోఁకో
ఫాఁసీమేఁ ఫసాత్
ఉగ్తీ జమీఁకే మాంగ్‌మేఁ
ఆగ్‌కీ రాఖ్ భరాతే

బహెతే నదియోఁకో
ఖూన్ సే భరాతే
జిందగీకే హర్ రిష్తేమేఁ
జహర్ మిలాతే-

జుల్మ్‌కో జుల్మ్ కహెనా
మనా హై యహాఁ
కమాయీసే పేట్ భర్నా
గునాహై యహాఁ....!

భూక్ మెరీ మాఁ
భూక్ మెరీ జాన్
భూక్ హీ మెరా వతన్
భూక్ మెరీ గీత్
ఖయాల్ జబ్‌సేహై మురేఖ
భూక్ హీ మెరీ జిందగీ
భూక్ హీ మెరా అస్లీపతా

తిరంగేసే లేకర్
స(ఫ్రాన్ తక్
జమ్హూరియత్‌కే నామ్ పర్‌హీ
ఝుండే హజార్ ల(హ్రాత్.....!
న(జ్రోఁకే సామ్నేహీ
ఖుసూమత్ కే రంగ్
వర్జేసే బదల్తే...!!
జమీఁకే ధడ్‌కనోఁకో మిటకే
చునావ్ కా త్యోహార్
గాతే మనాతే...!!

ఆ(ఖ్రీ సాఁస్ తక్
అర్జూ మేఁ హూఁ
జుల్మ్ కో మిటానేకీ
ఇల్మ్ సీఖ్తాహూఁ
సాథీ ఆవో హాత్ మిలాయేఁ
పహారా హుషార్ నారా లగాయేఁ

కూఁహేఁ సూఖ్ జాతే
నదియోఁ రూక్ జాతే
జై సేకే వైసే హం
రహె గయేఁతో చుప్

భూక్ ప్యాస్ కే మౌతేఁ
ఘర్ ఘర్ మే హోతే జాతే
జాగ్నా హైహం జంగ్ కర్నాహై
ఖదమ్ ఖదమ్ పర్ లడ్నాహై

అతడు

- సమీర్

అతడు వెళ్తూ వెళ్తూ
దారిపోడవునా ఆశయాల వారసత్వాన్ని
పూలుగా పూయించి పులకిస్తుంటాడు!
అతడు అమరుల చరిత్రను
అందంగా అలలుగా వివరిస్తాడు
అతడు ప్రకృతి అందాలపై చంద మామలు కాయిస్తాడు
అతడు యుద్ధాన్ని ప్రకటిస్తూనే సాహితీ ప్రపంచంపై
ముద్ద మందారాల్ని పూయిస్తాడు
కవిగా (కౌముదిగా)
కార్మికలోకాన్ని కత్తులుగా మలిచి
ఈ దోపిడీ వ్యవస్థ శిరస్సుపై
సందిస్తూ వెళ్తుంటాడు...
తరాలపల్లి నుండి మొదలై
తరతరాల దాస్యాన్ని పెంచుకుంటూ
గుమ్మాలకు తగిలించిన
అమరుల కలల్ని
భూమండల మంతా విస్తరింపజేస్తూ

దిక్కులు పిక్కటిల్లేలాగా
ఓనినాదాన్ని
గొంతెత్తి వినిపిస్తాడు
అతడు తెలంగాణ పల్లెలపై
నూతన సమాజాన్ని స్వాగతిస్తూ
తన వెచ్చని రక్తంతో
ఈ వ్యవస్థకు పట్టిన మలినాల్ని కడిగి పారేస్తూ
అతడు మల్యో కుహరానికి నెట్టబడ్డాడు
అతడు వెళ్తూ వెళ్తూ అనంత కోటి మానవాళికి
ఆదర్శమై ఆతనో కౌముదిగా కమ్యూనిస్టు నాయకుడిగా
చరిత్ర పుటలపై లిఖించబడ్డాడు
ఈ దోపిడీ పాలక వర్గం గుండెలపై
మా గెరిల్లాల భుజస్కంధాలపై నుండి
మర ఫిరంగులై మోగుతుంటాడు!

నాపల్లె

– సమీర్

నాపల్లెపై అప్పుడే ఉదయిస్తూంటున్న సూర్యుడు
పంట పొలాల్ని వెచ్చగా తాకుతూ
పల్లెను మేల్కొలిపే రోజు
        కరువైపోతూంది

నాపల్లెలో ఏ నడి రాతిరో కుక్కలు భౌమన్నా
నాపల్లె నెత్తురోడుతోందోనన్న భయం
నానాటికి నాపల్లెను నిద్రకు దూరం చేస్తూంది
నాపల్లెలో పొద్దున్నే ఏదో హోటల్ దగ్గర
        ఏదో ఎన్‌కౌంటర్ వార్త
ఏ తల్లికో కడుపుకోత మిగిల్చి
ఆరోజు వెళ్లిపోతుంది...

పండుగైనా సరే, నా పల్లెలో ఏదో మూల
ఏ అవ్వకో బిడ్డ యాదికొచ్చిన ఏడ్పు
శాపనార్థాలతో ఈ సమాజాన్ని ఈసడించుకుంటూ వినిపిస్తూంది

నాపల్లెలో నడివయసు పిల్లలుంటే చాలు
ఆతల్లికి తెల్లారేదాకా
యమధూతలు కనబడే కలలే...
భయంభయంగా బిడ్డకోసం వెతుకుతుంటుంది

నాపల్లె కడుపుతీపి చంపుకోలేక
నాపల్లెలో బతుకలేక
నాపల్లెకు దూరంగా
నాఇల్లుకు దూరంగా
నాపల్లెలో యువతంతా
పట్నం ప్రయాణాన్ని
అసహనంగా జీర్ణించుకుంటూ
పోతూ పోతూ వెనక్కి మళ్లి చూస్తున్న బిడ్డ
వెక్కి వెక్కి ఏడ్చే తల్లి
        నాపల్లెలో ఇంకెన్ని రోజులో...

శబ్ద బ్రహ్మలారా!

మరాఠీ మూలం : వామన నింబాళ్కర్
అనువాదం : ఘట్టమ రాజు

శబ్ద బ్రహ్మలారా!
బంగారం ముద్దలు మింగే వాళ్ల గురించి
చల్లగాల్లో తిరిగేవాళ్ల గురించి
చీని చీనాంబరాలు ధరించే రాణుల గురించి
ఆకాశంలో విహరించే వాళ్ళ గురించి
మీరు మహాకావ్యాలు అల్లారు
వెన్నెల వాగుల్లో మీరు
కవితాకన్యను జలకాలాడించారు
కాని
ఈ మాలవాద జనుల జీవితం
మీ కవిత కెప్పుడూ వస్తువు కాలేదు
కళ్ళల్లోంచి కారే వాళ్ళ రక్తాన్ని
నడిరోడ్డులో వేలం వేయబడ్డ వాళ్ళ అక్కచెల్లెళ్ళ మానాన్ని
మీ కవిత ఏనాడైనా చిత్రించిందా?
నకనకలాడే వాళ్ళ కడుపుల్ని
ఏనాడైనా మీ పదాలు వొడి చేర్చుకొన్నాయా?
పున్నమి చంద్రునిలో రొట్టెను చూసి
వెన్నెల వెలుగులో చితికిపోయిన వాళ్ళ జీవితాలు
ఏ రోజైనా మీ కవితలో ప్రతిఫలించాయా?
వాళ్ళ కన్నీటి గాథను
మీరెందుకు చిత్రించలేదు?

ఆ చేతులేనా ఇవి?

హిందీ మూలం : కృష్ణవర్మ
అనువాదం : ఘట్టమరాజు

ఆరోజుల్లో
చిన్నారుల పెదవులపై చిరునవ్వులు మొలిపించేందుకు
అందాల బొమ్మలు చేసిన
ఆ చేతులేనా ఇవి
ఈనాడు మారణాయుధాలు నిర్మిస్తున్నాయి?
ఎండనకా వాననకా
పొలం దున్ని
బండ్ల కొద్దీ ధాన్యం తలకెత్తిన
ఆ చేతులేనా ఇవి
నేడు శత్రువుల్ని గాలిస్తూ
పంట పొలాల్ని ధ్వంసం చేస్తున్నాయి?
జ్ఞాన దీపాల్ని
వెలిగించేందుకు
చిన్నారుల చేతుల్లో పుస్తకాలు అలంకరించిన
ఆ చేతులేనా ఇవి
నేడు వాళ్ల మనఃఫలకాలపై
భయాందోళనల్నీ, రక్తపాతాన్నీ ముద్రిస్తున్నాయి?
వేలాది ప్రాణాల్ని బలిగొని

నేడు వాళ్ల బంధుబలగాల
కన్నీళ్లు తుడుస్తున్నాయి
ఆ చేతులేనా ఇవి?
యుద్ధభూమిలో
వేలాది నిర్దోషుల్ని గాయపరిచి
లక్షలాది ప్రజల్ని గూళ్లులేని పక్షులుగా చేసి
వాళ్ళకి నీడ కల్పించేందుకు ప్రయత్నిస్తున్నాయి
ఆ చేతులేనా ఇవి?

'ఏది? ఏదీ? ఎక్కడ? ఎక్కడ?'

- ఆలూరి భుజంగరావు

వీరులారా! అమర వీరులారా! మీరు
నేలకొరిగిన చోటు ఏది? ఎక్కడ? ఆ చోటు ఎక్కడ?
వాడి తుపాకి తూటా తాకి - దొంగ దెబ్బకు -
బలియై మీరు నేలకొరిగిన చోటు ఏది? ఏది?
ఔను ఇప్పుడుమాకు కావాలి - ఆ చోటు
ఏది? ఏది? ఎక్కడ? ఎక్కడ?
అన్నార్తుల, అణగారిని ప్రజాశ్రేణుల
పోరాట బావుటాలై మింటికెగసిన -
శ్రామిక జనం చేతిలోని చైతన్య
గ్రనేడులై పేలిన చోటు ఏది? ఏది? ఏది?
మీ రూపం ఏది? మీ మాట, పాట ఏది?
ఎక్కడ? ఎక్కడ?
ప్రజా రాశులు అడుగుతూన్నాయ్ - ఇవ్వాళ
వాడి దొంగ దెబ్బకు మీరు
నేలకొరిగిన చోటు ఏది? ఏది? ఎక్కడ? ఎక్కడ?
అక్కడే సంకల్పం చెప్పుకుని
సమరోత్సాహులై కదల సంకల్పించే
ప్రజా రాశులు ఇవ్వాళ అడుగుతూన్నాయ్,
దోపిడీ వ్యవస్థ గుండెల్లో గ్రనేడ్ పేల్చను
కదిలే ప్రజా బలగాలు అడుగుతూన్నాయ్
వాడి తూటా తాకి మీరు నేల
కొరిగిన చోటు ఏది? ఏది? ఏది?
వీరులారా! అమరవీరులారా - వాడి దొంగ
దెబ్బకు మీరు నేలకొరిగిన చోటు -
ఏది? ఏది? ఎక్కడ? ఎక్కడ

అపూర్వపర్వం

- కందుకూరి శ్రీరాములు

చూడటానికి చూపుండాలి గాని
ఏ దిక్కు చూసినా అందం ఆనందం
ఈ ఆకాశం
నవరసాల సువిశాల స్వతంత్ర సుక్షేత్రం
అందుకుందామంటే అందదు
అణగదొక్కుదామంటే కుంగదు
భూగోళం గుడిసె ముందట
ముగ్గులతో మురిపెంగా
తీర్చిదిద్దిన వాకిలి ఈ ఆకాశం

చిన్నపిల్లలై వ్యోమగాములు
మూడు చక్రాల బండ్ల రాకెట్లెక్కి
ఈ మూల నుండి ఆ మూలకు
ఆ మూల నుండి ఈ మూలకు
పోటీపడి ఆడుకోవచ్చు పాడుకోవచ్చు
ఎన్ని మార్గాల్లోనైనా విహరించవచ్చు
ఎన్ని ప్రయోగాలైనా చేసుకోవచ్చు
నక్షత్రాలనీన గాలించిరావటం
గ్రహాలన్నీ శోధించి రావటం
మహాప్రస్థాన యాత్రాస్థలం ఈ నీలాకాశం

ఎన్నో పరిణామాల యుద్ధ విమానాల
అతిపెద్ద రంగస్థల ప్రవేశం ఈ నింగి
వేదిక మీద అధిష్టించిన
వీరుల కదలికలు చంద్రవంకలు

భూమ్మీది నుండి చూస్తే
బోర్లించిన కోళ్ళగంప ఈ దివి
గంపకింద ఎరుపు జుట్టుల
కొక్కొరోకోలు ఉదయ సాయంత్రపు సంధ్యలు

తేజస్సు మేధస్సుతో
రెప్పార్పని కన్ను ఈ మిన్ను
సంగ్రామ రంగంలో రంగులవిల్లు సంధిస్తున్న
నైపుణ్య బాణాలు చినుకులు

పడమర నుండి బయల్దేరితే
తూర్పుదాకా
దక్షిణం నుండి దండయాత్ర చేస్తే
ఉత్తరం దాకా
దట్టమైన చీకట్ల పదఘట్టనల
కోట్ల చెట్ల విజృంభనల
భయంకరారణ్యం ఈ గగనం

ఎన్నో అలల సుడిగాలుల
తుపాన్ బీభత్సాల
మహోద్రేక మహాసముద్రం
చకచక మెరుపుల ఉరుముల
పెళపెళార్భాట పిడుగుల
రుద్రరూప భీతవహ జ్వాలాజ్వలితం

సూర్యునంత ఎత్తు
కనిపించని కట్టెకొసకు
రెపరెపలాడుతున్న జెండా
ఎన్నె కోణాల్తో
ఎన్నెన్నో ఇతివృత్తాలతో
తెల్లకాగితంమ్మీద గీసిన వృత్తం

పుట్టినాక బతకడానికి
గుడిసె కూడా లేనివాని

ఇంటి పై కప్పు
భయానికి భూమంతా కదిలిపోతుంటే
ఒక్కసారి పైకిచూడు
నేనున్నానని తండ్రిలా
వెన్నుతట్టుతున్న గుండెధైర్యం
గాలంత విశాలం ఈ ఆకాశం
త్యాగాల తంత్రుల మీద
పోరాటాల రాగాలు తీస్తుంది

విలయతాండవం చేయడానికి
కైలాస శిఖరసభలో కొలువుదీరిని
బుద్ధిజీవులు చుక్కలు
జీవగంజి పోయటానికి
ఆవిరితట్టలు మోసుక తిరుగుతున్న
కావడి బతుకులు మేఘాలు

ఆదిక్కు సూర్యగోళం
ధగధగ మంటుంది
ఈ దిక్కు చంద్రబింబం
నవనవ లాడుతుంది
అందం ఆకాశం
వెచ్చని తూర్పు వెలుతురులో
ఒళ్ళంతా హొయలు గొలుపుతుంది
ఆనందం ఆకాశం
తెల్లని మబ్బుల బెలూన్లతో
ళ్లంతా పండుగ చేసుకుంటుంది

నెమిలీకల పద్యం

– దాసరాజు రామారావు

నాకు
దోసెడు నెమిలీకలు కావాలె
పింఛం విప్పిన నెమిలి నాట్యాన్ని
నా పద్య చరణాల్లో కూరుకోవాలె

వరివెన్ను మీద కూచుని
ముక్కుతో గెలను కొడుతున్న
ఊరపిచ్చుక నోట్లోంచి జారిపడ్డ
రెండు బియ్యపు గింజలు కావాలె

ఇరువాలు దున్నిన ఆకాశం పొలంల
ఎర్రెర్రని కిరణాల రధాలు తోలే
సూర్యుల్ని మొలిపించడానికి
చల్లుకోవాలె

వాలుకు వాలిపోతున్న గాలి దుమారానికి
రెక్కలు తొడగాలె
అవిట్ని,

శ్రీ శ్రీ పద్యం నుంచి దొంగిలించుకోవాలె
దారులన్నీ అడుగుల పడగలతో
బుసకొడుతున్నయి

నెలవంకలోంచి
వెన్నెల గంధాన్ని తోడుకొని
దారుల నిండా పూయాలె

నిశీధి నీడల మాటున
కుట్రల తాళ్ళు పేనబడుతున్నయి

మసిబొగ్గుల నడిగి
కొన్ని నిప్పుకణికల్ని రాజెయ్యాలె
తాళ్ళు మాడిపోవాలె

వివస్త్ర అయిన రామచిలుకల సిగ్గులు
భూమి నెన్నెదుట రాసిపెట్టాలె

కబళించే రాత్రులంతటా
ప్రతి చెయ్యినీ ఉరితాడుగా
వేలాడగట్టాలె

కాంక్షలు కాలిన చితిలోంచి
బూడిదను గుప్పిళ్ళకొద్దీ ఎత్తుకుని
దిక్కుల ముఖాలపై ముగ్గులు
పెట్టుకోవాలె

కొన్ని ఆర్ద్ర క్షణాల మధ్య
ఆకాంక్షల గొబ్బెమ్మల్ని పుష్పించుకోవాలె

ఒరాన నిల్చుని
పిల్లంగోవిని వాయించాలె
నది మొత్తం నీ ఒళ్ళో వాలుతుంది
పాదం లేపిన పోరాట స్ఫూర్తికి
అలల అందెల్ని అలంకరిస్తుంది

నువ్వొకరూ,
నేనొకరం-
ఎప్పటిలా ఆమె కూడా,
మునుపటిలా కాని మరో అతడూనూ-

కలుసుకున్న చోట్లల్ల
గుడ్ల నీళ్ళు గిర్రుమన్న జాగలల్ల
ముద్దెడు మట్టిని తీసుకొని,
దాచుకోవాలె
అది, పచ్చి మొగలిపూల జ్ఞాపకాలుగా
పండాలె... ❖

పుస్తక సమీక్ష :

కె. నాగేశ్వరాచారి

చరిత్ర పంటికింది రాళ్ళు - అల్లం రాజయ్య నవలలు

శాస్త్రీయ దృక్పథం గల రచయితలు తమ చైతన్యం వల్ల నిబద్ధత వల్ల ఉద్దేశ్యపూర్వకంగానే ఆ ఆలోచనల నియమాలను వెతికిపట్టుకుంటారు. వాటిని సాహిత్యంలోకి వ్యక్తీకరించే ప్రయత్నం చేస్తారు. (నవలా సమయం - వేణుగోపాల్) ఆ చలన నియమాలు సామాజిక చలన నియమాలు. కదల బారుతున్న సామాజిక చలన నియమాల్ని అల్లం రాజయ్య నిబద్ధత వల్ల అర్థం చేసుకున్నారు కొలిమంటుకున్నది, ఊరు, అగ్నికణం నవలలకు అన్వయించగలిగాడు. ఇరవైఏళ్ళ క్రితం ప్రచురించిన ఈ నవలల్ని పర్స్పెక్టివ్స్ ప్రచురణ సంస్థ ఈ నవలల్ని తిరిగి ప్రచురించింది. సామాజిక చలన సూత్రాలకు సాహిత్యానికి సామాజిక శాస్త్రాలకు సంబంధం వుంది కాబట్టే ఈ ప్రచురణ సంస్థ సాహిత్యాన్ని సామాజిక శాస్త్ర రచనల్ని జమిలిగా ప్రచురిస్తూ వుంది.

ఈ నవలల్ని పునర్ముద్రించాల్సిన ఆవశ్యకతను సంస్థ గుర్తించింది. ఆనాటి సామాజిక స్థితిగతులు రచనా విధానం శిల్పం మారిపోయాయి. మళ్ళీ ఈ నవలల్ని పాఠకులకు ఎందుకందిస్తున్నట్లు అని ప్రశ్నించుకుంటే ఎన్నో సమాధానాలు లభిస్తాయి.

ఈ మూడు నవలలు ఆనాటి సమాజ విశ్లేషణకు నేడు పనికొస్తాయి. ఆనాటి సమాజంలోని వైరుధ్యాలు, ఉద్యమం ఆ వైరుధ్యాల్ని పరిష్కరించిన తీరు, సాధించిన విజయాలు, భవిష్యత్తుకు మార్గదర్శకాలవుతాయి. ఉద్యమానికి వ్యాఖ్యానాలు కాబట్టి ఎన్నో ప్రశ్నలకు జవాబులు అందులో దొరుకుతాయి.

తిత్తినిండా గాలి పొత్తంగా వున్నాది - విప్పారిపోనీకు రామన్నా .

రైతాంగ ఉద్యమంలో ప్రజాపంథా అమలు జరుగుతున్నప్పుడు జరిగే హింసపై గగ్గోలు పెట్టేవారికి, అవసరాల కోసం వ్యక్తులు ఉద్యమంలో చేరతారనే యాంత్రికవాదులకు చక్కని జవాబు కొలిమంటుకున్నది నవల. ఊరు నవల దీని కొనసాగింపే. ఊరు నవల సూక్ష్మ విశ్లేషణ అగ్ని కణం. ఈ మూడు నవలల్లో అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో సమీకృతమవుతున్న తీరును గమనిస్తే ప్రపంచ వ్యాప్తంగా జరిగే ఉద్యమాల్ని అర్థం చేసుకోవచ్చును.

రివిజనిజాన్ని బద్దలు కొట్టి ముందుకొచ్చిన నక్సల్‌బరీ శ్రీకాకుళంలోని వైఫల్యాల్ని సమీక్షించుకుని సిరిసిల్లా, జగిత్యాల రైతాంగ ఉద్యమంగా ముందుకొచ్చింది. నడుస్తున్న ఉద్యమమే [illegible] దేశంలో ఎమర్జెన్సీ కొనసాగుతున్న కాలంలో రాడికల్ విద్యార్థి సంఘం కార్యకర్తలు గ్రామీణ భూ సంబంధాలపై ఉత్తర తెలంగాణా గ్రామాల్లో సర్వే చేసి విశ్లేషించుకున్నారు. 1951లో జరిగిన సాయుధ రైతాంగ ఉద్యమకాలంనాటి పరిస్థితులే ఈనాడు కనిపించాయి.

కొలిమంటుకున్నది నవలలోని పాత్ర నరసింహం ఇతని పొలంలోని కరెంటు స్తంభాలు దొర ప్రతాపరెడ్డి దౌర్జన్యంగా తీసుకుపోయి తన పొలంలో నాటుకుంటాడు. పంచాయితీల్లో భూములు గుంజుకుంటాడు. కూలిగింజ తెచ్చుకోబోతే తన్నిపంపించాడు. ఇతనే కాకుండా గతంలో అనేకమంది అనేక విషయాల్లో దొర వాతబడినవారే. రైతు కూలీలు అసంతృప్తితో బాధలనుభవిస్తూ ఉడికిపోతున్న సందర్భంలో చంద్రయ్య తెచ్చిన అగ్నికణం గ్రామంలో రాజుకుంది. ఇతను నరసింహం భార్య అక్కకొడుకు. గ్రామం మొత్తం కలిసి దొర గడిపై దాడిచేసింది. దొర పోలీసుల్ని తెప్పించుకున్నాడు. అతను [illegible] కాల్పుల్లో ఇద్దరు రైతులు మరణిస్తారు. ప్రతాపరెడ్డి ఎల్లె విడిచి [illegible] బయలుదేరతాడు. కొలిమంటుకున్నది నవలలోని పోరాటక్రమిది.

రచయిత గ్రామంలోని రైతుల లీలే కాదు బొగ్గుగని ప్రాంతంలో కూడా ఉద్యమాలు ప్రారంభమైనట్లు చెప్పడం వల్ల పీడిత ప్రజల ఉద్యమాల కుండే లింకును నిరూపించినట్లైంది. దీనివల్ల హింసఅనేది మొదట పాలక వర్గాల నుంచే ప్రారంభమైందన్నది అల్లం రాజయ్య మరోసారి గుర్తు చేశారు. రైతులు గెరిల్లా ఆర్మీని తయారుచేసుకోవడానికి గల కారణాలను ఇందులో వెదుక్కోవచ్చును. ఉద్యమం నిర్మాణదశగా ముందుకు కదులుతున్నట్లు సూచనతో నవల ముగుస్తుంది. ఇందులో రచయిత వ్యవసాయ సమస్యను గుర్తించి విశ్లేషించారు. పరిష్కారం ఎలా అవుతుందో సూచించాడు.

దొరయేందిరో వాని పీకుడేందిరో?

వస్తు రీత్యా చూసినపుడు ఊరునవల 'కొలిమంటుకున్నది'కి కొనసాగింపే. అట్లని ఈ రెండూ ఒకే నవల కాదు. వాటి ప్రత్యేకతలు వాటికున్నాయి. కొలిమంటుకున్నది నవలలో ఊరొదిలి పోయిన దొర 'తేనెపూసిన' కత్తిలా గ్రామానికి తిరిగొస్తాడు. దొర తిరిగి రావడానికి ముందు తెలంగాణా సమాజంలో ఎంతో అల్లకల్లోలం జరిగింది. ఆదిలాబాద్ జిల్లాలో నూటయాభై గ్రామాల్లో ప్రభుత్వ భూమల్ని రైతులు ఆక్రమించుకున్నారు. జగిత్యాల, సిరిసిల్లాలను కల్లోలిత ప్రాంతాలుగా చెన్నారెడ్డి ప్రకటించాడు. గ్రామాలన్నీ పోలీసు క్యాంపులైపోయాయి. తీవ్రమైన జగిత్యాల గ్రామాల్లో భీభత్సం సృష్టించింది. ఇంతటి తీవ్రమైన [illegible] కూడా ఉద్యమం నిలదొక్కుకుంది.

ఇటువంటి స్థితిలో దొర తన తాబేదార్ల సహాయంతో రైతు కూలీ సంఘంతో రాజీబేరానికొచ్చినట్లు ఊరునవల ప్రారంభమవుతుంది. రైతుకూలీ సంఘం సభలు చర్చించుకొని షరతులతో రాయబారం నడచి రాజీ పంచాయితీకొచ్చింది. పోలీసు కేసులు ఎత్తివేయాలని, రైతు కూలీ సంఘం నాయకులపై పెట్టిన కేసులను బేషరతుగా కొట్టి వేయించాలని, బంజరు పరంపోగు భూములు రైతుకూలీ సంఘానికిచ్చివేయాలని, ప్రజల నుంచి వసూలు చేసిన దండుగలు రైతు కూలీ సంఘానికిచ్చి వేయాలని సంఘం నాయకులు పెట్టిన డిమాండ్లను దొర అంగీకరిస్తాడు.

రైతుకూలీ సంఘం కేవలం ఈ ఆర్థిక పోరాటాలకే పరిమితం కాలేదు. అలా అయితే ఈ నవలకు వీటి ప్రసక్తి ఉండదు. నవలలో అంతయ్య అనే పాత్ర "గీ [illegible] గీ ఒక్క [illegible] సర్కారుసుత గోవాలనుకున్నంగదా.....! అని అన్నాడంటే భూ పోరాటమంటే రాజ్యాధికార పోరాటమని కూడా రైతుకూలీ సంఘం అర్థం చేసుకునింది. ఉద్యమం తీసుకునే మలుపులు ప్రస్తావించారు రచయిత. ఇటువంటి పాత్ర చిత్రణ ఒక్క అల్లం రాజ్యకే సాధ్యం. రైతుకూలీ సంఘాన్ని నిర్వీర్యం చేయడానికి సంఘంలోని దొర తన ఏజెంట్లను- కోవర్టులను [illegible] దీనివల్ల ఉద్యమాలకు గొప్ప నష్టాలు వాటిల్లుతాయని కూడా రచయిత [illegible] రైతుకూలీ [illegible] వెంటనే [illegible] భీభత్సం దృశ్యమానం కాకుండా రచయిత రైతుకూలీ [illegible] సృష్టి నిలిపి నవలను ముందుకు సాగించాడు. [illegible] మందు పార్టీ జరుపుకునే సందర్భంలో వాళ్ళతోనే రచయిత చెప్పిస్తాడు. ప్రభుత్వదాడులకు దీటుగా ఉద్యమం సాయుధంగా [illegible] ఈ నవలలో

కనిపిస్తుంది.

సిద్ధాంత చట్రంలో నవలన కొనసాగుతున్నట్లు ఎక్కడా కనిపించదు. జీవిత చట్రంలోనే సిద్ధాంతం రూపొందుతుంది. ఈ రాష్ట్రంలో ఫెమినిస్టు ఉద్యమం ప్రారంభం కాకముందునుంచే స్త్రీల సమస్యలు ఉద్యమంలో భాగంగా నవలల్లో చిత్రితమైనాయి. రైతుకూలీ స్త్రీలు ఉత్పత్తిలో పాలు పంచుకునే విధానం, అణచివేత, ఈ నవలలో కనిపిస్తుంది. అన్నిటికంటే మించి రైతుకూలీ సంఘం పట్ల అభిమానంతో కాకుండా దాని క్రియాశీలత్వాన్ని గుర్తించిన రాధక్క పాత్ర వుంది. తన భర్త దొరతో రహస్యంగా సాగిస్తున్న వ్యవహారాన్ని రాధక్క సంఘ పెద్దలకు తెలియజేసింది. ఇక్కడ భార్యాభర్తల సంబంధం కంటే సంఘంతో వున్న అనుబంధమే వారి మధ్య కనిపిస్తుంది. భూమికోసం దొరతో కక్కుర్తిపడడం తప్పని రాధక్క గుర్తించింది. ఈమె సంఘంలో క్రియాశీల సభ్యురాలు కూడా కాదు. గ్రామంలో జరుగుతున్న పరిణామాల్ని పరిశీలించి ఒక నిర్ణయానికి రాగలిగింది. గ్రామంలోని ఒక స్త్రీ "మొగోళ్ళేమో మారాజులతీర్గ తిర్గవట్టిరి.... చాకిరంతమన నెత్తినబడె.... గపనేదో ఆళ్ళేజేత్తే బాగుంటది...." అంటుంది. స్త్రీలు పురుషాధిపత్యాన్ని గుర్తిస్తారని ఈ సంభాషణవల్ల తెలుస్తుంది.

గ్రామంలో చంటయ్య మరికొందరు దళాల్లో చేరిపోయారు. చంటయ్య భార్య కూడా తమ దళంలో చేరాలని కోరిక. ఈ ఇద్దరూ ఒకచోట నుండి విడిపోయేటప్పుడు నర్సమ్మ భర్తతో "నేంబోతున్నా అత్తబిలుత్తంది.... జేగర్త..... కబురొత్తేనే నీతోటి మాట్లాడేది" అని అంటుందంటే వారిద్దరి మధ్య ప్రేమ ఉద్యమం పట్ల పర్యవసించడాన్ని గమనించాలి.

"ఊరు" నవల స్థూల చిత్రమైతే "అగ్నికణం" నవల సూక్ష్మచిత్రణ. గ్రామం ఉద్యమం వైపు కదలబారుతున్న తీరు 'ఊరు'లో చిత్రితమైతే 'అగ్నికణం'లో వ్యక్తులు ఉద్యమం వైపు కదలబారుతున్న తీరు చిత్రితమైంది.

దిక్కుమొక్కులేని జనం - ఒక్కొక్కరు అగ్నికణం :

సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారుడు, భూస్వామ్యం, పురుషుడు ఈ నలుగురి చేత స్త్రీ అణగదొక్కబడుతూ వుంది. స్త్రీ విముక్తి జరగాలంటే ఈ నలుగురు కూలిపోవాల్సిందే. ఈ నలుగురికి మగదిక్కు లేని స్త్రీ ఆటబొమ్మ. వయసులో వున్న ఆ స్త్రీపై గ్రామంలో వయో భేదం లేకుండా మగచూపులన్నీ ఆమెపై వుంటాయి. ఆమె బ్రతుకు కుక్కలు చింపిన విస్తరి. అగ్నికణం నవలలోని బయ్యక్క స్థితి కూడా ఇదే. ఈ పాత్రను ప్రధానం చేసుకుని అల్లం రాజయ్య తెలంగాణాలో జరుగుతున్న కార్మిక ఆదివాసీ, రైతుకూలీ పోరాటాల్ని పోలీసుల నిర్బంధాల్ని భూస్వాముల దోపిడీ దౌర్జన్యాల్ని చిత్రించారు.

ఈ నవల ఆద్యంతం బయ్యక్క పికిలి (రాము) వ్రాసుకున్న ఆత్మకథే. వీరిద్దరు ఒక ప్రాంతానికి ఆర్గనైజర్లు. వీరిద్దరు ఒకే గ్రామస్తులే. బయ్యక్కకు కులాంతర వివాహం చేసుకున్న తన తల్లి చనిపోయింది. మిగిలింది అన్న నర్సయ్య ఒక్కడే. కూలీ డబ్బుతో సంపాదించుకున్న రెండెకరాల పొలం, దున్నపోతులు వారి ఆస్తి. కులంకాని వానికి జన్మించింది కాబట్టి బయ్యక్కకు పెళ్ళికాలేదు. అన్న వెర్రిబాగులవాడు. బయ్యక్కను గ్రామంలోని ప్రతి ఒక్కడు శారీరకంగా వాడుకునేవారే. క్రమంగా బయ్యక్క బీడీ, సారాకు అలవాటయ్యింది. వెంకటయ్య ఇంటికి అలవాటయింది. అతని కొడుకు పికిలి చిన్నపిల్లవానితో నేస్తమయింది. బయ్యక్క గర్భిణి కావడం వల్ల ఆమె గ్రామంలో ప్రసవిస్తే అరిష్టమని ఆమెను గ్రామంలోనుంచి వెళ్ళగొడతారు. ఆమె బొగ్గుగని ప్రాంతంలోని కార్మిక సంఘం నిర్మించుకున్న గుడిసెలోకి చేరుకుంటుంది. కార్మికులతో పరిచయమై చదువుకుని ఉద్యమ కార్యకర్తగా ఎదుగుతుంది. గ్రామంలో జరిగిన సంఘటనల వల్ల ప్రభావితుడై పికిలి ఒక కార్యకర్తగా ఎదుగుతాడు. పోలీసు కాల్పుల్లో చనిపోతాడు. ఈ మధ్యకాలంలో బయ్యక్క ఎన్నో ఛీత్కారాలను, అవమానాలను, హింసనూ ఎదుర్కొంటుంది.

బయ్యక్క సమస్య కులంతో ముడిపడి వుంది. కులానికి పునాది ఒకే కుటుంబానికి పరిమితమైన వృత్తి. కుటుంబంలోని వ్యక్తులు భిన్న వృత్తుల్లో స్థిరపడితే కులానికున్న భౌతిక పునాది తొలగిపోతుంది. వృత్తులకు బాసటగా వున్న భూస్వామ్యం కొనసాగుతూ వున్నందున వైరుధ్యాలు అస్పష్టమైనాయి. అందుకే కొందరికి కుల సమస్యే ప్రధానమైంది. వ్యవసాయిక విప్లవంలో ఉన్నత, నిమ్న కులాలలోని పీడితుల్ని కూడగడితేగాని కులం మాసిపోదు. ఈ నేపథ్యం నుంచే కొంత భూమివున్న మధ్యతరగతి కుటుంబీకుడైన పికిలి ఉద్యమంలో చైతన్యవంతుడైనాడు. బయ్యక్క సాన్నిహిత్యం వల్ల ఆమె ప్రవృత్తిని, నిజాయితీని అర్థం చేసుకున్నాడు. పికిలి చనిపోయిన వార్త విన్న అతని తండ్రి "సీమలాగ, దోమలాగ కాకుండా వీరునిలా సనిపోయాడు" అని చెప్పుకోవడం వెనుక ఉద్యమస్ఫూర్తే కనిపిస్తుంది. కొలిమంటుకున్నదిలో సత్తెమ్మ ఉద్యమానికి సాక్ష్యమే. ఊరు నవలలో రాధక్క ప్రేక్షకురాలు, బయ్యక్క ఉద్యమ కార్యకర్త. ఈ చైతన్య పరిణామాలు గమనించ తగ్గవి.

ఈ మూడు నవలల్లో సాధారణంగా కనిపించేవి పంచాయితీలు. పంచాయితిలన్నీ చిన్న నాటకాలే. వాటిలో హాస్యం, దెప్పిపుచ్చుకోవడాలు, ఒకరిని ఒకరు వాదించుకోవడం, నవలలోని కథనానికి మంచి రక్తిని కట్టే స్థాయి. పంచాయితీలు దృశ్యమానం అవుతాయి. ఈ నవలలు మొదట ప్రచురించినప్పుడు మాండలిక ప్రయోగంపై కొందరు అభ్యంతరాలు చెప్పారు. ఇప్పుడు మాండలికంలో వ్రాస్తే తప్ప గొప్ప రచయిత కాదేమోనన్న భ్రమలున్నాయి.

ఉద్యమ ఆరంభక్రమ పరిణామాలు ఈ నవలలు వివరిస్తాయి. విరసంలో నవలా రచయితలు లేరనేవారికి ఇవి జవాబులు. నిజానికి ఈ నవలలు అంతర్జాతీయస్థాయికి చేరవలసినవి. ఈ మాండలికం అనువాదానికి లొంగదు. జీవితంలో పెనవేసుకున్న భాష అనువాదానికి లొంగదు. భాష అనువాదం కావచ్చుకాని జీవితం అనువాదం కాదుకదా! ఈ నవలల్లో కొన్ని మాటలు ఆ పాత్రలు తప్ప మరొకరు వ్యక్తీకరించలేని వాటిని ఎన్నిటినో ఉదాహరణగా చూపవచ్చును.

అల్లంరాజయ్య ప్రజల భాషను అధ్యయనం చేశారు కాబట్టే చాలా శక్తివంతమైన మాటలు పంచాయితీల్లో వినిపించారు. అందులో భావస్ఫోరకమైన వ్యక్తీకరణలు కనిపిస్తాయి. మాండలిక పదాలు వాచ్యంగా చెప్పడం కాకుండా ఆ పాత్రల మనోగతాల్ని భావస్ఫోరకంగా వ్యక్తమవుతాయి. అవసరమైన చోట అల్లం రాజయ్య తప్పక సామెతల్ని ప్రయోగిస్తాడు. పాత్రలు ఎక్కడ ఆదర్శవంతమైనవిగా కన్పించవు. జనంలో వున్న భాషను ప్రయోగించటంవల్ల ఉద్యమ మలుపుల్ని రికార్డు చేయడం వల్ల ఇవి గొప్ప నవలలైనాయి. ఇది యుద్ధకాలం, నవల మరీ విస్తృతంగా వుంటే పాఠకులు చదవటం ఇబ్బందిగా వుంటుంది. క్లుప్తంగా వుంటే బాగుంటుందని కాదు, చెప్పవలసిన విషయాలకు మాత్రమే పరిమితమై చెప్పడం వల్ల నవలలకు సమగ్రత చేకూరింది.

ఇవి సామాజిక పరిణామ చరిత్రను తెలిపే నవలలు. పరిణామ మలుపుల్లోని తీవ్రతను విశ్లేషించే నవలలు. ఈ నవలలుకు సమగ్రతే పథ్యం వివి ముందుమాటలో సమకూర్చారు. నవలలు అర్థం చేసుకోవడానికి వాటి విశ్లేషణలోని లోతుల్ని చూడడానికి ముందుమాట గొప్పగా సహకరిస్తుంది. చరిత్రను గుర్తుచేసే చారిత్రక కర్తవ్యాన్ని మరోసారి తెలుగు పాఠకులకు గుర్తుచేసిన ప్రచురణకర్తలకు ధన్యవాదాలు తెలపడం భావ్యం. ❖

విరసం 21వ రాష్ట్ర మహాసభల సందర్భంగా విరసం సర్వసభ్య సమావేశము 04-01-2008 నాడు ఆమోదించిన తీర్మానాలు

తీర్మానం 1 : పీపుల్స్ మార్చ్‌పై నిషేధాన్ని ఎత్తివేసి, ప్రచురణకర్త సంపాదకుడు గోవిందన్‌కుట్టిని వెంటనే విడుదల చేయాలి.

వాయిస్ ఆఫ్ ఇండియన్ రెవల్యూషన్ (భారత విప్లవ స్వరం)గా గోవిందన్ కుట్టి సంపాదకత్వం వహిస్తున్న పీపుల్స్‌మార్చ్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రజాభద్రతా చట్టం కింద నిషేధించి, గోవిందన్‌కుట్టి ప్రచురణ కర్త, ప్రింటర్‌గా కూడా వ్యవహరిస్తున్నాడని అరెస్ట్ చేసింది. కేరళలో ఆయన ఇంటిమీద, పత్రికా కార్యాలయం మీద దాడిచేసి సోదాచేసి జప్తు చేసింది. ఈ అప్రజాస్వామిక చర్యకు నిరసనగా గోవిందన్ కుట్టి జైలులో నిరాహారదీక్ష చేస్తుంటే ఆరోగ్యం క్షీణించింది. ప్రస్తుతం ఆయన ఆసపత్రిలో ఉన్నాడు. పీపుల్స్‌మార్చ్ నిషేధానికి కేంద్ర ప్రభుత్వం చూపిన కారణం, అది సి.పి.ఐ మావోయిస్టు ప్రకటనలు, వార్తలు ప్రచురిస్తున్నదని. ఆ పార్టీపై నిషేధం ఉన్నది గనుక ఆ నిషేధం ఆ పత్రికకూ వర్తిస్తుంది అని. వాస్తవానికి పీపుల్స్‌మార్చ్ సి.పి.ఐ మావోయిస్టు పత్రిక కాదు. విప్లవ ప్రచార పత్రిక. సి.పి.ఐ మావోయిస్టు ప్రకటనలూ, ఇంటర్వ్యూలు వార్తలు సమాచారహక్కు చట్టం కింద పత్రికాస్వేచ్ఛ కుండే హక్కుల వల్ల దేశంలోని అన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా కూడా ప్రచారం చేస్తూనే ఉన్నాయి. పీపుల్స్‌మార్చ్‌పై ఈ వివక్ష పత్రికాస్వేచ్ఛకు భంగకరం.

అది అలా ఉంచి, సి.పి.ఐ మావోయిస్టుపై నిషేధంకానీ, దాని సాహిత్యంపై నిషేధంకానీ అప్రజాస్వామికం. అది రాజకీయాలపై నిషేధం.

అందువలన పీపుల్స్‌మార్చ్‌పై నిషేధం ఎత్తివేసి గోవిందన్ కుట్టిని వెంటనే విడుదల చేయాలని విరసం డిమాండ్ చేస్తున్నది.

తీర్మానం 2 : గోవా ప్రజల సెజ్ వ్యతిరేక పోరాటాన్ని సమర్థిద్దాం!

గోవా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక మండలాలను రద్దు చేస్తున్నానని ప్రకటించడం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆ అధికారం లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో సెజ్‌ల వివాదం మరొక మలుపు తిరిగింది. గోవాలో రానున్న సెజ్‌లకు పెద్ద ఎత్తున ప్రారంభమైన భూ సేకరణకు వ్యతిరేకంగా అక్కడి ప్రజలు సాగించిన ఉద్యమం రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి సెజ్‌లను రద్దు చేసేదానికి దారితీసింది. నిజానికి బహుళజాతి సంస్థలకు, సామ్రాజ్యవాద ప్రపంచీకరణకు మాత్రమే మేలు చేకూర్చే సెజ్‌లను రద్దు చేయించే ఒత్తిడి తెచ్చిన గోవా ప్రజా ఉద్యమాన్ని దేశ ప్రజలందరూ గౌరవించి ఆహ్వానించవలసి వుంది. గోవా ప్రజలు చూపిన ఈ మార్గాన్ని మొగ్గలోనే తుంచివేయాలనే దురుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగి రాష్ట్ర ప్రభుత్వానికి ఆ హక్కులేదని ప్రకటించింది. మొదటే అన్యాయమైన సెజ్‌ల విధానాన్ని సమర్థించడానికి, మరింత అన్యాయంగా సమాఖ్య స్వభావాన్ని కూడా తోసిరాజంటూ కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటన తీవ్రంగా వ్యతిరేకించవలసి ఉన్నది. సెజ్‌లను రద్దు చేయడంలో విజయం సాధించిన గోవా ప్రజలకు విరసం అభినందనలు తెలియచేస్తోంది. ఆ మార్గాన్ని చేపట్టవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు పిలుపునిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక వైఖరిని విరసం నిరసిస్తోంది.

తీర్మానం 3 : ఒరిస్సాలో క్రిస్టియన్లపై, చర్చీలపై హిందూ మతోన్మాదుల దాడిని విరసం ఖండిస్తోంది.

2002లో ముస్లిములను ఊచకోత కోసి అధికారాన్ని హస్తగతం చేసుకున్న మోడీ, అద్వానీ నాయకత్వంలోని హిందూత్వ సంఘ్ పరివారం, 2007లో ముస్లిములను టెర్రరిస్టులుగా మరియు ముషారఫ్‌ను ఆ టెర్రరిస్టుల నాయకుడుగా చిత్రిస్తూ గుజరాత్ ఎన్నికలు హిందువులకు, మైనారిటీ టెర్రరిస్టులకు మధ్య పోరుగా చిత్రించి గుజరాత్ ఎన్నికల్లో మరొకసారి గెలవగలిగారు. ఆ విజయోన్మాదంతో వెనువెంటనే ఒరిస్సాలో హిందూత్వ శక్తులు క్రిస్టియన్ మిషనరీలపై దాడులు చేస్తూ 11 చర్చిలను కాల్చారు. ముగ్గురు ప్రీస్టులను చంపివేశారు. ఇదంతా జరుగుతున్నప్పటికీ నవీన్ పట్నాయక్ ప్రభుత్వం చోద్యం చూస్తూ కూర్చున్నది. దానికి మళ్ళీ గుజరాత్‌లో మాదిరిగా, విశ్వ హిందూ పరిషత్ నాయకునిపై జరిగిన దాడిని సాకుగా చూపిస్తూ దాడులు కొనసాగిస్తున్నారు. మైనారిటీలు ఈ దేశంలో ఉండాలంటే హిందువుల మనోభావాలకు అనుగుణంగా అణిగిమణిగి ఉంటూ, ఉద్యోగరీత్యా అధిక హోదాలను ఆశించకూడదని షరతు విధిస్తూ మైనారిటీలను రెండవ శ్రేణి పౌరులుగానే ఉండాలనే హిందూత్వ సిద్ధాంతాన్ని గుజరాత్ ల్యాబ్‌లో విజయవతంగా ప్రయోగించి, నేడు దానిని ఒరిస్సాకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో 'మోడీత్వం' అనే సిద్ధాంతాన్ని ముందుకు తెస్తున్నారు. ఇందులో 'హిందూత్వం సరైనదే కానీ మోడీత్వం చెడ్డది' అనే దుర్మార్గ వైఖరి దాగి ఉన్నదనేది స్పష్టం. అందులో భాగంగానే ఈ మధ్య ఉస్మానియా యూనివర్శిటీలో ఎబివిపి వాళ్ళు ఇతర విద్యార్థులపై దాడులు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఒరిస్సాలో క్రిస్టియనులపై దాడులను, చర్చిల దహనాన్ని విరసం ఖండిస్తున్నది. ప్రజాస్వామిక, సెక్యులర్ శక్తులందరూ సంఘటితమై హిందూ మతోన్మాదాన్ని ఖండించాల్సిందిగా విరసం పిలుపు నిస్తున్నది. అలాగే ప్రచ్ఛన్న హిందూత్వ రూపమే ప్రత్యక్ష మోడీత్వమని చెపుతూ, హిందూత్వం మంచిదే కానీ మోడీత్వమే మోటుది, మూర్ఖమైనదనే వాళ్ళ కపటనీతిని కూడా విరసం ఖండిస్తున్నది.

తీర్మానం 4 : తస్లీమా నస్రీన్ భావప్రకటనా స్వేచ్ఛకు సంఘీభావంగా, కేంద్ర, బెంగాల్ సిపిఎమ్ ప్రభుత్వాల ద్వంద్వ వైఖరికి వ్యతిరేకంగా తీర్మానం :

మతం పేరుతో స్త్రీలపై జరుగుతున్న హింస, హక్కుల నిరాకరణకు వ్యతిరేకంగా, తనదైన ఫెమినిస్టు దృక్పథంతో రచనలు చేస్తున్న రచయిత్రి తస్లీమా నస్రీన్. తన స్వంతదేశమైన బంగ్లాదేశ్‌లో ముస్లిం ఫండమెంటలిస్టుల నుండి ఎదురైన తీవ్ర దూషణలు, భౌతిక దాడుల కారణంగా ఆమె ఆ దేశంలో ఉండలేని పరిస్థితి ఉంది. అందువల్ల ఆమె తన వారసత్వ, చారిత్రక, సాంస్కృతిక, మూలాలున్న పశ్చిమ బెంగాల్‌లో నివసిస్తున్నారు. అయితే ప్రజాస్వామ్యాన్ని, ప్రజల ప్రజాస్వామిక హక్కులను కాపాడుతామని చెప్పుకునే కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం, సెక్యులరిజాన్ని కాపాడటం కోసం తాము సర్వస్వం పణంగా పెడతామని చెప్పుకునే బెంగాల్ సి.పి.యం ప్రభుత్వమూ ఫండమెంటలిస్టుల నుండి తస్లీమాను, ఆమె భావ ప్రకటనా హక్కునూ కాపాడవలసి ఉండగా, అందుకు విరుద్ధంగా ఆమె బెంగాల్‌లో నివసించడానికి వీలు లేదంటూ, వేరెక్కడ నివసించినా ఆమె పబ్లిక్ ప్రదేశాల్లో తిరగడానికి గానీ, పబ్లిక్‌గా మాట్లాడడానికి గానీ వీలు లేదంటూ ఆంక్షలు విధించి వారివారి కుహనా ప్రజాస్వామ్యాన్ని, కుహనా సెక్యులరిజాన్ని బయట పెట్టుకున్నారు. ఈ రకంగా ఆమెపై ఆంక్షలు విధించడం, భావప్రకటనా స్వేచ్ఛను అడ్డుకోవడమేగాక, ఆ హక్కును వినియోగించుకున్నందుకు రాజ్యం వ్యక్తుల కదలికల మీద, జీవితాలమీద నియంత్రణ విధించడంగా కూడా విరసం అభిప్రాయ

విరసం విశేషాలు

విరసం 21వ రాష్ట్ర మహాసభ (గుంటూరు)లో ఆవిష్కరించిన పుస్తకాల పరిచయ సభ విశాఖలో 28.1.2008న ఆసక్తికరంగా జరిగింది.

మిడ్కో 'మెట్ల మీద' కథాసంపుటిని కె.జి. వేణుగారు ఉద్వేగభరితంగా పరిచయం చేశారు. 'ఇవి కాకమ్మ కథలూ, కాలక్షేపం కథలూ కానేకావు. కాలం కన్నీరు కార్చిన కథలు. కూలిపోతున్న మానవ సంబంధాల దుమ్ము ధూళి దులిపి, అన్యాయాల్ని ధిక్కరించే యోధుల తల్లులగాథలు. ఎర్రటి ఇసుక రేణువుల మిణుగురులు. మూడు భాగాలుగా విభజిస్తే కొన్ని స్త్రీ వాద కథలు, కొన్ని వుద్యమం కోసం పోరాడే అణగారిన ప్రజల గాధలు, మరికొన్ని భావోద్విగ్నత కలిగించేవి. వీటి గురించి ఎంత సేపయినా చెప్పుకోవచ్చును" అన్నారు.

విజయ 'గంగానమ్మ'లో విశాఖ తీర ప్రాంతాల పరిస్థితులు, గంగవరం మత్స్య కారుల జీవితాల్లో వచ్చిన మార్పుల్ని డా॥ సీతారత్నం పరిచయం చేశారు. అందులోని జీవిత చిత్రణనీ, పితృస్వామ్య భావజాలాన్ని విశదీకరించారు.

సజ్జా వెంకటేశ్వర్లు కవితాసంపుటి 'ఆశల దారి'ని రామతీర్థగారు పరిచయం చేశారు. వర్తమాన సంఘటనలకి వేగంగా స్పందిస్తూ విశ్లేషించినందుకు కవిని అభినందించారు. "తిరుపతి దళిత గోవిందాల్ని విమర్శించిన దానికన్నా, నానీల్ని విమర్శించినందుకు తిట్టి దిగబారపొయ్యడం ఎక్కువ మోతాదలో వుంది. నిజానికి సీరియస్ కవులు నానీల ప్రక్రియ మీద మోజు పడనక్కర్లేదు" అంటూ భావ సారళ్యత, రూప సారళ్యతగల కవితల్ని పరిచయం చేశారు.

అల్లం రాజయ్య నవలల గురించి డా॥ మల్లీశ్వరిగారు మాట్లాడుతూ ఇంత తక్కువ వ్యవధిలో సముద్రాన్ని పరిచయం చేయడం సాధ్యమా అంటూ మూడు నవలల గురించి చెప్పారు.

ఎన్. వేణుగోపాల్ వ్యాస సంపుటి 'కళ్ళముందరి చరిత్ర'ను నాగసూరి వేణుగోపాల్ పరిచయం చేశారు. శ్రీకాకుళోద్యమ సాహిత్యంతో మొదలై ఆదివాసుల చరిత్ర దాకా తడిమాయి యీ వ్యాసాలు.చూపుకున్న నైశిత్యం, విషయాన్ని అంచనా వేయడంలో బాలెన్స్ ప్రస్ఫుటమయాయి" అన్నారు.

చలసాని ప్రసాద్ 'సాహిత్య వ్యాసా'ల సంపుటిని కల్యాణ రామారావు ఆత్మీయంగా పరిచయం చేశారు. మరీ ముఖ్యంగా గోర్కీ వ్యాసాలు, గోపీచంద్, జాన పద కవిత్వం, రెక్క విప్పిన రివల్యూషన్, కథ - నవల- జీవితం వ్యాసాలను క్లుప్తంగా విశ్లేషించారు.

విరసం కార్యవర్గసభ్యుడు ఎన్.వేణుగోపాల్ విరసం సాహిత్య కృసిని వివరించారు. తాము నమ్మిన ఆశయం కోసం పోరాటం చేయడమేకాక అజ్ఞాతంలో వుండి కూడా సాహిత్య రంగంలో తగినంత కృషి చేస్తున్న నలుగురి రచనల్ని పరిచయం చేశారు. తెలంగాణా వ్యాసాల్ని, తెలంగాణా మాండలికం గురించిన బుక్‌లెట్‌నీ, సాల్వాజుడం గురించిన పుస్తకాన్ని, ఇతర సాహిత్యాన్ని పరిచయం చేస్తూ నిబద్ధతతో విరసం చేస్తున్న సాహిత్య కృషిని వివరించారు.

అధ్యక్షత వహించిన ప్రసాదవర్మ సభని ముగిస్తూ విరసం సభల సందర్భంగా ప్రతిసారీ ఉజ్వలమైన సాహిత్యం వెలువడుతోందన్నారు. పదిరోజులపాటు కనిపించకుండా పోయిన పి. మోహన్ పోలీసు నిర్బంధం నుంచి బయటపడ్డాక 'కిటికీ పిట్ట' లాంటి అద్భుత కవిత్వం వెలువరించడం గొప్ప విషయమన్నారు. తానాలూ, ఆటలూ, వివిధ అవార్డులు వ్యాపింపజేస్తున్న వ్యాపార సంస్కృతికీ, విప్లవ సాహిత్య సంస్కృతికి వున్న తారతమ్యాన్ని వివరించారు. శ్రీశ్రీ కుటుంబరావుల సంపూర్ణ సాహిత్యాన్ని పాఠకులకి విరసం అందించగలిగినందుకు గర్విస్తున్నామన్నారు.

సభికుల నుంచి కొన్ని స్పందనలు : 1. 'విరసం 'గొ్ద్రాలు' ('ఆశలదారి'లో) లాంటి పదాల్ని నిస్సంకోచంగా వాడడం గర్హనీయం'.

2. "గంగానమ్మ' నవలిక గంగవరం పూర్వరంగాన్ని తెలిపింది గంగవరం పోరాట చరిత్రతో గంగానమ్మ రెండో భాగం వెలువరించాల్సి వుంది." ❖

పడుతున్నది. అంతేకాదు, ప్రజాస్వామిక స్పృహకు, ఆలోచనలకు నిరంతరం ప్రమాదకరంగా ఉండే ఫండమెంటలిస్టులకు కాంగ్రెస్, సిపియంలు కొమ్ముకాయడంగానే విరసం భావిస్తున్నది. ఇక బి.జె.పి. స్వయంగా తానే ఒక అప్రజాస్వామిక, మతతత్వ పార్టీ అయి ఉండి తస్లీమాకు తాను రక్షణ కల్పిస్తానని అనడం ఒక బూటకమనీ భావిస్తున్నది. బిజెపి బూటకత్వాన్ని, కాంగ్రెస్, సిపిఎంల కుహనా సెక్యూలరిజాన్ని, ద్వంద్వం వైఖరిని, ఫండమెంటలిస్టు అనుకూల ధోరణిని విరసం ఖండిస్తున్నది. అట్లాగే తన చారిత్రక, సాంస్కృతిక మూలాలను ప్రేమించే తస్లీమా హక్కును గుర్తిస్తూ, ఆమె భావప్రకటనా స్వేచ్ఛకు విరసం సంఘీభావాన్ని తెలియచేస్తున్నది.

తీర్మానం 5 : కృష్ణాగోదావరి బేసిన్ సహజవాయువు స్థానిక ప్రజల అవసరాలను తీర్చాలి.

కృష్ణాగోదావరి బేసిన్‌లోని సహజవాయువు నిక్షేపాలను రాష్ట్ర ప్రజల అవసరాలకు ఉపయోగించిన తరువాతనే ఇతర ప్రాంతాలకు తరలించాలని విరసం డిమాండ్ చేస్తున్నది. స్థానికంగా లభ్యమయ్యే సహజవనరులను సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఇతర ప్రాంతాలకు తరలించడాన్ని, అందునా రిలయన్స్ వంటి గుత్త వ్యాపార సంస్థ ప్రయోజనాల కోసం తరలించడాన్ని విరసం తీవ్రంగా ఖండిస్తున్నది.

సహజవాయువు వెలికితీతలో, సరఫరాలో, ధర నిర్ణయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన పక్షపాత వైఖరి అటు ప్రభుత్వ రంగ ప్రయోజనాలను, ఇటు ప్రజాప్రయోజనాలనూ దెబ్బతీసేదిగా ఉంది. తమ రాజకీయ ప్రాబల్యం కోసం కేంద్రం రిలయన్స్ వ్యాపార సంస్థకు అమ్ముడుపోవడాన్ని, దానిపై సకాలంలో స్పందించని రాష్ట్ర రాజకీయ నాయకత్వాన్ని విరసం తీవ్రంగా ఖండిస్తున్నది. ఇప్పటికైనా కె.జి. బేసిన్ గ్యాస్‌పై తమ న్యాయపరమైన హక్కును సాధించుకోవడానికి ప్రజలు సంఘటితంగా పోరాడాలని విజ్ఞప్తి చేస్తూ, ఆ పోరాటానికి విరసం తన సంఘీభావాన్ని ప్రకటిస్తున్నది.

తీర్మానం 6 : కృష్ణానదీ జలాల పునఃపంపిణీ ప్రాంతాల వారీగా జరగాలి.

బచావత్ ట్రిబ్యూనల్ అవార్డు ప్రకారం రాష్ట్రంలో వినియోగానికి లభించిన కృష్ణానదీ జలాల పంపిణీలో కోస్తా ప్రాంతానికి మాత్రమే న్యాయం జరిగింది. రాష్ట్ర పాలకులు తెలంగాణా ప్రాంతాన్ని, ప్రత్యేకించి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజల నీటి అవసరాలను ఇంత కాలమూ నిర్లక్ష్యం చేసారు. ఈ అన్యాయాన్ని సరిదిద్దాలని, కరువు పీడిత ప్రాంతాలలో సాగునీరు తాగునీరు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటిని పునఃపంపిణీ చేయాలని విరసం డిమాండ్ చేస్తున్నది. న్యాయబద్ధమైన ఈ డిమాండ్ సాధన కోసం జరిగే ప్రజా ఉద్యమం పట్ల విరసం తన సంఘీభావాన్ని ప్రకటిస్తున్నది.

తీర్మానం 7 : ప్రజా జీవనాన్ని, పర్యావరణాన్ని విధ్వంసం చేసే ప్రభుత్వ విధానాలను ఖండిద్దాం.

అభివృద్ధి పేరిట ప్రభుత్వాలు అమలుపరుస్తున్న విధానాలు పర్యావరణానికి తద్వారా ప్రజాజీవనానికి హాని కలిగిస్తున్నాయి. ఈ విషయంలో ప్రజలు పర్యావరణ శాస్త్రవేత్తలు వెలిబుచ్చుతున్న ఆందోళనలను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం గర్హనీయం. పోలవరం, పులిచింతల ప్రాజెక్టుల నిర్మాణం, యూరేనియం కర్మాగారాల స్థాపన కానీ ప్రజలకు కలిగించే మేలుకన్నా కీడే ఎక్కువ. ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాల పట్ల విరసం తన తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తూ సమతుల్య, సుస్థిర అభివృద్ధి కోసం జరిగే పోరాటాలను సమర్థిస్తున్నది. ❖

అరుణోదయ సాంస్కృతిక కార్యక్రమాలు

సందేశమిస్తున్న జనసాహితి కార్యదర్శి దివికుమార్

సందేశమిస్తున్న అరసం కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ

KLVA101M141

అరుణతార

ARUNATARA

RNI REGISTERED No. 21152/72 January-2008

Printed Published Edited and owned by CHALASANI PRASAD 33-13-3, Seetharamapuram, Vijayawada-520 002.
Printed at Nagendra Printing Press, Govinda Rajulu Naidu Street, Vijayawada-2. Editor : Chalasani Prasad

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLVA101M141
పుస్తకం పేరు	అరుణతార
తారీఖు	08 February 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	[illegible]
మొత్తం పేజీలు	53
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	no
తయారు చేసినది	nazma
పేజీలు విడదీసినది	Bhanu
స్కాన్ చేసినది	Bhanu
పరీక్ష చేసినది	HASEEMA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good